Vol. V

No. 2

2nd April, 1987.

(Thursday)

12 Chaitra, 1909 S.E.

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| Oral Answers to Questions. | .. | 145 |
| Short Notice Questions and Answers. | .. | 173 |
| Business of the House. | .. | 177 |
| Matter Under Rule 304 : | | |
| re : Teachers' Dharna. | .. | 181 |
| Business of the House. | .. | 193 |
| Matter Under Rule 304 : | | |
| re : Fall in Generation of Elecrticity due to receding water levels in Reservoirs. | .. | 196 |
| Business of the House. | .. | 212 |
| Papers Laid on the Table. | .. | 225 |
| Papers Placed on the Table | .. | 226 |
| Presentation of the Report of House Committee on Encroachments and Alienation of lands belonging to Bairagi Mutt, Nellore. | .. | 227 |
| Government Bills : | | |
| The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1987. —(Introduced.) | .. | 227 |

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD
1987

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker : .. Sri G. Narayana Rao.

Deputy Speaker : .. Sri A. V. Suryanarayana Raju.

Panel of Chairmen : .. Sri M.V. Krishna Rao.
Sri M. Rajaiah.
Sri A. Dharma Rao.
Smt. Y. Sita Devi.
Sri Md. Rajabali.
Sri A. Rama Narayana Reddy.

Secretary : .. Sri E. Sadasiva Reddy.

Deputy Secretaries : ..
1. Sri A.V.G. Krishna Murthy.
2. Sri C. Venkatesan.
3. Sri N. Pattabhi Rama Rao.

Assistant Secretaries : ..
1. Sri P. Satyanarayana Sastry.
2. Sri P.V.K.L.N.V. Raghava Sarma.
3. Sri K.R. Gopal.
4. Sri T. Muralidhara Rao.
5. Sri V.V. Bhaskara Rao.
6. Sri S. Suryanarayana Murthy.
7. Sri B. K. Rama Rao.
8. Smt. S. G. Samitra Bai.
9. Sri A. Iswara Sastry.

## CONTENTS—(Contd.)

PAGE

Government Bills :—(Contd.)

The Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 1987. —Introduced. .. 228

Statutory Resolution :

re : Disapproval of the Andhra Pradesh Interest Free Sales Tax Loans for Industries (Imposition of Ceiling) Ordinance. 1987 (Andhra Pradesh Ordinance No. 1 of 1987.) .. 228

Government Bills :

The Andhra Pradesh Interest Free Sales Tax Loans for Industries (Imposition of Ceiling) Bill, 1987. —(Passed.) .. 228

The Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1987. —(Passed). .. 229

The Andhra Pradesh Tax on Luxuries in Hotels and Lodging Houses Bill, 1987. —(Passed.) .. 229

The Andhra Pradesh Tax on Professions, Trades, Ceilings and Employment Bill, 1987. —(Passed). .. 229

The Andhra Pradesh Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Bill, 1987. —(Passed.) .. 258

Appendix. .. 282

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Seventh Day of the Seventh Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 2nd April, 1987

The House met at Half-past Eight of the Clock

(Mr.Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### State Police Academy

51—

*4815-Q.-Sarvasri R. Chenga Reddy (Nagari) and Y. S. Raja sekhara Reddy (Pulivendula) :—Will the Minister for Home be pleased to state :

(a) whether there is any proposal with the Government to set up a State Police Academy in the State on the lines of National Police Academy ; and

(b) if so, the details thereof ?

హోం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు):-

(ఎ) ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీని ఏర్పాటు చేయడానికి 9-5-1986 తేదీ హోం, ఎంఎస్. నెం. 297 జి. ఓ. లో ఉత్తరువులు జారీ చేయడమయింది.

(బి) సమాచార వివరాలు సభా సమక్షంలో ఉంచడమయింది.

* An asterisk before the name indicates confirmation by the Member.

STATEMENT

In the G. O. Ms. No. 297, Home Department dated 9–5–1886 orders have been issued to establish a Andhra Pradesh State Police Academy. The Director and Asst. Directors have been appointed. The Director assumed charge on 19–5–1986. About 100 Acres of Government land has been allotted to the Academy near Himayat Sagar. The Chief Minister of Andhra Pradesh has laid the foundation stone for the Academy campus on 15–5–86.

The Academy is being planned as higher level training facility for Police Officers of all ranks including Superintendents of Police. It would be the responsibility of the Academy to identify the training needs of various ranks and organise suitable in-service training courses with a view to improving efficiency. In addition, the Academy would also organise :

1. Basic Training Course for Probationers Deputy Superintendents of Police.
2. Basic Training Termination Courses for Sub-Inspectors of Police.
3. Orientation Courses for Asst. Superintendents of Police.
4. Computers - Appreciation Course.
5. Office Administration Course for Superintendents of Police/Addl. Superintendents of Police.
6. Pre–promotion courses for Sub-Inspectors of Police/Circle Inspectors of Police/Deputy Superintendents of Police.
7. Counter Insuregency Course.
8. VIP. Security Course for Sub-Inspectors of Police/Head Constables.
9. Commando Course for Head Constables/Sub-Inspectors of Police.

The academy would also organise Counter insuregency courses to impart special training to the Police Officers handling situation arising from terrorism and such other courses as are considered necessary from time to time.

The Academy would seek to fulfil the training requirement of the Police Department, particularly in–service training requirements as suggested by the committee headed by Dr. M. S. Gore. The main thrust of the Academy would be to transfer from the authority Oriented Police force into a service oriented one.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు స్టేట్ పోలీస్ అకాడమీ రాష్ట్రంలో పెట్టినారని జి. ఓ. తో సహా చెప్పినారు. ఇంతకు ముందే అనంతపురములో పోలీస్ ట్రాయినింగ్ కాలేజ్ వున్నది. దానిని నెగ్‌లెక్ట్ చేసి బైపాస్ చేస్తూ రాష్ట్రంలో ఒక నేషనల్ పోలీస్ అకాడమీ కౌంటర్ చేయడానికి ఏమయినా పెట్టినారా? మిగతా రాష్ట్రాలలో — మద్రాసులో కానీ, కర్నాటకలో కానీ మనం చూసినప్పుడు పోలీస్ ట్రయినింగ్ కాలేజీలు చాలా మంచి అభివృద్ధిలోకి తీసుకువచ్చారు కానీ అనంతపురములో వున్న పోలీసు ట్రయినింగ్ కాలేజీ మాత్రం రోజు, రోజుకు క్షీణించిపోతున్నది. ట్రయినింగ్ సరిగ్గా యివ్వడం లేదు. ఆధునికంగా ఎలాంటి పరికరాలు రీసర్చికి సంబంధించినవి లేవు. ఈ స్టేట్ పోలీస్ అకాడమీని హైదారాబాద్‌లో పెట్టడానికి గల ఆవశ్యకత ఏమిటి? వారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రామచంద్రారెడ్డిగారి సిఫారస్‌లో ఇది వుందా? హైదారాబాద్‌లో పెట్టడానికి ప్రభుత్వం యోచన చేయడానికి కారణాలు ఏమిటి? రూరల్ ఓరియంటెడ్‌గా చేయడం మంచిది. అర్బన్ ఓరియంటెడ్‌గా చేయడం మంచిది కాదు. పోలీసు ట్రయినింగ్ కాలేజీ ఇప్పుడు అనంతపురములో ఎలాగు వున్నది. ఇది స్టేట్ పోలీసు అకాడమీ అనే పేరుతో అనంతపురములో పెట్టడానికి ప్రభుత్వం ఏమయినా యోచన చేస్తుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, అనంతపురములో పోలీస్ ట్రయినింగ్ ఇన్స్టిట్యూట్ వుంది. సమర్థులైన డి. ఐ. జి. గారిని కూడా అక్కడ వేయడం జరిగింది. అక్కడ కేవలం సెలక్ట్ అయిన సబ్ ఇన్‌స్పెక్టర్స్‌కు, కానిస్టేబుల్స్‌కు ట్రయినింగ్ ఇచ్చే ఒక ఇన్స్టిట్యూట్ మాత్రం వుంది. ఈ వేళ ఇక్కడ హైదారాబాద్‌లో పెట్టదలచుకొన్న పోలీస్ అకాడమీ —Basic Training Course for Probationer Deputy Superintendents of Police, Basic Training Termination courses for Sub-Inspectors of Police వీళ్లందరికి ఇవాళ పెరుగుతున్న లేటెస్ట్ ఇన్ సర్వీసులో వున్న ఎస్. ఐ. లకు ట్రెయినింగ్ యివ్వడానికి Orientation Course for Assistant Superintendents of Police., Computers - Appreciation Course, Office Administration Course for Superintendents of Police, Counter Insurgency Course, VIP Security Course for Sub-Inspectors of Police. అట్లానే కమాండో కోర్స్ టెరరిస్ట్ యాక్టివిటీలో వున్న దానికి చేయవలసిన ప్రత్యామ్నాయ శక్తుల గురించి ట్రెయినింగ్ యివ్వడం గురించి. మామూలుగా సెలక్టు అయిన వారు అనంతపురములో ట్రెయినింగ్‌కు వెళ్లుతారు. 59 వేల మంది పోలీసులకు ఇవాళ వ్యవస్థలో పని చేయడం కోసం, సమర్థవంతంగా పని చేయడం కోసం ఒక నూతన తరహాగా పనిచేసే తీరును ఇంప్రూవ్ చేయడం కోసం. అనంతపురములో పెట్టిన దానిని తీసివేయాలనో, లేకపోతే ప్రోత్సహించకూడదనే అభిప్రాయము లేదు. అవి ప్రతి రాష్ట్రంలో వున్నట్లుగానే రెగ్యులర్‌గా వుంటుంది. ప్రతి రాష్ట్రంలో ఇన్‌స్టిట్యూషన్స్ ఎలా అభివృద్ధి చేశారో ఇది కూడా అలా అభివృద్ధి చేశారు. కానీ ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ తరహా తగ్గడంలో కారణం ఏమంటే వ్యవస్థలో నేను చెప్పిన రీతిలోనే అనేకరకాలైన మార్పులు తీసుకురావాలి. ఇకపోతే అనంతపురములోనే పెట్టకుండా హైద్రాబాద్‌లోనే ఎందుకు పెట్టారనేది

చెంగారెడ్డిగారి పాయింట్. ఇవాళ హైదరాబాద్‌లో 100 ఎకరాల పొలము తీసుకొన్నాము. ఇంకో 150 ఎకరాల పొలము తీసుకోడానికి వీలవుతుంది. రెండవది ముఖ్యంగా నీటి వసతి. ఇవన్నీ గాకుండా ముఖ్యంగా కంప్యూటర్ కోర్స్‌లు, ఫోరెన్సిక్ లాబరెటరీస్, కంట్రోల్ రూమ్స్, గెస్టు లెక్చరర్స్ వుంటారు. నేషనల్ పోలీస్ అకాడమీ నుంచీ కానీ, లేదా సెంట్రల్ డిటెక్టివ్ ట్రయినింగ్ స్కూల్ నుంచి కానీ లేకపోతే అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ నుంచి కానీ, అనేక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాళ్ళకు కానీ హైదరాబాద్‌లో వున్నప్పుడు డి. జి. పి. ఆఫీస్ కానీ ఇతర యంత్రాంగము వున్నప్పుడు నేను చెప్పిన కంప్యూటర్, ఫోరన్‌సిక్, కంట్రోల్ రూమ్స్ ఇవన్నీ సదుపాయాలు వుండడమే గాకుండా నేషనల్ పోలీస్ అకాడమీ ఇవన్నీ దగ్గరలో వుండడం వలన వీటికి అనువైన ప్రాంతంగా హైద్రాబాద్‌ను గుర్తించడం జరిగింది. అనంతపురములో వున్న పోలీసు ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు దీనికి సంబంధమే లేదు. అదీ వుంటుంది. ఇన్ సర్వీసులో వున్న 59 వేల మంది పోలీసులు పనిచేసే తీరులో సామర్థ్యం పెంచడం కోసం, బాగా ఎఫెక్టివ్‌గా, మోడరనైజేషన్‌గా, బ్రహ్మాండంగా పని చేయాలని వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ట్రయినింగ్ యివ్వడం కోసం మాత్రమే ఇది పెట్టాము. రాష్ట్రంలో వున్న పోలీసు వ్యవస్థ చాలా బాగా పని చేయడం కోసం 12 కోట్ల రూపాయలను కూడా దీనికి వుద్దేశించడం జరిగింది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— అధ్యక్షా, దీనికి ఎంత డబ్బు ఇంతవరకు ఖర్చు పెట్టారు? దీనికి బిల్డింగ్ వసతి కల్పించారా? మంత్రిగారేమో హైద్రాబాద్‌లో పుష్కలంగా నీరు వుండడం వలన పెట్టామన్నారు. మన ఎం. ఎల్. ఏ. లకే నీరు దొరకని విషయం సభ్యులందరికి తెలుసు. మరి మంత్రిగారేమో నీరు పుష్కలంగా వుండడం వలన పెట్టామన్న దానికి అర్థమే లేదు. లాకప్ డెత్స్, డాకాయిటీస్, వీటన్నిటినీ ఇంకా ఎక్కువ చేయడానికి హైదరాబాద్‌లో పెట్టి తర్ఫీదు ఇస్తున్నారా? నేషనల్ పోలీస్ అకాడమీని దృష్టిలోకి తీసుకొని స్టేట్ పోలీసు అకాడమీకి ఎంత డబ్బు ఖర్చు పెట్టినారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, ఇప్పటికి 20 లక్షల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. బిల్డింగ్స్ ఇవన్నీ పూర్తి కావడానికి ఒక ప్రక్క ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయమన్నాము. అది తయారు అవుతున్నది. మేము అనుకున్నట్లుగా హార్స్ రైడింగ్, మోటర్ సైకిల్ రైడింగ్, ఫైర్ రేంజ్ ఇవన్నీ ఇంప్రూవ్ చేయడం కోసం 150 ఎకరాలలో వివిధ రకాలలో బిల్డింగ్స్ కానీ, అడ్మినిస్ట్రేటివ్‌గా ఇవన్నీ ఈ సంవత్సరం మొదలుపెట్టడం కోసం 12 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— ఎన్ని సంవత్సరాలలో పూర్తి అవుతుంది?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— డబ్బులు ఇస్తే 4, 5 సంవత్సరాల లోపల పూర్తి అవుతుంది?

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— డబ్బులు మమ్మల్లను ఇవ్వమంటారా, లేకపోతే ప్రభుత్వం ఖర్చుపెడుతుందా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 4, 5 సంవత్సరాల లోపలనే సర్వ హంగులతో చేయాలనే ప్రయత్నం జరుగుతూ వున్నది.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— పోలీసు అకాడమీని హైదరాబాద్‌లో పెట్టామన్నారు. ప్రతి వారు గ్రామసీమలకు వెళ్ళి అక్కడ ప్రజలకు సహాయ సహకారాలు అందించి, వాటి అభివృద్ధికి తోడ్పడాలనేదే ఇంతవరకు ఈ ప్రభుత్వ ధ్యేయము. అలాంటిది ఈ దినం పోలీసు ఆఫీసర్లకు హైదరాబాద్‌లో ట్రెయినింగ్ ఇస్తే వాళ్ళు హైదరాబాద్‌లోనో, చుట్టు ప్రక్కల ప్రాంతాలలోనో వుద్యోగ అవకాశాలు కావాలని పైరవీలు చేసే పరిస్థితి ఏర్పడుతుంది. మొట్టమొదటిది అనంతపురము రాయలసీమలో ఒక ప్రాంతము. అత్యంత వెనుకబడిన ప్రాంత మని ఈ ప్రభుత్వం చెబుతూ, మరి అనంతపురమును ఎందుకు సెలక్టు చేయకుండా వున్నారు ? దానికి గల కారణాలు ఏమిటి ? అనావృష్టి కారణమా ? ఇలాంటివి కొన్ని పెడితే ఆ ప్రాంతము అభివృద్ధి చెందే అవకాశాలు వున్నాయి కాబట్టి ఎందుకు అనంతపురము జిల్లాలో పెట్టరు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అధ్యక్షా, అనంతపురములో పోలీసు ట్రెయినింగ్ కాలేజీ వుంది. దానిని తీసివేసే ప్రసక్తి లేదు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:— నేను అడుగుతున్నది ఈ పోలీసు అకాడమీని ఎందుకు అనంతపురము జిల్లాలో పెట్టరు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:- అనంతపురములో వున్న పోలీసు ట్రెయినింగ్ కాలేజీని కదిలించే ప్రసక్తి లేదు. ఈ కాలేజీలో ఎస్.ఐ.లకు, కానిస్టేబుల్స్‌కు ట్రెయినింగ్ యివ్వబడుతుంది. అలానే కుర్నూలులో, విజయనగరంలో ట్రెయినింగ్ యివ్వడం జరుగుతున్నది. వాటిని డిస్టర్బ్ చేసే విషయమే లేదు. ఇన్ సర్వీసులో వున్న పోలీసు ఎస్.ఐ. దగ్గరనుంచి డి.జి.పి. లెవెల్ దాక వున్న అధికారులకు ట్రెయినింగ్ యివ్వడం కోసం పెట్టాము. దీనిలో రాజకీయ వుద్దేశ్యం ఏమి లేదు. నేను చెప్పినట్లు లేటెస్టు మోడరనైజేషన్‌కు సంబంధించిన ఈ కంప్యూటర్, ఫారెన్‌సిక్ లేకపోతే ఇక్కడున్న మోడరనైజేషన్‌కు సంబంధించిన కంట్రోల్స్, ఎక్యుప్‌మెంట్స్, గెస్టు లెక్చరర్స్, ఎం.సి.ఎ.లు వున్నారు. నేషనల్ పోలీస్ అకాడమీలో కాని, లేకపోతే సెంట్రల్ డిటెక్టివ్ కాలేజీనుంచి కానీ, లేకపోతే అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీనుంచి కానీ ఈ రోజు మనం తీసుకవచ్చి ట్రెయినింగ్ పెట్టుకోడానికి అవకాశం వుంటుంది దాని ప్రతిపత్తి వేరు, దీని ప్రతిపత్తి వేరు. దాని ప్రతిపత్తి తగ్గించే అవసరం లేదు. ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఇది కొత్త తరహాగా పెట్టినటువంటిది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:— నేను ప్రతిపత్తి తగ్గిస్తారా, ఎక్కిస్తారా అని కాదు అడిగింది. ఈ ప్రభుత్వానికి అనంతపురము మీద అంత ప్రేమాభి మానాలువుంటే ఈ అకాడమీని అక్కడ ఎందుకు పెట్టరు ? నేను అడుగుతున్న

దానికి దీనికి సంబంధమే లేదు. వెనుకబడిన ప్రాంతాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారు ? ఏ డిపార్టుమెంట్ కు ఆ డిపార్టుమెంట్ ను ఆ ప్రాంతము నుంచి వేరే ప్రాంతానికి తరలిస్తూ వుంటే, అక్కడ మరి అకాడమీ ఎందుకు పెట్టకూడదని అడుగుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— కంప్యూటర్ సౌకర్యాలు, ఫోరెన్సిక్ లాబ్స్, కంట్రోల్ రూమ్స్ అలానే గెస్టు లెక్చరర్స్ ఇలాంటి సౌకర్యాలు ఇక్కడే వున్నాయి గనుక ఇక్కడ పెట్టడం జరిగింది.

8-40 a. m. శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):—అధ్యక్షా, కొత్తగా నెలకొల్పే యీ కళాశాలలో కూడా పాత పద్ధతిలోనే ట్రెయినింగ్ వుంటుందా? లేక, ఆధునిక పద్ధతిలో — నేరస్థులను విచారించే పద్ధతిలో, ఇతరత్రా విషయాలలో కూడా — మార్పులు చేసిన పద్ధతిలో వుంటుందా ? పాత సిలబసేనా, లేక సిలబస్ మారిందా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—సిలబస్ మారుతున్నది. ఇప్పటి, యీ కాలానికి అనుగుణమైన పద్ధతిలో, ఇంటరాగేషన్ గాని, నేర పరిశోధనా పద్ధతులలో మార్పులు తీసుకువచ్చేందుకు సమాజంలో మేధావులయిన వారిచేత సిలబస్ తయారుచేయిస్తున్నాం.

Sri Basheeruddin Babu Khan (Bodhan):—I would like to ask about the number of candidates trained in Hyderabad. Whether there is a proposal to train in what is known as Special Command Group as is done in the Central Government here at the State level ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—ఇప్పుడే మొదలు పెట్టాము. డి.ఐ.జి. పై అధికారులకు కొన్ని కోర్సులకు సంబంధించి — కంప్యూటర్ మొదలైనవి — ట్రెయినింగ్ యిచ్చాము. ఇన్వెస్టిగేషన్ వగైరా వాటిలో మెరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):—మంత్రిగారి సమాధానంలో "the main thrust of the academy would be to transfer from the authority oriented police force into service oriented one" అని చెప్పారు. డా. గోరె గారు రికమెండ్ చేసిన విషయాలను అమలుజరుపుతామన్నారు. మనం చాలాకాలంగా చెబుతున్న విషయాలు యివి. డా. గోరెగారి రికమెండేషన్స్‌లో కూడ వున్నాయి. ఇంత ఉదాత్తమైన అభిప్రాయాన్ని సాధించడానికి — మీరు యూజువల్ గా, రొటీన్ పద్ధతిలో ఇన్ స్టిట్యూట్ ఏర్పాటు చెయ్యబోతున్నారా ? దానికి సంబంధించిన పుస్తకాలు, వివరాలు, ట్రెయినింగ్ యిచ్చే ప్రత్యేక అధికారులు వారందరిని తయారుచేశారా? అలాగే, డా. గోరెగారి రిపోర్టు సభా వేదికపై వుంచుతారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—దీనికోరకు డి. జి. ఐ. రాంక్‌లోవున్న సమర్థవంతమైన ఒక అధికారిని డైరెక్టరుగా పెట్టాము. అథారిటీ ఓరియెంటేషన్ నుంచి సర్వీసు ఓరియెంటేషన్ కు మార్చాలనే ఉద్దేశంతో, అందుకు అనుగుణమైన

సిలబస్ తయారు చేయించడానికి మేధావులతో చర్చిస్తున్నాము. సిలబస్ తయారుచేయిస్తున్నాము. డా. గోరె రిపోర్టు ఒక కాపీ టేబుల్ పై పెడతాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు:—సభ్యులకు యిప్పించండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—నా ఆఫీసులో రిపోర్టు పూర్తి కాపీ పెడతాను, మీరు వచ్చి వివరాలు చూసుకోవచ్చు. డా. గోరె కమిటీ అన్ని రాష్ట్రాలకు సంబంధించినది. ఆ కమిటీ రిపోర్టు ఒకటి రెండు కాపీలే మా వద్ద వుంటాయి. 300 కాపీలు తెప్పించడం కష్టం. టేబుల్ పై పెట్టిస్తాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—టేబుల్ పై పెట్టడం కాదు, రెలవెంట్ పోర్షన్సు సభ్యులకు అందజేయండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—అసెంబ్లీ లైబ్రరీలో పెట్టిస్తాను. సభ్యులు చూడవచ్చు.

శ్రీ పి. వెంకటపతి:— కాపీలు కూడా లైబ్రరీలో పెట్టించండి ! మాకు కాపీ కావాలి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—మొత్తం అక్కర్లేదు, సంబంధించిన భాగాలు మాత్రం అందజేయండి. సైక్లోస్టయిల్ చేసి యివ్వవచ్చు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):— అధ్యక్షా, మీరు చెప్పాలి. సభ్యులం అందరం అడుగుతున్నాం. తమరు ఆదేశించి, సమాచారం యిప్పించండి. టేబుల్ పై పెడతాను, లైబ్రరీలో పెడతాను అంటున్నారు....

శ్రీ వసంత నాగేశ్వరరావు:—మనకు సంబంధించిన వివరాలు, సభ్యులకు అందజేయడం జరుగుతుంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు):—మిష్టర్ స్పీకర్, సర్, ఈ పోలీసు ఎకాడమీలో ముఖ్యంగా పోలీసు ఎడ్మినిస్ట్రేషన్—పబ్లిక్‌తో రిలేషన్‌షిప్ మెరుగుపరచడానికిగాను — అలాంటిది యీ ట్రెయినింగులో ఒక సబ్జెక్టుగా తీసుకుని, ప్రత్యేకంగా ట్రెయినింగ్ యివ్వడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—ఈ ట్రెయినింగులో అది కూడా వుంది.

## Development of Kakinada Port

62—

*6592-Q.–Sarvasri M. Gopalakrishna (Kakinada) and Ch. Ramachandra Rao (Tallarevu) :—Will the Minister for Small Scale Industries, Commerce and Marketing be pleased to state :

(a) whether it is a fact that Government of India provided Rs. 10 crores in 7th Plan to develop Kakinada Port ;

(b) whether it is also a fact that proposals have not been sent by State Government to spend this amount ; and

(c) if so, the reasons for the same ?

ఓడ రేవుల శాఖా మంత్రి (శ్రీ యస్. రామచంద్రారెడ్డి) :—(ఎ) కాదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :—అధ్యక్షా, మంత్రిగారి జవాబు వల్లనే మన ప్రభుత్వం యీ పోర్టుల విషయంలో ఎంత శ్రద్ధ తీసుకుంటున్నదో తెలుస్తున్నది. సెవెంత్ ప్లానులో కేంద్ర ప్రభుత్వం 20 కోట్ల రు.లు మైనర్ పోర్ట్సు డెవలప్‌మెంట్ కొరకు కేటాయించిన విషయం వాస్తవం. నిజానికి, యీ ఇరవై కోట్లలో సగం కంటె ఎక్కువ మన రాష్ట్రంలోని పోర్ట్సు కొరకు తీసుకునే అర్హత మనకు వుంది. సెవెంత్ ప్లానులో మూడవ సంవత్సరం నడుస్తున్నది. ఇప్పటివరకు, మన రాష్ట్రం నుంచి, మనకు యింత డబ్బు కావాలని, యీ పోర్ట్సు అభివృద్ధి చేసుకోవడం కొరకు, ఇంతవరకు ఎప్లికేషన్ పెట్టలేదు. యీనాడు కేంద్రప్రభుత్వమైతేనేమి, రాష్ట్రప్రభుత్వమైతేనేమి, తీసుకుంటున్న ఇంటరెస్టు ఈవిధంగా వుండడం వలన, గత ఆరు మాసాలనుంచి మన రాష్ట్రంలోని మూడు పోర్ట్సు పూర్తిగా కట్టి వేయడం జరిగింది. మచిలీపట్నం, కృష్ణపట్నంలలో ఆరు నెలలనుంచి పని లేకుండా వేలాది కార్మికులు వున్నారు. కాకినాడలో నూటికి పది పర్సెంటు మాత్రమే పని జరుగుతున్నది. ఆ విషయం ప్రభుత్వానికి తెలుసు. దీనిపై మేము 304 క్రింద నోటీసు యిస్తే, ఈ ప్రశ్నలోనే అడగమన్నారు అధ్యక్షులవారు. పూర్తి జావాబు మాకు యిప్పించవలసిందిగా మీద్వారా ప్రార్థిస్తున్నాను.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, 'కాకినాడ ఓడరేవుకు ఏడవ ప్రణాళికలో పదికోట్ల రు.లను కేంద్రప్రభుత్వం సమకూర్చినమాట వాస్తవమేనా?' అని ప్రశ్నలో అడిగారు. అందుకని ఆ విధంగా సమాధానం దానికి చెప్పాను. అయితే, 61 కోట్ల రు.లు ఏడవ ప్రణాళికా కాలంలో కావాలని ప్రతిపాదించడం జరిగింది. దానికొరకు పోర్ట్సు డైరెక్టర్ ఢిల్లీకి వెళ్ళి అనేక సందర్భాలలో చర్చించడం జరిగింది. వారు కేటాయించింది మొత్తం ఆరు కోట్లు. అందులో 1985-86లో కాకినాడకు 70, మచిలీపట్నంకు-40; 1986-87లో కాకినాడకు 62, మచిలీపట్నం-28, కృష్ణపట్నంకు 10 లక్షలు – యీ విధంగా కేటాయించడం జరిగింది. ఆ మేరకు పనులు జరుగుతున్నాయి. ఇంకా రికార్డ్సు, వివరాలు రావలసి వుంది, కేటాయించిన దానిలో ఒక్క పైసా కూడా దుర్వినియోగం జరగదని, మొత్తమంతా వాటి డెవలప్‌మెంటుకు ఖర్చు చెయ్యడం జరుగుతుందని మనవి జేస్తున్నాను.

8-50 a. m. శ్రీ ఎం. గోపాలకృష్ణ :—ఈ ప్రశ్నను వేయడంద్వారా ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత కేంద్రప్రభుత్వాన్ని కోరారు. 2 సంవత్సరాలనుంచి అధికారులు ఎటువంటి ప్రయత్నం చేయలేదు. వారిచ్చినది కూడా చాల తక్కువ. మన కేటాయింపులవల్ల చాలమంది కార్మికులకు పనిలేదు. ఒక్క ఓడ కూడా రావడం లేదనేది వాస్తవమా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—ఓడలు రావడం తగ్గిపోతున్నాయనేది ప్రశ్న కాదు. డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ గురించి ప్రశ్న. కేంద్రప్రభుత్వం డబ్బు యిచ్చిన మాట వాస్తవమా అంటే 61 కోట్లకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే 6 కోట్లు సాంక్షన్ చేశారు. ఈ 6 కోట్లను ఖర్చు చేయడం జరుగుతోంది.

శ్రీ సి.హెచ్. రామచంద్రారావు :—ఏ ఓడరేవులద్వారా ఏమి ఎగుమతి, దిగుమతులు చేయాలని చూసేదానికి ఒక కమిటీ వుంది. గత 6 నెలల నుంచి మన రాష్ట్రములోని ఓడరేవులకు ఒక్క ఓడ రానిమాట వాస్తవమా? కాకినాడ పోర్ట్ ఆదాయమెంత ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—1983-84లో కాకినాడ పోర్టు ఆదాయం 134.25 లక్షలు, 1984-85లో 160,69 లక్షలు. 1985-86లో వారు తెలియ చేసినట్లు ఓడలు తక్కువగా రావడంవల్ల 109.45 లక్షల ఆదాయం వుంది. దీనిలో 90 శాతం కాకినాడ పోర్టు నుంచి మాత్రమే వస్తుంది.

శ్రీ సి.హెచ్. రామచంద్రరావు :—6 నెలల నుంచి ఒక్క ఓడ రానిమాట వాస్తవమా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—కేంద్రప్రభుత్వం పంపించడం లేదని అనడం లేదు. లోడింగ్, అన్‌లోడింగ్ డైవర్టు చేసినమాట వాస్తవం.

శ్రీ సి.హెచ్. రామచంద్రరావు :—మన రాష్ట్రానికి కేంద్ర కమిటీద్వారా అన్యాయం జరుగుతున్నమాట వాస్తవమా ? 1984లో 200 లక్షల టన్నులు ఎగుమతి చేసినది 40 లక్షలకు తగ్గిపోయింది. అది వాస్తవమా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:-డబ్బు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి యివ్వడం వారికి సంబంధము. వ్యాపారం అనేది ప్రైవేటు ఏజెన్సీలమీద ఆధారపడి వుంటుంది.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :—ఎక్కడనుంచి ఏమి ఎగుమతి, దిగుమతులు చేసుకోవాలనేది కేంద్ర కమిటీ నిర్ణయిస్తుంది. ఆ కమిటీ మన ఓడరేవులను నిర్లక్ష్యము చేస్తోంది.

శ్రీ బి.ఎస్. రాజు (కొత్తపేట) :—విశాఖపట్టణం మాత్రమే పెద్ద ఓడ రేవుగా మన అవసరాలకు సరిపోదు. కాకినాడలో 1000 కోట్లతో గోదావరి ఫెర్టిలైజర్స్, నాగార్జున ఫెర్టిలైజర్స్ వస్తున్నది. మన మత్స్య సంపద ఎగుమతి అవసరాలకు సరిపోదు. కాకినాడ ఓడరేవును మేజర్ పోర్టుగా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన ఏమైనా పంపించారా ? దీని విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని కేంద్రముతో సంప్రదింపులు జరిపారా ? జరిపితే కేంద్ర ప్రభుత్వం ఏమి సమాధానం పంపించింది ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—కాకినాడ ఓడరేవును మేజర్ పోర్టుగా డెవలప్ చేయడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వుంది. పారిశ్రామికాభివృద్ధి జరుగుతున్న కారణంచేత మేజర్ పోర్టుగా డెవలప్ చేయాలని గౌరవనీయ ముఖ్యమంత్రిగారు

2, 3 సార్లు ప్రధాన మంత్రికి లేఖ వ్రాశారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 7వ ప్రణాళికలో కాకినాడను మేజర్ పోర్టుగా డెవలప్ చేయడం కష్టమనే అభిప్రాయాన్ని ప్రధానమంత్రి వ్యక్తము చేశారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) :—కాకినాడ ఓడరేవులో వున్న సదుపాయాలు, బెర్త్సని యింకా యింప్రూవ్ చేయడానికి ఏమి చర్యలు తీసుకొన్నారు ?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— కేటాయించిన డబ్బుతో ఎక్స్పర్ట్సు కమిటీ రికమెండ్ చేసిన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.

## Monsoon Shelters

63—

*6364-Q.—Sri K. Nageswara Rao (Kothagudem) :—Will the Minister for Relief Rehabilitation and Backward Classes be pleased to state :

(a) whether it is a fact that the State Government has sought Central Assistance cons'ruct 500 monsoon shelters similar to Cyclone shelters in the Districts most vulnerable to floods ;

(b) if so, the estimated cost of the same ; and

(c) the nature of reply received thereto ?

రెవెన్యూ మంత్రి (శ్రీ నల్లప రెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి) :–(ఎ) అవునండీ.

(బి) ఒక్కొక్క వర్షాకాల ఆశ్రయానికి రూ. 4 లక్షల చొప్పున మొత్తం రూ. 20.00 కోట్లు.

(సి) ఇంకా సమాధానం అందలేదండీ.

1986 ఆగస్టు మాసంలో ఆంధ్ర ప్రదేశ్‌లో భారీ వర్షాలు, వరదలకు సంబంధించిన మెమోరాండంలో 500 వర్షాకాల ఆశ్రయాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనను చేర్చడం జరిగింది. మెమోరాండమును కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. వేరు వేరు రంగాలకు అయ్యే వ్యయం మీద పరిమితులు విధిస్తూ ఈ వర్షాకాల ఆశ్రయాల నిర్మాణ ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం మౌనము వహించింది. అయితే దీనిని కేంద్ర ప్రభుత్వ దృష్టికి మరల తీసుకు రావడమవుతుంది.

శ్రీ కె. నాగేశ్వర రావు :—1986 ఆగస్టులో వచ్చిన గోదావరి పొంగువల్ల 5, 6 జిల్లాలు తుడిచిపెట్టుకుపోయాయి. వర్షాకాల ఆశ్రయాల నిర్మాణ ప్రతిపాదనపైన కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రాలేదన్నారు. మానవతా దృష్టితో ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం ఈ స్కీమును ఎందుకు తీసుకొనకూడదు ? తీసుకొంటే ఎప్పుడు పూర్తి చేస్తారు ? ఏ జిల్లాల్లో కడతారో తెలియచేస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—వారు చెప్పినది తీవ్రముగా పరిశీలించ వలసిన విషయం. సైక్లోన్ షెల్టర్స్ నిర్మాణము కోస్తా జిల్లాల్లో ఎంతో ఉపయోగపడుతున్నాయి. తుఫాను వచ్చినపుడు గాని, టైడల్ వేవ్ వచ్చినపుడు గాని తలదాచుకోవడానికి ఉపయోగపడుతున్నాయి. కోస్తా జిల్లాలలో సముద్ర ప్రాంతాలలో ఈ షెల్టర్స్ నిర్మాణానికి 8 లక్షలు ఖర్చు అయింది. దానికి సంబంధించి యూరోపియన్ ఎకనామిక్ కమిటీ వారు అయితే నేమి, రెడ్ క్రాస్ వారయితేనేమి, ఇతర వలంటరీ సంస్థలుగాని డబ్బు యిచ్చారు. ఈ మాన్ సూన్ షెల్టర్స్ గోదావరి బెల్టులో అంటే కరింనగర్, వరంగల్, ఖమ్మం, గోదావరి జిల్లాలలో నిర్మించాలన్న ఉద్దేశ్యము రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యముగా ముఖ్యమంత్రి గారికి ఈ భావన ఏర్పడింది. 1986 ఆగస్టులో నేను రిలీఫ్ మంత్రిగా వున్నపుడు 20 కోట్లతో 500 మాన్ సూన్ షెల్టర్స్ నిర్మాణం నివేదికలో పొందుపరచి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికి కేంద్ర ప్రభుత్వం వహించి, ఈ మాన్ సూన్ షెల్టర్స్ విషయం వారిచ్చిన ఉత్తర్వులో కనపరచలేదు. దాని విషయం వదిలివేశారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటి 4 లక్షలతో 500 మాన్ సూన్ షెల్టర్స్ గోదావరి ప్రాంతములో నిర్మించడం న్యాయమని తలపోస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిస్థితులలో మరొకసారి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాలని ఉద్దేశపడుతున్న విషయం అధికారులకు చెప్పడం జరిగింది. వారం రోజులలో 500 మాన్ సూన్ షెల్టర్స్ కి సంబంధించిన ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని ఆదేశాలివ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఏవిధంగా భావిస్తుందో వేచి చూద్దాం. తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయాలనేది ఆలోచిద్దాం. సైమల్టేనియస్ గా ఒకటి చేస్తే బాగుంటుందను కొంటున్నాం. కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించి, కోరడమే కాకుండా యూరోపియన్ ఎకనామిక్ కమిటి, రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్, రోటరి క్లబ్, రామకృష్ణ మిషన్ వంటి వలంటరీ సంస్థ లన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం అపీల్ చేస్తుంది. వారు పూర్తిగా భరించినా ఫరవాలేదు, లేక ఒక్కొక్క షెల్టర్ కి ఎంత భరించగలరో అడిగి, వారు భరించడాన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఏమి చేయాలనేది నిర్ణయించుకొంటుంది. ఇంతలోపల ఈ శాసన సభా వేదిక నుంచి ఈ వలంటరీ సంస్థలకు అపీల్ చేస్తున్నాను. వారు ముందుకువచ్చి కొంత భరించడమో, పూర్తిగా భరించడమో రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపితే బాగుంటుంది. యూరోపియన్ ఎకనామిక్ కమిటీ, రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్, రోటరీక్లబ్ రామకృష్ణ మిషన్ సంస్థలకు అపీల్ చేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యులు :— అధ్యక్షా, 1977లో మా కృష్ణా జిల్లాలోని అవనిగడ్డలో, మచిలీపట్నంలో ఉవ్వెత్తున ఉప్పెన వచ్చిన విషయం అందరికి తెలిసినదే. అప్పుడు కొన్ని సైక్లోను షెల్టర్సును కట్టడం ప్రారంభించారు. ఇప్పటికి కూడ నాలుగైదు యిన్ కంప్లీటుగా వుండిపోయినవి. వాటిని పూర్తి చేయడానికి వెంటనే తగు చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. 9-00 a.m.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— గౌరవసభ్యులతో ఏకీభవిస్తున్నాను ఈ కార్యక్రమం తుఫాను షెల్టర నిర్మాణ కార్యక్రమం సైక్లోను రిహాబిలిటేషను హౌసింగు ప్రోగ్రాం ఇంజనీర్లకు అప్పగించబడింది ఈ సైక్లోను రిహాబిలిటేషను ప్రోగ్రాంలో పని చేస్తున్న యింజనీర్లు ఆర్ అండ్ బి యింజనీర్లు. రెవిన్యూ శాఖ క్రింద యింజనీరింగు విభాగం లేదు. సైక్లోను సెంటర్సును సి.ఆర్.హెచ్. వారు చూస్తారు. వారి సిబ్బంది ఫాస్టుగా మూవ్ కాలేదని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి వచ్చింది. నేను రిలీఫ్ అండ్ రిహాబిలిటేషను మినిస్టరుగా వున్నప్పుడు స్వయంగా సైక్లోను సెంటర్సును తనిఖీ చేయడం జరిగింది. ఏ పరిస్థితులలోను త్వరగా కార్యక్రమము జరుగడంలేదని నా మనస్సుకు వచ్చి అనేకసార్లు రెవిన్యూ డిపార్టుమెంటు నుండి నేను నోట్స్ యిష్యూ చేయడం అయింది. రెవిన్యూ నుండి ఆర్ అండ్ బి వారికి, సి హెచ్ ఆర్ పి, వారికి ఆదేశాలు యివ్వడం జరిగింది. గత సంవత్సరము వందకు పైగా సైక్లోను సెంటర్సును మంజూరు చేస్తే కొన్ని ప్రారంభం అయినవి. యింకా కొన్ని ప్రారంభించబడ లేదని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి వస్తే ఆదేశాలు యివ్వడం జరిగింది. వెంటనే యీ రోజు గాని రేపు గాని ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుంది. కనసరన్డు ఛీఫ్ యింజనీరును రెవ్యూ చేయుమని చెప్పడం జరుగుతుంది. సాంక్షను అయినటువంటి సైక్లోను షెల్టర్సును టైము బౌండు ప్రోగ్రామ్‌గా పూర్తి చేసే ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. సైక్లోన్సు, టైడల్ వేవ్స్ వచ్చినప్పుడు ఉపయోగపడడమేగాకుండా పాఠశాలల నిర్వహణకు, ఆరోగ్య ఉప కేంద్రాల నిర్వహణకు గ్రామీణ ప్రాంతాలలో యీ సైక్లోను సెంటర్సు వుపయోగపడుతాయి. అదే విధంగా మాన్‌సూన్ షెల్టర్సును రూపొందించగలిగితే బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్ష.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):— మంత్రివర్యులు సైక్లోను షల్టర్సు గురించి వాటి ఉపయోగం గురించి చెప్పారు. దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారు యిచ్చిన ప్రతిపాదనలో ఉభయ గోదావరి జిల్లాలను మెన్షన్ చేశారు, కృష్ణా జిల్లా విషయం ఎందుకు చెప్పలేదో అర్థం కాలేదు. రెండు సార్లు సెంటరుకు పంపించామంటున్నారు, కృష్ణా జిల్లా జ్ఞాపకం రాలేదా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:—గోదావరి బెల్టులో తరచుగా ఎక్కువ వరదలు వస్తాయి. కృష్ణా రివర్‌కు కూడా ఎక్కడయితే ఎక్కువగా వరదలు వస్తాయో- వల్నరబుల్ స్పాట్స్ తరచుగా వచ్చే స్పాట్స్ ఎక్కడ వున్నవో గౌరవ సభ్యులు దృష్టికి తీసుకురావచ్చు. మేము అధికారుల ద్వారా తెలుసుకుంటాము, వాటిని పొందుపరిచేదానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:— ఎక్కడ వరదలు వున్నవో చెప్పాలని మంత్రిగారు అంటున్నారు. మేము వుండే కొల్లేరు ప్రాంతంలో ఉప్పుటేరు ప్రాంతములో the only outlet for flood waters from Khammam, West Godavari and Krishna మూడు జిల్లాలలో వున్న వరదలు రిసీవ్ చేసేది కొల్లేరు లేక్ అయినప్పటికీ only one outlet is called Upputeru ఆ ఉప్పుటేరు బే ఆఫ్ బెంగాల్‌కు తీసుకువెళ్ళే పరిస్థితిలో వరదలు వచ్చినప్పుడు వెస్టు అండ్ యీస్టు గోదావరి జిల్లాలలోని వాటరు రిసీడ్ కానప్పుడు కైకలూరు పరిస్థితి గురించి

అధ్యక్షులవారు నాకు అనుమతి యివ్వకపోతే చెప్పలేకపోయేవాడిని. మంత్రి వర్యులకు ప్రత్యేకంగా కొల్లేరు ప్రాంతం గురించి తెలుసు. వారు గ్రహించక పోవడం దురదృష్టం. ఇప్పుడయినా ప్రత్యేకంగా తీసుకొంటారా అని అడుగు తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— గౌరవసభ్యులు జాపిరాజుగారు చెప్పి నటువంటి విషయము రాష్ట్రప్రభుత్వం దృష్టిలో వుంచుకుంటుంది. కలక్టరుగారి నివేదిక అడుగుతాము.

## Purchase of Leproscopic Rings by the Director of Health and Family Welfare

64—

*6911– Q.– Sarvasri B. Venkateawara Rao (Madhira), N. Raghva Reddy, P. Venkatapathi and A. Lakshminarayana (Miryalaguda):—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that Leproscopic rings and related equipment of poor quality worth lakhs of rupees were purchased by the Directorate of Health and Family Welfare during 1984–85 ;

(b) whether it is also a fact that the Lokayuktha has recommended stern action against some officials involved in the purchase ; and

(c) if so, the action taken against them ?

ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి (డా. ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వరరావు):— (ఎ) 1982–83 లో మెస్సర్సు సౌత్ ఇండియా సర్జికల్ కంపెనీ లిమిటెడ్ వారి నుండి కొనుగోలు చేసిన కొన్ని లాప్రాస్కోపిక్ రింగులు లోడింగు చేసేటప్పుడు పగిలిపోయినట్లు కనుగొనడమయింది. కంపెనీ ఆ రింగులను మార్చి వాటిస్థానే వేరేవాటిని సరఫరా చేసింది. మార్పిడి అయిన తరువాత, పగిలిపోయినట్లు ఫిర్యాదులు ఏవి రాలేదు. తదనంతరం, 1984–85 లో రేటు కాంట్రాక్టు రేట్ల క్రింద అదే కంపెనీ నుండి రూ. 1.92 లక్షలు విలువచేసే రింగులను కొనుగోలు చేయడమయింది.

కంపెనీనుండి కొనుగోలుచేసిన రూ.15.44 లక్షల విలువచేసే ఆటో-క్లేవులు సాంప్రదాయక స్టెరిలైజర్ల కంటె ఎక్కువ ఆధునికంగాను, సమర్థవంతంగాను ఉన్నట్లు తెలిసింది.

(బి) అప్పటి అదనపు డైరెక్టరు ఈ విషయంలో వాస్తవంగా నిర్వహించిన పాత్రను శాఖ పరిశోధించాలని లోకాయుక్త సిఫారసు చేశారు.

(సి) ఈ విషయం గురించి విచారణ జరిపేందుకు భారతీయ వైద్యము, హోమియోపతి శాఖ డైరెక్టరు శ్రీ ఎన్.వి.హెచ్. శాస్త్రిని విచారణాధికారిగా నియమించడమయింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:—మంత్రిగారు యిచ్చినటువంటి సమాధానంలో 1982–83 లో లాప్రోస్కోపిక్ రింగులు ఆ తరువాత సిరింజిలు స్టెరిలైజ్ చేసే పరికరాలు కొనేదానిలో అరోపణలు వచ్చాయని చెప్పారు. ఈ కొనుగోలుకు సంబంధించిన వ్యవహారంలో లోకాయుక్త విచారించి రెండు ఆరోపణలు వాస్తవమని ధృవీకరించింది. అది వాస్తవమా ? ఈ ఆరోపణలో మొదటి భాగము లాప్రోస్కోపిక్ రింగులు నాణ్యతలేనివని తెలిసివుండికూడ కొనుగోలు చేయడంలో అప్పటి కుటుంబ సంక్షేమశాఖ ఎడిషనల్ డైరెక్టరు శ్రీ కె. అంజనేయశర్మగారికి ఎంతవరకు సంబంధం వుంది? లోకాయుక్త ఆ విషయం గురించి స్పష్టంగా అతను బాధ్యుడని చెప్పిన విషయం వాస్తవమా ? 84–85 లో లోకాయుక్త నిర్ధారించిన తరువాత యింకా విచారణ పేరుతో తాత్సారంచేయడం ఎంతవరకు సబబు ? బాధ్యులయినటువంటి వారిమీద కఠిన చర్య తీసుకుంటారా ?

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు:— లోకాయుక్త చేసిన సిఫారసు మేరకు యీ ఎంక్వయిరీ వేయడం జరిగింది, 82–83 లో కొన్ని రింగుల నాణ్యతను గురించి ప్రశ్నించినప్పుడు- దానికి ఏ విధంగా చూసినా- నాణ్యతకు సంబంధించిన స్టాండర్డ్సు కేంద్ర ప్రభుత్వముచేగాని రాష్ట్ర ప్రభుత్వముచేగాని నిర్ధారించబడలేదు. అయితే ఆ రింగులు లోడ్ చేసేప్పుడు పగిలిపోయాయనే కంప్లేంటు వస్తే దాని విషయంలో ఎక్స్పర్టు గైనకోలాజి చెప్పిన మీదట వాటిని రీప్లేస్ చేయడం జరిగింది. ఏ విధమైనటువంటి రింగులు కొనాలనే దానిగురించి వాటి స్టాండర్ట్స్ గురించి చాలాసార్లు వ్రాయడం జరిగింది. నేను ప్రత్యేకంగా ఢిల్లీ వెళ్లినప్పుడు కూడ వాటి స్టాండర్ట్సు గురించి అడగడం జరిగింది.

–10 a. m. అయినప్పటికీ ఇంతవరకు స్టాండర్డ్సు నియమించలేదు. అయితే దేశంలో తయారు చేసినవి ఎక్కడా వాడడంలేదు. కె.ఎల్.ఐ. రింగ్సు అని ఇంపోర్టెడ్ రింగ్సు వాడడం జరుగుతున్నది. శ్రీ ఆంజనేయశర్మ, అడిషనల్ డైరెక్టరు మీద లోకాయుక్త విచారణ జరిపిన తరువాత 1984–85లో రేటు కాంట్రాక్టు నిర్ధారించేప్పుడు అంతకుముందు అవి పగిలిపోతున్నాయనే విషయం రేటు కాంట్రాక్టు చేసినటువంటి కమిటీ ముందు పెట్టలేదనేది విచారణ జరిపించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరిగింది. దాని కోసం ఒక ఐ.ఎ.ఎస్. అధికారిని విచారణకు నియమించడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఐ.ఎ.ఎస్. ఆఫీసరును ఎంక్వయిరీకి నియమించామని అన్నారు. లోకాయుక్త విచారణ జరిగి ఎంత కాలం అయింది? ఐ. ఎ. ఎస్. ఆఫీసరును ఎప్పుడు నియమించారు? ఆయన విచారణ ఎంత కాలం జరుగుతుంది? లోకాయుక్త ప్రయిమాఫసీ కేసు ఉందని, విచారించాలని అన్నారు. కనుక ఆయన మీద తీసుకున్న యాక్షను ఏమిటి? ఆ ఎడిషనల్ డైరెక్టరును ఆ స్థానంలోనే ఉంచి రికార్డు సరిదిద్దుకోమని అన్నారా? లేకపోతే ఆయనను అక్కడినుంచి మార్చారా.

డాక్టర్ ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :—లోకాయుక్త గవర్నమెంటుకు సిఫార్సు చేసిన తరువాత లోకాయుక్త నుంచి రికార్డును తెచ్చుకొనడానికి చాలా కాలం అయింది. ఆ తరువాత దామోదరం అనే జాయింటు సెక్రటరీని విచారణ

చేయాలని మొదట నియమించడం జరిగింది. ఆయన ఆ డిపార్టుమెంటులో పని చేయడంవల్ల ఆయన ఎంక్వయిరీ చేయుటకు సముఖంగా లేరని అన్నారు. తరువాత శాస్త్రిగారిని 27-8-1987న రికార్డ్సు హ్యాండోవర్ చేసి ఎంక్వయిరీ చేయడానికి నియమించడం జరిగింది. లోకాయుక్త రిపోర్టు 9-2-1986 న పంపించింది. రికార్డ్సు ఈ డిపార్టుమెంటుకు 20-12-1986 న again addressed Lokayukta to furnish authenticated copies on 21-12-1986 and received reply on 20-1-1987. The file for appointment of Enquiry Officer was processed on 3-2-1987.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—27-3-1987న విచారణకు అధికారిని నియమించారు. లోకాయుక్త రిపోర్టు పెట్టి సంవత్సరం అయింది. 1986 ఫిబ్రవరిలో పెట్టారు. 1986 ఫిబ్రవరి నుంచి ఆ అధికారిని అక్కడే ఉంచి 1987 వరకు కరస్పాన్‌డెన్సు నడిపి 1987 మార్చిలో విచారణకు వేశారు. 1987 మార్చి నుంచి కాగితాలు లేవని ఇంకొక నాలుగు సంవత్సరాలు గడిపితే ఆయన రిటైర్ అవుతారు. అప్పుడు మీరు చేయగలిగింది ఏమీ ఉండదు. ఈలోగా ఆయన రిటైర్ అవుతారు. ఆయనపైన యాక్షను తీసుకొని తరువాత ఎంక్వయిరీ చేయడానికి వీలుంది కదా. ప్రయిమాఫసీ కేసు ఉందని ఆయన చెప్పిన తరువాత ఎందుకు ఇంత కాలం ఆలస్యం జరుగుతున్నది?

డాక్టరు ఎమ్.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :—లోకాయుక్త నుంచి రికార్డ్సు తెచ్చుకోనడానికి ఆలస్యం అయింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఆయనమీద వెంటనే యాక్షను తీసుకోవాలి కదా?

డాక్టరు ఎమ్.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :—లోకాయుక్త ఏమి రికమెండు చేసిందో చెబుతాను. "The role played by the Additional Director to be enquired by the department". అని రికమెండు చేసింది. పర్టిక్యులర్‌గా యాక్షను తీసుకోమని ఏమీ చెప్పలేదు. దానికోసం ఎంక్వయిరీ ఆఫీసరును నియమించడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—సంవత్సరం తరువాత ఎంక్వయిరీ ఆఫీసరును వేస్తే ఎలాగ?

డాక్టర్ ఎమ్.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :—లోకాయుక్త నుంచి రికార్డ్సు అన్నీ హ్యాండోవరు చేసుకొని తెప్పించుకోవడంలో ఆలస్యం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఆ ఎడిషనల్ డైరెక్టరు అక్కడే ఉన్నారా?

డాక్టర్ ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :—ఆయన ఆ ప్రోగ్రామ్‌లో లేరు, వేరే ప్రోగ్రామ్‌కు మార్చడం జరిగింది. ఆయన ఇప్పుడు ఫ్యామిలీ ప్లానింగ్ డిపార్టుమెంటులో లేడు. వేరే డిపార్టుమెంటులో అడిషనల్ డైరక్టరుగా ఉన్నారు.

గౌరవసభ్యుడు:—1982 – 83లో సౌత్ ఇండియా సర్జికల్ వారు సబ్ స్టాండర్డు రింగ్సు సప్లయి చేశారు. ఆ విషయం గత అసెంబ్లీలో చర్చకు వచ్చింది. రేటు కాంట్రాక్టుతో కుంభకోణం జరిగింది. దీనిమీద హౌసు కమిటీ వేయాలని అప్పుడు గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. అటువంటప్పుడు మళ్ళీ 1984–85లో వారికే ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చింది? ఈ రింగ్సు ఇంపోర్టు చేసుకొనడానికి ఆస్కారం ఉందా?

డాక్టర్ ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వర రావు:—1982–83లో ఇది అసలు రేటు కాంట్రాక్టు అయిటం కానే కాదు. ఈ రింగ్సుకు వేరియస్ కొటేషన్సు తీసుకొని ఎవరు తక్కువ కోట్ చేస్తే వారికి ఇవ్వడం జరిగింది. 1982 – 83వ సంవత్సరంలో వీరు సప్లయి చేసినవి, ఒక బ్యాచ్‌లోనివి బిగించేప్పుడు విరిగి పోతున్నాయని కంప్లయింటు వచ్చిన తరువాత అప్పుడు వాటిని ఆ కంపెనీ రిప్లేస్ చేయడం జరిగింది. 1983–84లో దీనికి రేటు కాంట్రాక్టు ఏర్పాటు చేయడం జరిగింది. రీప్లేస్ చేసిన రింగ్సు గురించి కంప్లయింటు లేకపోవడంవల్ల రేటు కాంట్రాక్టు కమిటీ వారిని ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. ఈ ఫ్యామిలీ ప్లానింగు ఫండ్సు కేంద్ర ప్రభుత్వంనుంచి వస్తాయి. ఇంపోర్టెడ్ రింగ్సు—జపాన్ నుంచి వచ్చేవి — ఖరీదు ఎక్కువ అయినా కూడా వాటినే వాడాలని కేంద్ర ప్రభుత్వంవారు నిర్ణయించడం జరిగింది. అందువల్ల ఇంపోర్టు చేసిన జపాన్ రింగ్సునే కొనడం జరుగుతున్నది.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట):—లోకాయుక్త దీనిని ఎంక్వయిరీ చేయించాలని ప్రభుత్వానికి డైరక్షను ఇచ్చినట్లు ఉంది. ఆ డైరక్షనునుబట్టి ఆ అడిషనల్ డైరక్టరును అక్కడినుంచి మువ్ చేయాలి కదా? ఇది సబ్‌స్టాండర్డు కంపెనీ అని తెలిసిన తరువాత అదే కంపెనీకి స్కానింగు ఇన్‌స్ట్రుమెంట్సుకు ఆర్డరు ఇచ్చిన మాట వాస్తవమా?

డాక్టరు ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వర రావు:—స్కానర్సు విషయం మీద అసెంబ్లీలో చర్చించడం జరిగింది. వారు తయారు చేసేవారు కాదు, అవి జపాన్‌లో తయారు అయినవి. ఆయన ఆ వస్తువులకు డిస్ట్రిబ్యూటరు. ఈ విషయంలో ఎంక్వయిరీలు వేయడం జరిగింది. దానికి వారు బాధ్యత కాదని ఉన్నటువంటి రిపోర్టుని స్పష్టంగా చెప్పడం జరిగింది.

శ్రీ వి శ్రీరాములు:—ఆ ఎడిషనల్ డైరక్టరును ఆ డిపార్టుమెంటునుంచి తొలగించి ఎంక్వయిరీ చేయిస్తారా?

డాక్టర్ ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వర రావు:—ఆ ఎడిషనల్ డైరక్టరు విషయంలో లోకాయుక్త చెప్పిన విషయం ఏమిటంటే— "what exactly was the role played in this behalf will have to be examined by the concerned department" దానికోసం ఒక డైరక్టరును కాకుండా ఐ. ఎ. ఎస్. ఆఫీసరును నియమించడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్):—ఇది లక్షలరూపాయలు అవినీతికి సంబంధించిన విషయం. ఈ కంపెనీ జపాన్ నుంచి దిగుమతి చేసుకుని మనకు సప్లయ్ చేస్తున్నారని మంత్రి చెప్తున్నారు. ఆ సప్లయ్ చేయడంలోనే అనేక తప్పులు జరుగుతున్నాయని బ్లాక్ లిస్టులో చేర్చారు. ఎక్స్‌పర్టు కమిటీకి తెలియకుండా ఈ పరికరాలు తీసుకున్నారు. దీని పైన లోకాయుక్త విచారణ జరిపింది. అవినీతికి సంబంధించిన విషయాలు ఉన్నాయి కాబట్టి వెంటనే కఠిన చర్య తీసుకోమని వారు తీర్పు ఇచ్చారు. తీర్పు ఇచ్చిన తరువాత ఇంతవరకు ఎందుకు సస్పెండ్ చేయలేదు. ఇంత ఆలస్యం ఎందుకు జరుగుతున్నది ? ఈ కేసును సి.బి.సి.ఐ.డి.కి అప్పగించేందుకు వెంటనే చర్య తీసుకుంటారా ? 9-20 a. m.

డా. ఎమ్.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:— సభ్యులు చంద్రమౌళిగారు అనుకుంటాను చెప్పినప్పుడు ఈ విషయం సి.బి.సి.ఐ.డి.కి అప్పగించారు. లోకాయుక్త విచారణ చేసిన ఆ విషయం వారు ఎంక్వయిరీ చేయమని చెప్పి, మిగతా విషయాలు ఎంక్వయిరీ చేపట్టారు. లోకాయుక్త ఏ మేరకు రికమండ్ చేసిందో ఆ మేరకు ప్రభుత్వం చర్య తీసుకుంది. లోకాయుక్త చెప్పింది కూడా — what exactly was the role played in this behalf will have to be examined by the concerned department. దాని ప్రకారం ఎంక్వయిరీ ఆఫీసర్‌ను వేయడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—లోకాయుక్త తీర్పు ఇచ్చారు కదా — మీరు ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ ద్వారా విచారణ చేయిస్తాము అంటున్నారు. జాప్యం జరుగుతున్నది. ఇది లక్షల కొద్దీ డబ్బుకు సంబంధించిన అవినీతి — కనుక సి.బి.సి.ఐ.డి.కి అప్పగించడం అవసరం. చిత్తశుద్ధి ఉంటే సి.బి.సి.ఐ.డి.కి అప్పగిస్తారా ?

డా. ఎమ్. ఎస్.ఎస్. కోటేశ్వరరావు:— ఒక ఎంక్వయిరీకి ఇంత కాలం పట్టింది — ఒక ఎంక్వయిరీ కానివ్వండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:—లోకాయుక్త రిపోర్టు చదివి వినిపించారు — కానీ మంత్రి తాము ఏమి అనుకుంటున్నారు ? ఆ అధికారి బాధ్యత ఎంత ?

డా. ఎమ్.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:—ఆ రికార్డు నేను కూడా ఎగ్జామిన్ చేయించడం జరిగింది. నేను ఏమి అనుకొంటున్నది తెలుపవలసిన అవసరం ఉంది. ఈ రింగ్స్ దేశంలో తయారు చేయడానికి అవకాశం లేనప్పుడు, వాటి నాణ్యతకు గైడ్‌లైన్స్, స్టాండర్డ్స్ నిర్ణయించకుండా లైసెన్స్ ఇవ్వడం మొదటి తప్పు. ఆ రింగ్స్ బ్రేక్ అవుతున్నాయని రద్దు చేయడం ఇంకొక తప్పు. మేము వేసిన ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఇది స్టాండర్డా, సబ్‌స్టాండర్డా అనేది పరిశీలించడానికి క్రైటీరియా ఏమిటి అనే దాని విషయంలో మొత్తం దేశంలో కేంద్రప్రభుత్వానికి, రాష్ట్రప్రభుత్వానికి కూడా ఏమీ ఆధారాలు లేవు. ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం రిప్లేస్ చేయడం జరిగింది. తర్వాత వచ్చినవి రేట్ కాంట్రాక్ట్ పెట్టినప్పుడు—అప్పుడు ఉన్న మంత్రిగాని డైరక్టరు గానీ లేరు. ఆంజనేయ శర్మ గారు అప్పుడు ఉన్నారు. ఈ రేట్ కాంట్రాక్ట్ పెట్టినప్పుడు—రేట్ కాంట్రాక్ట్ సందర్భం వచ్చినప్పుడు 1982 - 83 లో కొన్నప్పుడు, ఆ విషయాన్ని రేట్

కాంట్రాక్ట్ నిర్ణయించే కమిటీకి తెలియపర్చ లేదు. ప్రభుత్వానికి సంబంధించి, మొత్తం రింగ్స్ రిప్లేస్ చేయడం జరిగింది. స్టాండర్డ్స్ ఫిక్స్ చేయమండని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగినప్పటికీ ఇంతవరకు కమిటీ వేయలేదు. స్టాండర్డ్స్ ఫిక్స్ చేసే వరకు విదేశాల కె. ఎల్. ఐ. రింగ్స్ వాడుకోమని చెప్పారు. అది కూడా మొనాపలీ సంస్థ - అది నాలుగైదు రెట్లు ఖర్చు ఎక్కువైనా, ఖర్చు వారు భరిస్తున్నారు కనుక అవి వాడడం జరుగుతున్నది. ఎంక్వయిరీలో ఇంకా ఏమన్నా తెలిస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము.

## 220 K.V. Station at Yerraguntla

65—

*6414-Q.—Sarvasri K. P. Konda Reddy (Markapur) and M.V. Mysoora Reddy :—Will the Minister for Power be pleased to state :

(a) whether it is a fact that 220 K. V. Electric Sub-station was sanctioned in VIIth Plan at Yerraguntla of Cuddapah District ; and

(b) if so, when it is likely to be taken up for execution ?

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ ఎమ్. నర్సింహులు) :-(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి :— మాకు తెలిసిన సమాచారం ప్రకారం ఏడవ ప్రణాళికలో ఇది ఇన్‌క్లూడ్ అయినట్లు ఉంది – మంత్రి లేదు అంటున్నారు. ఇంతవరకు రాయలసీమలో పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు పెట్టుకోవాలన్నా, రైతులు బావుల్లో నుంచి నీరు తోడుకోవాలన్నా విద్యుచ్ఛక్తి లేక బాధపడు తున్నారు. కనుక ఈ 220 కె. వి. సబ్ స్టేషను పెడితే ఉపయోగంగా ఉంటుంది. ఈ సబ్ స్టేషను పెట్టేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎమ్. నరసింహులు :— 220 కె. వి. సబ్ స్టేషన్సు అక్కడ ఉన్న లోడ్‌ను బట్టి, దూరమును బట్టి ఏర్పాటు చేయడం జరుగుతున్నది. కడప జిల్లాలో ఒక 220 కె. వి. సబ్ స్టేషను ఇప్పటికే ఉంది - కనుక అటువంటి ఆలోచన లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి) :— ఏడవ ప్రణాళికలో మన రాష్ట్రంలో 220 కె. వి. సబ్ స్టేషన్సు ఎన్ని మంజూరు చేశారు. అవి ఏ స్టేజిలో ఉన్నాయి?

శ్రీ ఎమ్. నరసింహులు :—మొత్తం ఏడవ ప్రణాళికలో 16 సబ్ స్టేషన్సు ప్రతిపాదనలోకి తీసుకోవడం జరిగింది. వాటిలో అనేక రకాలుగా పనులు జరుగుతున్నాయి. అవి అన్ని ఏడవ ప్రణాళికాంతానికి పూర్తి అవుతాయి.

శ్రీ వి. శాంభూపాల్ చౌదరి :— మంజూరైన సబ్ స్టేషన్సు ఆరేడు సంవత్సరాలు అయినా మంజూరై ఇంకా చేపట్టలేదు. కర్నూలు, శ్రీశైలం నుంచి గుత్తి లైన్సు మంజూరైనా ఎందుకు చేపట్టలేదు ?

శ్రీ ఎమ్. నరసింహులు :— పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి – ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే......

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—1978 లో మంజూరైన శ్రీశైలం నుంచి గుత్తి సెకండు లైన్ చాలా ముఖ్యమైనది అటువంటి ముఖ్యమైన ప్రాజెక్టు కూడా చేపట్టలేదు.

శ్రీ ఎమ్. నరసింహులు :— ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే తెలుసుకుంటాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— 7 వ ప్రణాళికలో యీ 16 సబ్ స్టేషన్స్‌కు 220 9-30 a. m.
కె. వి. లైన్స్ శాంక్షన్ అయినాయని అన్నారు. అయితే యెక్కడెక్కడ యే ప్రాతిపదిక మీద శాంక్షన్ అయినాయో చెబుతారా ?

శ్రీ ఎమ్. నరసింహులు :— మొత్తం యీ 16 సబ్ స్టేషన్స్ ముఖ్యంగా ఎద్దుమైలారం, మిరియాలగూడా, కర్నూలు, నిడదవోలు, సీతారాం పట్టణం, వరంగల్లు, రామగుండం, గరివిడి, హిందూపూర్, గుంటూరు, రేణిగుంట, నిజామాబాద్, విశాఖపట్టణం—2, లంగర్ హౌస్ హైదరాబాదు, కల్వకుర్తి, అదిలాబాద్.

## Export of Handloom Cloth

66—

* 6229 Q.—Sarvasri C. Vittal Reddy, M. B. Chowhan (Devarakonda), V. Narayana Rao (Sirpur), G. Yadagiri Reddy (Ramannapet) and S. Chandramouli (Chirala) :— Will the Minister for Textiles be pleased to state :

(a) whether there is any proposal to export handloom cloth to other countries ;

(b) whether the State Government have made any agreement with any country in this regard ; and the details thereof ; and

(c) the steps proposed to be taken to help the handloom weavers?

చేనేత, జౌళి పరిశ్రమ శాఖామంత్రి (శ్రీ ఎం. కాశిరెడ్డి) :— (ఎ) చేనేత వస్త్రాల ఎగుమతి అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నది. ఈ ఎగుమతులను పెంపొందింప చేయడానికి నిరంతరంగా ప్రయత్నాలు చేయడం జరుగుతున్నది.

(బి) లేదండి.

రాష్ట్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలను నేరుగా ఎగుమతిని చేయడం లేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగంలోను, కార్పొరేటు రంగంలోను ఏర్పాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చేనేత పనివారల సహకార సంఘం (ఆప్కో) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జౌళి పరిశ్రమాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ వంటి సంస్థలు ; ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఎగుమతి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయి, రాష్ట్రంలో జౌళి పరిశ్రమాభివృద్ధి గురించి [illegible]

అధ్యయనంచేసేందుకు 1986 లో ప్రణాళికా మండలి సభ్యుడయిన డా. ఎన్. భానుప్రసాద్ అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం కూడా జరిగింది. ఈ సంఘం ఇతర విషయాలతోపాటు నూలు, చేనేత వస్త్రాలు రెడిమేడ్ దుస్తులు ఎగుమతి అవకాశాలను గురించి కూడా సమీక్షించి, వాటి ఎగుమతిని పెంపొందింప చేయడానికి అనువైన చర్యలను సిఫారసుచేస్తుంది. ఆ సంఘం నివేదిక ఇంకా అందవలసివుంది.

(సి) చేనేత పనివారికి సహాయం చేసేందుకు గాను యీ క్రింది చర్యలు తీసుకుంటున్నాము. వర్క్‌షెడ్ కమ్ హౌసింగ్ పథకం క్రింద యిప్పటికి గత రెండు సంవత్సరముల నుండి రూ. 206 లక్షల ఖర్చు పెట్టడం జరిగింది. అదే విధంగా చిట్‌ఫండ్ కమ్ సేవింగ్స్ సెక్యూరిటీ స్కీము క్రింద 1984-85 లో 2,074 వీవర్స్ సభ్యులను ఎన్‌రోల్ చేసినారు. 1985-86 లో 6,074 మందిని 1986-87 లో 14,000 మందిని ఎన్‌రోల్ చేయడం జరిగింది. మోడిఫైడ్ జేవన్ ఆఫ్ రూల్స్ క్రింద 1985-86 లో రూ. 16,60,000 లు ఖర్చు పెట్టడం జరిగింది. దీనివల్ల వీవర్స్ యొక్క యిన్‌కం ముందు ముందు పెరగడానికి అవకాశం ఉంది. అదేవిధంగా ట్రయినింగ్ సెంటర్స్ హిందూపూర్‌లో బేచ్‌కు 50 మంది శిక్షణ పొందడానికి మూడు మాసాల కాలంలో వారి యొక్క పనితనం మెరుగుపడ డానికి అవకాశం ఉంది. వారి వేజెస్ పెరగడానికి, జనతా వస్త్రాలను యీ సంవత్సరం 1986-87 లో 60 లక్షల ఆకుపచ్చ కార్డులకు యీ జనతా వస్త్రాలను ఉత్పత్తి చేయడం జరిగింది.

శ్రీ పి.హెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, యిది చేనేత వృత్తికి సంబంధించిన విషయం. యీ చేనేత వస్త్రాలు మన ఆంధ్ర ప్రదేశ్‌లో చాలా తయారవుతున్న విషయం తెలిసినదే. ఈ చేనేత వస్త్రాలు సోవియట్ యూనియన్‌కు ఎగుమతి అవుతున్నాయి. మధ్య దళారీలు విపరీతంగా లాభాలు సంపాదిస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి సోవియట్ యూనియన్‌కు యీ చేనేత వస్త్రాలను యెగుమతి చేసేందుకు, ఒకవేళ దీనిని ప్రభుత్వమే చేపట్టినట్లయితే మనకు లాభాలు వస్తాయి. ఎందుచేతనంటే నేను సోవియట్ దేశం దర్శించినప్పుడు వారేమని చెప్పినారంటే "మీ రాష్ట్ర ప్రభుత్వం దీనిని చేపట్టినట్లయితే అధికంగా లాభసాటిగా ఉంటుందని" అన్నారు. కనుక మధ్య దళారీలను తీసివేసి దీనిమీద రాష్ట్ర ప్రభుత్వం యే చర్య తీసుకుంటుంది? రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా సోవియట్ యూనియన్‌తో సంప్రదింపులు చేసి కేంద్రం అనుమతి పొంది యీ చేనేత వస్త్రాలను స్వయంగా ఎగుమతి చేయడానికి పూనుకుంటుందా? ఈ విషయం మంత్రిగారు చెప్పగల్గుతారా?

శ్రీ ఎం. కాశిరెడ్డి :— రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా యీ చేనేత వస్త్రాలను ఎక్స్‌పోర్ట్ చేసే పద్ధతి లేదు. ఆప్కో ఉందనేది గౌరవ సభ్యులకు తెలుసు, ఆప్కో మధ్య దళారీ కాదు. టెక్స్‌టైల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్, ఆప్కో యివి ప్రభుత్వ సంస్థలు యేవైతే ఉన్నాయో యివన్నీ వీటి ద్వారా చేపట్టడం జరుగుతోంది.

## Supply of Coal by Singareni Collieries Company with Boulders.

67—

*6694-Q.—Sarvasri Ch. Vidyasagar Rao (Metpally), V. Sreeramulu, R. Sreenivasa Reddy (Ramayampet), Y.S. Rajasekhara Reddy, D.K. Samarasimha Reddy and J. Chittaranjandas (Kalwakurthy) :—Will the Chief Minister be pleased to state :

(a) whether the Singareni Collieries Company have received any complaints from the A.P. State Electricity Board from the Railways and various cement and other small scale industries that they were supplied coal mixed with 30% boulders ; and

(b) if so, the action taken to ensure supply of coal without boulders ?

ముఖ్యమంత్రిగారి తరఫున (చిన్న తరహా పరిశ్రమల శాఖా మంత్రి) (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :—(ఎ) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు కొన్ని సిమెంటు పరిశ్రమలతో పాటు ఇతర పరిశ్రమల నుండి ఫిర్యాదులు అందాయి. రైల్వే శాఖ నుండి ఎట్టి ఫిర్యాదులు అందలేదు.

(బి) బొగ్గును రవాణా చేసే అన్ని స్థలాల్లోను అనువైన క్రషర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—సింగరేణి కాలరీస్ నుంచి సప్లయి అయ్యే బొగ్గులో దాదాపు 30 పర్సెంటు రాళ్లతో సప్లయి అవుతున్నట్లు వివిధ డిపార్టుమెంట్స్ నుంచి ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ రైల్వేస్ తదితర చిన్న తరహా ఫ్యాక్టరీల నుంచి మీకేమైనా ఫిర్యాదులు అందినాయా అనేది ప్రశ్న. మంత్రిగారు కేవలం రాళ్లతో 30 పర్సెంటు బొగ్గును మీరు పంపుతున్నారా అంటే బహుశ స్పష్టంగా చెప్పేవారు యేమో. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు నుంచి ఫిర్యాదులు అందిన దానికి దీనికి మీరేమి చర్యలు తీసుకున్నారు. సింగరేణి కాలరీస్ నుంచి బొగ్గును తీసేది బియ్యంలో రాళ్లను యేరినట్లుగా అంత సులువుగా ఏరేది కాదు. ఇది బొగ్గుతో పాటుగా రాయి కల్గి ఉంటుంది. కనుక దీనికి సాంకేతిక పరిజ్ఞానం కలిగినటువంటి నిపుణుల బృందాన్ని పెట్టి యీ బొగ్గును రాళ్ల నుండి వేరు చేసే పద్ధతిని ప్రవేశపెట్టదలచుకున్నారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, 4—8—1986లో నెల్లూరు థర్మల్ స్టేషన్ నుంచి ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమే. అక్కడకి సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన ఆఫీసర్స్ వెళ్ళినప్పుడు ఆ విషయాన్ని పరిశీలన చేసిన తర్వాత రాళ్లతో పాటు వచ్చినాయనే సాక్ష్యాధారాలు యివ్వకపోవడం వల్ల దానిని గురించి డ్రాప్ చేయడం జరిగింది. వారన్నట్లుగా సెలెక్టింగ్ మైనింగు టేకప్ చేస్తున్నాము. ఈ మధ్య కాలంలో సెల్లో, స్టోన్, క్లే వగైరా యాక్టివిటీస్ ఓపెన్ మైనింగ్ జరుగుతున్న సందర్భంలో యీ సెలెక్టింగ్ మైనింగ్ చేస్తూ సాధ్యమైనంతవరకు యీ రాళ్ళు లేకుండా ఎవాయిడ్ చేస్తున్నాము. అది

కాకుండా జాయింట్ శాంప్లింగ్ పద్ధతిని ఏడాప్టు చేస్తున్నాము. సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన ఆఫీసర్స్ కోల్ కావలసిన సందర్భంలో థర్మల్ స్టేషన్స్ కాని రైల్వే వారు కానీ యీ స్టాక్ యార్డుకు రావడం యీ జాయింట్ శాంప్లింగ్ పద్ధతితో అక్కడున్నటువంటి రాళ్ల/ బొగ్గును పెద్ద సైజు బొగ్గును ఎలిమినేట్ చేసి మంచి రకం బొగ్గును తీసుకొని పోవడం జరుగుతోంది. మంచి క్వాలిటీని గుంటూరు గంటకు సుమారు ఒక ట్రెయిన్ లోడ్‌ను పంపిస్తున్నాము. క్రషర్స్ యేర్పాటు చేసినాము. జాయింట్ ప్రాసెసింగ్ పద్ధతిని యేర్పాటు చేసినాము. సెలెక్టింగ్ మైనింగ్ యేర్పాటు చేసినాము. 450 మందిని యిటువంటి వాటిని వేరు చేయడానికి యేర్పాటు చేయడం కూడా జరుగుతోంది. అటువంటి ఫిర్యాదులు లేకుండా ఉండడానికి సింగరేణి కాలరీస్ యాజమాన్యం వారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని కృషి చేస్తోంది.

9-40 a.m. శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్):— ఈ ప్రశ్నకు సరియైన సమాధానం రావాలి. సమాధానం తృప్తికరంగా ఉండాలి. ముఖ్యమంత్రిగారికి ఈ ప్రశ్న వేయబడినది. ఇటువంటి ప్రశ్న వారు సభకు హాజరై సమాధానం చెబితే బాగుండేది. మంత్రిగారు వారికున్న పరిధిలో సమాధానం చెప్పగలుగుతారు గాని దానిని దాటి పోలేరు. ముఖ్యమంత్రిగారే ఉండి స్వయంగా సమాధానం చెప్పి ఉంటే ఆ ప్రశ్నకు జస్టిఫై చేసినట్లవుతుంది. వారు లేకుండా యింకో మినిస్టరు గారు సమాధానం చెబితే ఎట్లాగు? మంత్రిగారికి కొన్ని లిమిటేషన్సు ఉంటాయి. More information we can get from the Chief Minister. You have get your limitations.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :—నాకు డెలిగేట్ చేశారు. లేకపోతే ముఖ్యమంత్రిగారే చెప్పేవారే.

శ్రీ యం. బాగారెడ్డి :—అందుకు నాకేమీ అభ్యంతరం లేదు. మీకు కొన్ని లిమిటేషన్సు ఉంటాయి. మీరు ఆ లిమిటేషన్సు దాటి చెప్పడానికి వీలు లేదు. దీనికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పి ఉంటే బాగుండేది.

Mr. Deputy Speaker :—The Question No. 68 is postponed at the request of the Minister.

(The Question was Postponed)

### Advance Payment by A.P. Fisheries Development Corporation

69—

*5240-Q.-Sarvasri T.S.L. Naicker (Sampara), G. Buchaiah Chowdary (Rajahmundry) and S. Chandramouli:—Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state:

(a) whether it is a fact that the A.P. Fisheries Development Corporation has placed orders with Preyement Engineering Company at Madras for 5 ice plants;

(b) whether it is a fact that on advance of nearly 5 lakhs of rupees have been paid to the said company even before the supply of entire equipment; and

(c) if so, the reasons therefor?

వ్యవసాయ, పశుసంవర్ధక శాఖామాత్యులు (శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి):— (ఎ) అవునండీ.

(బి), (సి) కంపెనీతో కుదుర్చుకొన్న ఒప్పదం ప్రకారం, మత్స్య పరిశ్రమాభివృద్ధి సంస్థ, కాంట్రాక్టుపై సంతకాలు అయిన తరువాత బ్యాంకు గ్యారెంటీపై 15 శాతం అడ్వాన్సుగా రూ. 2.56 లక్షల మొత్తాన్ని చెల్లించింది. సామగ్రిని సరఫరా చేసినప్పుడు, బ్యాంకు ద్వారా పంపిన డాక్యుమెంట్ల ఆధారంగా కార్పొరేషను మొత్తాలను విడుదల చేసింది. ఈ కంపెనీ, 15 శాతం అడ్వాన్సుతో కలుపుకొని తనకు విడుదల చేసిన రూ. 10.31 లక్షలలో రూ. 4.29 లక్షల విలువ కలిగిన సామాగ్రిని విడుదల చేసింది. ఆ విధంగా ఈ కంపెనీ, ఓవర్ ఇన్‌వాయిస్ రూపంలోను, అవసరమయిన సామగ్రిని సరఫరా చేయక పోవడం మూలంగాను, రూ. 6.02 లక్షలను అధికంగా డ్రా చేసింది. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమాభివృద్ధి కార్పొరేషనులోని ఇంటర్నల్ కంట్రోలు సిస్టమ్స లోపభూయిష్టంగా వుండటంచేత ఇలా జరిగింది. కార్పొరేషను, కాకినాడ సబ్ కోర్టులో కేసును దాఖలు చేయడం ద్వారా, కంపెనీ ఓవర్ డ్రా చేసిన మొత్తాన్ని వసూలు చేయడానికి చట్టబద్ధమైన చర్యను ఇదివరకే చేపట్టింది.

శ్రీ టి. యస్. యల్. నాయకర్:— ఆంధ్ర ప్రదేశ్ ఫిషరీస్ కార్పొరేషను నిజంగా టెండర్సు కాల్ ఫర్ చేశారా? నష్టాల కారకులయిన జనరల్ మేనేజరుపైన, మేనేజింగు డైరెక్టర్సు పైన ఎందుకు చర్యను తీసుకోలేదు? అయిదు ఐస్ ప్లాంట్స్ ఆగిపోయిన మాట వాస్తవమేనా? ఆ ఆఫీసర్సును ఎందుకు సస్పెండు చేయలేదు అని ఈ సభాముఖంగా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:— టెండర్సు కమిటీ పరిశీలించి ప్రీమియర్ ఇంజనీరింగు కంపెనీని సెలక్టు చేసినది. వారు మోసము చేశారు. రెండు మూడు సంవత్సరాలు తరువాత గాని తెలియలేదు. 1978-79 సంవత్సరంలో జరిగినటువంటి కార్యక్రమం ఇది. కార్పొరేషను గాని, అక్కడున్నటువంటి బోర్డు గాని మేనేజింగు డైరెక్టరు గాని, డైరక్టర్సు గాని, సభ్యులు గాని దీనిపై చర్యలు తీసుకోలేదు. 1984 సంవత్సరములో మాత్రము కోర్టులో దీనిపై కేసు దాఖలు చేశారు. బ్యాంకువారు డాక్యుమెంట్స ప్రకారం కార్పొరేషను మొత్తాలను విడుదల చేసింది. లోపభూయిష్టంగా జరిగిన సంగతి అందరికి తెలిసినదే. అప్పట్లో శ్రీ నాయకర్ గారు కూడా సభ్యులుగా, డైరక్టరుగా కూడా ఉన్నారు. కోర్టులో సివిల్ కేసు దాఖలు చేశారు. క్రిమినల్ కేసు దాఖలు చేయలేదు. సివిల్ కేసు తేలిన తరువాత క్రిమినల్ కేసు దాఖలు చేయమని చెప్పారు. దీని మీద నాయకర్ గారు ముఖ్యమంత్రిగారికి ఒక మెమోరాండము సమర్పించారు.

దానిపై ఏ.సి.బి. ఎంక్వయిరీ జరిగింది. డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ జరిగింది. డిపార్టుమెంటల్ ఎంక్వయిరీకి అయిదు నెలల క్రితము ఆర్డరు చేయడం జరిగింది. నిన్ననే రిపోర్టు వచ్చినది. దానిపై చర్యలు తీసుకొంటాము.

శ్రీ టి.యస్.యల్. నాయకర్ :— ప్రియమిసెంట్ ఇంజనీరింగు కంపెనీ అనేది బోగస్ కంపెనీ. ఫిషను పిప్పింగ్ కంపెనీ కూడా బోగస్ కంపెనీయే. మద్రాసులో ఉన్న ఈ బోగస్ కంపెనీలతో కమీషను రేటు సర్దుబాటు చేసుకుని అయిదు లక్షల రూపాయలు లోన్ తీసుకుని వచ్చారు. కన్సర్న్డు ఆఫీసర్సు మీద ఎందుకు యాక్షను తీసుకోకూడదు? The responsible Officers should be suspended immediately. Let there be an enquiry. ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:—కొందరు ఇప్పుడు డిపార్టుమెంటులో లేరు. చాలామంది డిపార్టుమెంటు నుంచి వెళ్ళిపోయినారు. ఎంక్వయిరీ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకొంటాము.

## Pulses Research Station at Challapally

70—

*7015-Q.—Smt. Y. Sitadevi (Mudinepalli) :—Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) whether there is any proposal to start Pulses Research Station at Challapalli Division in Krishna District and Rice Research Station at Marteru ; and

(b) if so, the time by which they are likely to be started ?

వ్యవసాయ, పశుసంవర్ధక శాఖామాత్యులు (శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి) :—(ఎ) అవునండీ, 1925 నుండి మారుటేరువద్ద బియ్యంపై పూర్తి స్థాయి వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఇదివరకే పనిచేస్తూ వుంది. చల్లపల్లి వద్ద పప్పు దినుసుల పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించాలనే ప్రతిపాదన వున్నది.

(బి) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చల్లపల్లి వద్ద భూమిని కేటాయించిన వెంటనే పప్పు దినుసుల పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించడం అవుతుంది.

శ్రీమతి వై. సీతాదేవి :— దీని విషయంలో చాలా రోజుల నుంచి జాప్యము జరుగుతున్నది. దానికి భూమి కేటాయించి మూడు నాలుగు సంవత్సరాలైంది. ప్రిలిమినరీ రిపోర్టు అందినదా? ఐ. సి. ఆర్. ఎయిడ్ ఉన్నది. ఈ కార్యక్రమం విషయంలో ఎంతవరకు ఇన్వెస్టిగేషను జరిగినది?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— యిబ్బందులు ఏమీ లేవు. సందేహం లేదు. భూమి కేటాయింపులో ఆలస్యము జరుగుతున్నది. చల్లపల్లి భూమి విషయంలో కోర్టులో కేసు ఉంది. ఆంధ్ర ప్రదేశ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి భూమిని కేటాయించుతారు. ఇన్వెస్టిగేషను పూర్తి అవుతుంది.

(L. A. Q. Postponed from 21-3-1987)

High Court Bench at Guntur

9—

*2356-Q.-Sarvasri A. Dharma Rao (Duggirala), P. V. Krishna Rao (Kovvur), Md. Jani (Guntur-I) and R. Chenga Reddy :— Will the Minister for Law and Mines be pleased to state :

(a) whether there is any proposal with the Government to locate a Bench of the High Court of Andhra Pradesh at Guntur or at some other suitable place in Coastal Andhra;

(b) it not, whether the Government consider the same now ;

(c) whether there is any proposal with the Government to establish one or more Benches of the District and Sessions Court at Guntur; and

(d) if so, whether the Government consider to locate a Bench at Tenali?

న్యాయ, గనుల శాఖా మంత్రి (శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్) :— (ఎ, బి) లేదండీ. రాష్ట్రంలో మరే ప్రాంతంలోనయినా హైకోర్టు శాశ్వత బెంచిని నెలకొల్పడం వాంఛనీయం కాదు, త్వరపడే విషయం కాదు.

(సి, డి) మండల వ్యవస్థ ఏర్పడిన సందర్భంగా, రాష్ట్రంలో క్రొత్తగా కోర్టులను ఏర్పరచే ప్రతిపాదనలు అన్నింటిని పరిశీలించి, బృహత్ ప్రణాళికను పంపించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టును కోరడమయింది. హైకోర్టునుండి సమాధానం అందిన మీదట గుంటూరు జిల్లాలో ఒకటి లేదా ఎక్కువ అదనపు కోర్టులను నెలకొల్పే విషయాన్ని పరిశీలించడమవుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, హైకోర్టులకు రెండు మూడు బెంచీలు మధ్యప్రదేశ్‌లోను, ఉత్తరప్రదేశ్‌లోను, కేరళలోను, మహారాష్ట్రలోను ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో జనాభా నానాటికి పెరుగుతున్నది. 24 మంది జడ్జీలు హైదరాబాదులో పని చేస్తున్నారు. శ్రీకాకుళం నుంచి, చిత్తూరు నుంచి హైదరాబాదుకు రావలసి ఉంటే అది చాలా దూర భారము, వ్యయ ప్రయాసలతో కూడిన ప్రయాణము. రాష్ట్రములో నానాటికి పెరుగుతున్న జనాభా దృష్ట్యా హైకోర్టు బెంచి అవసరము, అత్యావసరమని నేను మనవి చేస్తున్నాను. హైకోర్టు బెంచీలు గురించి నేను క్రొత్తగా ప్రస్తావించడం లేదు, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు రెండవ బెంచి గుంటూరులో పెడతామని ఈ విషయంలో జంటిల్‌మెన్ ఎగ్రిమెంటులో ఒక క్లాజుగా, ఒక షరతుగా పెట్టడం జరిగింది. ఆనాడు ఒప్పుకున్నటువంటి విషయం. కాని ఈ నాడు ఏర్పాటు చేయడానికి వీలు లేదనే విషయం చాలా విచారకరమైన విషయం. దీని గురించి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. లిటిగెంట్ పబ్లిక్ ఇబ్బందిగా ఉంటున్నది. హైదరాబాదులోనే 24 మంది జడ్జిలు ఉన్నారు

9-50 a. m. రెండవ ప్రశ్న సి.డి. కి సమాధానమిస్తూ, మండల్ వ్యవస్థను సెటప్ చేసినందున మొత్తము స్టేట్‌లో అడిషనల్ కోర్టులను ఏర్పాటు చేసే విషయం గురించి హైకోర్టును రిపోర్టు చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు. గుంటూరులో యింకో మున్సిఫ్ కోర్టు కావలసి వస్తున్నది. గుంటూరులో నలుగురు జిల్లా జడ్జీలు పని చేస్తున్నారు. లిటిగెంట్స్ పెరిగిపోతున్నారు. ఈ నలుగురు జడ్జీలు మాత్రమే మొత్తం లిటిగేషన్స్‌ని చూడవలసి వుంది. మాచెర్ల వంటి దూరం ప్రాంతాల నుండి లిటిగెంట్స్ గుంటూరు రావలసి వుంది. రెండు జిల్లా అడిషనల్ కోర్టులను నర్సరావుపేటలో, తెనాలిలో ఏర్పాటు చేసినట్లయితే పబ్లిక్‌కు చాలా వుపయోగ కరంగా వుంటుంది. ఇప్పటికే విజయవాడలో, మచిలీపట్టణములో, రాజమండ్రిలో, కాకినాడలో నాలుగు జిల్లా కోర్టులున్నాయి. అడిషనల్ కోర్టులవల్ల ఖర్చు అంతగా వుండదు. ఇది రాష్ట్ర ప్రభుత్వం చేతిలో వుంది. తేలిగ్గా జరిగే పని ఇది. లిటిగెంట్స్‌కు, పబ్లిక్‌కు కోర్టు సౌకర్యము కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ :—హైకోర్టు బెంచిని రాష్ట్రములో వేరే ప్రాంతములో ఏర్పాటు చేయకూడదనే దృష్టి ప్రభుత్వానికి లేదు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కేంద్ర ప్రభుత్వం అనుమతిని కోరింది; అడిషనల్ కోర్టుల కొరకు; దురదృష్టవశాత్తు వేరే రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వము అనుమతి యిచ్చింది కాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నోటును తిరస్కరించి, పర్మిషన్ యివ్వడానికి వీలుకాదని చెప్పడంవల్ల, అందుకు స్వస్తి చెప్పాము. నర్సరావుపేట, ఎం.ఎల్.ఏ., ఎం పి. నర్సరావుపేటలో జిల్లా కోర్టును స్థాపించాలని అడిగారు. దానిని పరిశీలన చేశాము. దానికి సంబంధించి కొంత హైకోర్టు నుండి వివరణ రావలసి వుంది. హైకోర్టు నుండి మాష్టర్ ప్లాన్ వచ్చిన తరువాత తప్పకుండా ఒక నిర్ణయం తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :—నర్సరావుపేటలో, తెనాలిలో రెండు జిల్లా కోర్టులను పెట్టవలసిన అవసరము ఎంతయినా వుంది. బిల్డింగ్ వసతి వుంది. ఈ వసతి కలుగజేయుటకు రాష్ట్రప్రభుత్వ పరిధిలోనే వుంది కనుక వెంటనే జిల్లా కోర్టులను స్థాపించుటకు చర్యలు తీసుకుంటారా?

శ్రీ హెచ్.బి. నర్సెగౌడ్ :—రాష్ట్రములో ఎక్కడా లేని కోర్టులు ఒక్క గుంటూరులోనే వున్నాయి. ఎక్కువ లిటిగెంట్స్ అక్కడున్నారు. వేరే ప్రాంతములో కోర్టులు కావలెనని ఇంతవరకు ఎవరూ అడగలేదు. శాసనసభ్యులు రెప్రజెంట్ చేస్తే సాధ్యమైనంత త్వరలో నిర్ణయం తీసుకొంటామని మనవి చేస్తున్నాను. ఐదుగురు జిల్లా జడ్జీలు, 12 సబ్ జడ్జీలు, 41 మునిసిఫ్ కోర్టులు అక్కడున్నాయి.

శ్రీ మొహమ్మద్ జాని :—మా జిల్లా కోర్టులలో లిటిగెంట్స్ ఎక్కువగా వున్నారు అనడం వాస్తవం కాదు. గత శాసనసభలో, హైకోర్టు బెంచి గుంటూరులో పెట్టాలని మేము అడగడం జరిగింది. ప్రభుత్వము చాలా ప్రాముఖ్యంగా తీసుకొని పరిశీలన చేస్తామని అష్యూరెన్సు ఇదే హౌస్‌లో ఇవ్వడం జరిగింది. ఇది మంత్రిగారికి తెలుసా? కేంద్ర ప్రభుత్వము పర్మిషన్ యివ్వలేదని

అన్నారు. యింకొకసారి కేంద్ర ప్రభుత్వానికి లెటరు వ్రాసి పర్మిషన్ తీసుకొని, గుంటూరులో హైకోర్టు బెంచినొకదానిని ఏర్పాటు చేయడానికి మరల ప్రయత్నం చేస్తారా? ఇది ప్రజలకు ఎంతో దగ్గరగా, అందుబాటులో వుంటుంది. మండలాలతో సంబంధము లేకుండా, నరసరావుపేటలో, తెనాలిలో జిల్లా కోర్టు బెంచీలను ఏర్పాటు చేయడం కోసము ప్రభుత్వము ఆలోచిస్తుందా?

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ :—హైకోర్టు బెంచీని గుంటూరులో గాని, లేదా ఇతర ప్రాంతములోగాని ఏర్పాటు చేయటానికి ప్రభుత్వానికి అయిష్టత ఏమీ లేదని మొదటనే నివేదించడం జరిగింది. అయితే దీనిని గురించి కేంద్ర ప్రభుత్వానికి లెటరు 14-12-83న వ్రాశాము. కోర్టులు ఏర్పాటు చేయడానికి వీలు లేదని వారి నుండి లెటరు రావడం జరిగింది. అందువల్ల హైకోర్టు బెంచీలను పెట్టడానికి వీలులేదు. ప్రభుత్వమే ప్రజల దగ్గరకు పోవాలన్నది ప్రభుత్వ ధ్యేయము. ప్రజలు దూరంలో వుండాలని ప్రభుత్వ అభిమతం కాదు. ఎన్ని కోర్టులు ప్రజల దగ్గరకు పోతే అంత చేరువుగా ప్రభుత్వము ప్రజల దగ్గరుంటుంది.

శ్రీ మొహమ్మద్ జాని :—హైకోర్టు బెంచీని గుంటూరులో పెట్టాలని గత ప్రభుత్వము ఇదే హౌస్‌లో అస్యూరెన్సు యిచ్చింది. ఏ అబ్జెక్షన్ లేదు అప్పుడు. గుంటూరులో హైకోర్టు బెంచిని పెట్టడానికి కేంద్రము ఎందుకు వ్యతిరేకిస్తున్నది? తెలపాలని కోరుతున్నాము.

శ్రీ ఎం. బాగారెడ్డి :—జనరల్‌గా రాష్ట్ర ప్రభుత్వము వ్రాస్తే, కేంద్ర ప్రభుత్వము నిరాకరించినా కూడా, రెండవసారి తిరిగి డిటెయిల్స్ పంపుతూ పర్మిషన్ అడగడం చాలా మారులు జరిగింది. 1983లో వ్రాశామని అంటున్నారు. అప్పటికీ ఇప్పటికీ సిచ్యుయేషన్ చేంజి అయివుండవచ్చు. ఇపుడు తిరిగి వ్రాయండి. మేము కూడా ప్రయత్నము చేస్తాము. హైకోర్టు నిరాకరిస్తున్నదంటే, హైకోర్టుకు నచ్చచెప్పి, వారి సలహాలు తీసుకోండి. మహారాష్ట్రలో 3-4 సెంటర్లలో హైకోర్టు బెంచీలున్నాయి. ఔరంగాబాదు, గోవా, నాగ్‌పూర్ లలో వున్నాయి. అక్కడ యిచ్చినపుడు ఇక్కడ కూడా యివ్వండని తిరిగి రిమైండర్ ఇచ్చారా?

శ్రీ హెచ్.బి. నర్సెగౌడ్ :— 1983 లోనే కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగినపుడు, వేరే రాష్ట్రాలలో బెంచీలను ప్రారంభించడానికి మీరు అనుమతి ఇచ్చారు, ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ఏర్పాటు చేయడానికి అనుమతి యివ్వండని చెప్పడం జరిగింది. బాగారెడ్డి గారి విన్నపాన్ని గుర్తించి, మరల ఒకసారి అదేవిధంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ మొహమ్మద్ జాని :—వ్రాస్తామని మొదటి ప్రశ్నకు సమాధానము చెప్పారు. రెండవది మండలాలకు సంబంధము లేకుండా, నర్సరావుపేటలో, తెనాలిలో జిల్లా కోర్టులను ఓపెన్ చేస్తారా అన్న ఉప ప్రశ్నకు సమాధానము లేదు. హైకోర్టు బెంచీని గుంటూరులో పెట్టడానికి తిరస్కరించిందని అన్నారు. దానికి కారణాలు నేను అడిగాను. వాటికి సమాధానము కావాలని కోరుతున్నాను.

శ్రీ హెచ్.బి. నర్సెగౌడ్ :— తెనాలిలో జిల్లా కోర్టును ప్రారంభించాలని ఎవరు కూడా ఇంతవరకు ప్రభుత్వాన్ని అడుగలేదు. ఎవరయినా అడిగితే పరిశీలన చేస్తామని ధర్మారావు గారి ప్రశ్నకు సమాధానమిచ్చాను. నరసరావుపేటలో స్థానిక ఎం.ఎల్.ఎ; ఎం.పి. గార్లు జిల్లా కోర్టును పెట్టాలని ప్రభుత్వాన్ని అడిగారు. పరిశీలన చేస్తున్నాము, ఇంకా కొన్ని వివరాలు రావాలి హైకోర్టు నుండి. హైకోర్టు ఎందుకు తిరస్కరించిందంటే, హైకోర్టు జడ్జిలు ఒకేచోట వుండాలనే దృక్పథం వున్నట్లుంది. అందువల్ల కారణము తెలుపకుండా వీలుపడదని తెలిపారు. ఇపుడు హైకోర్టు వారిని ఒక మీటింగునకు పిలిచి, వారితో చర్చించిన తరువాత కేంద్రానికి నివేదిక పంపుతాము.

శ్రీ మొహమ్మద్ జాని: — తెనాలిలో కోర్టు ఎపుడు ఓపెన్ చేస్తారో చెప్పండి?

శ్రీ హెచ్.బి. నర్సె గౌడ్ :— పరిశీలన చేస్తాము.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— మంత్రి గారు చెబుతూ 'మాకు సెంట్రల్ గవర్న మెంటు పర్మిషన్ యివ్వలేదు' అని అన్నారు. వారు కారణాలు ఏమైనా చెప్పారా? మిగతా రాష్ట్రాలలో బెంచిని పెట్టడానికి కేంద్ర ప్రభుత్వము పర్మిషన్ యిచ్చింది, ఇక్కడ కూడా యివ్వాలని కేంద్రాన్ని అడిగారా? మంత్రిగారు చెప్పినట్లుగా, అక్కడ బెంచిని పెడితే లిటిగెంట్స్ పెరిగిపోతారని ఆలోచన చేశారో ఏమో? పోతే తిరుపతిలో యింకో బెంచిని ఏర్పాటు చేస్తారా?

10-00 a. m. శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ :— కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యొక్క ప్రపోజల్‌ని నెగిటివ్ చేయడం జరిగిందిగాని వారు కారణాలు తెల్ప లేదు. వారు కారణాలు తెలిపితే కష్టము అవుతుందని కారణాలు చెప్పలేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— కారణాలు ఏమి చెప్పారు ?

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ :— ఏ విధంగా నెగెటివ్ చేయాలో వారికి తెలుసు. కారణాలు మాత్రం చెప్పలేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— కారణాలు ఏమిటి ?

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ :— కారణాలు చెప్పలేదు, నెగెటివ్ చేశారు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— దానికి కారణాలు ఏమైనా వ్రాశారా అని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. కారణాలు ఏమైనా ఉంటే గౌరవ మంత్రి గారు చెప్పాలి. లేకపోతే ఏమీ కారణాలు వ్రాయకుండానే నెగిటివ్ చేశారు అని చెప్పాలి. మరి ఏమీ వ్రాయకుండా నెగిటివ్ చేస్తే 1983 లో నెగెటివ్ అయితే ఇంతవరకు ఏమి చేశారు ? ఎం. ఎల్. ఏ. గారు కోరినా కోరక పోయినా జస్టిఫికేషన్ ఉండి, అక్కడక్కడ ఉన్న లిటిగేషన్‌ను బట్టి పరిస్థితులను బట్టి ఎక్కడెక్కడ అయితే అవసరం ఉంటుందో దూరాన్ని బట్టి కూడా చూసి ఎటువంటి సూచనలు లేకపోయినా సరే ప్రభుత్వం నిర్ణయం తీసుకుని

పర్స్యూ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. 1988లో నెగిటివ్ అయితే కేంద్రానికి మరల వ్రాసి చేయాలి. కావాలి అనుకున్నప్పుడు కంటిన్యుయస్‌గా కొన్ని విషయాలు పర్స్యూ చేస్తాము. అట్లా పర్స్యూ చేయక పోవడం ప్రభుత్వ లోపం.

శ్రీ హెచ్. బి. నర్సె గౌడ్ :—ఎక్కడెక్కడ కోర్టులు కావాలి, అనే దానికి ఒక మాష్టరు ప్లాను అడిగాము. ఎవరు రిప్రెజెంటు చేసినా, చేయక పోయినా మాష్టరు ప్లాను తయారు చేసి ప్రయత్నిస్తున్నాము. ఈ పని కొరకు ఒక జడ్జి సర్వీసెస్ కావాలని నేను హైకోర్టును కూడా అడిగాను. ఆ జడ్జి వచ్చిన తరువాత ఎక్కడెక్కడ కావాలి అనేది సర్వే చేయిస్తాను. నేనుస్వయంగా వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో డిస్కస్ చేస్తాను. ఆంధ్రప్రదేశ్‌లో వేరే ప్రాంతాలలో ఎక్కడెక్కడ కావాలో అక్కడ ప్రారంభించడానికి అడగడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## SHORT NOTICE QUESTION AND ANSWER

### Introduction of Patrolling on Highways with Wireless Equipment

70-A.

*S. N.Q. No. 7270-W.—Sri K. Nageswara Rao :—Will the Minister for Home be pleased to state :

(a) whether it is not a fact that highway robberies and armed attacks are on increase, of late, in the State ;

(b) if so, whether the Government consider to introduce patrolling of important highways in the State with wireless equipment ;

(c) whether any unit has been set up by the State Government for manufacture of wireless equipment ; and

(d) if so, whether the Government will issue instructions to the Police and other Departments for purchase of equipment from the Government Undertaking only ?

హోం, శాసన నిర్మాణ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వర రావు) : —

(ఎ) లేదండి.

(బి) రహదారి బందిపోటు దోపిడీలు జరిగిన సందర్భాల్లో రహదార్లపై గస్తీ తిరగడం కోసం ప్రస్తుతానికి పోలీసు ఇన్‌స్పెక్టర్లకు ఇచ్చిన వైర్‌లెస్ సెట్లు అమర్చి వున్న వాహనాలను ఉపయోగిస్తున్నారు. దశలవారీ పద్ధతి

పైన పోలీసు శాఖను ఆధునీకరించే కార్యక్రమం క్రింద, రహదారి గస్తీ కోసం వి. హెచ్. ఎఫ్. వైర్‌లెస్ కమ్యూనికేషన్ విధానాన్ని ప్రవేశ పెట్టే విషయాన్ని గురించి పరిశీలించడమవుతుంది.

(సి) ప్రస్తుతం విశాఖ పట్టణంలో మెస్సర్స్ మెరైన్ అండ్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అనే ఒక యూనిటు వుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ. ఇక్కడ పోలీసు శాఖ ఉపయోగానికి తగిన వి. హెచ్. ఎఫ్ సెట్లు తయారవుతున్నాయి.

(డి) వి. హెచ్. ఎఫ్/యు. హెచ్. ఎఫ్ మొదలైనటువంటి పోలీసు శాఖకు కావలసిన కమ్యూనికేషన్ పరికరాల పూర్తి సరఫరా కోసం విశాఖ పట్టణంలో వున్న మెరైన్ అండ్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ వారికి మాత్రమే తప్పనిసరిగా ఆర్డర్లు పంపాలని ఇదివరకే 1986 డిసెంబరులో పోలీసు డైరెక్టరు జనరలుకు పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలుకు కూడా ఆదేశాలు జారీ చేయడమయింది.

శ్రీ కె. నాగేశ్వరరావు :— ఈ వైర్‌లెస్ సెట్‌లు పెట్టిన తరువాత 1985 లో ఎన్ని దారిదోపిడీలు జరిగినాయి, 1986 లో ఎన్ని జరిగాయి, ఎప్పుడు ఎక్కువ జరిగాయి ? ఆ వైర్‌లెస్ సెట్‌లు ఎక్కడెక్కడ పెట్టారు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 1985 లో రాబరీస్ 557 జరిగినాయి. 1985 లో 527 జరిగినాయి, 1986 లో 538 జరిగినాయి. డికాయిటీస్ 1984 లో 278 జరిగినాయి. 1985 లో 283 జరిగినాయి. 1986 లో 307 జరిగాయి. అట్లాగే హైవేకి సంబంధించి రాబరీస్ 209, 1984 లోను, 1985 లో 295, 1986 లో 210 జరిగినాయి. డికాయిటీస్ 1984 లో 45, 1985 లో 59, 1986 లో 72 జరిగినాయి. వీటిని నివారించడంకోసం వైర్‌లెస్ సెట్‌లను సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌కి యిచ్చి జీపులతో ప్రతి నేషనల్ హైవేమీద త్రిప్పడం జరుగుతున్నది; కర్నూలు, కడప, ప్రకాశం, గుంటూరు, చిత్తూరు జిల్లాలలో డికాయిటీస్ ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలకు బస్సులను గ్రూపుచేసి ఎస్కార్టుతో పంపడం ఒక బస్సు ఉన్న కూడా ఎస్కార్టుతో పంపడం జరుగుతున్నది. ఈ డికాయిటీస్‌ని తగ్గించడం కోసం ఇంకా ఇంటెన్సిఫై చేస్తూ ఉన్నాము.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :— రంగారెడ్డి జిల్లాలో ఎన్నో రాబరీస్, ఎటాక్సు జరిగినాయి, అవి మన అసంబ్లీలో ప్రస్తావనకు కూడా వచ్చినాయి. ఈ ప్రాంతంలో పారిశ్రామిక కేంద్రాలు ఉన్నాయి కాబట్టి వాటిని అరికట్టేందుకు పోలీసు స్టేషనులు అదనంగా పెట్టేందుకు ఆ ప్రాంతాలలో వైర్‌లెస్ జీపులు అదనంగా కేటాయించేందుకు ఏమి చర్యలు తీసుకుంటారు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ ప్రశ్న హైవేస్ రాబరీస్‌కి సంబంధించినది. జాతీయ రహదారుల పైన జరిగిన వాటికి సంబంధించినది. రంగారెడ్డి జిల్లాలో ఉన్న కాలనీలలో జరిగాయి. కాని కర్నూలు, ప్రకాశం

మొదలైన ఆ జిల్లాలో జాతీయ రహదారులపైన దోపిడీలు అవి జరిగాయి కనుక వాటికి ఎస్కార్టు ఏర్పాటు చేశామని చెప్పాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— మొత్తం మీద లాకప్ మరణాలలోను దారి దోపిడీలు, డికాయిటీస్ వీటి అన్నిటిలోను అభివృద్ధిని సాధించినందుకు వారిని అభినందించవచ్చు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే నేను చాల వెనకబడి ఉన్నానని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అయితే ఇతర రాష్ట్రాలతో చేరడానికి ప్రయత్నం చేస్తున్నారన్నమాట. ఈ పెరుగుతున్న దానిని తరిగేటట్లు చేయడానికి మీరు చేస్తున్న చర్యలు ఏమిటి ? మీరు చేస్తున్న చర్యలు ఫలించడంలేదని దీనివల్లనే తెలుస్తున్నదిగదా. వీటిని తగ్గించడానికి బాధ్యత తీసుకుని హామీ యిస్తారా ? అలా కాకపోతే అసలు యీ లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రభుత్వం ఫైల్ 10-10 a.m.
అయినట్లు లెక్క. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలం అయినట్లు అందువల్ల ప్రజలకు భద్రత లేనట్లు అనిపిస్తున్నది. ఈ విషయంలో ప్రభుత్వం యితర రాష్ట్రాల సంఖ్యతో పోల్చి చూసుకోకుండా ఉంటే బాగుంటుంది. ఈ హైవే రాబరీలు జరగకుండా మంత్రిగారు హామీ యిస్తారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— మా యంత్రాంగం ఫెయిల్ కాలేదు. ఈ హైవే రాబరీలు విషయంలో అదుపులో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నాను. పూర్తిగా అదుపులో పెడతామని హామీ యివ్వలేము. వీటిని అదుపులో పెట్టడానికి గాను కొండలు, గుట్టలలో ప్రయాణం చేసే బస్సులను 4,5 కలిపి పోలీసు ఎస్కార్టుతో పంపిస్తున్నాము. వీటిని అరికట్టడానికి యింకా ఏమైనా గౌరవ సభ్యులు సూచిస్తే వాటిని పరిశీలించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. బాల్ రెడ్డి (కారవాన్) :— ఈ నేషనల్ హైవేలో దారిదోపిడీలు జరుగుతున్నపుడు ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ బస్సులు కొండలలో, గుట్టలలో ప్రయాణం చేస్తున్నపుడు పోలీసువారిని మఫ్టీతో ఎస్కార్ట్ గా పంపుతున్నట్లు మంత్రిగారు అంటున్నారు. కాని పోలీసులే తమ మఫ్టీ డ్రెస్ తీసివేసి బస్సులను ఆపి దోపిడీలు చేస్తున్నారని ప్రజలు అనుమానపడుతున్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— పోలీసులు తమ డ్రెస్ తీసివేసి ఈ దోపిడీలు చేస్తున్నారనేది సత్యదూరం. దానిలో ఏ మాత్రం వాస్తవం లేదు. ఇప్పటి వరకూ నాకు యీ విషయంలో బాల్ రెడ్డిగారు పోలీసుల విషయం కంప్లయింట్ చేయకపోవడంవల్ల అసలు * * * మీదనే నాకు అనుమానం వస్తున్నది.

---

* * * Expunged as ordered by the Chair.

శ్రీ బి. బాల్ రెడ్డి :— హోమ్‌మంత్రిగారు నన్ను అంటున్నారు. కాని తెలుగుదేశం పార్టీలో ఉన్న శ్రీ చంద్రమౌళిగారితో కలిసి ప్రకాశం జిల్లాలో 10,000 మంది సిన్నేచర్స్ చేసి పోలీసువారు యీ దోపిడీలలో ఉన్నారనే రిప్రజెంటేషన్ యిచ్చారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— కానిస్టేబుల్స్ మఫ్టీ డ్రెస్ తీసివేసి యీ దోపిడీలు చేస్తున్నారనే కంప్లయింట్ నాకు రాలేదు. ఇది తెలిసి ఉండి బాల్ రెడ్డిగారు నాకు కంప్లయింట్ యివ్వకపోవడంలోని ఆంతర్యం ఏమిటి? బాల్ రెడ్డిగారు నాకు చాలా స్నేహితులు. నావద్దకు వచ్చి అన్ని అడుగుతారు, కాని యివి చెప్పలేదు.

శ్రీ బి. బాల్ రెడ్డి :— నేను, చంద్రమౌళిగారితో కలిసి యీ విషయంలో కంప్లయింట్ యిచ్చాము, గుంటూరు జిల్లాలో ఒక గజదొంగను పట్టుకోవడం విషయంలో యిచ్చిన కంప్లయింట్‌లో ఆ విషయం ఉంది.

శ్రీ పి. వెంకటపతి :— ఈ దారిదోపిడీల సమస్య రాష్ట్ర ప్రజలలో చాలా ఆందోళన కలిగిస్తున్న సమస్య. దాని తీవ్రతను యిక్కడ సభ్యులు పలచన చేయకుండా జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఉంది. నేను యీ ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే యిటీవలకాలంలో యీ నేరాల సంఖ్య ఎంత పెరిగిందనేది చూసుకొని దానిని తగ్గించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారనేది మంత్రిగారు స్పష్టంగా చెప్పకుండా ఏదో వేగ్‌గా మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. దోపిడీలు చేస్తే శిక్షలు పడతాయనేది నేరస్థులకు భయం కలిగేలా చేయాలి. అందువల్ల దోపిడీలు చేసినవారిని పట్టుకొని శిక్షలు అమలుచేసారా? లేకపోతే అమలులో చట్టాలు అమలు వస్తే దానికి కారణాలు ఏమిటనేది మౌలికమైన ఆలోచనలు ప్రభుత్వం చేస్తే మంచిది. అంతేకాని పైపైన తేల్చివేస్తే లాభంలేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఇపుడు మంత్రిగారు యీ సభలో ఒక ఎం. ఎల్. ఏ. కు యీ దోపిడీల విషయంలో సంబంధం ఉన్నట్లు మాట్లాడారు. మంత్రిగారు అన్నమాటలను ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను గౌరవసభ్యులను ఏమీ అనలేదు. నేను అన్నది ఏమిటంటే బాల్ రెడ్డిగారికి తెలిసి ఉంటే నాకు ఎందుకు కంప్లయింట్ చేయలేదు అని అన్నాను. మఫ్టీలో కానిస్టేబుల్స్ యీ దొంగతనాలు చేస్తున్నారనే విషయం బాల్ రెడ్డిగారికి తెలిసినపుడు ఆయన నా దృష్టికి ఎందుకు తీసుకురాలేదు అన్నాను. అయినా గౌరవసభ్యులకు సంబంధం ఉంది అనే అర్థం వచ్చే మాటలు అని ఉంటే వాటిని ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మంత్రిగారు మాట్లాడిన దానిని ఎక్స్‌పంజ్ చేయడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ జాని :— ఈ నేషనల్ హైవేస్ మీద పెట్రోలు ఫోర్స్ క్రియేట్ చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేషనల్ హైవేస్ మీద దోపిడీలు అరికట్ట డానికి సర్కిల్ ఇనిస్పెక్టర్లు, సబ్ ఇనిస్పెక్టర్లు ఉన్నారు. వారికి వైర్ లెస్ సెట్స్, జీపులు కూడా యివ్వడం జరిగింది. ఈ విషయంలో జిల్లాలో పోలీసు ఆఫీసర్లతో మీటింగులు జరుగుతాయి. పెట్రోలింగ్ విషయంలో గౌరవసభ్యులు యింకా ఏమైనా సూచనలు యిస్తే వాటిని పరిశీలన చేస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్ ):—ఇపుడు మంత్రిగారు పెట్రోలింగ్ కోసము స్టాఫ్ ఉందని అన్నారు. మంత్రిగారు నేషనల్ హైవేస్ లో దోపిడీల విషయంలో పలచనచేసి దాటవేస్తున్నారు. అది సరైన విధానం కాదు. ఈ వైర్ లెస్ సెట్స్ జీప్స్ ఏర్పాటు చేసిన తరువాత గత 6 నెలలుగా యీ ప్రభుత్వం ఏమి ప్రగతిని సాధించింది. ఏమైనా యీ దోపిడీలను అరికట్ట గలిగిందా ? ఈ విషయంలో మంత్రిగారివద్ద ఏమైనా సమాచారం ఉందా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— నేను స్వయంగా క్రయిమ్స్ రెవ్యూ చేయడం జరుగుతుంది. జిల్లాలలోని ఎస్. పి. లతో మీటింగులు ఏర్పాటుచేసి విషయాలను తెలుసుకుంటాను. పోలీసు యంత్రాంగం యీ విషయంలో దోపిడీలను అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ సి. నర్సిరెడ్డి:— ఈ దోపిడీలను అరికట్టడంలో ఎంత ప్రగతిని సాధించిందీ మంత్రిగారు ఏమైనా స్వయంగా రెవ్యూ చేస్తున్నారా ? ఎస్. పి. లెవల్ లో రెవ్యూ కాకుండా మంత్రిగారే స్వయంగా శ్రద్ధతీసుకుంటే మంచిదని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—ఈ విషయంలో డి. జి. పి. తో యింకా యితర అధికారులతో అనేక విషయాలమీద చర్చలు జరపడం జరుగుతుంది, ఈ నేషనల్ హైవేస్ రాబరీల విషయం కూడా ఒక భాగంగా చర్చించబడుతుంది. పోలీసు అధికారులకు వైర్ లెస్ సెట్స్ అందివ్వడం వల్ల జీపులు అందివ్వడం వల్ల లాభం చేకూరుతున్నది.

## BUSINESS OF THE HOUSE

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, నేను ఒక విషయమై
ఎన్ఫోర్స్మెంట్ మోషన్ నోటీసు ఇవ్వడం జరిగింది. అదేమిటంటే ప్రభుత్వ 10-20 a.m.
పరంగా 'తెలుగు సమాచారం' అనే పత్రికను ప్రారంభించారు. దానిని ఉగాది నాడు ముఖ్యమంత్రిగారు ఆవిష్కరించారు. ప్రభుత్వపరంగా పత్రికను తీయడం, దానిని ముఖ్యమంత్రిగారు ఆవిష్కరించడం పట్ల మాకు అభ్యంతరం లేదు. అయితే ఎలాంటి పర్మిషన్ లేకుండా అది నడుస్తున్నది. ఇలాంటి విధానపరమైన నిర్ణయం తీసుకొన్నప్పుడు శాసన సభ సమావేశం జరుగుతున్నప్పటికీ శాసన సభ్యులకు తెలియజేయకుండా చేయడం నిరసించవలసిన విషయం. అంతేకాక ఇది వార పత్రికగా వుంటుందా, దిన పత్రిక అవుతుందా, మాస పత్రిక అవుతుందా త్రైమాసిక పత్రిక అవుతుందా అనేది ఏమీ లేదు. మొదటి సంచికలోనే విపరీతమైన

అడ్వర్ టైజ్ మెంట్ ఇవ్వడం జరిగింది, టెండర్స్ ప్రచురించడం జరిగింది. రిజిష్ట్రార్ ఆఫ్ న్యూస్ ప్రింట్స్‌నుంచిగానీ, పబ్లికేషన్స్ డివిజన్‌నుంచిగానీ, ఇలా కేంద్ర ప్రభుత్వంనుంచి కావలసిన పర్మిషన్స్ లేకుండా, పోలీసు కమిషనర్ నుంచి పర్మిషన్ లేకుండా, పత్రికను ఎక్కడ ప్రింటు చేస్తున్నారు మొదలైన వివరాలు తెలుపకుండా పత్రికను ప్రారంభించారు. దాని ధర 10 పైసలు పెట్టారు. పేపరు ఎక్కడనుంచి వచ్చింది, ఎక్కడ ప్రింట్ అవుతోంది అన్నది గుప్తంగా ఉంచారు. ఇలా చట్టవిరుద్ధంగా పత్రికను ప్రారంభించడం జరిగింది కాబట్టి ఈ విషయమై ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది, దీనిని ఈ వేళనే మీరు అనుమతించాలి. రూల్ 64 ను చదివి వినిపిస్తాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మీరు చెప్పదలచుకొన్నది ఛేంబర్‌కు వచ్చి చెప్పండి. హౌస్‌లో ఎజెండా ప్రకారం కార్యక్రమాలు నడుపుతాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు:— కార్యక్రమ నిర్వహణలో పొరపాటు జరిగింది. ఛేంబర్‌లోకి వచ్చి చర్చించవలసిన అవసరం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఎడ్జోర్న్‌మెంట్ మోషన్‌ను తిరస్కరించడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు:— నేను రూల్ 64 లో వున్నదానిని చదువుతాను, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— రూల్ పొజిషన్‌గానీ, ఇంకేమైనాగానీ హౌస్‌లో డిస్కస్ చేసే ప్రసక్తి లేదు. ఛేంబర్‌కు రండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు:— రూల్ 64 లో ఎలా ఉందో చదువుతాను. "Notice of an adjournment motion in triplicate addressed to the Speaker, the Minister concerned and to the Secretary shall be given to the Secretary one hour before the commencement of the sitting on the day on which the motion is proposed to be made." ఎడ్జోర్న్‌మెంట్ మోషన్‌ను రిజెక్టు చేయకుండా నన్ను ఛేంబర్‌లో కలువమనడం, ఇక్కడ నన్ను కూర్చోమనడం అర్థరహితంగా ఉంది. నేను చట్టబద్ధంగానే చెప్పాను. మీరు రిజెక్ట్ చేసే ఎందుకు రిజెక్ట్ చేసారో చెప్పండి. వ్యవహారం సరిగా నడిపించక నన్ను కూర్చోమ్మని, నేను మాట్లాడుతుంటే వినకుండా మరొక వ్యక్తికి అవకాశం ఇవ్వడం బాగాలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— రూల్స్ ప్రకారం రిజెక్టు చేసాను, హౌస్‌లో ఎనౌన్స్ చెసాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— నాకు చెప్పలేదు. రిజెక్టు చేసినట్టు నాకు సమాచారం పంపలేదు. ఇక్కడ క్వశ్చన్ అవర్ అయిపోగానే 304 వ నిబంధన క్రింద వున్న విషయాలను తీసుకొంటుండగా నేను లేచి ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ విషయం అడిగితే రిజెక్టు చేసానని అప్పుడు చెప్పారు. సభా వ్యవహారాలు సక్రమంగా నడవాలి. మేము చెప్పేది విని ఎడ్జోర్న్‌మెంట్ మోషన్‌ను

అనుసరించండి. ఎందుకంటే లక్షలాది రూపాయలు దుర్వినియోగమయ్యే అవకాశం వుంది. ఈ పత్రిక వల్ల ముఖ్యమంత్రిగారి గౌరవానికే కాకుండా, సభా గౌరవానికి కూడా భంగం వాటిల్లుతుంది. ప్రెస్ బిల్ మాదిరిగా వుంది. పరోక్షంగా ప్రెస్ పై రిస్ట్రిక్షన్స్ పెట్టడానికి ఈ పత్రికను నడుపుతున్నారు. పైదులుగారు ఏది చెపితే దానికి ప్రభుత్వం సై సై అంటోంది, ఒక హద్దూ, పద్దూ లేదు. మీరు ఎడ్జోర్న్‌మెంట్ మోషన్‌ను రిజెక్టు చేస్తే అందుకు కారణాలు ఏమిటో చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—రిజెక్టు చేయడానికి గల రీజన్స్ ఛేంబర్‌లో తప్ప హౌజ్‌లో చెప్పే ప్రసక్తి లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు:—మేము ఛేంబర్‌లోకి వచ్చే ప్రసక్తి లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అధ్యక్షా, ఎడ్జోర్న్‌మెంట్ మోషన్‌ను డిజలో చేసినట్టు తమరు ప్రకటించారు. ఇక విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ పత్రికను ప్రారంభించడం కూడా ఒక పాలసీ డిసిషన్ అన్నారు. పత్రికను ప్రారంభించాలనే డిసిషన్ పాలసీ డిసిషన్ కాదు. ఇది పాలసీ డిసిషన్ కాబట్టి, సభ్యులకు తెలియకుండా పత్రికను ప్రారంభించినందువల్ల సభా హక్కులకు భంగం కలిగింది కాబట్టి దానిగురించి చర్చించడానికి ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ తెచ్చామన్నారు. It is not a matter of urgent public importance. దానిని మూవ్ చేయడానికి వీలులేదు. ప్రతిది కూడా ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ రూపంలో తీసుకువస్తూ, వాటిని రిజెక్టు చేసినా కాలయాపన చేయడం భావ్యం కాదు. ఇది పాలసీ డిసిషన్ కాదు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో ఏ పని చేసినా శాసన సభలో ప్రస్తావించడం మంచిది కాదు. దీనిని మీరు రిజెక్టు చేసారు కాబట్టి దీనిని సమాప్తంచేసి రూల్ 304 కార్యక్రమానికి వెడితే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మూవ్ చేసిన దానిని డిజలో చేసానని చెప్పినా ప్రతిరోజూ ఈ విధంగా సభా కార్యక్రమాలకు భంగం కలిగించడం భావ్యం కాదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—సబ్జక్టు ప్రాధాన్యతను బట్టి ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది, దానిని రిజెక్టు చేసామని జనరల్‌గా మీరు చెప్పారు తప్ప అందుకు కారణాలు వివరించలేదు. కారణాలు చెప్పవలసిన అవసరం ఉంది. ఈ సబ్జక్టు తమ దృష్టికి వచ్చింది కాబట్టి కాల్ ఎటెన్షన్ క్రిందో, షార్టు నోటీస్ క్వశ్చన్‌గానో అడ్మిట్ చేసి నెక్స్టు వర్కింగ్ డే నాడు తీసుకోండి. మేము కూడా చాలా సీరియస్‌గా ఫీల్ అవుతున్నాం. ఇది ప్రధానమైన చర్చనీయాంశము, దయచేసి తమరు టైం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— రాజేశ్వరరావుగారు చెప్పిన విషయమై స్పీకర్ గారు రాగానే మాట్లాడడం జరుగుతుంది.

( అంతరాయము )

( శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్, శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి తదితర గౌరవ సభ్యులు మాట్లాడడానికి ఒక్కసారిగా లేచి నిలబడ్డారు )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—సభా కార్యక్రమాలలో లేనివి ఏవీ అనుమతించేది లేదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రాయణగుట్ట) :—నేను రూల్ 304 క్రింద ఒక నోటీసు ఇచ్చాను, సిటీలో ఫిల్మ్ స్టార్స్ కార్యక్రమం నడుస్తున్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది ఈరోజు రావచ్చు, రేపు రావచ్చు. ఎప్పుడైనా రావచ్చు.

( అంతరాయము )

నా అనుమతి లేకుండా ఏది మాట్లాడినా రికార్డులోకి పోదు.

( Interruptions )

10-30 a.m. రాఘవరెడ్డిగారు తప్ప ఎవరూ మాట్లాడడానికి వీలు లేదు.

( 304 )

(ఇంటరప్షన్)

ప్లీజ్ టేక్ యువర్ సీట్.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :—అధ్యక్షా, నేను ఇచ్చిన 304 ఏమి అయింది ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు ఇచ్చిన 304 ఎగ్జామిన్ చేస్తామని చెప్పాను.

శ్రీ అమానుల్లాఖాన్ :—ఎప్పుడు వస్తుంది అండి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఏదో ఒకరోజు తప్పకుండా వస్తుంది. ఈ సెషన్ అయ్యేలోగా ఎప్పుడో, సర్టెన్లీ ఇట్ విల్ కమ్.

(ఇంటరప్షన్స్)

శ్రీ అమానుల్లాఖాన్ :—డేట్ ఫిక్స్ చేయండి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— సెషన్ అయ్యేలోపల ఏదో ఒకరోజు వస్తుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :—శ్రీ అమానుల్లాఖాన్‌గారికి సమాధానం ఇచ్చారు. నేను గట్టిగా అరవలేనని నాకు సమాధానం చెప్పరా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:—అడిగినా అడగకపోయినా ఒక్కటేనండి. సభా కార్యక్రమం అనేటటువంటిది ఉంది. సభా సంప్రదాయం ఉంటుంది. దాన్ని

కాపాడవలసిన బాధ్యత నా ఒక్కడిదే కాదు, అందరిమీదా ఉంది. కనుక సభ్యులందరికీ రిక్వెస్టు చేస్తున్నాను. దయచేసి కూర్చోండి.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— 304 – కరువు నిధులపైన ఇచ్చాను. అది ఏమి అయింది ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అది అడగాల్సింది హౌసులో కాందడి. 304 ఇచ్చినట్లయితే దాని ఇంపార్టెన్సును బట్టి ఏదో ఒకరోజు వస్తుంది కూర్చోండి.

(ఇంటరప్షన్)

నథింగ్ గో ఆన్ రికార్డు.

శ్రీ ఎం. ఓంకార్ :—పాయింట్ అఫ్ ఆర్డర్. ఈ అసెంబ్లీ గొల చేసిన వారికేనా ? ప్రొసీజరు ప్రకారంగా...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరుఇచ్చిన కాల్ అటెన్షన్‌గాని,304 గాని ఏదైనా సబ్జెక్టు ఇంపార్టెన్సును బట్టి అది ఎలా లేదా డిస్ ఎలా చేయడం జరుగుతుంది, స్పీకర్ కు డిస్క్రిషన్ ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లో డిస్కస్ చేసే అవకాశం లేదండి.

శ్రీ ఎం. బాగారెడ్డి:—స్పీకర్ సార్, ఇప్పుడు గోల, అల్లరి అవసరంలేదు సంజీవరెడ్డి నగర్ పోలీసు స్టేషన్‌లో జరిగిన సంఘటనపై జుడిషియల్ ఎంక్వయిరీ జరిగి, చాలా రోజులు అయింది. కాబట్టి, గవర్నమెంటు ఆ రిపోర్టును పెడితే వారి బాధ్యత నిర్వర్తించినట్లవుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— స్పీకరుగారికి చెప్పడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్థనరెడ్డి (ఖైరతాబాద్):— దాని విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది? రిపోర్టు పెడతారా లేదా ఏమి చర్య తీసుకున్నారో తెలియాలి కదా?

(ఇంటరప్షన్స్)

## MATTER UNDER RULE 304 "TEACHERS DHARNA"

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, అసలు ఈ సమస్యను చెప్పడానికి నేను చాలా సిగ్గు పడుతున్నాను. విద్యాశాఖమంత్రిగారు ఈ ప్రభుత్వాన్ని, తెలుగుదేశం ప్రభుత్వాన్ని పడగొట్టాలని నిర్ణయించుకున్నారో ఏమో గాని నాకు అర్థం కావడం లేదు. ఉపాధ్యాయులు, కాలేజీ లెక్చరర్లు వారి సమస్యలను విద్యాశాఖ మంత్రిగారు పరిష్కరించడం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినది కూడా జీవోలు

ఇవ్వకుండా, ఆ ఇచ్చిన జీవోలు అమలు జరగకుండా ఉన్నాయి. మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది మంది ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా అసలు ఆ వ్యతిరేకతను కావాలని సృష్టించడం జరుగుతున్నది. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకం కమ్మని చెప్పేటటువంటి ధోరణి తప్ప ఏమాత్రం డెమక్రాటిక్‌గా లేదు ప్రభుత్వం తన ఆధీనంలో ఉన్నటువంటి అధ్యాపకుల యెడల ప్రవర్తించాల్సిన తీరుతో ప్రవర్తించడం లేదు. గత సంవత్సరం నుంచి రగులుతున్నటువంటి సమస్య. గత సంవత్సరం సమస్య మీద వారు ఒప్పుకున్నారు. ఒప్పుకున్నటువంటి సమస్యలను కూడా వారు పరిష్కరించడానికి సిద్ధంగా లేరు. కనీసం వారి లీవ్ వాక్ డ్యూ సమస్యను, అట్లాగే కాలేజీ లెక్చరర్ల సమస్యగాని, అట్లాగే అధ్యాపకుల యొక్క ఎడెడ్ కాలేజీ టీచర్లకు సంబంధించి గ్రాంట్ల విషయం గాని పరిష్కరించాలి. ఎడెడ్ కాలేజీ టీచర్లకు ఇంతవరకు గ్రాంట్లు ఇస్తుండేది. మూడు నెలల నుంచి జీతాలు లేవు. లబో దిబో మొత్తుకుంటున్నారు. అసలు జీతాలు లేవు. అనగా, అనగా, మొన్న జీతాలు ఇవ్వండని ఆర్డరు ఇచ్చారు. ఆ ఆర్డరు ఇవ్వగా మొన్న 19వ తారీఖున ట్రెజరీ వారిని బిల్లులను అడ్మిట్ చేయవద్దని ఇంకో ఆర్డరు దాని వెనక పంపారు. ఆ రకంగా రెండు మూడు నెలల నుంచీ ప్రభుత్వం సమస్యను సృష్టిస్తూనే ఉంది. దీని వల్ల ప్రభుత్వానికి ఏమి లాభం వస్తుందో నాకు అర్థం కావడం లేదు. ఎంత అర్థం చేసుకోవాలన్నా అర్థం కావడం లేదు అందుకని నేను కొన్ని విషయాలు తమ దృష్టికి తేదలచుకున్నాను. 1986, మార్చి నెలలో కొన్ని సమస్యలపై ఒప్పందం చేసుకున్నారు. వారికి కొన్ని జీవోలు ఇచ్చారు. కాని వాటిని అమలు చేయకుండా ఊరుకుంది.

10-40 a. m. నేను యింతకు ముందే చెప్పినట్లుగా 3 మాసాల నుండి ఎయిడెడ్ టీచర్స్‌కు జీతాలు లేవు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఈ మూడు మాసాల జీతాలు రాలేదు. మార్చిలో యిచ్చిన ఆర్డర్స్‌ను కూడా అమలుపరచలేదు. కరువుభత్యం, ఇంక్రిమెంట్ మొదలగు వారికి రావలసిన ఎరియర్స్‌ను యిచ్చే స్థితిలో ప్రభుత్వం లేదు. ఏవో కారణాలను చూపిస్తూ చెల్లించవలసిన బకాయిలను చెల్లించలేదు. ఆరు కోట్ల రూపాయల బకాయిలను చెల్లించవలసి వుంది. మంత్రిగారు మరి ఎప్పటికి చెల్లిస్తారో తెలియదు. ఆ విషయం అలా వుంది. మరో విషయం ఏమంటే ఎయిడెడ్ టీచర్స్‌కు పేస్కేల్స్ వర్తింపచేయడం లేదు. ఇంటీరియం రిలీఫ్ కూడా యివ్వలేదు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను రాష్ట్రీయకరణ చేసి ప్రభుత్వోపాధ్యాయులుగా పరిగణించారు. ప్రభుత్వం దానికి అనుగుణంగా ఇప్పటి వరకు పూర్తి జీ.వో. ను యివ్వలేదు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు రావలసిన ప్రమోషన్స్‌ను ఆపివేశారు. 1100 మండలాలలో యం.ఇ.వో.లను నియమించారు, కానీ ఒక్కరికి కూడా ప్రమోషన్ యివ్వలేదు. ఎందుకు ప్రభుత్వం వారు యిలా చేస్తున్నారో అర్థం కాదు. అర్హత వున్న ఉపాధ్యాయులకు 15 సంవత్సరాలు పూర్తి కాగానే ఎకౌంట్స్ టెస్టు పెట్టి పాస్ కావడానికి 2 సంవత్సరాల గడువు యిచ్చి స్కేల్ పెంచుతామని అన్నారు. ఇప్పటికి అట్లాంటి ఉత్తర్వులు యిచ్చారు. భాషా పండితులు, బి.ఎ. పాస్ కాకపోతే పండిట్ పరీక్షకు కూర్చోడానికి అర్హులు కారని ఎగ్జామినేషన్స్ కమిషనర్‌గారు

ఆదేశాలు యిచ్చారు. స్పెషల్ టీచర్స్‌ను 3 సంవత్సరాల తర్వాత రెగ్యులరైజ్ చేస్తామని అన్నారు. అలాంటిది, యిప్పటికి కూడా భాషా పండితులకు గానీ, పి.ఇ.టి. టీచర్స్ గాని రెగ్యులర్ పోస్టులు యివ్వలేదు. అదనపు గ్రేడ్ యివ్వాలని కోర్టుతీర్పు ఇచ్చిన సందర్భాలలో కూడా ప్రభుత్వం ఖాతరు చేయడం లేదు. కాలేజి లెక్చరర్స్ విషయం చూస్తే, వారికి సమ్మెకాలానికి సంబంధించి ఇంక్రిమెంట్ కూడా దెబ్బ తింటున్నది. ఎందుకు ఆ విధంగా చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. విద్యాశాఖా మంత్రిగారు లెక్చరర్స్ మీటింగ్‌లోను, తదుపరి 11–7–86 నాడు విద్యాశాఖా కార్యదర్శిగారు పార్టీ మీటింగ్‌లోను లీవ్ నాట్ డ్యూ నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లు ప్రకటించారు. 4–4–86 నాటి ఒప్పందంలో స్కూల్ టీచర్స్‌కు యిచ్చిన పద్ధతిలోనే కళాశాలల లెక్చరర్స్‌కు కూడా లీవ్ నాట్ డ్యూ యిస్తామని వ్రాసి యిచ్చారు. ఐతే అక్టోబర్ 26 నుండి స్కూల్ టీచర్స్‌కు లీవ్ నాట్ డ్యూ వర్తింపచేశారు, కానీ లెక్చరర్స్‌కు వర్తింపచేయలేదు. లీవ్ నాట్ డ్యూను తక్షణమే లెక్చరర్స్‌కు వర్తింపచేయాలి. లేనిచో యిది సవ్యమైన పని కాదనే విషయాన్ని మీ ద్వారా విద్యాశాఖా మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను.

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్షస్థానంలో వున్నారు.)

ఉపాధ్యాయులపై విధింపబడిన పోలీస్ కేస్‌లను యింకా తీసివేయలేదు. సమ్మె ముగిసిన నాడు, ఆ పోలీస్ కేస్‌లు అన్నింటిని ఎత్తివేస్తామని హామీ యిచ్చారు. ఆ విషయంలో ఇంకా ఏమీ చర్య తీసుకోలేదు. విక్టిమైజేషన్ వుండదని అన్నారు. కానీ యిప్పటికి వుంది. ప్రభుత్వోద్యోగులను శత్రువులుగా చూసే పద్ధతి ఏ ప్రభుత్వంలో చూశారో, ఏ ఎడ్మినిస్ట్రేషన్ ప్రకారం ఇదంతా జరుగుతోందో మాకు అర్థం కావడం లేదు. ఏవన్నా పొరపొచ్చాలు వచ్చినప్పటికి వెంటనే సర్దుకొని ఎడ్మినిస్ట్రేషన్ సాఫీగా జరిగేలా చూసుకోవాలి. మరో సమస్య ఏమిటంటే ఉపాధ్యాయులకూ, ప్రభుత్వానికి మధ్య నలిగి విద్యార్థులు కూడా బాధపడుతున్నారు. విద్యార్థులకు నష్టం జరుగుతోంది విద్యా మంత్రిగారు వచ్చిన మొదటి దశలో పుస్తకాలను సకాలంలో ప్రచురిస్తామనీ, పరీక్షలను సక్రమంగా జరిపిస్తామనీ, సముచితమైన చర్యలను తీసుకుంటామనీ అన్నారు. కానీ ఎందుకో మరి లెక్చరర్స్ మీద కక్ష కట్టారు. తాను లెక్చరర్ నుండి ఈ పదవికి వచ్చినప్పటికీ, ఎందుకో మరి వారి మీద కక్ష కట్టి దాన్ని తీర్చుకోవాలని చూస్తున్నారు. ఏ రూపంలో ఎవరు చెప్పిన వారి మనసుకు ఎక్కడం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినప్పటికీ వారి మనసుకు ఎక్కకపోవడం విచిత్రమైన విషయం. వీరిపైన కక్ష తీర్చుకోవలసిందే అనే పద్ధతిలో విద్యామంత్రి వ్యవహరిస్తున్నారు. వారు ఈ విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో దయచేసి యిప్పటికైనా చెప్పి ఈ సమస్యలను యిప్పుడయినా పరిష్కరించుతారని ఆశిస్తున్నాను. 3, 4 లక్షల మందికి సంబంధించిన సమస్య కనుక దీన్ని సాఫీగా పరిష్కరించి సముచితంగా నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:— అధ్యక్షా, ఈ టీచర్స్‌కు సంబంధించి గత రెండు సంవత్సరాల కాలం నుంచీ అనేక సార్లు ఈ సభలో ప్రస్తావించడం జరిగింది. 1985, సెప్టెంబర్ నెలలో ప్రభుత్వం వారు ఒక జీవో ను యిస్యూ చేశారు; 44 ప్రయివేట్ కాలేజెస్‌ను ఎయిడెడ్ కాలేజెస్‌గా చేస్తున్నట్లుగా. అప్పుడు ఆ కాలేజెస్‌కు ఎయిడ్ పొందే అర్హత వుండబట్టి అలా చేయడం జరిగిందని అనుకుంటాను. ఎయిడెడ్‌గా చేసిన తరువాత, గ్రాంట్స్ రిలీజ్ చేయకుండా అనేక విషమషరతులను యింపోజ్ చేసి ఆ షరతులను ఫుల్‌ఫిల్ చేస్తే కానీ గ్రాంట్స్‌ను యివ్వము అని అంటున్నారు. కాలేజ్‌కు 22 ఎకరాల స్థలం కావాలి అంటున్నారు, గ్రాంట్స్ యివ్వకుండా వుండడానికి కావలసిన షరతులన్నీ పెట్టారు. ఒక ఎకరం స్థలం అయినా లేకుండా ప్రభుత్వ కళాశాలలను మొదలు పెట్టిన ప్రదేశాలు కూడా కొన్ని వున్నాయి. ముఖ్యమంత్రిగారు నిమ్మకూరులో ప్రారంభోత్సవం చేసిన కాలేజ్ (గవర్నమెంట్) స్థలం ఎకరం కూడా లేదు. 22 ఎకరాల స్థలం చూపెడితేనే గ్రాంట్స్ రిలీజ్ చేస్తామని అనడం అన్యాయం అని మనవిచేస్తున్నాను. మొదట్లో అలా యిన్‌సిస్ట్ చేయకుండానే ఎయిడెడ్ కాలేజెస్‌గా పర్మిషన్ యివ్వడం జరిగింది. 7–8 సంవత్సరాల కాలం కాలేజెస్ నడవడం కూడా జరిగింది. 22 ఎకరాల స్థలం చూపించండని యిప్పుడు అనడం అన్యాయం, కాలేజ్‌కి అంత స్థలం అనవసరం. ఆ స్థలం ఏ వ్యవసాయ భూమి గానో, ఇళ్ల స్థలాలలో ఉపయోగపడడం ధర్మం. స్థలాన్ని అలా వేస్టు చేయడం మంచిది కాదు. ఇప్పుడు 10 ఎకరాల స్థలం వుండాలని అంటున్నారు. అంత స్థలం కూడా అనవసరం. గ్రాంట్స్‌ను ఎవాయిడ్ చేయడానికే ఆ కండిషన్ విధించారు. రెండవ కండిషన్ ఏమంటే, మేనేజ్‌మెంట్ వారు కార్పస్, ఫండ్‌ను డిపాజిట్ చేయడంలో డిపాజిట్‌లో లోటు వుంటే, ఆ కారణంతో కూడా గ్రాంట్స్‌ను రిలీజ్ చేయము అని అంటున్నారు. మేనేజ్‌మెంట్ వారు డిపాజిట్ చేయడంలో లోటు వుంటే, యింత కాలం వూరుకోని, లెక్చరర్స్ నిమిత్తం, గ్రాంట్స్ రిలీజ్ చేసేది ఆపడం ఏమి సబబు? అది లెక్చరర్స్ తప్పు కాదు, స్టాఫ్ తప్పు కాదు. అందుకోసం లెక్చరర్స్‌ను యిబ్బంది పెట్టడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. ఆయొక్క జీవోను యిస్యూ చేసినప్పటి నుండి మేనేజ్‌మెంట్ వారు పొత్తుగా జీతాలు యివ్వడం లేదు. అప్పటివరకూ ఏదో అర్ధ భాగమో, నాలుగవ వంతో అయినా యిచ్చే వారు. గవర్నమెంట్ వారు గ్రాంట్ యిన్ ఎయిడ్ అడ్మిట్ చేసిన దాన్ని, నిలిపి వేశాక, క్రొత్త నీరు వచ్చి పాత నీరు కొట్టుకు పోయిన విధంగా, అంతకు ముందు కొంతమొత్తమైనా వస్తున్న జీతం అసలే రాకుండా పోయింది. ఇప్పటికి ఒకటిన్నర సంవత్సరం దాటిపోయింది. ఎన్నిసార్లు అడిగినా, మినిస్టర్‌గారు 'దీన్ని కన్‌సిడర్ చేస్తాము, రిలీజ్ చేస్తాము' అని అంటున్నారు. ప్రభుత్వం వారు పెట్టిన విషమ షరతులన్నింటినీ కంప్లై చేసిన యిన్‌స్టిట్యూషన్స్ విషయంలో, ఎయిడ్‌ను రిలీజ్ చేయండని ఆర్డర్స్ మాత్రం యిచ్చారు. ఆర్థిక కారణాల వల్ల మనీ యింకా రిలీజ్ కాలేదు. అదేమిటని అడిగితే, 1–9–85 నుండి రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో యిస్తామని యిదే హౌస్‌లో ఒకసారి సెలవిచ్చారు.

అప్పుడే సంవత్సరంన్నర దాటిపోయింది. ఒకటి, రెండు కాలేజెస్ విషయం కాదు-44 కాలేజెస్‌కు సంబంధించిన విషయం యిది. ఇంత మంది లెక్చరర్స్ ఎలా గెటాన్ కాగలరు? వారికి కనీసం అప్పు అయినా యివ్వకపోతే, ఎలా జీవించగలరు? ఎలా పని చేయగలరు? ఎడ్యుకేషన్ మినిష్టర్ గారు మానవతా దృక్పథంతో ఆలోచించాలని వారికి అపీల్ చేస్తున్నాను. మా నియోజకవర్గంలోనే యిలాంటి కాలేజెస్ రెండు వున్నాయి. సంవత్సరంన్నర నుండి జీతాలు లేక చాలా అవస్థలు పడుతున్నారు. మేనేజ్‌మెంట్‌ను ఒత్తిడి చేసి వారిచేత జీతం యిప్పించడానికి ఈ ప్రభుత్వానికి అధికారం లేదు-దమ్ములేదు - తాహతు లేదు. మీ జీవో. ఫలితంగా మేనేజ్‌మెంట్ వారు కంప్లీట్‌గా జీతాలు చెల్లించడం మాని వేస్తే, యింతవరకు మీరు డబ్బు రిలీజ్ చేయడం లేదు. వాళ్లు యిస్తారంటూ వీళ్లు, వీళ్లు యిస్తారంటూ వాళ్లు, ఈ పద్ధతిలో 'అమ్మ పెట్టమా పెట్టదు. అడుక్కు తిననూ తిననివ్వదు' అనే పద్ధతిలో ప్రభుత్వం నానా యిబ్బందులు పెడుతున్నదని మనవి చేస్తున్నాను. అందువల్ల యిస్యూ చేసిన జీవో. ప్రకారంగా యిన్‌స్టిట్యూషన్స్‌కు గ్రాంట్స్ రిలీజ్ చేయడం, న్యాయం, ధర్మం. ప్రభుత్వం యింకా వారి ఓపికతో చెలగాటం ఆడకూడదు. మధ్యలో విద్యార్థులు కూడా దెబ్బతింటున్నారని మనవి చేస్తున్నాను. మీ నార్మ్స్ ప్రకారం మేల్స్ అయితే 5 సంవత్సరాలు, ఫిమేల్స్ అయితే 3 సంవత్సరాలు రన్ చేసిన యిన్‌స్టిట్యూషన్స్‌కు గ్రాంట్స్ కొరకు ఎలిజిబిలిటీ వుంటుంది. అలా ఎలిజిబిలిటీ ఎటయిన్ చేసిన యిన్‌స్టిట్యూషన్స్ మన రాష్ట్రంలో 100 వున్నాయి. వాటికి గ్రాంట్స్ యిన్ ఎయిడ్ రిలీజ్ చేయవలసిన అవసరం వున్నది. 'మా బడ్జెట్ భారిగా వుంది. కేంద్ర కంటే ఎక్కువగా వుంది. కొన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా వుంది' అని చెబుతున్నారు. అలా చెప్పడం వలన ప్రయోజనం లేదు. కానీ బడ్జెట్ కేటాయింపులో ఈ టీచర్స్‌కు ఎంత దక్కుతుంది. ఎంతవరకు టీచర్స్‌కు అవకాశాలు కల్పించగలరు అనేది కొలతబద్దగా వుంటుంది. ఎయిడెడ్ టీచర్స్‌ను, స్టాఫ్‌ను అడ్మిట్ చేస్తున్నామని ఒక జీ. వో., గ్రాంట్స్‌కు సెక్షన్స్‌ను అడ్మిట్ చేస్తున్నామని ఒక జీ.వో. స్కూల్స్‌ను గ్రాంట్సుతో కంటిన్యూ చేస్తామని ఒక జి.వో. ఇచ్చారు. ఎయిడెడ్ టీచర్స్‌కు, సెక్షన్స్‌కు. స్కూల్స్‌కు కూడా ఎయిడ్ లేకుండా, జీతాలు లేక నానా బాధలు పడుతున్నారు. ప్రభుత్వం పిసినారితనంతో డబ్బు యివ్వకుండా వుండడం ధర్మం కాదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, ధర్మారావుగారి ప్రశ్న, మా ప్రశ్న వేరు. కాలేజెస్‌కు ఎయిడ్ యివ్వండని, ధర్నా చేసిన లెక్చరర్స్ విషయం నేను మాట్లాడాను. ధర్మారావుగారు, నేను మాట్లాడిన విషయాలలో తేడా వుంది.

శ్రీ ఎ. ధర్మారావు:—కాలేజ్ స్టాఫ్ ఏజ్ వెల్ ఏజ్ ఎయిడెడ్ స్కూల్స్- 10-50 a. m.
ఈ ఎయిడెడ్ స్కూల్స్ టీచర్స్‌కి ప్రభుత్వం సమ్మెలు, ఆందోళనల తరువాత ఒక అగ్రిమెంటుకి వస్తుంది తప్ప వాటిని అమలు చేసే విషయములో చర్యలు తీసుకోకపోయేటప్పటికి, మరల వాటి కోసం వారు సమ్మెకు పూనుకోవలసిన పరిస్థితి రావడం దురదృష్టకరమైన విషయమని మనవి చేస్తున్నాను. అందుచేత

ఈ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఐడియల్‌గా ఉండాలి, ముఖ్యముగా, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఐడియల్‌గా నడవాలి కాని ఈ రకంగా మందకొడిగా నడవడం మంచది కాదని, మంత్రిగారు ఇప్పటికయినా కుదుర్చుకొన్న అగ్రిమెంట్సును ఫుల్‌ఫిల్ చేసి గ్రాంట్సు రిలీజ్ చేస్తారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు) :— అధ్యక్షా, 4-4-1986 తేదీ సాయంకాలం 3-30 గంటలకు విద్యాశాఖ కార్యదర్శి ఛాంబరులోను, సాయంకాలం 5-30 గంటలకు విద్యాశాఖ మంత్రి ఛాంబరులోను ఎఫ్.ఎ.పి.సి.టి.ఎ. ప్రాతినిధుల సమావేశంలో జరిగిన చర్చల సంగ్రహ రికార్డుల ప్రకారంగా (ఈ రికార్డులు ఎఫ్.ఎ.పి.సి.టి.ఎ. ప్రతినిధులకు అందజేయడం జరిగింది) 13 డిమాండ్లు అమలు పరచడానికి ఒప్పుకోవడం జరిగింది. ఏడు డిమాండ్లు తదుపరి పరిశీలనకు ఒప్పుకోవడమయింది. 11 డిమాండ్లను త్రోసిపుచ్చడమయింది.

సమ్మె కాలాన్ని డ్యూటీ కాలంగా పరిగణించడానికి సంబంధించిన డిమాండుకు సంబంధించి పాఠశాల ఉపాధ్యాయులకు కల్పించి సెలవు సౌకర్యాన్ని కళాశాల ఉపాధ్యాయులకు అనగా 7 రోజులు ప్రత్యేక అవసర సెలవుగాను, మిగతా కాలాన్ని ఆర్జిత సెలవుగాను కల్పించడమవుతుందని తెలియజేశారు. ఆర్జిత సెలవులేని పక్షంలో ఆ కాలానికి జీతం లేకుండ అసాధారణ సెలవుగా పరిగణిస్తారు.

4-4-1986 తేదీన జరిగిన చర్చల సంగ్రహ రికార్డు ప్రకారంగా కళాశాల ఉపాధ్యాయుల సమ్మె కాలంలో వారిపై దాఖలయిన కేసుల ఉపసంహరణకు గురించి హామీ ఏది ఇవ్వలేదు. అయినప్పటికి ఈ విషయం పరిశీలనలో ఉన్నది.

అమలు పరచడానికి ఒప్పుకొన్న 13 డిమాండ్లలో 8 డిమాండ్లపై తీసుకొనే చర్యలకు తుది రూపమివ్వడమయింది.

(1) కళాశాల ఉపాధ్యాయులకు ఎస్.సి.ఇ.ఆర్.టి. విశ్వ విద్యాలయాల (15 వ అంశం) ద్వారా నియత కాలిక పునశ్చరణ తరగతులు నిర్వహించడం.

(2) ఎయిడెడ్ కళాశాలలో పనిచేస్తున్న వారికి ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులతో సమానంగా కుటుంబసంక్షేమ ప్రోత్సాహకాలను విస్తరింపచేయడం (26 వ అంశం).

3. 1982-83 నుంచి నేటివరకు అనావృష్టికి గురైన ప్రాంతాలలోనే కళాశాలలకు బోధనా రుసుం తిరిగి చెల్లించడం (27 వ అంశం).

4. కళాశాల సర్వీసు కమీషను పటిష్టవంతంగా పనిచేయడం (28 వ అంశం).

5. ప్రాక్టికల్సు నిర్వహించని ఇంటర్మీడియట్ విద్యార్థులకు తిరిగి ప్రాక్టికల్సు నిర్వహించడం (10 వ అంశం).

6. ఉపాధ్యాయుల బదిలీ (11 వ అంశం).

7. ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న కళాశాలలలోని లెక్చరర్ల ఇంటర్-సీనియారిటీ జాబితా ప్రకటించడం (12 వ అంశం).

8. అన్ని విశ్వ విద్యాలయాలలో ఏకీకృత పనిభార విధానం (13 వ అంశం).

వారి 5 కోర్కెలకు సంబంధించిన చర్య చురుకుగా పరిశీలించడమవుతుంది. త్వరలోనే వాటికి తుదిరూపమిస్తారు.

పునః పరిశీలించాలని అంగీకరించిన 7 కోర్కెలలో, బ్యాంకుల ద్వారా జీతాల చెల్లింపును క్రమబద్ధం చేయడం (18 వ అంశం) అనే కోర్కెకు తుది రూపమివ్వడమయింది. మిగతా 6 కోర్కెల విషయంలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇవి అతి త్వరలో పరిష్కారమవుతాయి. కళాశాల ఉపాధ్యాయుల కోర్కెల విషయంలో అవసరమయిన చర్యలను ప్రభుత్వం తీసుకుంటూనే ఉందని యిందుమూలంగా విశదమవుతుంది. విద్యా సంవత్సరం ఆఖరులో ముఖ్యంగా పబ్లికు/విశ్వవిద్యాలయ పరీక్షలు జరుగుగవలసిన ఈ సమయంలో కళాశాల ఉపాధ్యాయులు ఆందోళనకు దిగవలసిన అవసరం లేదు.

పాఠశాల ఉపాధ్యాయులు :

ఉపాధ్యాయుల సర్వీసు షరతులకు సంబంధించి వివిధ కోర్కెలను ఉపాధ్యాయుల సంఘం కొన్ని సమస్యలను ఎప్పటికప్పుడు దృష్టికి తీసుకొస్తూనే ఉంది. 6—3—1986 తేదీ నుండి నిరవధిక సమ్మెకూడా చేసింది. వివిధ స్థాయిల్లో ఉపాధ్యాయుల సంఘాలతో వారి కోర్కెల విషయమైన 13-3-1986 నుండి 24-3-1986 వరకు చర్చించడం జరిగింది. వారి కోర్కెలలో 25 కోర్కెలను పరిశీలించడానికి ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వం తదనుసారంగా వారి కోర్కెలను పరిశీలించి 19 కోర్కెల విషయంలో ఉత్తరువులను జారీ చేయడం కూడా జరిగింది. మిగిలిన 6 కోర్కెలు పరిశీలనలో వున్నాయి. విద్యా చట్టాన్ని సవరించాలన్న అంశం కూడా వారి కోర్కెల్లో ఒకటి. ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) బిల్లును ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెడుతున్నాం. మిగిలిన 5 కోర్కెలు విపరీతమయిన ఆర్థిక భారంతో కూడుకొని వున్నందున, యితర శాఖలతో సంప్రతించి వాటిని పరిశీలిస్తున్నాం. అతి త్వరలో ఉత్తరువులు జారీ అవుతాయి. అంగీకరించిన కోర్కెలకు అదనంగా ఉపాధ్యాయుల సంఘాలు కోరిన మరో 3 కోర్కెలకు సంబంధించి ప్రభుత్వం ఉత్తరువులు కూడా జారీ చేయడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :— నేను ఈ డిమాండ్స్ వివరాలలోకి పోదలచుకో లేదు. ముఖ్యముగా రాఘవరెడ్డిగారు కొన్ని విషయాలు ధర్మారావుగారు

అదనపు విషయాలు చెప్పారు. ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం యొక్క అవగాహన, అప్రోచ్ మారవలసి ఉన్నది. ఇవి మేము గత ఏడెనిమిది మాసాలుగా అనేక సందర్భాలలో మాట్లాడుతూనే ఉన్నాము. వీరు అదే విధంగా వేగ్‌గా నెంబర్స్‌తో సహా ఎన్ని కోర్కెలకు ఎన్ని కోర్కెలు సుమారుగా ఇంతవరకు అంగీకరించినవి చెపుతూ వస్తున్నారు. ఏ ఉపాధ్యాయుడు గాని, ఏ చిన్న ఉద్యోగి కాని కావాలని తమ ఇబ్బందులు పెంచుకోడానికి పని లేకుండా ఆందోళనకు దిగుతారనే పద్ధతిలో చాలా కాలం నమ్మించడానికి ప్రయత్నం చేయడం అంత మంచిది కాదని చెప్పి మనవి చేస్తున్నాను; ఇందులో కక్ష సాధింపు చర్యలు అనేటటువంటి మాట కీలకమైనది. ఆ ధోరణి ప్రభుత్వానికి ఉండకూడదు. ఆ మార్పు రాలేదు. కేసుల విషయం వచ్చేటప్పటికి అన్‌లాఫుల్ అసెంబ్లీ అన్నారు. సమ్మె చేసిన సందర్భములో ఉపాధ్యాయులు పది మంది ఒక చోట ఉంటే అన్‌లాఫుల్ అసెంబ్లీ అయినంత మాత్రాన అక్కడ శాంతిభద్రతలకు వచ్చిన ప్రమాదం లేదు. ఎన్నో ఖూనీలు జరిగినటువంటి సందర్భాలలో అనేక మంది మీద పెట్టినటువంటి కేసులు ఉపసంహరించుకున్నప్పుడు ఒక మామూలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యారంగానికి సంబంధించిన వారి మీద ఉపసంహరించుకోడానికి ఏమి అడ్డం? ఇంకో డిపార్టుమెంట్ చూసుకోవలసిన విషయమని ప్రభుత్వం తరపున విద్యాశాఖ మంత్రిగారు అనడం న్యాయం కాదని నేను మనవిచేస్తున్నాను. ఇప్పటికయినా వారి దృక్పథం మారవలసిన అవసరం ఉంది. వారి దృక్పథం మారవలసిన అవసరం ఉందని చెప్పి అనేక సందర్భాలలో మాట్లాడుతున్నారు. వారి దృక్పథం మారవలసి ఉంటే బలవంతముగా మార్చడం అణచివేత ద్వారా మార్చడం మానవునికి అసాధ్యమైన విషయం, అందుకని దృక్పథం మార్చుకొని ఈ కక్ష సాధింపు చర్యలు అనేక సందర్భాలలో చెప్పాము. ప్రత్యేకమైన విషయాలు ఉన్నాయి. కావాలని భార్యాభర్తలను విడదీసి బదిలీలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రతి ఒకటి ప్రభుత్వానికి తెలియనక్కరలేదు. ప్రభుత్వం జరుగుతున్న అన్ని చర్యలకు స్థూలంగా బాధ్యత వహించవలసి ఉంటుంది. ఈ విధంగా గుంటూరు మహిళా కళాశాల నుంచి ఉద్యమములో పాల్గొన్న నేరానికి దూర దూర ప్రాంతాలకు విసిరివేసిన సందర్భాలు ఉన్నాయి. ఆర్థిక సమస్యలే కాకుండా అణచివేత చర్యల విషయమునకు వచ్చినప్పుడు వారి దృక్పథం మారవలసిన అవసరం ఉంది. అదే విధంగా సంవత్సరాల తరబడి బకాయిలు చెల్లించడానికి మా దగ్గర డబ్బులు లేవంటే ఎవరి బాధ్యత? అందువల్ల సమస్యలను తీర్చ గలిగిన ధోరణిలో ప్రయత్నం చేయాలి. నాలుగైదు కీలకమైన డిమాండ్స్ ఏవయితే ఉన్నాయో వాటిని అంగీకరించడం జరగలేదు. ఈ సందర్భములో తమ ద్వారా ఈ సభ దృష్టికి ఒక విషయం తేదలచుకొన్నాను. మా వాడికి అన్నీ మంచి లక్షణాలే ఉన్నాయి ఒక్క రెండు లక్షణాలు తప్ప అని వెనకటికి ఎవరో అన్నారుట. ఆ రెండూ ఏమిటంటే వాడికి తెలియదు, ఒకరు చెపితే వినడు అని. అందువల్ల మిగతా 98 లక్షణాలు నశించి పోతున్నాయి. సమస్యలు పరిష్కరించడం అంటే అతి ముఖ్యమైన, కీలకమైన మూడు నాలుగు పరిష్కరించకుండా మిగతా వాటిని పరిష్కరించామని సంఖ్యను గనక ఇక్కడ చెప్పినట్లయితే

దాని వల్ల ఉపయోగం లేదు. ఈ చర్చ చాలా రోజులు ఈ విధంగా కొనసాగడానికి విద్యారంగం నిర్వీర్యం కావడానికి, ఇది ఒక రకమైన సంక్షోభములో పడిపోవడానికి కారణభూతం అవుతుందని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అందువల్ల తక్షణమే తగు పాజిటివ్ చర్యలు తీసుకోవాలని చెప్పి తమ ద్వారా మంత్రిగారికి మరొకసారి మనవి చేస్తున్నాను.

శ్రీ నర్రా రాఘవరెడ్డి:— ఇప్పుడు మంత్రిగారు కనీసం వారిని పిలిచి మాట్లాడడం కూడా లేదనే వైఖరి ఎందుకు వస్తోంది ? ఇక్కడ మాకు అర్థం కానిది ఏమిటంటే అధ్యాపకుల సంఘాల వారిని పిలిచి మాట్లాడను, ఎందుకంటే నేను అట్లాంటి ఒట్టు పెట్టుకున్నాను. ఈ నాలుగు గోడల మధ్య ఈ కుర్చీలో కూర్చుంటాను, వారితోటి నాకు ఎలాంటి సంబంధం లేదు అంటే కక్ష సాధింపు ఒక పొలిటీషియన్‌కి ఉండడం మేము ఎక్కడా చూడలేదు. అట్లాంటిది ఒక ఉద్యోగికి చెల్లుతుంది, పోయినా ఉన్నా నా ఉద్యోగం నాకు ఉంటుంది అనుకుంటాడు. రాజకీయాలలో ఇట్లాంటి పద్ధతి ఎందుకు ఉందో మాకు అర్థం కావడం లేదు. అసలు టీచర్స్‌ని ఫొటోలు దించడానికి, కోళ్ల ఫారమ్ లెక్కలకు పంపి ఎంతో క్రైమ్ వేస్టు చేస్తున్నారు. పిల్లల ఎడ్యుకేషన్‌కు ఎంతవరకు ఉపయోగించుకుంటున్నాము అనేది ఆలోచిస్తే అది మరొక సమస్య. అందుకొరకు ఇట్లాంటి విషయాలలో కనీసం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. మీరు ఇప్పుడు చెప్పినది ఎన్ని ఒప్పుకున్నారు. ఎన్ని పరిశీలనలో ఉన్నాయి అనేది. కొన్ని చేస్తున్నాము, కొన్ని చేశాము అని చెప్పారు. మేము చెప్పిందానికి వారు దేనికి ఆన్సర్ ఇవ్వకుండా జనరల్‌గా ఒక్క మాటచెప్పి అయిపోయిందనే పద్ధతిలో ఎందుకు చేస్తున్నారో అర్థం కావడంలేదు. ఇప్పటికైనా సక్రమంగా వారిని వివరించమని చెప్పండి.

11-00 a.m.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:—అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏదో కక్ష సాధింపుగా చేస్తున్నామన్నారు. ఆ అవసరం లేదు. నేను పర్మనెంట్‌గా విద్యాశాఖ మంత్రిగా ఉంటానని అనుకోవడం లేదు. మా ఉద్యోగ ధర్మం మేము నిర్వహించాలి కనుక మా మీద బాధ్యత పెట్టారు కనుక ప్రజల దృష్టిలో అటు ఉపాధ్యాయుల దృష్టిలో ఏది న్యాయమో న్యాయంగానే చేస్తున్నాము కానీ ఎవరి మీదా కక్ష సాధింపుకి రాలేదని, రాజకీయాలకు రాలేదని మొదట క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. రాఘవరెడ్డిగారు చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలని అన్నారు. మేమెందుకు దానికి పూనుకొంటాము? రామారావుగారి వలనే మేము అధికారంలోకి వచ్చాము. ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఎవరూ అనుకోవడం లేదు. ఈ ప్రభుత్వం 10 సంవత్సరాలుండాలి మంచి మెజారిటీ రావాలి అని అనుకొంటున్నాము. మేము చేసేవి మంచి పనులు, ప్రభుత్వానికి పేరు వచ్చే పనులు చేసాము కాని చెడు రాలేదు. కోరికలు తీర్చినంత మాత్రంలో సరిపోదు. ఈ కోరికలు తీరిస్తే వస్తూనే ఉంటాయి. ఉద్యోగులకు, ప్రభుత్వానికి సంబంధించినంతవరకు సమస్యలు వస్తూనే వుంటాయి. సెటిల్‌మెంట్ చేస్తూనే ఉంటాము. చర్చిస్తూనే ఉంటాము. పరిష్కారం చేస్తూనే ఉంటాము. ఇబ్బంది లేదు. మా రూంకి ఎవరు వచ్చినా

కాదనడం లేదు. కామన్ మాన్ ఎవరు వచ్చినా టైం ఇస్తున్నాము. చెప్పేది వింటున్నాము. న్యాయం అయితే చేయరావని ఏమీ లేదు. రాఘవరెడ్డిగారు చెప్పినట్లు, వస్తే చేయకూడదు అనేమీ లేదు. వారు వస్తే తప్పకుండా పిలుస్తాము. వింటాము. సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని సభాముఖంగా తెలియచేస్తున్నాను. వారిని పిలవడానికి అభ్యంతరం లేదు. సెక్రెటరి లెవెల్‌లో మీటింగ్ జరిగింది. నా లెవల్‌లో కూడ మీటింగ్ పెట్టుకుంటాను. సమస్యలను పరిష్కారం చేస్తానని చెబుతున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):—అధ్యక్షా, విద్యాశాఖ మంత్రిగారు ఎంత మెత్తగా చెప్పినా ధోరణి మాత్రం పాతదే. మొదటి నుంచి మేము గమనిస్తూనే ఉన్నాము. ప్రభుత్వానికి టీచర్స్‌కి మధ్య ఈ సమస్య డెడ్‌లాక్ కావడానికి నా ఉద్దేశం వారే కారణం అని. అనేక సందర్భాలలో ఆ విధంగా ఆయన వ్యవహరించారు. ఇప్పుడే ఏం చెప్పారు ? వారు వస్తే మాట్లాడు తామని అన్నారు. వారు వచ్చేదేమిటి ? ఎప్పుడూ వారు వస్తారు ఎందుకు పిలవరు వారు? ఎయిడెడ్ టీచర్స్‌కి జీతాలకి మార్చి 20, 25 తేదీలలో గ్రాంటు విడుదల చేశారు, కాని ఆర్థిక శాఖ 19-3-87 తరువాత బిల్లులను ఇవ్వరాదని ఆదేశాలిచ్చారు. దీని వల్ల ఏమిటి ఉపయోగం ? ఇట్లా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయాలు పెండింగ్‌లో ఉంటాయి. కోరికలు వస్తూనే ఉంటాయి. తరిగేది ఉండదన్నారు. వారు క్రొత్త కోరికలు కోరడం లేదు. గతంలో కోరినవే, అంగీకరించినవే కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి క్రొత్త కోరికలని ఎందుకు అంటున్నారు? కాదు. ఆమోదించిన కోరికలే. ఒప్పందమయినవే. ఈ విధంగా పెండింగులో పెట్టి, వారి మానసిక స్థితిని, స్థిమితం లేకుండా చేస్తున్నారు. దానివల్ల ప్రభుత్వానికి, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రిగారికి ఉపయోగం లేదు. ఒక విధంగా చూస్తే విద్యాశాఖ మంత్రిగారు టీచర్లని ప్రత్యేకించి శత్రువైఖరితో చూస్తున్నారు. అటువంటి అభిప్రాయాన్ని కలగనీయకుండా చేయాలని. అందుకు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:— అధ్యక్షా, గౌరవ విద్యాశాఖ మంత్రిగారు జవాబు చెప్పారు. తమ ద్వారా ప్రభుత్వానికి, వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సాధారణంగా మంత్రులు టెక్నికల్‌గా తాము సమాధానం చెప్పామా లేదా అనే పద్ధతిలో ఆలోచించే పద్ధతిలో తప్ప వాస్తవికత ఉందా లేదా అనే పద్ధతి, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రిగారికి లేదని చెప్పమనికి విచారిస్తున్నాను. రామారావుగారి పుణ్యం వలనే వచ్చామన్నారు. ఎన్. టి. రామారావుగారికి ప్రజల వల్ల వచ్చింది. ప్రజలకు వారి మీద అభిమానం వల్ల వచ్చింది. ప్రజలలో వారు కూడా ఒక భాగమే. తమ కర్తవ్యాన్ని తమ ముందు పెట్టారు. అది గమనంలో ఉంచుకోవాలి. కోరికలకు అంతు ఉండదు. కానీ క్రొత్త కోరికలు లేవు. సభను పెడదారి పట్టించవద్దు. ప్రభుత్వ కార్యదర్శి గారు, విద్యాశాఖ మంత్రిగారు ప్రకటించిన ప్రకటనలు పత్రికలలో ఉన్నాయి. ఉదాహరణకి కాలేజీ టీచర్ల డిమాండ్స్ విషయంలో ఎనిమిది పెట్టారు. లీవ్ నాట్ డ్యూ ఇస్తామని మంత్రిగారు చెప్పారు. పత్రికలలో

వచ్చింది. ఫ్యాక్టరీలో చేసిన ఒప్పందాలలో, టీచర్స్‌కి చేసిన ఒప్పందాలలో కొన్ని అమలు చేశారు. వర్తింపచేస్తామని చెప్పారు. వాస్తవమైన విషయాన్ని మంత్రిగారు కావాలని దాటవేస్తున్నారు. కోరికలు గుర్తొంతె పరిష్కారం చేయలేము. కానీ అంగీకరించిన విషయాలనే పరిష్కరించడాని ఏమి వచ్చింది? కక్ష సాధింపు ధోరణి ప్రభుత్వాన్ని కాదన్నట్లయితే, కొన్ని న్యాయమైన డిమాండ్స్‌నే అమలు చేయాలి. ఉపాధ్యాయ సంఘాల ముందు, లెక్చరర్ల సంఘాల ముందు చర్చలు జరిగినవి, ప్రభుత్వం అంగీకరించిన విషయం వాస్తవం. అంగీకరిస్తామని చెప్పడం వాస్తవం. లీవ్ నాట్ డ్యూ, ఇంక్రిమెంటు ఇస్తామని చెప్పిన మాట వాస్తవం. తరువాత కేసుల విషయం. అనేక కేసులను ఉపసంహరించుకొన్నారు. ఒక చోట వీరు ధర్నా చేసిన సందర్భంలో, ఏ రకమైన హింస, అలజడి జరగని సందర్భంలో, దాని మీద కేసు పెట్టి, దానిని ఉపసంహరించుకోవడం పట్ల ప్రభుత్వం ప్రిస్టేజ్‌గా తీసుకోవలసిన బాధ ఏమొచ్చింది అని అడుగుతున్నాను. వాటిని ఉపసంహరించుకోడానికి ప్రభుత్వానికి వచ్చిన ఆటంకం ఏమిటి? సమ్మె కాలాన్ని లీవ్ నాట్ డ్యూగా అధ్యాపకులకు ఇచ్చినట్లుగా, కళాశాల లెక్చరర్లకి కూడా వర్తింప చేస్తామన్నారు. ఈ ఎసెంబ్లీలో మంత్రిగారు ప్రకటన చేశారు ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. కొన్ని కండిషన్సు ఫుల్‌ఫిల్ చేయలేదన్నారు. 20 ఎకరాల మాగాణి వున్నప్పుడు కనీసం 10 ఎకరాల మాగాణి ఉండి, బిల్డింగ్ మొదలైనవి ఉంటే ఇస్తామని అన్నారు. మూడు సంవత్సరాల నుంచీ జీతాలు లేక ఏడుస్తున్నారు ప్రభుత్వ యంత్రాంగము, మనమంత్రుల పరిపాలనా ఉద్యోగుల భుజస్కంధాల మీద ఆధారపడి ఉంది. "కలకంఠి కంట కన్నీరొలికిన సిరి ఇంట నిలవదే సుమతీ" అని ఉంది. అటువంటి ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపించే ఉద్యోగులను ఏడిపించడం ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని అనుకొంటున్నాను. అందువల్ల దీనిని గమనంలో ఉంచుకొని, ఒప్పందాన్ని సమరస భావంతో ఆలోచించాలని మంత్రిగారిని మరొకసారి కోరుతున్నాను. అదే విధంగా ఉపాధ్యాయుల విషయంలో కూడా వారిని ఏడిపించవద్దని, అంగీకరించినవి మాత్రం అమలు చేయండని, వాస్తవిక దృక్పథంతో పునరాలోచన చేయండని విజ్ఞప్తి చేస్తున్నాను.

చైర్మన్ :—ధర్మారావుగారు కూడా అడిగిన తరువాత, మంత్రిగారు ఒకేసారి చెబుతారు.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, గౌరవమంత్రిగారు సమాధానం ఇచ్చారు. అన్ని క్లారిఫికేషన్సుకి ఒకేసారి సమాధానం ఇస్తామనడం కాదు. మాకు జవాబు రావాలి. చాలా ప్రశ్నలు ఆఫీసులో గందరగోళం అవుతున్నాయి. కావాలంటే రుజువు చేస్తాను. అన్నిటికి కలిపి కాదు. ఈ విషయంలో సూటిగా జవాబు ఇవ్వాలి. ధర్మారావుగారిది వేరే విషయం. సమాధానం చెప్పమనండి.

చైర్మన్ :—ఆ విషయం స్పీకర్‌గారి ఛేంబర్‌లో మీరు మాట్లాడుకోవచ్చును.

శ్రీ పి. వెంకటపతి :—ముందు మా ప్రశ్నకి వారిని సమాధానం చెప్పమనండి.

చైర్మన్ :—సరే. ముందు మంత్రిగారు సమాధానం చెబుతారు.

11-10 a.m. శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఇదివరకు ఒప్పుకొన్నవి మేము అమలు జరపమని అడుగుతున్నాము. దానిలో ఇబ్బంది ఏముంది ?

శ్రీ పి. వెంకటపతి:— జవాబు చెప్పకపోతే ఎలా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:—అధ్యక్షా, నేను చెప్పాను. తప్పకుండా మేము ఏమేమి ఒప్పుకొన్నామో వాటిని తప్పకుండా అమలు చేయడము జరుగుతుందని సభాముఖంగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఇంతవరకూ ఒప్పుకొన్నవి జరగలేదు. జీ.ఓ. ఇచ్చినవి కూడా అసలు అమలుచేయడంలేదు. ఇంక్రిమెంట్సు ఇవ్వడం లేదు. జీతాలు రావడం లేదు. జీతాలు లేకుండా, కూడు తినకుండా పని చేయమని చెప్పడం, ఇది ఏ సూత్రమో చెప్పమనండి. ఇది ఎక్కడి అన్యాయం ? మూడు నెలలు జీతాలు లేకుండా, అది కూడా అమలు చేయలేని పరిస్థితిలో ఎందుకు ఉండాలి ? పరిస్థితి ఏమిటి ? ఇంక్రిమెంటు, జీతాలు ఇస్తాము అన్నారు. కేసులు మాఫీ చేస్తామన్నారు. మీరు అక్రమంగా కూడారన్నదే కేసు. ఏడాది అయింది. మీరు చెప్పిన ప్రకారం సమ్మె విరమించారు. అపోజిషన్ పార్టీ వారిముందు కూడా చెప్పారు. కేసులు విరమించుకొంటామన్నారు. అంటే వారు సమ్మె విరమించుకొన్నాక కూడా అన్‌కండిషనల్‌గా విరమించుకొన్నందుకు కూడా మీరు ఏమీ చేయలేదు. కక్షు పెట్టుకొన్నట్లుగా ఉంది మీరు. టీచర్స్‌కు వర్తింపచేసినట్లే కాలేజీ లెక్చరర్స్‌కు చేస్తాము అన్నారు. మీకు ఎలాంటి ఆర్థికభారం లేనివికూడా అంగీకరించని పరిస్థితి ఏమిటీ ? జీతాలు ఇవ్వకుండా ఉండడానికి కూడా కారణమేమిటి ? వారు ఏమిచెప్పినా వారు వస్తే నేను మాట్లాడుతాను......

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:— కేసులు తీసి వేస్తామని ఎక్కడా చెప్పలేదు. అగ్రిమెంటు కాలేదు. కాకపోతే పరిశీలిస్తాము అన్నాము. క్లియరుగా అడుగుతున్నారు కనుక క్లియరుగా చెబుతున్నాను. లీవ్ నాట్ డ్యూ కూడా ఇస్తాము అనేది ఏమీఅనలేదు ఇదేదీ మేము ఒప్పుకోలేదు. పరిశీలిస్తామంటే గవర్నమెంటు చేస్తే చేయవచ్చు, లేకపోతే లేదు. మేము 7 రోజులు స్పెషల్ క్యాజువల్ లీవ్, ఇ.ఎల్. ఉంటే అడ్జస్టు చేస్తామన్నాము. అదికూడా లేకపోతే లాస్ ఆఫ్ పే అన్నాము. లీవ్ నాట్ డ్యూ చేస్తామని అనలేదు. అగ్రిమెంటు ఇవ్వలేదు. ప్రభుత్వ పరిశీలనలో ఉంది అని అన్నాము. అది అగ్రిమెంటుగా తీసుకొంటే ఎలా ? చేసేది ఏమీలేదు.

(Interruptions) (Bell)

Chairman:- The House is adjourned to meet again at 11–30 a.m.,

**(The House then adjourned at 11–12 a.m., to meet again at 11–30 a.m., the same day ).**

The House reassembled at 11-30 a. m.
( Mr. Deputy Speaker in the Chair )

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎం. బాగారెడ్డి:—ఎలక్ట్రిసిటీ విషయంలో......

( ఇంటరప్షను )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఎవరో ఒకరు మాట్లాడండి.

శ్రీ ఎం. బాగారెడ్డి :— నేను మాట్లాడుతున్నాను. ఎవరికి పర్మిషన్ ఇస్తున్నారో చెప్పండి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: — అందరు లేచి మాట్లాడితే నాకు ఏమి వినిపిస్తుంది. ఎవరో ఒకరు మాట్లాడండి.

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఎవరికి పర్మిషన్ ఇస్తున్నారు ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— బాగారెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ ఎం. బాగారెడ్డి:— థాంక్యూ సర్.

( ఇంటరప్షను )

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— నేను మాట్లాడుతూ వుండగానే మధ్యలో లేచి వెళ్ళిపోయిన విద్యాశాఖ మంత్రిగారు ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించకుండా అనవసరంగా కక్ష సాధించే వైఖరితో, ఎరగెంట్ వైఖరితో వున్నారు గనుక మేము వారియొక్క వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నామని చెప్పదలచుకొన్నాము.

( C. P. I. M సభ్యులు వాకౌట్ చేశారు : )

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. ఇప్పుడు 304 వున్నది, పోయిన దినంలో వరుసగా వుండే దానిని తొలగించి దానిని చివరకు వేశారు. ఇది విద్యుచ్ఛక్తికి సంబంధించినది 304 మొదట చర్చకు వచ్చేది. అలాంటిది లేకుండా చేసి మొదట ఏమో వేరే వేసి, తరువాత సెకండ్‌కు వేశారు. తరువాత 11 గంటలు అయిపోయిందని చెప్పి వాయిదా వేశారు. కాబట్టి నేను మనవి చేసేది ఇప్పుడు విద్యుచ్ఛక్తికి సంబంధించిన దానిని టేకప్ చేయవలసిన అవసరం వున్నది. ఇది చాలా తీవ్రమైన ప్రజల సమస్య. విద్యుచ్ఛక్తి అత్యవసర పరిస్థితిగా మన రాష్ట్రంలో వున్నది. కోట్ల రూపాయల విలువ చేసే పంటలు ఎండిపోతున్నాయి. కాబట్టి మీరు దీనికి అనుమతి ఇచ్చి డిస్కషన్‌కు అలౌ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :—స్పీకర్ సార్ తమరు కూడా అగ్రికల్చర్ కుటుంబానికి చెందిన వారు. కానీ అదృష్టవశాత్తు తమరు కోస్టల్ ఏరియాకు, కెనాల్ ఏరియాకు సంబంధించిన వారని నేను అనుకొంటున్నాను. ఇప్పుడు అవ్

ల్యాండ్ ఆఫ్ డెల్టా డిస్ట్రిక్ట్స్ కానీయండి, రాయలసీమ కానీయండి, తెలంగాణా కానీయండి, ఎక్కడయితే వ్యవసాయదారులు బావుల మీద ఆధారపడే పరిస్థితి వున్నదో అక్కడ నిజంగా చెప్పాలంటే వారము రోజులనుండి కరెంటు లేదు. కోట్ల రూపాయల పంటలు నష్టమవుతున్నాయి. దీనికన్నా ముఖ్యమైన చర్చ ఈ శాసన సభలో వున్నదని నేను అనుకోను. రైతులను రిప్రజెంట్ చేసే చాలా మంది శాసన సభ్యులు ఇక్కడ వున్నారు. ఇలాంటి తరుణంలో శాసన సభ్యులు గ్రామాలకు వెళ్లాలంటే కష్టంగా వున్నది. నీరు లేనందున హైడ్రో ఎలక్ట్రిసిటీ పవర్ తగ్గుతుంది కాబట్టి దీని కొరకు గవర్నమెంట్‌కు ప్లానింగ్ అనేది వుంటే అడ్వాన్స్‌గా ఏదయినా సౌకర్యాలు కలుగజేయవచ్చు. ఈ మధ్యనే ఎలక్ట్రిసిటీ బోర్డు వారు సర్‌ప్లస్‌గా వున్నామని అన్నారు. మహారాష్ట్రనుంచి, మధ్య ప్రదేశ్‌నుంచి ఈ రోజు మనం కరెంట్ తీసుకోవలసిన అవసరము వస్తున్నది. గత 3, 4 సంవత్సరముల నుండి చూస్తే ఏ క్రొత్త థర్మల్ పవర్ స్టేషన్స్‌గానీ, జనరేషన్‌ను పెంచడం గానీ జరగలేదు. మనం ఎక్కువ భాగం పాపులరిస్టిక్ మెజర్స్ మీద పెట్టడం వలన స్టేట్ యొక్క ఎలక్ట్రిసిటీ దెబ్బతిన్నది. దానికి ఎంత ఫండ్స్ అలాట్ చేయాలనో ఆ విధంగా చేయక జనరేషన్ కెపాసిటీని పెంచక, యుటిలైజేషన్ సర్వీసెస్ గ్రామాలలో చాలా ఇస్తున్నామంటే ప్రయోజనం లేదు. గ్రామాలలో ఎలక్ట్రిసిటీని పెంచడం ద్వారా కెపాసిటీ కూడా పెంచవలసి వుండేది ఒకవైపు కన్‌జంప్షన్ పెరుగుతూ మరి జనరేషన్ పెరకపోతే జనరేషన్‌కు, కన్‌జంప్షన్‌కు గ్యాప్ వస్తునందువల్ల ఒక్క అగ్రికల్చరే కాదు, ఇండస్ట్రీస్ కూడా దెబ్బతింటూ వున్నాయి.

(బాగారెడ్డిగారికి పర్మిషన్ ఎలా ఇచ్చారని కొందరు ప్రశ్నించారు)

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :—వారి పేరు లేకపోయినా అపోజిషన్ లీడర్‌గా పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :—నేను స్పీకర్‌గారి పర్మిషన్‌తోనే మాట్లాడుతున్నాను.

(ఇంటరప్షన్)

ముఖ్యంగా ఇప్పుడు చిత్తూరు డిస్ట్రిక్ట్ నుంచి, కడప డిస్ట్రిక్ట్‌నుంచి, మెదక్ డిస్ట్రిక్ట్ నుంచి మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్‌నుంచి అన్ని వైపుల నుంచి రైతులు వస్తే నేను అసెంబ్లీలో సేగాకుండా, పర్సనల్‌గా ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్‌తో కూడా మాట్లాడడం జరిగింది. నేను ఇండస్ట్రీస్‌కు కట్ చేస్తాను, రైతులకు కరెంట్ సప్లయి చేస్తానని చైర్మన్‌గారు వాగ్దానం చేయడం కూడా జరిగింది. మనకు కావలసినది ప్రాబ్లమ్ సాల్వ్ కావడమే. ఇండస్ట్రీస్‌కు కట్ చేయనియ్యండి. కానీ లో లెవెల్‌లోపోయే వరకు జరుగుతున్నదేమంటే ఇండస్ట్రీస్ సెక్షన్ ఇన్‌ఫ్లుయెన్స్‌డ్ సెక్షన్. రైతులు ఇన్‌ఫ్లుయెన్స్ చేసుకోలేరు. కరెంట్ ఎన్ని గంటలు ఇస్తారో అనేది కూడా తెలియని పరిస్థితి వున్నది. ఏ సమయంలో కరెంటు వస్తుందో అని అర్ధగంటకొకసారి, వెళ్ళడమో, లేకపోతే రాత్రంతా కాచుకొని కూర్చోవడమో జరుగుతున్నందువలన, పాములు కరచి చని పోయిన సంఘటనలు

కూడా వున్నాయి. కాబట్టి దీనిని మీరు అలౌవ్ చేయాలి. ఇంతకంటే ముఖ్యమైన విషయము ఈ రోజు మన రాష్ట్రంలో లేదు కాబట్టి డిస్కషన్‌కొరకు అలౌవ్ చేసి పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :—డిస్కషన్‌కు అలౌవ్ చేయమని చెంగారెడ్డి గారు చెప్పారు. మిగిలిన రూల్ 304, కాలింగ్ అటెన్షన్ రెండు కూడా ఫోర్తుకు పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—మంత్రిగారు రడీగా వున్నప్పుడు తీసుకోంటారా?

(ఇంటరప్షన్)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మాకు బాధ్యత తెలుసు. ఇవాళ ఉదయము, సాయంకాలం కూర్చొని కొన్ని బిల్స్ పాస్ చేయవలసిన అవసరమున్నది. తప్పకుండా మేము సహకరిస్తాము, శ్రమపడతాము. కానీ ఆ బిల్స్‌లో వున్నవేమో జనరల్ విషయాలు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనాడు విద్యుచ్ఛక్తి లేకపోవడం వలన పంటలు ఎండిపోయిన పరిస్థితి వున్నది. మంత్రిగారి దగ్గర సమాధానం వున్నది కాబట్టి సభ్యులందరు ఒక్కొక్కరు రెండేసి నిమిషాల చొప్పున మాట్లాడుతారు. మంత్రిగారు కూడా ఈ విషయంలో చర్యలు తీసుకొన్నారు, తీసుకోబోతున్నారు.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :—డిస్కషన్ జరుగుతూ వున్నది గదా.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తారు. తరువాత ఏదయినా క్లారిఫికేషన్ వుంటే అడగండి. మంత్రిగారు స్టేట్‌మెంట్ చేయడానికి రడీగా వున్నారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— సమయమివ్వండి. మొదట మీరు అడ్మిట్ చేయండి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :— అలానే చేస్తాము. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ అడగాలి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— స్టేట్‌మెంట్ ఏమిటండీ, 304 వున్నది గదా ?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇది అత్యవసరమయినదని అంటున్నారు కాబట్టి మంత్రిగారి స్టేట్‌మెంట్ అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— మేము ఎలాగు ఒప్పుకొన్న తరువాత దానిలో అభిప్రాయభేదం ఏమిటి ? ఒక్కొక్కరు రెండు నిమిషాలు మాట్లాడిన తరువాత వారు స్టేట్‌మెంట్ ఇస్తారు; క్లారిఫికేషన్ అవుతుంది సబ్జెక్ట్‌కు న్యాయం జరగాలి గదా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— దానికి మేము కోఆపరేట్ చేస్తున్నాము. తక్కువ టైమ్ కేటాయించినా, మిగతా బిల్స్‌కు మేము ఎక్కువ టైమ్ తీసుకోము. ఇంపార్టెంట్ బిల్స్ కూడా కావు. కాబట్టి దానికి చర్చ తగ్గించినా ఫరవాలేదు.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— 304 ప్రకారము మమ్ములను మాట్లాడ నివ్వండి. తరువాత మంత్రిగారిని రిప్లయి యివ్వమనండి. ఇది ఇంపార్టెంట్ ఇష్యూ గదా ?

## MATTER UNDER RULE 304

re : Fall in Generation of Electricity due to receding water levels in Reservoirs.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— మిస్టర్ డిప్యూటీ స్పీకర్, సార్, ఈ రోజు మన రాష్ట్రాన్ని మొత్తం కలవరపరుస్తున్న ప్రధానమైన సమస్య, యీ విద్యుచ్ఛక్తి అంతరాయంవల్ల వస్తున్నటువంటిదని మీకు తెలుసు. ఒక సారి మన హైడెల్ పవర్ ప్రాజెక్టు గురించి ఆలోచించినప్పుడు, హైడెల్ ప్రాజెక్ట్సు ఫెయిల్స్ అనుకున్నాం. అయితే, యీ హైడెల్ ప్రాజెక్ట్సు యీ రోజున క్రైసిస్‌లో వున్నాయి హైడెల్ ప్రాజెక్ట్సుకు చెందిన, రిజర్వాయర్సులో వాటర్ లెవెల్స్ తగ్గిపోవడంతో యీ పరిస్థితి ఏర్పడి ది. శ్రీ శైలం ప్రాజెక్టు వద్దనైతేనేమి, నాగార్జునసాగర్ ప్రాజెక్టువద్దనైతేనేమి, హైడల్ యూనిట్సు క్లోజ్ చెయ్యడం జరిగిందనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఒక సారి స్టాటిస్టిక్స్ చూస్తే – ముఖ్యంగా శ్రీ శైలం ప్రాజెక్టులో–గత సంవత్సరం 8·5 అడుగులు వుంటే, యీ సంవత్సరం 810 అడుగులకు తగ్గిపోయింది. నాగార్జున సాగర్‌లో గత సంవత్సరం 590 అడుగులు వుంటే, యీ సంవత్సరం 510 అడుగులకు తగ్గిపోయింది. అలాగే తుంగభద్ర డాం వద్ద చూస్తే–గత సంవత్సరం 1638 అడుగులు వుంటే, యీ సంవత్సరం 1588 8 అడుగులకు తగ్గిపోయింది. క్రమేణా అన్ని ప్రాజెక్ట్సు వద్ద రిజర్వాయర్సులోని నీటిమట్టం తగ్గిపోయింది. ఇక్కడ ప్రధానమైన సమస్య ఒకటి వుంది. ఇప్పుడు మనం ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్ట్సు చేపట్టవలసి వుంది. అయితే, కర్ణాటక అప్పర్ రీచెస్‌లో ప్రాజెక్ట్సువచ్చి, మనం అనుకున్న తెలుగుగంగ గాని, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్ట్సుగాని తీసుకోవడానికి మన రిజర్వాయర్లలో నీటిమట్టాలు తగ్గిపోయి, యిప్పుడు పెద్ద సమస్యగా తయారైంది. చివరకు, రామారావుగారు అనేటటువంటి 'మిధ్య' వలెనే యీ హైడెల్ ప్రాజెక్ట్సు కూడా ఒక 'మిధ్య'గా మిగిలిపోయే ప్రమాదం ఏర్పడింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్, సార్. విద్యుచ్ఛక్తి సప్లయ్ పరిస్థితి యీనాడు చాలా పెద్ద సమస్యగా అయిపోయింది ఈ రోజున మన రాష్ట్రంలో పవర్ జనరేషన్ – హైడెల్ ద్వారా, థర్మల్ ద్వారా, ఎన్. టి. పి. సి ద్వారా కేవలం 2416 మెగావాట్స్ వుంటే, డిమాండ్ 2665 మెగావాట్స్ వుంది. డిమాండు ఎక్కువగావుంది, జనరేషన్ తక్కువగా వుందనే విషయం గుర్తించాలి. మన

రాష్ట్రం యీ రోజున మధ్యప్రదేశ్ నుంచి పవర్ యూనిట్ కిలో పైసల చొప్పున తెచ్చుకోవలసిన దౌర్భాగ్యకరమైన పరిస్థితి వచ్చింది. ఇది చాలా దురదృష్ట కరమైన విషయం. దురదృష్టకరంగా యీ సమస్య ఉత్పన్నమైంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్, సర్ ఈ రోజున మనం ఇక్కడ యీ ఎయిర్ కండిషన్డు హౌస్‌లో కూర్చుని మాట్లాడుకుంటున్నాం. ఒకసారి గ్రామాలు పల్లెసీమల వైపు చూస్తే అక్కడ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారనేది గుర్తించాలి. లక్షలాది రైతులు పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి లేక అల్లల్లాడుతున్నారు. అగ్రికల్చర్ ప్రొడక్షన్ విపరీతంగా దెబ్బతింటున్నది. అలాగే, లక్షలాదిమంది స్టూడెంట్సు పరీక్షలకు పోయేవారు కరెంటు లేక పట్టణాలలోను, గ్రామాలలోను, రోజుకు అయిదారు గంటలసేపు కరెంటు డిస్‌కనెక్టు అయి చదువు కొనసాగించ లేక నానా యిబ్బంది పడుతున్నారు. ఇవన్నీ చూస్తే, యీ ప్రభుత్వం యీ సమస్య యింత తీవ్రంగా వుంటే, ఏమి చేస్తున్నదో అర్థం కావడం లేదు. కేవలం థర్మల్ ప్రాజెక్టు పై ఆధారపడుతున్నారా? లేక న్యూక్లియర్ ఎనర్జీ పై ఆధార పడుతున్నారా? ప్రభుత్వం యీ పవర్ క్రైసిస్‌ను ఏవిధంగా సాల్వ్ చెయ్యాలని ఆలోచిస్తున్నదో పవర్ మినిస్టర్ గారిని ఒక వివరమైన స్టేట్‌మెంట్ ద్వారా తెలియజేయమని నేను మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, నేను యీ సమస్య యొక్క ప్రాధాన్యత గురించి ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. గత పదిహేను, ఇరవై రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నాకు తెలిసిన సమాచారం ప్రకారం, కరీంనగర్ జిల్లా, ఆదిలాబాదు, నిజామాబాదు, నల్గొండ జిల్లాలలో ప్రత్యేకంగాను, ఇతర జిల్లాలలో జనరల్‌గాను తీవ్రమైన విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడి వ్యవసాయానికి ముఖ్యంగా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి. రోజుకు ఒక గంట, లేక అర గంట - అది కూడా ఏ సమయంలో వస్తుందో, ఏ సమయంలో రాదో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. విద్యుచ్ఛక్తి లేక, మొత్తం పైర్లన్నీ 75 శాతం ఎండిపోయి, ఎకరానికి పది క్వింటాళ్ళు, ఇరవై క్వింటాళ్ళు కూడా పోయి, ఒక క్వింటాల్ వస్తుందేమోననే ప్రమాదకరమైన పరిస్థితి వచ్చింది. చాలా ప్రాంతాలలో పంటలు ఎండిపోయి, మొదలే అనావృష్టి వల్ల బావుల్లో నీళ్లు లేవు. ఒకటి, రెండు ఎకరాలు గల సన్నకారు, చిన్నకారు రైతులు లక్షలాది మంది తమకున్న సర్వస్వం పెట్టుబడిగా పెట్టి, తద్వారా పదవ్వా వస్తే దానితో కుటుంబం గడుపుకుందాం అనుకుంటుంటే మొత్తం పంటలు ఎండిపోయాయి. ఇవన్నీ బీద కుటుంబాలు, పేరంటా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారు - ఎగ్రిమెంటు యిచ్చిన తరువాత వాడుకోకపోతే పెనాల్టీలు వేస్తారుగదా, మరి వారికి యిప్పుడు యిటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రభుత్వం నుంచి వారు పెనాల్టీ వసూలు చెయ్యడానికి ఏమీ లేదుగదా. రైతులు పంట నష్టపోతే, ఇన్సురెన్సు లేదు. గ్యారంటీ లేదు, వారికి ప్రభుత్వం యిచ్చే గ్యారంటీ ఏమీ లేదుగదా. ఇప్పుడు వారి బ్రతుకు నాశనం అయిపోయింది.

పెట్టిన పెట్టుబడి అంతా పోయింది. వాళ్ళు సర్వనాశనం అయిపోయారు. ఏ రోజు, ఏ పూట, ఏ సమయంలో వస్తుందో, పోతుందో తెలియదు. ఓల్టేజ్ డ్రాప్ వల్ల కాలిపోతున్నాయి; పరిస్థితి ఎంత దారుణంగా వుందో, దీనికి కారణమేమిటో అందరికి తెలుసు.

జనరేట్ అవుతున్న పవర్ - డిమాండుకు, అవసరాలకు తగినంతగా లేదు. అయిదేళ్ళ క్రిందట వున్న డిమాండు, యీ రోజున రెట్టింపు అయింది. ఈనాటి డిమాండు ప్రకారం పవర్ ఉత్పత్తి పెరగాలి. ఆంధ్ర రాష్ట్రం పవర్ విషయంలో ముందడుగు వేసినదని ఒకప్పుడు అనుకున్నారు; డిమాండు పెరగడం వలన ఆ పరిస్థితి యిప్పుడు తారుమారైనది. ఇతర రాష్ట్రాల వారు లోన్ తీసుకోకపోతే, రామగుండం నుంచి మనం వుపయోగించుకునేవారం. వారి లోన్ వారు తీసుకోవడం, వారి పర్సెంటేజి వారు తీసుకోవడం వల్ల మనం 25 పర్సెంట్ కంటే ఎక్కువ వాడుకోడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడింది. మన డిమాండుకు అనుగుణంగా పవర్ జెనరేట్ చేసుకోలేకపోతున్నాం, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి రంగంలో ముందున్నదనే పరిస్థితి యిప్పుడు పోయింది. అలాగే, జనరేట్ అవుతున్న పవర్ డిస్ట్రిబ్యూషన్ విషయం కూడా వుంది. ఎన్నిచోట్ల 220 కె. వి. లైన్సు వున్నాయి? 132 కె. వి. లైన్సు రావడానికే మహా ప్రయత్నం చెయ్యవలసి వచ్చింది. జిల్లాకొక 132 కె. వి. లైను వచ్చినా అది సరిపోతుందా? అలాగే 220 కె. వి. లైను సబ్-స్టేషన్సు విషయం కూడా వుంది. డబ్బులేక, యీ సంవత్సరం కేటాయింపు లేకపోయినందువల్ల, 220 కె. వి. లైన్సు లేకపోవడం వల్ల జిల్లా కేంద్రాలలో వారు ఓల్టేజి యిబ్బంది లేకుండా చేసే పరిస్థితి లేకపోయింది. ముఖ్యంగా, యీ 220 కె. వి. లైన్సు లేకపోవడం వల్ల, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఫెయిల్ కావడం వల్ల, వున్న కాస్త పవర్‌ను కూడా సకాలంలో, అందరికి రేషన్ చేసి, పంపకం చేసే ఆస్కారం లేకపోయింది. అసలు యిప్పుడు విద్యుచ్ఛక్తే లేదు, పొలాలు ఎండిపోయాయి. వందలాది రైతులు ప్రదర్శనగా కాదు, వూరికే మంత్రిగారికి చెప్పుకుంటే, ఎం.ఎల్.ఏ.లకు చెప్పుకుంటే పరిస్థితి ఏమైనా బాగుపడుతుందేమోనని ఇక్కడికి వస్తున్నారు. ఇంత గందరగోళ పరిస్థితి ఏర్పడి, లక్షల ఎకరాల్లో పంట నష్టపోయి, మిగిలిన పంట కూడా చేతికి రాని పరిస్థితిలో రైతాంగం వున్న యీ సమయంలో శాసనసభ వెంటనే చర్చించవలసిన సమస్య, ఇంతకంటే తీవ్రమైన సమస్య యింకొకటి వుండదు; కాబట్టి, మంత్రిగారికి నేను సూచిస్తున్నాను - మీరు, అవసరమైతే - కాదు, అవసరం వచ్చింది, పరిశ్రమలకు నష్టం వస్తుందేమోనని చూడకుండా - పరిశ్రమలకు తప్పకుండా నష్టం వస్తుంది; పరిశ్రమలకు వచ్చే నష్టం గురించి పోస్టుపోన్ చేసుకోవచ్చు; వారికి మొదటే చెబితే వారు ఎడ్జస్టు చేసుకుంటారు; ఇప్పుడు వ్యవసాయానికి కొరత వచ్చింది కాబట్టి, పరిశ్రమలకు సప్లయ్ చేసే దానిలో కోత పెట్టి వ్యవసాయానికి తరలించి, రేషన్ పద్ధతిలో, ఒక క్రమ పద్ధతిలో డిస్ట్రిబ్యూట్ చేసి, అక్కడ పరిస్థితిని ఆదుకుని, రక్షించుకుని, తరువాత

లాంగ్‌టర్మ్ విషయాలు తరువాత చూసుకోవచ్చు, కాబట్టి ఎలక్ట్రిసిటీ బోర్డు వెంటనే ఆ విధంగా చెయ్యాలని సూచిస్తున్నాను. తక్షణమే, యుద్ధప్రాతిపదికపై ఏ జిల్లాలోనైతే యీ ఓల్టేజి సమస్య వచ్చిందో అక్కడ విద్యుచ్ఛక్తి సరఫరా కనీసం ఆరు గంటలయినా యివ్వాలని, పగలయితేమో, రాత్రియైతేమో, రాత్రి, ఎప్పుడో ఒకప్పుడు వరుసగా అరుగంటలు సప్లై యిస్తామని షెడ్యూలు టేబుల్ ప్రకటిస్తే వారికి ఉపయోగపడుతుంది. యుద్ధప్రాతిపదికపై యీ పని తక్షణమే జరగాలి. అనుభవమున్న స్టాఫ్‌తో యీ కార్యక్రమం జరిపించాలి. రాష్ట్ర వ్యాప్తంగా యీ పరిస్థితి ఏర్పడింది కాబట్టి, పొలాలు ఎండిపోతున్నాయి కాబట్టి, వాటి రక్షణకు పూనుకుని, యీ శాసనసభా వేదిక నుంచి బాధ్యత తీసుకుని, ఎండిపోనివ్వమని ప్రకటిస్తూ, గత్యంతరం లేకపోతే, పరిశ్రమలకు కోత పెట్టి అయినా యీ పరిస్థితిని చక్కదిద్దడానికి పూనుకుంటున్నామని మంత్రిగారు ప్రకటించాలి. గత్యంతరం లేదు, పరిశ్రమలకు కోత పెట్టండి. పెట్టి ఏ ప్రాంతానికి 11-50 a.m. ఏ విధంగా యిస్తారో షెడ్యూల్ టేబుల్ ప్రకటించి, నిర్వహించి, పంటలను రక్షించి రైతులను ఆదుకోవలని మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, ఈ రోజున ఒక విధంగా రాష్ట్రానికి ఎమర్జెన్సీ వచ్చిందని చెప్పకతప్పదు. మనకున్న అవసరాలు 3500 మె.వా. అయితే మన జనరేషన్ 2000 మె.వాట్లు. అందుకోసమే ఈ పరిస్థితి వచ్చిందని నా ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు వివరించారు కాబట్టి నేను రిపీట్ చేయను. ట్రాన్స్‌మిషన్ లైన్స్ లేవు. జనరేట్ అయిన పవర్‌ని సక్రమంగా సప్లై చేయడానికి ట్రాన్స్‌మిషన్ లైన్స్ చాలా ప్రాంతాలలో లేవు. చాలా జిల్లాలలో లోఓల్టేజితో మోటారులు కాలిపోతున్నాయి. ఈ మధ్యనే వారు తెలుగునాట తెలుగు వెలుగులు ఎకి బ్రైట్‌గా ముఖ్యమంత్రిగారి ఫోటోతో ఒక కాగితము యిచ్చారు. అది నిన్నటి మాట అన్నారు. అయితే ఈ రోజు మాట ఏమిటి? ఈ రోజున శాసన సభలో చెబుతున్నాను. హైదరాబాదు పట్టణములో శాసనసభ సమావేశాల కొరకే కరెంటును యిస్తున్నారు. రేపు సమావేశాలయిన తరువాత హైదరాబాదు సిటీ అంతా ఎంత అంధకారబంధుర మయిపోతుందో ఆలోచించండి. ఈ పరిస్థితిలో ఏమేమి చేయదలచుకున్నారో, దీనిని ఎట్లా మీట్ అవుతారో చెప్పాలి. నైవేలి నుంచి పవర్ తెచ్చుకొంటున్నారు. ట్రాన్స్‌మిషన్ లైన్స్ వేయలేదు. యూనిట్ 80 పైసలకు మధ్యప్రదేశ్ నుంచి తెచ్చుకొనే గతి వచ్చింది. ఎందుకు ఈ పవాలకోసం విధానమును అవలంభించారు? రాష్ట్రములో పవరు విషయంలో ఈ పరిస్థితి వచ్చింది. అసలు రాష్ట్రములో పవర్ జనరేషన్ వచ్చిందంటే, అసలు ఈ స్థాయికి వచ్చిందంటే, కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకొన్న బాధ్యతాయుతమైన నిర్ణయాలవల్ల జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బడ్జెటులో పవర్ కార్యక్రమాన్ని స్తంభింపచేసి రాష్ట్రాన్ని నాశనం చేశారు. రైతులను కించపరిచే విధంగా చేశారు.

శ్రీ బి. బాల్ రెడ్డి :—అధ్యక్షా, గ్రామాలలో వున్న స్ట్రీట్ లైట్లకు ఉచితంగా కరెంటు యిస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. సంతోషము. రైతులు మొర పెట్టుకొంటున్నా, నెల రోజుల నుంచి సరిగా కరెంటు యివ్వలేని పరిస్థితికి దిగజారిపోవడానికి బాధ్యులు ఎవరు ? దానికి బాధ్యులు వారు కాదా అని అడుగుతున్నాను. నాగార్జున సాగర్, శ్రీశైలం, విజయవాడ, రామగుండంలలో జనరేట్ అయిన ఉత్పత్తిని తెలుగుదేశం ప్రభుత్వం సద్వినియోగం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు కాని గత 4 సంవత్సరాలలో ఈ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులకోసం ప్రయత్నం చేశారా ? విద్యుదుత్పత్తికి నీటి మట్టం తగ్గుతున్నప్పుడు ఆల్టర్ నేటివ్ ఏమిటనే ఆలోచన ప్రభుత్వానికి రావలసిన అవసరం ఉందా లేదా ? ఈనాటిది కాదు. 4 సంవత్సరాల నుంచి వస్తోంది. రాష్ట్రములో ప్రజలు బాధ పడుతూ వుంటే ఎందుకు ఆల్టర్ నేటివ్ ఆలోచించలేదు ? దిగజారిపోయే పరిస్థితికి రావడానికి కాంగ్రెస్ మీద నెపం వేయడం మంచిది కాదు. విద్యుత్ బోర్డు టెక్నికల్ మెంబరు స్వయంగా ఒప్పుకొంటున్నారు. వారు సలహా యిచ్చారు. ఎలక్ట్రిసిటీ బోర్డు ప్లానింగు పద్ధతిలో నడవాలిఅని మాస్టర్ ప్లాన్‌ని ముందు పెట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అనుమతి యివ్వడం లేదనే విషయాన్ని మన ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు బోర్డు టెక్నికల్ మెంబరు సుగుణాకరరావుగారు ఒక బాధ్యత గల వ్యక్తి. మాస్టర్ ప్లానుకి అనుమతి తీసుకువచ్చారా ? ఎన్‌టిపిసి పవరు యితర రాష్ట్రాలకు పంపించడానికి ఒప్పందం కుదుర్చుకొంటే నైవేలీలో ఉత్పత్తి అవుతున్న పవర్‌ని తీసుకురావడానికి ఎందుకు వెనకాడుతున్నారు ? సౌత్ ఇండియాలో ఉత్పత్తి అయ్యే పవర్‌ని ఉపయోగించుకోవడానికి మనకు అధికారం వున్నప్పుడు నీటి మట్టము తగ్గి జనరేషన్ తగ్గినప్పుడు మద్రాసు నుంచి మనకు రావలసిన వాటా తీసుకోనకుండా మధ్యప్రదేశ్ నుంచి తీసుకురావలసిన అవసరం ఏమి వచ్చింది ? దీన్ని గురించి ఆలోచించాలి. కేవలం కాంగ్రెసు ప్రభుత్వాలమీద నెపం వేయడం మంచిది కాదు. 1985–86లో 88,712 పంప్ సెట్లకు కరెంటు యిచ్చామన్నారు. ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. పంప్ సెట్లకు యిచ్చిన రైతులు లక్షలువున్నారు. కాని వారికి ఈనాడు కరెంటు యిస్తున్నారా? కనెక్షన్ యిచ్చి కరెంటు లేకపోతే ఏమి చేయాలి ? వున్న డీజిల్ ఇంజన్ అమ్ముకోవాలి. కరెంటు లేకపోతే నీరు ఎట్లా తీసుకొంటారనేది ప్రభుత్వ దృష్టికి రాలేదా ? విద్యుత్ బోర్డుకు చాలా నష్టము వస్తోందని టెక్నికల్ రిపోర్టులో చెబుతున్నారు. 19.1 శాతం కరెంటులో షార్టేజి వస్తోంది. ఒక్క పాయింటు తగ్గిస్తే 9 కోట్లు అదనంగా మిగులుతుంది. 10 పాయింట్లు ఆదా చేసుకొంటే 90 కోట్లు అదనంగా సహాయపడినవుతాము. దానిని అరికట్టలేని పరిస్థితి వచ్చింది. జల విద్యుత్‌ని సంపాదించడానికి ఇంతవరకు ప్రయత్నం చేస్తున్నాం. ఆధునిక యుగములో థర్మల్ పవర్ ఉత్పత్తిలో ఎందుకు ముందంజ వేసుకూడదు? థర్మల్ పవర్ ఉత్పత్తికి బిహెచ్ఇఎల్‌లో తయారైన టర్ బైన్స్‌ని సక్రమముగా ఉపయోగించుకొనే ప్రయత్నం చేయాలి. జల విద్యుదుత్పాదన కాని, థర్మల్ పవర్

పవర్ కాని రైతులకు అందించడానికి ఎందుకు ప్రయత్నం చేయరు ? అది చేయ 12-00noon.
వలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుందా లేదా ? గతములో యిండస్ట్రీస్‌కు వున్న కోత యివ్వడం కోయవలసిన అవసరం వుంది. అన్నపూర్ణ అని చెప్పుకునే ఆంధ్రదేశములో రైతులకు అన్యాయం జరిగితే ప్రజలు క్షమించరు. దానిని దృష్టిలో పెట్టుకోవాలి. రైతులను యిబ్బంది పెట్టకుండా యిండస్ట్రీస్‌కు ఏ రకంగా ముందు చూపుగా చెప్పుకుంటారో చెప్పుకోండి. కాని రైతులకు మాత్రము అన్యాయం జరుగకుండా చూడండి. జలవిద్యుత్ ఉత్పాదనే గాకుండా థర్మల్ ఉత్పాదన 60 పర్సంటు రావడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈనాడు తమిళనాడువల్ల మన రాష్ట్రానికి జరుగుతున్నటువంటి అన్యాయంగురించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ఎందుకు చెప్పడం లేదు ? కల్పాకం నైవేలీ విద్యుత్ కేంద్రాల నుండి రావలసిన విద్యుచ్ఛక్తిని రాబట్టడానికి సక్రమంగా ప్రయత్నం చేశారా ? అది చేయకుండా కేవలం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి ఎందుకు తీసుకురావలసి వస్తుందో మంత్రిగారు చెప్పాలి. అంతే గాకుండా సూపర్ థర్మల్ కేంద్రము నాగార్జునసాగరు వద్ద వుంటే, యితీవల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అక్కడి నుండి నీటిని వదిలిపెట్టడంవల్ల, నాగార్జున సాగరులో నీటి మట్టం దిగిపోయింది. తెలుగు దేశం ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నీళ్లను వదిలిపెట్టారు, దానివల్ల కూడ కరంటు కొరత ఏర్పడినది. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాగార్జునసాగరులో నీటి మట్టమును తగ్గించడం మంచిది కాదు.

( బెల్ )

డాక్టరు ఎం. వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, ఇంతకుముందు 304 క్రింద ఎవరి పేర్లు వుంటే వారికి అవకాశం యిస్తామన్నారు. నేను నోటీసు యిచ్చాను. ఇంతకుముందు స్పీకర్‌గారిని అడిగాను. ఇది ఒకరు జనరేషనుమీద వుంది, మరొకటి కరంటు కోతమీద వుందంటే రెండింటికికలిపి యిస్తామన్నారు. మీరు క్లారిఫికేషన్సుకు అవకాశం యిస్తారా ? పేర్లు వున్నవారికే అవకాశం యిస్తారా ?

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— పేర్లు వున్నవారికి క్లారిఫికేషన్సు అడగడానికి ఎలా చేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఈ కరంటు సమస్య తీవ్రసమస్యగా మారింది. కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం హైడల్ ప్రాజెక్టుల ద్వారానే గాకుండా థర్మల్ ప్రాజెక్టుల ద్వారా కూడ ఎక్కువ ఉత్పత్తిని పెంచుకోవలసి వుండెను. కాని ఆ పని చేయలేదు. ఇప్పుడు వ్యవసాయం, యిండస్ట్రీస్‌కు పోల్చి చూసుకుంటే— వ్యవసాయానికి కొన్ని చోట్ల 6 గంటలు, 8 గంటలు నీరు వుంది, కాని కరువు ప్రాంతాలలో 150 అడుగుల బోర్ వుండి ఎకరం రెండు ఎకరాలు తడిసినా పశువుల మేతకే సరిపోతుంది. ఇప్పుడు కరంటు యిస్తున్నా, రోజుకు 30, 40 సార్లు పోతుంది, వచ్చిన 5 నిమిషాలకే పోతుంది, దానివల్ల నీళ్లులేని పరిస్థితి ఏర్పడి ఉన్న పొలాలు ఎండిపోయినవి. రోజు రోజుకు ఎద్దడి

పెరిగిపోతున్నది. 24 వ తేదీనాడు చైర్మన్‌గారి దృష్టికి తీసుకువెళ్ళాము. అలాంటిది జరుగదు, వ్యవసాయానికి కట్ వుండదు, ఏర్పాటు చేస్తామన్నారు. మొన్న నేను తిరిగి అక్కడికి వెళ్ళి చూస్తే ఇదివరకటికంటే యింకా అధ్వాన్నం అయింది. మంత్రిగారు ఏమి చెబుతారో తెలియదు. ఈ కట్ వల్ల రైతులు నష్టపోయారు. ఈ కట్‌ను వెంటనే తీసివేయాలి. అలాగే కరువు పరిస్థితితో ప్రజలు బాధపడుతున్నారు, మీరు విధించిన కట్‌తో వాళ్ళ ప్రాణాలు తీస్తున్నారు. కట్‌ను తీసివేయండి. అలాగే గ్రామాలలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా వుంది. ఎక్కడయితే ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీములు వున్నవో ఆ గ్రామాలలో ఉదయం నుండి రాత్రి వరకు నింపితేగాని ట్యాంకులు నిండవు, రెండు మూడుసార్లు వాటిని నింపితేగాని వూరిలోని వారందరికి నీరు సరిపోదు. మీరు మూడు గంటలో, అయిదు గంటలో యిస్తే మంచినీరు దొరకదు. బావులు లేవు. ఎక్కడో వూరికి కిలో మీటరు దూరంలో వున్న బోర్స్ ఎండిపోయినవి. మంచినీటికి, వ్యవసాయానికి ఎట్టి పరిస్థితులలోను కట్ వుండకుండా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికయినా దూరదృష్టితో హైడల్, థర్మల్ విద్యుచ్ఛక్తిని ఏ విధంగా వుపయోగించుకోవాలో ప్లాను వుండాలి, అని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:— అధ్యక్షా, మన అసెంబ్లీలో ఒక ఆచారమును పాటిస్తూ వస్తున్నాము. పేర్లు వున్నవారికే మాట్లాడడానికి అవకాశం వుంది. ఇంతవరకు జరుగుతూ వుంది యీ ప్రొసీజరు ప్రకారము. పేర్లు వుంటే అవకాశము ఇవ్వండి. పేర్లు లేనివారికి అవకాశము యివ్వడమనేది యింతవరకు జరుగనటువంటిది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— అధ్యక్షా, బి.ఎ.సి. డిసిషన్సు తమ ముందు పెడతాము. బి.ఎ.సి. లో బాగారెడ్డిగారు సభ్యులు బి.ఎ.సి.లో డిసైడ్ చేసింది ఏమంటే రూలు 304 క్రింద నోటీసు యిచ్చినవారందరికి ముందే అవకాశం వుండేవలెనని కాదు, పార్టీకి ఒకరు చొప్పున మాట్లాడిన తరువాత మినిష్టరుగారు స్టేటుమెంటు యిచ్చినతరువాత క్లారిఫికేషన్స్ అడగడానికి స్పీకరుగారు డిస్క్రిషన్ వుపయోగించి వీలయినంతవరకు అవకాశం యివ్వాలని.

శ్రీ యం. బాగారెడ్డి :— దట్ యీజ్ నాట్ కరక్టు. మినిస్టరుగారు చెప్పింది అక్కడ జరిగినటువంటి విషయం కాదు. పేర్లు ఎవరివి వున్నవో వారికి యివ్వాలి, పేర్లు లేనివారికి పార్టీకి ఒకరికి అని కాదు.....

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:—రూలు 804 చూడండి. గౌరవసభ్యులు లేచి ప్రస్తావించాలి. సాంప్రదాయం, రూలును విస్మరించి దీనిని చర్చావేదికగా మార్చి 804 ను టు అవర్సు డిస్కషన్ క్రింద కన్వర్టు చేసి మాట్లాడుతున్నారు. 804 క్రింద వూరికే ప్రస్తావించాలి, మినిష్టరుగారు స్టేటుమెంటు ఇవ్వాలి. తరువాత క్లారిఫికేషన్స్ ఇవ్వాలి. ఇప్పుడు 304 ను డిస్కషను క్రింద కన్వర్టు చేశాము. టు అవర్సు డిస్కషన్ అయింది. ప్రస్తావించి వదలమనండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, శ్రీనివాసులురెడ్డిగారు అమాత్యులయిన తర్వాత 304 నిర్వచనం చెబుతున్నారు. ఆ రోజు కాంగ్రెసు సభ్యుడిగా ప్రతిపక్షంలో వున్న సభ్యుడిగా మాట్లాడినప్పుడు 329 రూలు నిర్వచనం ఎక్కడ పోయింది అసెంబ్లీ రికార్డ్సును తెప్పించి చూడండి, నేను వారి ప్రక్కనే కూర్చొని వున్నాను 329 క్రింద వారు లేవదీసి చేసింది ఉపన్యాసం కాదా, లేక వారు వూరకనే ప్రస్తావించి వదిలివేశారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— 329 పుట్టకముందు 341 వుంది. అప్పుడు సమరసింహారెడ్డిగారు లేరు. నేను 341 పుట్టినప్పుడు సభ్యుడిగా వున్నాను. నేను ప్రతిపక్షంలో వున్నా ఎంతో క్రమశిక్షణ కలిగిన యం.ఎల్.ఎ.గా వున్నాను. వారికి తెలియదు. వారి తండ్రిగారికి తెలుసు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— 341 ఉన్నప్పుడు నేను మెంబరుగా లేను 12-10 p. m.
కాని 329 ఉన్నప్పుడు మాత్రం వారి ప్రక్కన కూర్చున్నాను. వారు 329 మీద మాట్లాడినప్పుడు ఉన్నాను. కాలగర్భంలో వారి ఆలోచనలు మరచిపోయి ఉంటే నేనేమీ చెప్పలేను. అసెంబ్లీ రికార్డ్సు తెప్పించి చూడండి. వారు మువ్ చేసిన 329 లో ప్రస్తావన లేకుండా ఉన్నారేమో చూడండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ప్రొసీడింగ్సు తీసి చూడండి. నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడింది ప్రొసీడింగ్సు తెచ్చి చూస్తే తెలుస్తుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి (సుజాతానగర్) :— ఈనాడు మన రాష్ట్రంలో చాలా తీవ్రమైన సమస్య నెలకొని ఉన్నది. 3 పార్టీలవారు నోటీసు ఇచ్చారు. మిగిలిన పార్టీలవారు ఇవ్వలేదు కనుక వారికి అవకాశం ఇవ్వకూడదని నేను చెప్పడం లేదు. ఇది చాలా తీవ్రమైన సమస్య. పార్టీకి ఒకరికి చొప్పున అయినా అవకాశం ఇస్తే న్యాయం జరగుతుంది. సమస్య ముఖ్యమైనది కనుక అందరికీ ఒక నిముషం చొప్పున ఇవ్వండి. వీరు, వారు గుజులాట అవసరం లేదు. నా పేరు ఉన్నా మా నాయకుడు మాట్లాడారు కనుక నేను మాట్లాడను. ఈ సమస్యపైన మిగిలిన పార్టీలవారిని రిప్రజంటు చేయనీయండి.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :— మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత అందరికీ అవకాశం ఇవ్వవచ్చు కదా.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— గతంలో శ్రీ బాగారెడ్డిగారు ఒక విషయం రెయిజు చేసారు, ఎవరు నోటీసు ఇచ్చారో వారికి అవకాశం ఇచ్చే సాంప్రదాయం ఉందని అన్నారు కొన్ని అత్యవసర విషయాలు వచ్చినప్పుడు సంతకాలు పెట్టిన వారే కాకుండా బాగారెడ్డిగారితో సహా ప్రతిపక్ష నాయకులందరూ మాట్లాడే అవకాశం ఇచ్చారు సమస్య తీవ్రతనుబట్టి. ఇది ప్రజా సమస్య. అందుచేత మంత్రి గారు స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత సప్లమెంటరీస్ అడిగితే బాగుంటుంది. లిస్టులో ఉన్న వారినందరికీ అవకాశం ఇవ్వాలని అంటే ఇదివరకు ఆ విధంగా

మాట్లాడనీయ లేదు. సమస్య తీవ్రతనుబట్టి తరువాత సప్లమెంటరీస్ అడిగితే బాగుంటుంది.

శ్రీ ఎమ్. బాగా రెడ్డి :— వారు చెప్పినదానికి నేను అభ్యంతరం చెప్పడం లేదు. ప్రాముఖ్యతనుబట్టి స్పీకరుగారు తలచుకుంటే వేరే వారికి కూడా అవకాశం ఇవ్వవచ్చు. సంతకాలు పెట్టినవారికి మాత్రం ఇవ్వాలి. శ్రీనివాసుల్ రెడ్డిగారు మధ్యమధ్య ఇంటర్ ఫియర్ కాకపోతే ఇది అంతా సరిగా జరుగుతుంది. వారికి చాలా అనుభవం ఉంది. వారు శాసనసభ్యుడిగా లేని సమయానికి ముందునుంచి నేను ఉన్నాను. వారు ఇంటర్ ఫియర్ కాకుండా కన్ సరంకు మంత్రిగారు ఏమైనా చెబితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి :— నేను బాగా రెడ్డిగారి కన్నా తక్కువ మాట్లాడుతున్నాను, సమయం తక్కువ తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. బాగా రెడ్డి :— మొదట తక్కువ మాట్లాడేవారు కాని ఈమధ్య చాలా ఎక్కువ సమయం తీసుకొని మాట్లాడుతున్నారు.

( ఇంట్రప్షన్సు )

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట్) :— అధ్యక్షా, స్పీకరుగారికి ఉన్నటువంటి ప్రత్యేకమైన విచక్షణాధికారాల పరిధిలో మాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాము. ఇవ్వడం, ఇవ్వకపోవడం మీ డిస్క్రిషనుమీద ఆధారపడి ఉంది. ఈ సమస్య మీద నేను సెక్రటరీగారికి లెటరు వ్రాసాను. అందుచేత మీరు ఆ విధంగా డిస్క్రిషను ఉపయోగించి ఇవ్వవచ్చునని అంటే ఇవ్వండి లేకపోతే లేదు.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :—మినిస్టరుగారు స్టేట్ మెంటు ఇచ్చిన తరువాత నేను అవకాశం ఇస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— ముందు మాట్లాడితే ఏమి కొంప మునుగుతుంది. ఏమైనా అల్లరిచేసి మిమ్ములను చిక్కులలో పెట్టేవారు గొప్పవారు. దీనిమీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇవ్వలేదు కనుక నేను దానికి నిరసనగా సభ నుంచి వాకవుట్ చేస్తున్నాను.

(సభనుంచి వాక్ అవుట్ చేసిరి)

శ్రీ సి. నర్సిరెడ్డి :— బి.ఎ.సి.లో 304 వచ్చినప్పుడు అన్ని పార్టీలవారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిగారు చెప్పారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—నోటీసు ఇచ్చిన వారికి మాత్రమే అని చెప్పాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :—సరే. అయినా ఇటువంటి ముఖ్యమైన సమస్యలు వచ్చినప్పుడు తమరు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిన బాధ్యత మీపైన ఉంది. రూల్సు విషయానికి వచ్చినప్పుడు—ఎన్నో తరుణాలలో, ఎన్నో సంఘటనలలో

మీరు రూల్సును ప్రక్కకు పెట్టి ప్రభుత్వంవారి బిల్సును ప్రవేశ పెట్టే సందర్భాలు కలుగజేసారు. ఇటువంటి ముఖ్యమైన సమస్యలు వచ్చినప్పుడు, అన్ని పార్టీలవారు కోరినప్పుడు రూల్సును ప్రక్కకుపెట్టి మాట్లాడడానికి అవకాశం ఇచ్చే అధికారం మీకు ఉంది. ఆ అధికారాన్ని వినియోగించకుండా మా పార్టీను వారించి మాకు మాట్లాడే అవకాశం ఇవ్వనందున మా పార్టీ తరపున నిరసన తెలియజేస్తూ మా పార్టీ సభ్యులం వాకౌట్ చేస్తున్నాము.

(జనతా పార్టీ సభ్యులు సభనుంచి వాకవుట్ చేసిరి)

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ ఎమ్. నరసింహులు) :—విద్యుచ్ఛక్తి సరఫరాను ఇంత కాలంగా మన రాష్ట్రం సంతృప్తికరంగా నిర్వహిస్తుంది. కాగా కొన్ని సందర్భాల్లో కొన్ని పొరుగు రాష్ట్రాలకు సహాయ పడటం కూడా జరుగుతూ వుంది. అయితే శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో చాలినంత నీరు లేని ఫలితంగా ప్రస్తుత సంవత్సరంలో మనం కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నాము.

2. నాగార్జునసాగర్, శ్రీశైలం లలో 1640 మెగావాట్ల స్థాపిత శక్తి ఉంది. రిజర్వాయర్లలోనికి తక్కువ నీరు వస్తున్నందు మూలంగా ఈ శక్తిని, ప్రత్యేకించి ఈ యేడాది చివరలో మనం వినియోగించుకోలేక పోయాం. గత యేడాది ఈ సమయానికి సుమారు 871 మిలియను యూనిట్లకు సమానమైన నీరు నిల్వ ఉండగా, ప్రస్తుతం కేవలం 55 మిలియను యూనిట్లు మాత్రమే నీరు నిల్వ ఉంది.

3. అందుమూలంగా ఆశించిన విద్యుచ్ఛక్తి కొరతకు సంబంధించిన సమస్యలను సాధ్యమయినంత మేరకు పరిష్కరించే విధంగా శ్రద్ధ వహించడానికి గాను, ఈ పరిస్థితిని పరిష్కరించే తరుణోపాయాలను రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి పరిశీలిస్తుంది. వ్యవసాయ, గృహ సంబంధమైన, పారిశ్రామిక వినియోగదారులు, ఆసుపత్రులు, వాటర్ వర్క్స్, డ్రైనేజి, రైల్వే మార్గాలు మున్నగునట్టి అవసర సర్వీసులు ప్రస్తుత విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి మూలంగా ఏ విధంగాను దెబ్బ తినకుండా చూడటమే దీని ఉద్దేశం. ఇదే సమయంలో, ఆశించిన విద్యుచ్ఛక్తి కొరతకు గురి అయ్యే వినియోగదారుల సంఖ్యను చాలా వరకు తగ్గించాలని కూడా విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్దేశిస్తుంది. దీన్ని కట్టుదిట్టంగా అమలు పరచడానికి జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుంది.

4. ఇతర రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి వాడకంతో పోల్చి చూస్తే, మన రాష్ట్రంలో వాడకం చాలా ఎక్కువగా ఉంది. ఈ అవసరాన్ని సంతృప్తికరంగా తీర్చడానికి గాను తగిన చర్యలు తీసుకొనడం జరుగుతుంది.

డాక్టరు ఎమ్.వి. మైసూరా రెడ్డి :—అధ్యక్షా, ఈ రోజు ఊరందరిది ఒక

దారి, ఉలిపి కట్టెది ఒక దారి అన్నట్లు నాది ఒక దారి. ఈ విద్యుచ్ఛక్తి కోత విధించబడుతుందని 4 మాసాల క్రితం ప్రభుత్వానికి తెలుసు. మండల్ ఎలక్షన్సును దృష్టిలో ఉంచుకొని అప్పుడు ఈ కోత విధించేది చెప్పకుండా ఈ రోజున విధించారు.

శ్రీమతి వై. సీతా దేవి :—అధ్యక్షా..........

డాక్టరు ఎమ్.వి. మైసూరా రెడ్డి :—ఓ సీతమ్మ తల్లిగారు కొంత XXXX

12-20 p.m. శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, x x x x అంటున్నారు— ముందు అది ఎక్స్‌పంజ్ చేయండి - ఆయనను కాస్త మర్యాద నేర్చుకోమని అనండి.

Mr. Deputy Speaker :— Expunged from the records.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి :— ముందు ఆయనను మర్యాద నేర్చుకోమనండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— మర్యాద నాకు తెలుసు - నేర్చుకోవలసిన అవసరం లేదు - I know what is undignified language ; I know what is unparliamentary language ; I know what is defamatory language.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి :— నేను అన్‌పార్లమెంటరీ ఏమీ అనలేదు- అంటే ఎక్స్‌పంజ్ చేయండి. ఈ రోజు పైర్లు వేసుకునేందుకు నీరు లేక రైతులు చాలా నష్టపోయారు. రాజనాలు ఇస్తాము రైతులకు అంటూనే కడుపు కోస్తున్నది. థర్మల్ జనరేషన్ ఎక్కువ ఉండాలి - హైడల్ జనరేషన్ తక్కువ ఉండాలి. కానీ చైర్మన్‌గారు దానిని రివర్స్ చేసినందువల్ల కరువు ప్రాంతాలకు నీరు తక్కువ అయిపోయింది కాబట్టి ఇబ్బంది జరుగుతున్నది. ఉత్పత్తి ఎక్కువ లేక నష్టం జరిగింది అంటున్నారు. నీరు ఎక్కువ వదిలినందువల్లనే ఇలా జరిగింది. దానికి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు ప్రొటెస్టు చేశారు. ఆ రోజు నీరు వదిలి ఉండకపోతే ఈ పరిస్థితి వచ్చేది కాదు. రైతులు దయనీయ స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా రాయలసీమలో ఎక్కువ దుస్థితిలో ఉన్నారు. ఎక్కడ ఎమర్జెన్సీ వచ్చినా పవర్ కట్ చేస్తున్నారు. టైల్ ఎండ్‌లో ఉండబట్టి కట్ చేస్తున్నారు. కానీ నీరు ఆ ప్రాంతానికి ఇచ్చారు. అందువల్ల నీరు లెవెల్ పడిపోయి ఎలక్ట్రిసిటీ లేకుండా పోయింది. రైతుకు నష్టపరిహారం ఎలక్ట్రిసిటీ బోర్డు వారు యిస్తారా ? లేదా ఏవో ఎడ్వర్‌టైజ్‌మెంటులు పెట్టి బుజ్జగించుతారా ? రాయలసీమ రైతులకు విద్యుచ్ఛక్తి సప్లయ్ చేస్తారా ?

శ్రీ ఎం. నరసింహులు :— అధ్యక్షా, ముఖ్యంగా మూడు సంవత్సరాల నుంచి వర్షపాతం లేక జరుగుతున్నటువంటి సంఘటన మూలంగా హైడల్ ప్రాజక్టులలో జనరేషన్ తక్కువ అయిన విషయం గౌరవ సభ్యులు అందరికి

x x x x Expunged as ordered by the chair.

తెలుసు. ఈనాడు అనేక రకాలుగా చెప్తున్నారు. మైసూరారెడ్డిగారు వ్యవసాయం విషయం కూడా అడుగుతున్నారు. ముఖ్యంగా రైతన్నలకు, వ్యవసాయదారులకు ఇబ్బంది కలుగుతున్నదని చెప్తున్నారు. ప్రభుత్వం కూడా ఆ విషయం గుర్తించడం జరిగింది. ముఖ్యంగా తెలుగు దేశం ప్రభుత్వం ఒక ఆదర్శవంతమైన విధానంలో, కొత్త విధానాలతో, కొత్త పథకాలతో, పేద ప్రజానీకానికి రాష్ట్రంలో ఉన్న రైతు సోదరులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ......

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి :— రాయలసీమ రైతులకు క్రాప్ కాంపెన్సేషన్ ఇస్తారా అని అడిగాను. తైల్ ఎండ్‌లో వోల్టేజి తగ్గిపోయింది, పంట తగ్గిపోయింది, కనుక రైతులకు నష్టపరిహారం ఇస్తారా? లేక విద్యుచ్ఛక్తి ఇస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. నరసింహులు :— మొత్తం రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకుని – రాష్ట్రానికి ఉంటే వారి ప్రాంతానికి కూడా వచ్చే అవకాశం ఉంది. ఈనాడు రాష్ట్రంలో రైతన్నలకు ఒక హార్స్ పవర్‌కు యాభై రూపాయలకు సంవత్సరానికి ఎలక్ట్రిసిటీ ఇచ్చే విధానంతో ముందుకు పోతున్నాము. సెవెన్తు ప్లాన్‌లో – ఎక్కడా లేనటువంటి – భారత దేశంలోనే ఒక ఆదర్శవంతమైన విధానంతో, ఈనాడు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే రాష్ట్రం అంటూ ఉంటే అది ఒక్క ఆంధ్ర ప్రదేశ్ – ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న తెలుగు దేశం ప్రభుత్వమే అని వ్యక్తం చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

అంతేకాదు, సెవెన్తు ప్లాన్‌లో......

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— మైసూరారెడ్డిగారు అడిగిన దానికి మంత్రిని సమాధానం చెప్పనివ్వండి.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి:— రైతు సంపాదించుకునేది అంతా పోయింది. కడపలో ఎక్కువ కట్ చేశారు. రాయలసీమ జిల్లాలకు ఎక్కువ కట్ చేశారు. అందువల్ల ఎక్కువ ఇవ్వవలసిన అవసరం ఉంది. 80 శాతం కూడా కట్ చేసిన రోజులు ఉన్నాయి. ఆ 80 శాతం కట్ చేసినందుకు కాంపెన్సేషన్ అడుగుతున్నాను. యాభై రూపాయలకు ఇచ్చామంటే–విజయ భాస్కరరెడ్డి గారి టైములో కూడా ఇచ్చారు. యాభై రూపాయలకు ఇచ్చినందువల్ల పరిస్థితి మారేది ఏమీ లేదు

శ్రీ ఎమ్. నరసింహులు:— గౌరవ సభ్యులు సభలో చాలామంది మాట్లాడారు, మంత్రిగా నా ధర్మం నిర్వర్తించవలసిన అవసరం ఉంది. సెవెన్తు ప్లాన్‌లో

మూడు లక్షల యాభై వేల కనెక్షన్సు ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం భారత దేశంలో ఈ ప్రభుత్వమే, రైతు సోదరులను ఆదుకోడానికి......

( ఇంటరప్షన్సు )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— వారిని పూర్తిగా చెప్పనివ్వండి.

శ్రీ ఎమ్. నరసింహులు :— అదర్శవంతంగా ముందుకు సాగుతున్నటువంటి ఈ రోజుల్లో - ఈనాడు మూడు లక్షల యాభై వేల కనెక్షన్సు ఇచ్చి భారత దేశంలోనే ఆదర్శవంతమైన విధానంతో ముందుకు సాగిపోతున్నాము. నలభై అయిదు వేల కనెక్షన్సు ఇచ్చిన పరిస్థితిలో - హైడల్ ప్రాజక్ట్సు కొంత ఇబ్బంది వచ్చి సమస్యలు ఎదుర్కొంటున్నాము. నైవేలి నుంచి తీసుకోవడం లేదు అని చెప్పారు. కొన్ని నిజాలు కూడా ఈ సభ ముందు ఉంచవలసిన అవసరం ఉంది. నైవేలి క్రింద 600 మెగావాట్ల ఉత్పత్తి మద్రాసులో ఉంది. కల్పాకం ఫస్టు స్టేజి నుంచి 230 మెగావాట్సు ఉంది. అందులో నుంచి సింగిల్ మెగావాట్ ఆంధ్రప్రదేశ్‌కు రావడం లేదు. అప్పుడు ఉన్న గౌరవనీయ లేట్ ప్రైమినిష్టర్ ఇందిరాగాంధీ మద్రాసులో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. నేషనల్ ప్రాజక్టుల నుంచి తప్పకుండా ప్రక్కనున్న రాష్ట్రాలకు కూడా షేర్ ఇవ్వాలని ప్రధాన మంత్రి చెప్పడం జరిగింది. కానీ ఈనాటి వరకు అది అమలు జరగడం లేదు. అది ఎంతో విచారించవలసిన విషయం. ఆ 600 మెగావాట్లలో, 230 మెగావాట్లలో సింగిల్ మెగావాట్ మనకు రావడం లేదు. మన ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి ఆ విషయం ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పెడచెవిన పెట్టి మనకు రావలసిన షేర్ ఇవ్వకపోవడం గమనించాలి. కేంద్ర ప్రభుత్వం టేకప్ చేసిన ప్రాజక్టులు అన్నిటిలో మనకు షేర్ రావలసి ఉంది. మన రాష్ట్రంలో ఉన్న ఎన్.టి.పి.సి. నుంచి ఇతర రాష్ట్రాలకు షేర్ ఇవ్వడం జరుగుతున్నది - కానీ ప్రక్కన ఉన్న మద్రాసు నుంచి మనకు ఎందుకు రావడం లేదు? కేంద్ర ప్రభుత్వం కేవలం లాలూచీతో మనకు ఇవ్వని పరిస్థితి ఉంది.

(ఇంటరప్షన్స్)

10-30 p.m.

సమస్యను పరిష్కారం చేసుకోవడానికి ఒక విషయాన్ని మీ ముందు ఉంచాలని అనుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇప్పుడు స్టేట్‌మెంటుకు దారితీసిన ఫలితాలకు ఎక్స్‌ప్లైన్ చేసిన తరువాత మీకందరికీ అవకాశం యిస్తాను. మినిస్టరుగారి స్టేట్‌మెంటు పూర్తి కానివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. నరసింహులు:— అన్నింటికి సమాధానం చెబుతాను. రాష్ట్రంలో ఉన్న ప్రజానీకాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతోనే తెలుగుదేశం ప్రభుత్వం

యీ నాడు అనేక సూచన విధానాలతో ముందుకు పోతున్నది. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం యీ రాష్ట్రంలో ఉంది కనుకనే యీ నాడు యీ రాష్ట్రానికి రావలసిన వాటా యివ్వడం లేదు. జాతీయ దృక్పథం లేనటువంటి కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉండి యీ నాడు కేవలం....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. బాగారెడ్డి:— దీనిని అబ్జెక్టు చేస్తున్నాము. జాతీయ దృక్పథం లేదని యెట్లా అంటారు? ఇది యేమిటి? దీనిని ఎక్స్‌పంజ్ చేయాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మీరు రాష్ట్రం గురించి మాట్లాడినప్పుడు వారు అబ్జెక్టు చేయలేదు. వారి స్టేట్‌మెంటు పూర్తి అయిన తర్వాత అబ్జెక్టు చేయండి.

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఇది ఎక్స్‌పంజ్ చేయాలి. అది యేమైనా డిక్టేటర్ షిప్పా? ప్రజల చేత యెన్నుకోబడిన ప్రభుత్వం; ఆ ప్రభుత్వం యెట్లా ఉందో ఆ ప్రభుత్వం కూడా అట్లాగే ఉంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మంత్రిగారి స్టేటుమెంటు పూర్తి అయిన తర్వాత అడగండి.

శ్రీ ఎం. నర్సింహులు:—అధ్యక్షా, జాతీయ దృక్పథం లేనటువంటి కేంద్ర ప్రభుత్వం యీ నాడు వేరే ప్రభుత్వంగా ఉండడం చాలా దురదృష్టకరమైన విషయం అని యీ విషయంగా మనవిచేస్తున్నాను.

(Interruptions)

Sri M. Baga Reddy:— Sir, you expunge it. You will have to expunge it. The same applies to this Government also. You should not create such mis-apprehensions.

(Interruptions)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మీరు రాష్ట్రం గురించి మాట్లాడినప్పుడు వారు మాట్లాడ లేదు.

శ్రీ ఎం. నర్సింహులు:— వారి పార్టీ అధికారంలో ఉన్న యీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికిమాత్రమే పరిమితమై ఒక ప్రాంతీయపార్టీగా ఉండకల్గుతున్నదంటే యెంతో దురదృష్టకరమైన విషయం. ఈ నాడు దేశంలో కాంగ్రెసు పరిపాలన ఉండే రాష్ట్రాలకు తప్ప యింక ఆయా రాష్ట్రాలకు యెవరికీ ఆ కేంద్ర ప్రాజక్టులు రాలేకపోవడం యెంతో దురదృష్టకరం అని ఒకసారి యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. మొత్తం కేంద్రంలో యీ నాడు యీ రాష్ట్రాభివృద్ధి వీరికి అవసరం లేదా? అని అడుగుతున్నాము. ఈనాడు భారతదేశం అంతటా ఆలోచించవలసిన పరిస్థితి ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. బాగారెడ్డి:— దీనిని ఎక్స్‌పంజ్ చేయాలి.

శ్రీ ఎం. నర్సింహులు:— ఈనాడు అన్ని రాష్ట్రాలను సమంగా చూసి అన్ని రాష్ట్రాలకు అవసరం అయిన రీతిలో కేంద్ర ప్రాజక్టులు యివ్వవలసిన పరిస్థితి ఉండగా మొత్తం నార్తులో వారి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు వాటిని యివ్వడం లేదా అని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

అన్నిటికీ వివరాలు చెబుతాను. నేను యేదో వేగ్‌గా మాట్లాడడం లేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— గౌరవ సభ్యులు అడిగిన సబ్జెక్ట్ మీద రిప్లయి యివ్వండి.

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎం. నర్సింహులు :—(బుక్‌ను ఎత్తి చూపిస్తూ) ఈ బుక్‌లో ఉన్న దాని ప్రకారమే చెబుతున్నాను, తప్ప వేగ్‌గా మాట్లాడడం లేదు. సెంట్రల్ గవర్నమెంటు రిపోర్టు ప్రకారంగా మాట్లాడుతున్నాను తప్ప మరొక విధంగా మాట్లాడడం లేదు. కేంద్రం, వారి పార్టీ అధికారంలో ఉన్నటువంటి రాష్ట్రాలలో మొత్తం 25,859 మెగావాట్లు యేర్పాటు చేసుకోవడం జరిగింది.

( ఇంటరప్షన్స్)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్ ........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మినిస్టరుగారి స్టేట్‌మెంటు పూర్తి కానివ్వండి....

(కాంగ్రెసు పార్టీ ఎం. ఎల్. ఏ.లు అందరూ పోడియం దగ్గరకు వెళ్లడం జరిగింది)

శ్రీ ఎం. నర్సింహులు :— 25,859 మెగావాట్స్ నార్తులో కాంగ్రెసు పరిపాలన ఉన్నటువంటి రాష్ట్రాలలో ఉండగా సౌత్ రీజియన్‌లో కేవలం 4,000 మెగావాట్స్ యిచ్చిన విషయాన్ని మరొకసారి రిపీట్ చేస్తున్నాను. ఇది జాతీయ స్థాయిలో ఆలోచించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— సీనియర్ సభ్యులు పోడియం దగ్గరకు రావడం మంచి పద్ధతి కాదు. మీరు దయచేసి వెళ్ళి కూర్చోండి.

(యింటరప్షన్స్)

శ్రీ ఎం. నర్సింహులు : — ఈ నాడు జాతీయ స్థాయిలో అన్యాయం జరిగిన రాష్ట్రాలు యీ విషయాన్ని ఎదుర్కోవలసిన అవసరం ఉంది. ఈ ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి మాట్లాడం లేదు. ఈ నాడు సౌత్‌లో

మొత్తం రాష్ట్రాలన్నిటికీ సంబంధించిన యీ విషయాన్ని యీ సందర్భంగా మాట్లాడుతున్నాను. అసలు యీ నాడు అభివృద్ధి కావాలా లేదా? వీరికి రైతుల మీద యే మాత్రం అభిమానం ఉందా? లేదా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మైసూరా రెడ్డిగారి ప్రశ్నకు సమాధానం చెప్పిస్తాను. ఈ విధంగా పోడియం దగ్గరకు వచ్చి మాట్లాడడం సభా సాంప్రదాయం కాదు.

(యింటరప్షన్స్)

Nothing will go on record.

(కాంగ్రెసు సభ్యులు డిప్యూటీ స్పీకరు చుట్టూ చేరిరి. అక్కడనే ఉన్నారు.) 12.40 p.m.

మంత్రిగారు స్టేట్‌మెంటు పూర్తి అయిన తరువాత నేను క్లారిఫికేషను యిప్పిస్తాను........

శ్రీ యం. బాగారెడ్డి :— ఆ వర్డ్సు ఎక్స్‌పంజ్ చేసే వరకు మేము-కాంగ్రెసు వైపు నుంచి యిక్కడ ధర్నా చేస్తాము. పొలిటికలైజ్ చేస్తాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— మీరు కోఅపరేట్ చేయకపోతే ఎట్లాగు ? వారి స్టేటుమెంటు అయిన తరువాత మీకు క్లారిఫికేషన్సుకు అవకాశం యిస్తాను. మంత్రిగారు యిచ్చినటువంటి స్టేటుమెంటులో ఏమైనా అన్‌పార్లమెంటరీ వర్డ్సు ఉంటే నేను రికార్డ్సు చూసి ఎక్స్‌పంజ్ చేస్తాను. మంత్రిగారు యిచ్చే స్టేటుమెంటు విననివ్వండి. నా దగ్గరకు 50, 60 మంది వచ్చి చేరితే ఎట్లాగు? ముందు మంత్రిగారు యిచ్చే స్టేటుమెంటు వినండి.

(యింతలో అధికార పక్ష సభ్యులు కూడా లేచారు)

శ్రీ బి. బుచ్చయ్య చౌదరి :— కాంగ్రెసు సంస్కృతి యిదేనేమో.......

శ్రీ జె. సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :— గండిపేట సంస్కృతి యిది అని తెలుసు.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— నేను ఎగ్జామిన్ చేస్తే గాని ఏ చర్య తీసుకోను. మంత్రిగారు యిచ్చినటువంటి స్టేటుమెంటు వినండి, మంత్రిగారు స్టేటుమెంటు అయిన తరువాత వారి రికార్డ్సు తెప్పించి ఎగ్జామిన్ చేసి చెప్తాను. అంతవరకు ఓపిక పట్టండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— డిప్యూటీ స్పీకరు గారిని యీ విధంగా ఘెరావ్ చేయడం మంచిది కాదు..... నేను సస్పెన్షన్‌కు మూవ్ చేస్తున్నాను.... అక్కడ కాంగ్రెసు మెంబర్సు హాజరై ఆయన చుట్టుముట్టి, ఆయనను ఘెరావ్ చేసి హింసించి, కంపల్ చేస్తున్న వారందరిని ఈ సభ పూర్తి అయ్యేవరకు సస్పెండు చేయాలని మూవ్ చేస్తున్నాను. అనుమతి యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— గౌరవ సభ్యులకు నేను పదే పదే మనవి చేశాను. వారు పోడియం దగ్గరకు వచ్చినా నేను ఓపిక పట్టి వారికి నచ్చచెప్పడానికి నేను మాక్జిమమ్ ప్రయత్నం చేసినాను. నేను గౌరవ సభ్యులకు సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించడం మంచి పద్ధతి కాదని యింకోసారి ఆలోచించుకోవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబలి :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డరు . . .

శ్రీ వి. శ్రీరాములు :— ఇప్పుడున్న పరిస్థితులలో–ముందు స్పీకరుగారు సభను ఆర్డరులో పెట్టిన తరువాత పాయింట్ ఆఫ్ ఆర్డరు ఎలా చేయాలి.

(వెల్ లో కాంగ్రెసు సభ్యులు కూర్చునియున్నారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— సభను ఆర్డరులో పెట్టే విషయంలో నేను యింతకు ముందే చెప్పాను.

శ్రీ మహమ్మద్ రజబలి :— నాకు పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవనెత్తడానికి నాకు అవకాశం యిప్పించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— దయచేసి నా ఓపికను పరీక్షించవద్దని మీ అందరిని కోరుతున్నాను. దయచేసి కూర్చోండి. పోడియం వైపు వచ్చి స్పీకరును ఘెరావ్ చేయడం సాంప్రదాయమా ? మీరు చెప్పినది ఓపికగా విన్న తరువాత కూడా మీరు ఇంత సేపు సభా మర్యాదను గౌరవించ లేదు కాబట్టి ధర్నా చేసిన వారందరిని ఈ సభ ముగిసే వరకు సస్పెండు చేస్తున్నాను. ఇప్పుడు రూలు 304 మీద జరిగిన చర్చ ముగిసినది. కన్సర్న్డ్ మినిస్టరుగారు స్టేటుమెంటు యివ్వడం
12-46 p.m. జరిగింది. The House stands adjourned till 4-00 p.m. today.

(The House, then adjourned at 12-46 p.m. till 4-00 p.m.)

(The House re-assembled at 4-00 p.m.)

(Mr. Speaker in the Chair.)

Business of the House.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, ఉదయం తమరు లేరు. నేనిప్పుడు పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నాను.

Sri M. Baga Reddy :— Mr. Speaker....

Mr. Speaker :— When the Leader of the Opposition rise to speak, he should be allowed to speak first.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— తమరు దురదృష్టవశాత్తు ఉదయం చైర్ లో లేరు. ఉపాధ్యక్షులుండిరి. అపుడు ఇక్కడ కొంత మంది సభ్యులు విద్యుచ్ఛక్తి కోతపై డిస్కస్ చేస్తూ వుండిరి. గౌరవ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి గారు సమాధానము చెబుతున్నారు. ఆ సమాధానములో వివిధ పద్ధతులు గురించి ఆయన పద్ధతిలో చెబుతూవుండగా దానిపైన హౌస్ లో ఉద్రేక పరిస్థితి వచ్చె. ఇక్కడ

నుండి సభ్యులు లేచి, ఇది హౌస్ యొక్క డిగ్నిటీకి, పద్ధతికి విరుద్ధంగా వుందని అన్నారు. దానియొక్క పర్యవసానంగా, డిప్యూటీ స్పీకర్ గారు – గౌరవ శాసనసభా మంత్రి గారు కొందరి సభ్యుల సస్పెన్షన్ గురించి ఒక తీర్మానమును ప్రవేశపెట్టారు. కాని వెంటనే డిప్యూటీ స్పీకర్ గారు వాళ్ళనందరిని సస్పెండ్ చేశారు. నేను అడిగేది ఏమిటంటే, ఉదయం ఎవరెవరిని సస్పెండ్ చేశారు? వారి పేర్లు తెలియజేయాలి? డిప్యూటీ స్పీకర్ గారి చుట్టూ 20 - 30 మంది శాసన సభ్యులు నిలబడ్డారు. ఆ సమయంలో మేమంతా ఇక్కడ నిలబడ్డాము. నిలబడ్డ శాసన సభ్యులనందరిని సస్పెండ్ చేశామని ప్రకటించారు. సస్పెన్షన్ చెప్పినపుడు పేర్లు చెప్పాలి. పేర్లు తెలపకుండా, సస్పెండ్ చేశామని తెలిపారు. ఈవిధంగా సభను తప్పుద్రోవన పెట్టించడం, రూల్సుకు విరుద్ధంగా చేయడం—మీరు ప్రవీణులు; రూల్సులో. మిమ్మల్ని కోరేది ఏమిటంటే ఎవరెవరిని సస్పెండ్ చేశారు? ఎందుకు చేశారు అనేది తెలపాలి. ఎవరెవరు హౌస్‌లో వుండాలి? ఎవరు బయటకు పోవాలి? రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను?

మిస్టర్ స్పీకర్ :— పాయింటాఫ్ ఆర్డర్ అంటే ఏమిటి? మీరు చెప్పినది పాయింటాఫ్ ఆర్డర్ క్రిందకు రాదు. పాయింటాఫ్ క్లారిఫికేషన్ క్రిందకు వస్తుంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— రూలు 300 క్రింద సస్పెన్షన్ చేసే అధికారము స్పీకర్‌కు వుంటుంది. ఎవరెవరిని సస్పెన్షన్ చేశారో తెలియదు, అందువల్ల పాయింటాఫ్ ఆర్డరు రెయిజ్ చేశాను.

మిస్టర్ స్పీకర్ :— నేను కూర్చున్న తరువాత, రూల్సుకు విరుద్ధంగా కానివ్వండి, కానిస్టిట్యూషన్‌కు వ్యతిరేకంగా కానివ్వండి ప్రవర్తించిన సందర్భాలుంటే, అపుడు పాయింటాఫ్ ఆర్డర్ వస్తుంది. మీరు ఇపుడు అడిగేది పాయింటాఫ్ క్లారిఫికేషన్ అని అడగండి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— ఇది అంతకు ముందు పూర్వం జరిగింది; అది కూడా రూల్సుకు విరుద్ధంగా. సస్పెన్షన్ చేసేటప్పుడు పేర్లు తెలపలేదు.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, ఈ సభలో ఉదయం జరిగిన సంఘటనలు దురదృష్టకరమైనవి. నేను పాయింటాఫ్ సబ్‌మిషన్ చేస్తున్నాను. నేను ఎవరెవరిని సస్పెన్షన్ చేశారో అడిగేదానికంటే, ముందుగా నేను చెప్పేది ఏమంటే, అధ్యక్షస్థానముపట్ల, ఎవరికి కోపము వచ్చినా, ఈ సభ చూపవలసిన గౌరవము చూపలేకపోతున్నందుకు విచారించవలసి వస్తున్నది. దాన్ని ఇపుడు బైపాస్ చేసి, మిగతా విషయాలు మాట్లాడుకుంటే—మనకు వాస్తవాలను మాట్లాడుకొనే ఓపికగాని, నిర్మొహమాటంగాని లేక మాట్లాడుకోవడంతప్ప, మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఎవరికయినా కోపం రానివ్వండి. ఎవరికయినా అసంతృప్తి కలుగనివ్వండి; ఏమైనప్పటికీ, పోడియంను, స్పీకరు యొక్క స్థానాన్ని గౌరవించడానికి అందరూ ఒక ఒప్పందానికి రావలెనని చెబుతున్నాను. లేకపోతే, సభ జరగడం కష్టమవుతుంది. ప్రభుత్వ పక్షము నుండి కూడా ఒక తీర్మానాన్ని—ప్రజలు తీవ్రంగా ఆందోళన చేస్తున్న సమస్య

మీద, ఉద్దేశాలు తీసివేయండి,—మాట్లాడేవారికి ఉద్దేశాలు ఆపాదించకుండా, సమస్య యొక్క తీవ్రతను గమనంలో పెట్టుకొని, సమాధానము యిచ్చేటప్పుడు ప్రభుత్వము తరపున మాట్లాడుతున్నాము అనేది దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలి తప్ప, ప్రతి మాటకు, ప్రతి పలుకుకి దానికి ఏమి అర్థముంది అని మన డిక్షనరీలో చూచో—లేక ప్రొవొకేషనా, కౌంటర్ ప్రొవొకేషనా అనే పద్ధతిలో సమాధానము ఇవ్వకుండా వుంటే కూడా కొంత వరకు పరిస్థితి చక్కబడడానికి అవకాశ ముంటుందని మనవి చేస్తున్నాను. ఇపుడు దీన్ని గురించి అందరికి తెలుసు. మేము చెప్పకపోయినా తమరికి తమ ఛాంబరులో తెలిసి వుంటుంది. చెప్పినవారి తీరును బట్టి ఒక్కొక్క రకంగా కొద్దో గొప్పో తేడాతో తెలిసి వుంటుంది. అటువంటి పరిస్థితిని తిరిగి రానివ్వకుండా, మనమందరం సభ యొక్క గౌరవాన్ని కాపాడాలని కోరుతూ, అజెండాలోని అంశాలవైపు వెళ్లాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా, ఉదయం జరిగిన విషయం గురించి గౌరవ సభ్యులు ఇపుడే వెలిబుచ్చారు. తమరు వుంటే మంచిగా వుండేదని మా అభిప్రాయం. రాజేశ్వరరావుగారు కాని, రాఘవరెడ్డిగారుకాని, మాట్లాడినప్పుడుగాని, ఇతర గౌరవసభ్యులు మాట్లాడినప్పుడుగాని, అందరి యొక్క ఆవేదన ఒకటే వుండె. అది ఏమిటంటే, దాన్ని మంత్రిగారు అపార్థము చేసుకొన్నారు. ఆ ఆవేదన ఏమంటే, విద్యుత్ కోతవల్ల లక్షలాది రైతులు నష్టపోతున్నారు. రాఘవరెడ్డిగారు అది కూడా చెబుతారు. గ్రామాల్లో ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్సుకు కూడా కరెంటు లేని పరిస్థితి వుంది. కాబట్టి దీనికోసము ఏదయినా సొల్యూషన్ కావలెనని....

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగారు రిప్లయి చెయ్యాలి. దయచేసి వారిని పిలిపించండి. వారు ఇపుడు వుండడం అవసరము.

శ్రీ ఎం. బాగారెడ్డి :—గౌరవ సభ్యులు ఎవరు మాట్లాడినా కూడా—ఉద్దేశము ఏమందంటే—మంత్రిగారుకాని, ప్రభుత్వముగాని ఆకాశము నుండి నక్షత్రాలను తెంపుకొని తెస్తారు, ప్రాబ్లం మొత్తమూ ఇపుడే సాల్వు అవుతుంది అని ఎవరూ అనుకోలేరు. కాని, వున్నదానిలో ఎట్లా సర్దిపెట్టుకొనవలెను? రాజేశ్వరరావుగారు పరిశ్రమలకు కట్ చేయమని అన్నారు. పరిశ్రమలకు కట్ అంటే, రైతులకుగాని, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయికిగాని ఎఫెక్టు కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వము మీదుంది. ఆ విషయం గురించి మేము చెప్పాము. మంత్రిగారు దానికి సూచన చేస్తారేమోనని ఉద్దేశముతో, మనకు నిపుణులు, అనుభవము కలిగిన ఎలక్ట్రిసిటీ బోర్డు అధ్యక్షులు వున్నారు. వారు వరంగల్లులో మాట్లాడుతూ "ఈ రాష్ట్రములో జనరేషన్ వైపు నిర్లక్ష్యము జరుగుచున్నది, మనము పెద్ద క్రయిసిస్ ఎదుర్కొనబోతున్నాము, అందుకు కొంత డబ్బు అడ్వాన్సుగా ప్లాన్ చేస్తేతప్ప, ఇది వీలు కాదు" అని అన్నారు. ఆరు నెలల క్రితం ఇది పేపరులో కూడా వచ్చింది. దానికి సొల్యూషన్ చెబుతారేమోనని మేము ఊహించాము.

ఇవి అన్ని విషయాలను బట్టి దీనికి ఏదైనా సొల్యూషన్ చెబుతాడేమో ఇండస్ట్రీస్‌కి ఇంత కట్ చేస్తాము, రైతులకు ఇంత ఇస్తాము, ఇన్ని గంటలు పీక్ లోడ్ పెట్టి ఉదయం నుంచి 12 గంటల వరకు, 12 గంటల నుంచి 6 గంటల వరకు మొత్తం మీద డిస్టర్బు కాకుండా ఇంటరప్టు కాకుండా సప్లయి చేస్తాము అనే సమాధానం వస్తుందని ఆశించాము. ఎక్కడ అందంటే నోటితో పోయేది గొడ్డళ్లతో తీసినట్లు దీనికి అసలు విషయం వదిలివేసి కేంద్రం పైన పడ్డాడు. ఏవేవో మాటలు ఇక్కడ డిస్కషన్‌కి సంబంధం లేనటువంటి దీని నుంచి మన ప్రాబ్లెమ్ సాల్వు కానటువంటి విషయాన్ని చెప్పాడు. ఒక వైపు ఈ కేంద్రం మిథ్య అంటున్నాము. మిథ్య నుంచి ఎక్స్‌పెక్టు చేస్తే ఏమి బాగుంది? ఎన్.టి.పి.సి. నుంచి మనకు 500 మెగా వాట్లు కరెంటు దొరుకుతుంది. కాని కేంద్రం ఇస్తే ఇస్తాము లేకపోతే లేదు అంటే ఇంత పెద్ద మెజారిటీతో ఎన్నుకొనబడిన ప్రభుత్వం పోస్టు ఆఫీసు లెవెలుకి దిగిపోతే మీ మని ఆర్డరు రాలేదు, వస్తే ఇస్తాము అనేట్లు ఉంటే, అటువంటి ధోరణి ఉంటే బాగా లేదు. రాఘవరెడ్డిగారు చెప్పారు. నేను బడ్జెట్ సమావేశములో చెప్పాను. ఈ రాష్ట్రం అభివృద్ధి కావాలి అని కాంక్షించే వారము మేము కూడా. మా సహకారం కూడా తీసుకోండి. ఒకసారి విద్యుత్ బోర్డువారిని పిలిచి మాట్లాడండి; ఈ విధంగా మేము సెపరేటు, మాది ఒక సెపరేటు కంట్రీ మేము ఇండియాతో వార్ ఫుటింగులో ఉన్నాము అనే ధోరణి రాష్ట్ర అభివృద్ధికొరకు మంచిది కాదు. మినిష్టరుగారు యువకులు మరి ఆయన ఉద్దేశము ఏమి ఉండెనో ఏమి మాట్లాడినాడో మరి ఇటువంటి ఉపన్యాసము వల్ల రాష్ట్రానికి లాభము అవుతుంది అని అనుకుంటే అది మాట్లాడిన వారికే తెలియాలి గాని మేము అర్థము చేసుకోలేకపోతున్నాము. ఇటువంటి ఉపన్యాసాలు అన్ని కూడా ప్రెస్‌కి ఎక్కి పేపరులోనికి పోయి మన రాష్ట్రానికి లాభము కలుగుతుంది అని ఎవరైనా అనుకుంటే అది పొరపాటు. కేవలం కన్‌ఫ్రంటేషన్ వల్లనే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని అనుకుంటే అది పొరపాటు అని నేను అనుకుంటున్నాను. మరి ఈ స్పీచెస్ పేపరుకి పోకుండా చూడాలి అని మేమందరము డిప్యూటీ స్పీకర్‌గారితో రిక్వెస్టు చేశాము. అవి అన్ని ఎక్స్‌పంజి చేయమని రిక్వెస్టు చేశాము. వారు సమయానికి సరి అయిన చర్య తీసుకోక పోవడంవల్ల ఆగ్రహాలకు గురి అయింది. ఏమి అయినా మేము స్టేటు ఇంటరెస్టుతోనే మాట్లాడినాముగాని మరొకటి కాదు. దానిని ఎక్స్‌పంజి చేయమని రిక్వెస్టు చేస్తున్నాము. 4-10 p.m.

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—నేను రిప్లయి ఇస్తాను. నేను సుహృద్భావ వాతావరణం సృష్టించడానికి ప్రయత్నిస్తాను. చాలా నెమ్మదిగా సబ్‌మిసివ్‌గా జవాబు చెప్పదలచుకున్నాను. ప్రభుత్వం తరపున నేను మాట్లాడుతున్నాను. నాకు మాట్లాడడానికి పర్మిషన్ ఇవ్వమని కోరుతున్నాను. అధ్యక్షా, బాగా రెడ్డిగారు, ప్రతిపక్ష నాయకులు, విఠల్‌రెడ్డిగారు, వెంకటపతిగారు మాట్లాడినారు. గౌరవ సభ్యులు మాట్లాడినది, వారి బాధలు, ఆవేశాలు ప్రభుత్వం అర్థం చేసుకోగలిగింది. మరి ఉదయం కూడా ఈనాడు రాష్ట్రంలో ఉండేటటువంటి ఆందోళన, రైతాంగంలో గాని కామన్ మేన్‌లో గాని విద్యుచ్ఛక్తి కోతమ

గురించి వచ్చిన బాధలు, కష్టాలు గురించి సమగ్రంగా క్షుణ్ణంగా ప్రభుత్వం అవగాహన చేసుకోవడం జరిగింది. మన ముఖ్యమంత్రిగారు ఇప్పటికే విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులతో ఇంజనీర్లతో రెండు సమావేశాలు ఏర్పాటు చేయడం కూడా జరిగింది. ఇంకా కూడా ఇప్పుడు ఏమి చర్యలు తీసుకోవాలనో ఆలోచించడం కూడా జరుగుతుంది. ఇప్పుడు రాయలసీమలో కూడా ముద్దనూరులో ఒక థర్మల్ పవర్ స్టేషన్ పెట్టాలని రాష్ట్రప్రభుత్వ ధ్యేయం అని తెలియజేయడం కూడా జరిగింది. నిన్నగాక మొన్న కల్పాక్కం వ్యవహారంగా ప్రధాన మంత్రి అక్కడికి పోతే మద్రాసు ముఖ్యమంత్రి సెకండ్ ఫేజులో ఉన్నటువంటి ఎలక్ట్రిసిటీ అంతా మాకు ఇవ్వండి, తమిళనాడుకి ఇవ్వండి అని అడగడం జరిగింది. దాని మీదట వారు మౌనం వహించడం జరిగింది. మౌనం వహిస్తే మనం ఏమి అయిపోతామో అనే భయాందోళనలు ఆంధ్ర ప్రదేశ్‌కి ఉన్నాయి. ఈ విధంగా మనం కేంద్రం మీద కేవలం ఆరోపణలు చేయాలి అనే దురుద్దేశం, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతను తప్పించుకొని ఈ బర్డెన్‌ను కేంద్ర ప్రభుత్వం మీదనే తోయాలిఅనే ఉద్దేశం, దురుద్దేశం రాష్ట్రప్రభుత్వానికి లేదు. మనం చేయగలిగింది అంతా చేయాలి. కేంద్ర ప్రభుత్వం గాని వారి సెంట్రల్ వాటర్ కమీషన్ గాని మరొకటి గాని చేయగలగింది చేయాలి. పరస్పరం కేవలం ఆరోపణలు చేసుకుని దీన్ని సమాప్తం చేయాలనే దురుద్దేశం ఎవరిది కాదు. కాని ఈ శాసన సభ ప్రాంగణంలో జరిగే టువంటి చర్చలలో ప్రతిపక్షాలు ఒక్కొక్కసారి ఉద్రేకంగా రాష్ట్రప్రభుత్వాన్ని విమర్శించడం వ్యక్తిగతంగా కూడా విమర్శించడం జరుగుతూ ఉంటుంది. కాని ఈనాడు ఉదయం జరిగినటువంటి చర్చలో ఏ పరిస్థితులలోను మంత్రిగారు వ్యక్తిగతంగా కేంద్రప్రభుత్వంలో ఉన్నటువంటి ఏవ్యక్తిని దూషించ లేదు. ఈ రూలు 308లో ఉన్న ఎక్స్‌ప్రెషన్ చేసే విషయం ఆలోచిస్తే ఏ పరిస్థితిలోను డిఫమేటరీ లాంగ్వేజి మంత్రిగారు ఉపయోగించలేదు. అన్‌పార్లమెంటరీ లాంగ్వేజి మంత్రిగారు ఉపయోగించలేదు. అన్ డిగ్నిఫైడ్ లాంగ్వేజ్ మంత్రిగారు ఉపయోగించలేదు. ఇన్‌డీసెంటు లాంగ్వేజి మంత్రిగారు ఉపయోగించలేదు. రూలు 308 స్పీకర్ గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ పరిస్థితిలో వారు మాట్లాడేప్పుడు పూర్తిగా వినకుండా కోపోద్రేకులు అయినారు మా సోదరులు. ఒక్కొక్కసారి ఉద్రేకాలు వస్తూ ఉంటాయి. ఉద్రేకాలు వచ్చినప్పుడు కూడా తమ తమ స్థానాలకే పరిమితం అయి ఏదైనా మాట్లాడడం సాంప్రదాయం అని నేను మనవి చేస్తున్నాను. దురదృష్టం ఏదో జరిగిపోయింది. పోడియం దగ్గరికి వచ్చిన తరువాత ఎంతో శాంతంగా చూస్తూ ఉన్నాను. అక్కడ ఏమి జరుగుతుందో అనే భయం సందేహం ఏర్పడింది. ప్రమాదం జరిగే పరిస్థితి అది. అందులో బాగారెడ్డిగారు తెలివిగల వారు, వివేకవంతులు, విజ్ఞానవంతులు న్యాయ శాస్త్ర కోవిదులు. పార్లమెంటరీ సాంప్రదాయాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకున్నటువంటి పెద్దలు. వారి నాయకత్వమున పోడియం దగ్గరకు వచ్చినప్పుడు ఏమి జరుగుతుందో అని భయపడి విధిలేని పరిస్థితిలో గత్యంతరం లేని పరిస్థితిలో, పెద్దలు బాగారెడ్డిగారు అంటే నాకు ఎంతో గౌరవం, అన్నలాంటి వారు—అయినా కూడా కాదనలేక పార్లమెంటరీ సాంప్రదాయాలను నిలబెట్టడానికి రూలు 308ని ఉపయోగించి

వలసిన పరిస్థితి వచ్చింది అని దురదృష్టమని మనవిచేస్తున్నాను ఇది కథ సాధింపు చర్య కాదు. విధిలేని పరిస్థితిలో గత్యంతరం లేక ఎంతో ఉన్నతంగా భావించ బడేటటువంటి ఈ సభ అధ్యక్ష పదవిని కాపాడడానికి మన పార్లమెంటరీ సాంప్రదాయాలను కాపాడడానికి విధిలేని పరిస్థితిలో నానోటి నుండి రూలు 300 ను ప్రయోగించ వలసివచ్చినందుకు నాకు కూడా మానసికంగా బాధగా ఉందని మనవి చేస్తున్నాను. ఇపుడు విఠల్ రెడ్డిగారు రూలు 300 విషయం 4.20 p.m.
చెప్పారు. ఒక వ్యక్తిని గురించి పేర్లతో పిలవరాదు. అన్నారు కాని మరి యిక్కడ రూలు 318, 319, 320 రూల్సు ప్రకారంగా స్పీకరుగారికి కొన్ని డిస్క్రీషనరీ పవర్సును ప్రసాదించాయి. వాటిని ఉపయోగించి స్పీకరుగారు తమ సంపూర్ణ అధికారాలను ఉపయోగించవలసిన పరిస్థితి వచ్చింది, అది జరిగిపోయింది. కాని వాటిని ఎక్స్‌పంజ్ చేయడానికి డిఫమేటరీ, ఇన్‌డీసెంటు, అన్‌డిగ్నిఫైడ్, అన్‌పార్లమెంటరీ స్టేటుమెంటుకు వర్తించడం యిక్కడ ఏమీ లేదు. రూలు 308 కు సంబంధించే నేను మాట్లాడుతున్నాను. కాబట్టి యీ పరిస్థితులలో ఆ స్టేటుమెంటు మొత్తమును ఎక్స్‌పంజ్ చేయమనడం మంచిదికాదు. అందువల్ల మధ్యాహ్నం జరిగిన సంఘటనను మనం మరచిపోవాలి. ఈ నాటి ఏజండాలోని బిల్లువిషయం చర్చకు తీసుకుంటే మంచిదని మనవిచేస్తున్నాను. ఇకపోతే రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా యీ నాడు ఇండస్ట్రియలిస్టులను ఏ విధంగా ఆదుకోవాలి? హౌవర్ కనక్షన్స్ యివ్వడానికి ఏ విధంగా చేయాలి? విద్యుచ్ఛక్తి నిరాటంకంగా, నిర్విఘ్నంగా అందించి ప్రజలు కష్టాలు పడకుండా చేయడానికి యీ రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితులు అవగాహన చేసుకొని ప్రయత్నం చేస్తున్నది. అందువల్ల దయచేసి యింతటితో యీ విషయాన్ని పరిసమాప్తము చేయాలని కోరుతున్నాను. పెద్దలు, న్యాయ శాస్త్ర కోవిదులు, విజ్ఞానవంతులు అయిన బాగారెడ్డిగారికి చేతులెత్తి నమస్కారము చేస్తూ, యీ శాసన సభకు ఉన్నటువంటి సాంప్రదాయాలకు విరుద్ధంగా, హుందాతనానికి విరుద్ధంగా, యీ శాసన సభ సృష్టించిన మహోత్కృష్టమైన మహోన్నతమైన సాంప్రదాయాలకు విరుద్ధంగా యికముందు మనం ప్రవర్తించకుండా, శాసనసభా కార్యక్రమాలు నిర్విఘ్నంగా ముందుకు సాగేట్లు పరిస్థితులు కలుగజేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— గౌరవనీయులైన రెవెన్యూమంత్రిగారు చక్కటి పదజాలంతో, పరిభాషతో చెప్పిన విషయాలను అవగాహన చేసుకొని నేను కూడా మనస్ఫూర్తిగా వాటితో ఏకీభవిస్తున్నాను. కాని పార్లమెంటరీ వ్యవస్థలో అసెంబ్లీ సమావేశాలలో అందరికీ సాధారణంగా ఉద్రేకాలు వస్తాయి. కాని ఉదయం విద్యుచ్ఛక్తి మంత్రిగారు వాడిన పదజాలానికి సాయంత్రానికి రెవిన్యూమంత్రిగారు మాట్లాడిన పదజాలానికి తేడా ఉంది. ఇపుడు రెవెన్యూ మంత్రిగారు చక్కని పదజాలంతో మాట్లాడారు. కాని యిక్కడ వచ్చిన అభ్యంతరం ఏమిటంటే విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగారు ఉదయం వాడిన పదజాలం అభ్యంతరకరంగా ఉంది దానిలో ఉన్న పదజాలం ప్రకారం కేంద్ర ప్రభుత్వం యీ దేశం మొత్తాన్ని పాలిస్తున్న ప్రభుత్వం కాబట్టి దానిని విమర్శిస్తూ

వాడిన పదాలు అన్‌డిగ్నిఫైడ్‌గా ఉంటుంది కాబట్టి వాటిని ఎక్స్‌పంజ్ చేయడం మంచిది. అధ్యక్షులవారు ఉదయం మంత్రిగారి స్పీచ్‌ను తెప్పించుకొని చూడ వచ్చును. మన రాష్ట్ర అభివృద్ధికి కేంద్రప్రభుత్వంతో సత్‌సంబంధాలు ఏర్పాటుకు అటువంటి పదజాలాన్ని వాడడం మంచిది కాదు. ఇపుడు శ్రీనివాసుల్ రెడ్డిగారు చాలా పెద్దవారు. వారు ఉపయోగించిన పదజాలంతోనే వారికి చెయ్యెత్తి మొక్కుతూ చెప్పేది ఏమిటంటే పవర్ మినిష్టరుగారు 4 సంవత్సరాలనుంచి సభలో ఉన్నా మంత్రిగా కొత్తగా వచ్చారు. వారు వాడిన పదజాలాన్నీ ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను.

ఒక గౌరవ సభ్యుడు:— మంత్రిగారు వాడిన పదజాలం ఏమిటో చెప్పండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— ఇపుడు మరల ఆ వాడకూడని పదజాలాన్ని నాచేత చెప్పించవద్దు. కాని దయతో ఆ పదజాలాన్నీ ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— గౌరవసభ్యులు ఎవరైనా రూలు 808 ను కోట్ చేసి అడిగేటపుడు ఏసెంటెన్స్‌ను ఎక్స్‌పంజ్ చేయాలో వారు చెప్పవలసి ఉంటుంది. ఆ పదాలు అన్‌పార్లమెంటరీయా, ఇన్‌డీసెంటుగా మాట్లాడినవా, అన్‌డిగ్నిఫైడ్‌గా మాట్లాడినవా అవి ఏమిటో చెప్పాలి. అంతే కాని మొత్తం మంత్రిగారి స్పీచ్‌ను ఎక్స్‌పంజ్ చేయమనడం న్యాయం కాదు.

మిష్టర్ స్పీకర్— రాజేశ్వరరావుగారు యిపుడు ఏక్స్‌పంజ్ చేయడం విషయంలో తమ సలహా యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— ఇపుడు ఉదయం జరిగిన చర్చల వివరాలలోకి పోదలచుకోలేదు. ఉదయం మంత్రిగారు వాడిన పదాలు అన్‌పార్లమెంటరీయా, అన్ డిగ్నిఫైడ్‌గా వాడినారా అనేది దృష్టిలో పెట్టుకుంటే 808 క్రింద తీసివేయవలసినవి లేవు. ఉదయంనుంచి నేను అందరు మాట్లాడినవి వింటూనే ఉన్నాను. నా అభిప్రాయంలో గౌరవ విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగారి సమాధానంలో వారు కేంద్రప్రభుత్వాన్ని ఎంతో ఉత్తేజంతో, ఉద్వేగంతో, విమర్శించారు. సందర్భమును అనుసరించి అవి సందర్భశుద్ధిలేని మాటలుగా చెప్పవచ్చును. ఆ మాటలు అప్పటికి అప్రస్తుతం కావచ్చును. కాని అవి అన్ పార్లమెంటరీ, అన్ డిగ్నిఫైడ్‌గా ఉన్నవా అని అడిగితే అంత డిగ్నిఫైడ్‌గా నేను కూడా చెప్పలేను. కాని అన్‌పార్లమెంటరీ, అన్‌డిగ్నిఫైడ్‌గా వాడినది ఎక్కడా లేదు. కాని మన రాష్ట్ర శాసనసభలో యీ చర్చలు ఏ స్థాయిలో జరగాలో ఆ స్థాయిలో జరగలేదు. కాని అధ్యక్షుల వారు నన్ను క్షమిస్తే, శ్రీనివాసుల రెడ్డిగారు నన్ను క్షమిస్తే ఒకటి మాత్రం చెప్పగలను. అదేమంటే ఉదయం విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగారు అటువంటి పరిభాషలో, పదాలతో సభలో విరుచుకు పడవలసిన అవసరంలేదు. అందువల్ల యిపుడు జరిగిన దానిని అర్థం చేసుకొని అది గుణపాఠంగా తీసుకోవాలని కోరుతున్నాను. ఈ రూల్సు అనేవి తరువాత వస్తాయి అందువల్ల యిక్కడ సభ్యులు రిస్ట్రియింట్‌గా మాట్లాడితే మంచిది. ఎవరూ తప్పులు చెయ్యకుండా ఉండలేము. కాని రూల్సును యిక్కడ తప్పితే మన

రాష్ట్ర శాసన సభ యొక్క గౌరవం సన్నగిల్లి యిక్కడ అగౌరవమైన పరిస్థితిని సృష్టించినట్టు అవుతుంది. ఏమి ఆందోళన చేయదలచుకున్నా ఇప్పుడు పోడియం దగ్గరకు వెళ్ళి ఆందోళన చేయవలసిన అవసరంలేదు. అధ్యక్షులవారికి, పోడియంను గుర్తించే వారిని గౌరవించవలసిన అవసరం మన అందరికి ఉంది. మరల దీనిమీద చర్చ జరగడం అంత ఉపయోగకరంగా ఉండదని మనవిచేస్తున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, నేను ఉదయం జరిగిన దానిలో 'అన్ డిగ్నిఫైడ్, అన్‌పార్లమెంటరీ' కంటే అప్రస్తుతమైన అంశాలు వున్నాయని అనుకుంటాను. కొంత అవసరం లేని విషయం జరిగింది. వాస్తవానికి చర్చ అంతా కూడా కరెంట్ కట్ మీద జరిగినప్పుడు, రైతుల యొక్క ఆందోళన గురించి చర్చించాము. రైతులకు త్వరలో, యిండస్ట్రీస్‌కు కట్ చేసి అయినా సరే, పైర్లు ఎండకుండా కరెంట్ సప్లయ్ చేస్తామని చెబితే సరిపోయేది. 4-30 p.m.
లేదా కేంద్రప్రభుత్వ సంస్థల నుండి రావలసి వున్నది, మేము ప్రయత్నం చేస్తున్నాము. మీరు కూడా తోడ్పడండి అంటూ చెప్పినా సరిపోయేది. అలా కాకుండా ఒకరితో ఒకరు పోట్లాడుకొని, అసలు విషయం మరుగున పడే పరిస్థితి వచ్చి, అది మరొకవైపు మళ్ళింది. అవసరం లేని అప్రస్తుత అంశాలను మంత్రిగారు పేర్కొన్నారు. వీరేమో (కాంగ్రెస్ వారు) స్పీకర్‌ను చుట్టుముట్టే వైపు వెళ్ళడం జరిగింది. రెండూ కూడా అప్రస్తుతమైనటువంటివే. హర్షించదగిన అంశాలు కావని అనుకుంటున్నాను. అందువలన ఏదైనా మీ తుది వాక్యాలు మాట్లాడి ముగించడం మంచిది.

శ్రీ యం. ఓంకార్:—అధ్యక్షా, ఒక బాధాకరమైన, విచారకరమైనటువంటి దృశ్యాలే ఉదయం సమావేశంలో జరిగినాయి. రూల్స్ ప్రకారం స్ట్రిక్టుగా చూసినప్పుడు, ఉదయం జరిగిన సంఘటనకు సంబంధించి ఇంత సేపు జరిగిన చర్చ నుంచి గుణపాఠం నేర్చుకోవడానికి వీలుగా వుండాలనే దృష్టితో విన్నవించుకుంటున్నాను. మొదటి విషయం, వాడబడిన పదజాలం ఖచ్చితంగా చెప్పాలంటే పార్లమెంటరీ వ్యతిరేకమూ కాదు, అశ్లీలం కాదు, అమర్యాదకరం కూడా కాదు. కానీ సందర్భశుద్ధి లేని అప్రస్తుతమైన ఈ ప్రస్తావన జరిగింది. అటువంటి ప్రస్తావనలను అటు కేంద్ర ప్రభుత్వం మీద అధికారపక్షంవారు చేసినా మంచిది కాదు. అలాగే ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలిస్తున్న వారి మీద ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్-ఐ వారు చేయడం కూడా మంచిది కాదు. ఇరువైపుల నుండి అనేక సార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతూవచ్చాయి. ఈనాటి ఉదయం మాత్రం అలాంటి అప్రస్తుత విషయాలు కాంగ్రెస్ నుండి తెలుగుదేశం పార్టీ మీదకు రాలేదు. తెలుగుదేశం పార్టీ వైపునుండి కేంద్ర ప్రభుత్వం మీదకు వచ్చాయి. ఇరువైపుల నుండి ఇలాంటివి జరుగుతూనే వచ్చాయి. అటువంటి పదాలు వాడకుండా వుండడం మంచిదని ఇరువర్గములకు విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వపు, లేదా రాష్ట్రప్రభుత్వపు లోటుపాట్లను విమర్శించే అధికారం ప్రతివానికి వుంది. అంతేకానీ జాతికి సంబంధించి, దేశభద్రతకు సంబంధించి, దేశభక్తికి సంబంధించి ప్రధాన మూల అంశాలమీద ఒకరిని ఒకరు శంకించుకునేవిధంగా, దౌర్భాగ్య పరిస్థితులు వచ్చే విధంగా ఉద్దేశాలను అంటగట్టుకునే వరకు పోవడం విజ్ఞత కాదు.

రెండవ విషయం, సభా నిబంధనల విషయానికి వచ్చేవరకు పాలకపక్షానికి ఎంత బాధ్యత వుందో, ప్రతిపక్షానికి అంతకంటే ఎక్కువ బాధ్యత వుంది. మనం బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో కొన్ని నిర్ణయాలను చేసుకున్నాము. కానీ హౌసులోకి వచ్చేసరికి ప్రతిరోజూ వాటిని ఉల్లంఘించడమే జరుగుతున్నది. ఒక్కనాటి మాట కాదు. తీవ్ర అభ్యంతరకరమైన విషయం వచ్చినప్పుడల్లా "ఆ" అన్నా 'ఊ' అన్నా పోడియం చుట్టూ గుమికూడడం, బల్లలు గుద్దడం, స్పీకర్ గారిని చుట్టుముట్టడం మంచిపద్ధతి కాదని కాంగ్రెసు-ఐ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అనుభవం వున్నవారు, అన్నీ తెలిసినవారు, దేశాన్ని మొత్తాన్ని పరిపాలిస్తున్న వారు, ఈ రకమైన పద్ధతులను అవలంబించడం మంచిది కాదు. ఈ కుసాంప్రదాయాన్ని, అనవసరంగా ప్రవేశపెట్టారు, కొనసాగిస్తున్నారు. నెలల తరబడి ఇలా జరుగుతూవుంటే, మా ప్రతిపక్షాల వారు చూస్తూకూర్చుంటే ప్రజలు క్షమించరు. చరిత్ర క్షమించదు. మాటిమాటికీ స్పీకర్‌ను చుట్టుముట్టి, పోడియంవరకు వెళ్లి అక్కడ బల్లలు గుద్ది గొడవ చేయడం ఎలా వుందంటే- నిజంగా కాకపోయిన—స్పీకర్‌ను జుట్టిపట్టి అడిగినట్లుగా వుంది. ఈ పరిస్థితి తీవ్ర అభ్యంతరకరమైన అటువంటిది. సభా నిబంధనల ప్రకారం కార్యక్రమాలను నడపకుండా ఆటంకపరచే పద్ధతులు మంచివి కాదు. ప్రొటెస్టు చేయడానికి అనేక మార్గాలు వున్నాయి. ఇది మార్గం కాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:— అధ్యక్షా, ఈ గలాభా ప్రారంభమైనప్పటి నుండి ఈ గ్రహణం పట్టకుండా ఇరువర్గములను నివారించడానికి కావలసిన సజెషన్స్ యివ్వడం కోసం పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తాను. అరగంట అరచినా కూడా అవకాశం లభించలేదు ఎటువైపూ చూడడానికి వీలులేని స్థితిలో చివరి దాకా అరచేసరికి నా నాలుక ఎండిపోయింది. నా కంఠశోష వినిపించుకునే నాధుడు లేకుండాపోయాడు. అప్పుడే నేను చెప్పే విషయాన్ని ఆ చైర్ కాస్త గమనించి వుంటే ఇరువురికి సామరస్యంగా వుండేది. ఈ యొక్క ఉద్రిక్త వాతావరణం వచ్చి వుండేది కాదు. దాన్ని నివారించడానికి భగీరథ ప్రయత్నం చేశాను. కానీ విఫలం అయ్యాను. పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను దేనినయినా అడిగితే డిస్క్రీషను ఉపయోగించి ఆ సభ్యునకు నిరాకరించవచ్చును. కానీ సందర్భానుసారంగా అడిగిన ప్రశ్నకు సమాధానం రానందుకు బాధపడుతున్నాను. సమస్య ఏమంటే పవర్ కట్ వలన పైర్లు ఎండిపోవడానికి సంబంధించినది. ఊర్లకు వెళ్ళినప్పుడు పైర్లను వేసినవారు, సెకండ్ క్రాప్, ఐ. డి. క్రాప్స్ మొదలయినవాటికి పవర్ కట్ వల్ల నష్టం జరుగుతున్నదని మమ్మల్ని నిలదీసి అడుగుతున్నారు. దీనిపైన మంత్రిగారు ఒక సముచితమైన సమాధానం యిచ్చివుంటే, ఈనాడు దేశంలోని పత్రికలలో చూసేవారికి మా ప్రయత్నం అర్థమై, మా బరువు, భారం దించుకున్న వారం అవుతాము అనే భావంతో నేను ప్రయత్నం చేశాను. నా పేరు కూడా నోటీసులో వుంది. 3 పార్టీలవారం కలిపి యిచ్చిన నోటీసును మీరు అడ్మిట్ చేశారు. 3 పార్టీల వారమే కాకుండా, శ్రీ ఓంకార్, శ్రీ రాఘవ రెడ్డిగార్లు కూడా మాట్లాడడానికి అనుమతించవలసిందిగాను, ఇది రాష్ట్ర వ్యాప్త సమస్య కనుక వారు కూడా మాట్లాడవలసిన అవసరం వుందనీ, వారిని మాట్లాడడానికి

అనుమతించవలసిందిగా చైర్‌ను రిక్వెస్టు చేశాను. నా రిక్వెస్టును ఖాతరు చేయలేదు. అందువల్ల ఓంకార్‌గారు ప్రొటెస్టు చేస్తూ బైటకు వెళ్ళిపోయారు. శ్రీ నర్సిరెడ్డిగారు కూడా ప్రొటెస్టు చేస్తూ బైటకు వెళ్ళారు. అన్ని వైపులనుండి ప్రతిష్టంభన కలిగింది కనుక గ్రహణంగా వర్ణించాను. ఈ గ్రహణం విడిపోవడానికి, అన్నివైపుల నుండి వచ్చిన సూచనలను, ప్రతిపక్షాలవారి సూచనలను దృష్టిలో వుంచుకొని, తాను కూడా సముచిత నిర్ణయం చేసి త్వరగా సామరస్యం పొసగించి, సమాప్తం చేయడం మంచిదని నా అభిప్రాయం.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, ఈ సభయొక్క సమయాన్ని మనం సద్వినియోగం చేసుకోకుండా దుర్వినియోగం చేసుకోవటం చాలా దురదృష్టకరం. దీనికి బాధ్యులు ఎవరని చూసినప్పుడు ప్రతిపక్షాల వారే కాకుండా, ప్రభుత్వం వారు కూడా దీనికి మొత్తం మీద బాధ్యులని చెప్పక తప్పదు. ఉదయం లేవదీసిన సమస్య ఏమంటే—గ్రామాల్లో రైతులకు పవర్ కట్ వల్ల విద్యుత్ సరఫరా లోపించి పంటలు ఎండిపోవడం గురించి 3 సంవత్సరాలుగా కరువుకాటకాలకు రైతులు ఒక వైపు గురి అవుతూ వుండగా, మరొక వైపు పవర్ కట్ మూలంగా వున్న కొద్దిపాటి పంటకు కూడా నీరు అందక పైర్లు ఎండిపోతున్నాయి. పైర్లకు లాభం కలిగించాలనే వుద్దేశంతో చర్చను ఈ సమావేశంలో రూల్ 304 క్రింద లేవదీస్తే, ప్రభుత్వ పక్షం వారు కానీ ప్రతిపక్షం వారు కానీ రైతుల సమస్యను పక్కకు నెట్టి ఒకరిపైన మరొకరు ఆరోపణలు చేసుకుంటూ ఇక్కడ తెలుగు దేశం ప్రభుత్వం బాగా లేదంటే, అక్కడ కేంద్ర ప్రభుత్వం బాగా లేదంటూ, అసలు సమస్యతో సంబంధం లేకుండా ఒకరిపైన మరొకరు దుమారం లేవదీయడం విచారకరమైన విషయం. ప్రభుత్వ బాధ్యత ఏమిటంటే ప్రజల సమస్యలకు సంబంధించి శాంతియుతంగా ఆలోచించి, ఏ మేరకు పరిష్కారం చేయగలం అనే భావంతో ఆలోచించి, ఆ విధంగా చేయవలసి వుంటుంది, ఈ విషయంలో ప్రభుత్వ బాధ్యతే కాకుండా ప్రతిపక్ష సభ్యులందరిపైనా కూడా ఒక విధమైన బాధ్యత వుంది. ఈ సమస్యను పరిష్కరించడంలో సహకరించవలసిన అవసరం ఉంది. 4-40 p.m కాని, ఆ విధంగా కాకుండా, ఇప్పుడే శ్రీనివాసుల్ రెడ్డిగారు చాలా చక్కగా మాట్లాడారు. చాలా మార్పులు కనిపిస్తున్నాయి. చాలా సంతోషమైంది. వాస్తవంగా, నిజంగా ప్రభుత్వం పక్షం తరఫున అవలంభించవలసిన పద్ధతిని ఈ రోజు సక్రమంగా వారు అనుసరించారని తెలుసుకున్న తరువాత చాలా సంతోషంగా ఉంది, అదే విధంగా, ఈ పక్షం నుంచి ఉంటే కూడా చాలా బాగా ఉంటుంది. కాబట్టి, ఈ పక్షాన్ని కూడా కోరుతున్నాను. సదుద్దేశంతో, మంచి అభిప్రాయంతో ప్రజలు మనకు ఎన్నుకుని ఇక్కడికి పంపించారు. ప్రజల సమస్యలను చర్చించి, వాటిని పరిష్కారం చేసి, వారికి ఏ విధంగా లాభం చేకూర్చాలనే ఉద్దేశంతో చర్చలు సాగించాలి గాని, అక్కడ కాంగ్రెసు వారు చేయలేదని, ఇక్కడ తెలుగుదేశం వారు చేయలేదని ఎల్లకాలం ఇదే మైండులో పెట్టుకుని ఈ విషయాన్ని తర్కించుకోకూడదు. ప్రజల సమస్యలను ప్రక్కకు పెట్టి వేరే కాంట్రోవర్సీ కాకుండా, ఇప్పటికయినా సత్ సంప్రదాయాన్ని నెలకొల్పాలని కోరుతున్నాను. ఇకముందు అయినా గానీ, ప్రజల సమస్యలను

తీసుకొని వాటి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తే బాగుంటుందని, దానికి అందరూ సహకరించాలని నేను నా అభిప్రాయాన్ని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు(శాసనసభా వ్యవహారాల మంత్రి):— అధ్యక్షా, ఈ సభకు గౌరవం వచ్చినా, అగౌరవం వచ్చినా ఒక సభాపతి, 294 మందికి వస్తుంది. ఆ సందర్భానికి సంబంధించిన పరిస్థితుల్లో దేశంలో ఇవాళ చూస్తున్నటువంటి అనేక రాష్ట్రాల అసెంబ్లీలలో జరుగుతున్న సస్పెన్షన్స్ పర్వాలు చూస్తున్నప్పుడు మనం వాటికి అతీతంగా ఉన్నత సంప్రదాయాలతో వ్యవహరిస్తున్నామనే సంతృప్తి అప్పుడప్పుడు కలుగుతుంది. గౌరవ మంత్రిగారు సందర్భంగా మాట్లాడారా? అసందర్భంగా మాట్లాడారా అనే పరిస్థితి వచ్చినప్పుడు ఆయన సమాధానం పూర్తి కాకముందే గొడవ ప్రారంభమయింది. ఏమి అయినా ఆయన మాట్లాడిన దాంట్లో ఏమి ఉన్నదీ అని మీరు రికార్డులో చూస్తామని చెప్పారు. గౌరవ మంత్రిగారు మాట్లాడారనేటటువంటి ఒక నిర్ణయానికి రావడం అంత మంచిది కాదు. ఏది ఏమైనా ప్రతివారు పోడియం దగ్గరికి వెళ్లి, ఇతర శాసనసభల్లాగానే, ఆంధ్ర శాసన సభలో వచ్చే పరిస్థితిని దిగజార్చడం అంతా మొత్తం కళంకంగానే ఉంటుంది. అగౌరవంగానే ఉంటుంది. ఆ పరిస్థితి కాకుండా సభ ఔన్నత్యాన్ని కాపాడవలసిన బాధ్యత సభ్యులందరి మీదా ఉందనే విషయం సభా వ్యవహారాల మంత్రిగా నేను మనవిచేస్తున్నాను. ఇవాళటి వరకు మనం చూస్తున్నాము, ఎన్నోసార్లు పోడియం దగ్గరకు వెళ్లడం జరుగుతోంది.

(ఇంటరప్షన్స్)

నేను కాంట్రావర్సిలోకి పోవడం లేదు. గౌరవం మొత్తం అందరికీ వస్తుంది. అలాగే అగౌరవం మొత్తం అందరికి వస్తుందని నేను చెప్పుతున్నాను. ఏ ఒక్కరికో ఆపాదించడం లేదు. అటువంటి వాతావరణాన్ని కలుగజేసుకోవాలని నా విజ్ఞప్తి అని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— ఇతర శాసన సభలు అని చెప్పడం సరికాదు. ఆ భాగాన్ని తొలగించాలి.

మిస్టర్ స్పీకర్:— దట్ పోర్షన్ నీడ్ నాట్ గో ఇన్‌టు రికార్డు.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అధ్యక్షా, అట్లా అనకుండా, వారిని ఆదర్శంగా తీసుకోకుండా వ్యవహరించాలి.

శ్రీ కె. బాపిరాజు:— అధ్యక్షా, ఇప్పుడు మంత్రివర్యులు శ్రీనివాసుల్ రెడ్డి గారు మరియు అనుభవజ్ఞులైన పెద్దలు రాఘవరెడ్డి గారు, బాగారెడ్డి గారు, రాజేశ్వరరావుగారు మాట్లాడారు. ఎవరు మాట్లాడినా ఈ 9 సంవత్సరాల అనుభవంలో ఇది కొత్త అనుభవంగా ఉంది అధ్యక్షా. ఎందుకంటే, ఇది పోడియంకు తరచుగా వెళ్లుతున్నామని చెప్పి చాలా ఆవేదన చెందుతున్నారు. పెద్దలుగానీ, మంత్రి వసంత నాగేశ్వరరావు గారు గాని బాధ పడుతున్నారు. అయితే,

అక్కడికి ఎందుకు వెళ్ళుతున్నారనే విషయం మనకు అవగాహనలేకపోవడం దురదృష్టం. అటువంటి సిచ్యుయేషన్ రాకుండానే, బాధ కలుగకుండానే ఆపుకునే పరిస్థితి స్పీకరుగాని, మంత్రిగారు మాట్లాడినప్పుడుగాని కలుగచేయాలి. సెకండరీ థింగ్ మా దగ్గర ఉంటుంది. అయితే, దురదృష్టమేమిటంటే అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 200 మంది శాసనసభ్యులు గెలిచిన తెలుగు దేశంలో ఆ ప్రక్కన ఉంటే, 50 మంది శాసన సభ్యులు ఈ ప్రక్కన ఉంటే, మధ్యలో ఉన్న వారందరినీ కలిపి ఒక 50 మంది ఉంటే, మధ్యలో లేచి పాపం అటు వారికి జాలిపడి ఇటు వీరికి జాలిపడుతున్నారు. అంటే నాకు తెలియక అడుగుతాను, పాపం వారు చాలా జాలి పడుతుంటారు. భారతదేశం పెద్ద పార్టీ వారు మీరని మాకు జ్ఞాపకం చేయడం, ఈ రాష్ట్రాన్ని పరిపాలించేటటువంటి మహానుభావులు మీరని వారికి జ్ఞాపకం చేయడం జరుగుతున్నది. మరి మధ్యలో అంటే, డైరెక్టుగా కూడా కొంతమంది ముస్లింలు గెలిచి ఉండవచ్చు కాని, ఆల్ మోస్టు చాలామంది కూడా వారు తప్ప మిగతావారందరు కూడా అన్నగారితో కలిసి గెలిచి, వారితో కూడా చివరి దాకా ఉండకుండాపోయి, పైగా ఏదో రకంగా ఏదో సందర్భంలో వారికి కూడా నీతులు చెపుతూ ఉండడం మాకు అర్థం కాకుండా వస్తున్నాము. ఇప్పుడు గతంలో అధ్యక్షా, ఒకసారి తమరు ఉన్నప్పుడే, శాసనసభలో చెప్పడం జరిగింది. మేము పైకి గంభీరంగా కనిపించినా ఉద్ధృతమైన మనసులు కలవారము కానేకాము. మా బాగా రెడ్డి గారు గురించి అందరికి తెలిసిందే. మీసాలు తప్ప పౌరుషం లేని మనిషని బాగా తెలుసు. ఇటువంటి పౌరుషం లేనటువంటి పెద్ద లందరూ అక్కడిదాకా వెళ్లారంటే, కాబట్టి, ఆ పరిస్థితి కలుగచేయకూడదని తమద్వారా కోరుతున్నాను. ఒక క్లారిఫికేషన్ కోరుతున్నాను. ఇది కనుక మీరు కరెక్టు క్లారిఫికేషన్ ఇవ్వగలిగితే మేము మళ్ళీ ఎప్పుడూ పోడియం దగ్గరికి రాకుండా ఉంటామని తమద్వారా చెప్పుతున్నాను. ఆ విషయం క్లియర్‌గా చెప్పాలి. ఎందుకంటే, పెద్దలు, పూర్వం, గతంలో శాసన సభలో కూడా మెన్షన్ చేశాను.

మిస్టర్ స్పీకర్:—కండిషనలా....?

శ్రీ కె. బాపిరాజు:—లాస్టు టైమ్ కూడా అసెంబ్లీలో చెప్పాను. పుచ్చల పల్లి సుందరయ్యగారు, ఆ సెక్రటరీగారు కూర్చునే బల్లమీద ఎక్కి కూర్చున్నారు అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. వెంకటపతి:—అందుకు నా అభ్యంతరాన్ని తెలుపుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:—అధ్యక్షా, వెంకటపతిగారికి ఎంత గౌరవం ఉందో నాకు కూడా ఆయన మీద అంతే గౌరవం ఉండి మాట్లాడుతున్నాను. ఇది, పార్టీ అని కాదు, ఒక దేశం నాయకుడు. ఒక నిస్వార్థపరుడు. సెంట్రల్ గవర్న మెంటు అంటే, కాంగ్రెసు నా జేబులో ఉందని కాంగ్రెసు భారను కుంటే, తెలుగుదేశం శాసన సభ్యులు రాష్ట్రం అంతా నా జేబులో ఉంది అనుకోవడం

జరుగుతున్నది. ఒక మహానుభావుడు మా పార్టీలో ఉన్నారనుకోవడం దుర దృష్టకరం. ఏమైనసరే ఆయన మహానుభావుడు. మాకు కూడా సుందరయ్య గారు కావలసినవాడే అని నేను చెప్పుతున్నాను. దయచేసి.....

( ఇంటరప్షన్సు )

శ్రీ పి. వెంకటపతి:— మంచి వాతావరణాన్ని అందరు కలిసి సృష్టించ డానికి ప్రయత్నం చేస్తే దాన్ని ధ్వంసం చేస్తున్నట్లుగా అర్థం చేసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

4–50 p.m. అధ్యక్షా, ద్వంద్వార్థాలు వచ్చేటట్లు మాట్లాడడం మంచిది కాదు. కావాలంటే బయట ఒక సమావేశం ఏర్పాటుచేస్తే వక్తృత్వ శక్తిని నిరూపించుకుంటాము. 'అక్కడా, ఇక్కడా సర్దుతూ మధ్యలో వున్నారు' అని చెప్పడం చాలా అసందర్భం. దేనిని గురించి మనం మాట్లాడుతున్నాం? ఏమి ఆశిస్తున్నాము? ఏమి కోరుతున్నాము? ఏమి కోరితే, ఏమి జరుగుతున్నది?

శ్రీ కె. బాపిరాజు :—అధ్యక్షా, శ్రీ వెంకటపతిగారు అడిగినట్లు మరొక వక్తృత్వపు సభ ఏర్పాటు చేయనవసరం లేదు. ఆయనే గెలుస్తారు, మేము ఓడిపోతామని ఒప్పుకొంటున్నాను. చిన్న చిన్న వాళ్ళను ఎగ్జాంపుల్ ఇస్తే దానికంటే వారిని ఎగ్జాంపుల్‌గా యిస్తే దారి దొరుకుతుందని తప్ప వేరే వుద్దేశమూ నాకు లేదు. ద్వంద్వార్థంగా మాట్లాడడమూ కాదు. అప్పట్లో పెద్దలు రాజేశ్వరరావుగారు, రాఘవరెడ్డిగారు కూడా సభలో వుండడం జరిగింది. కాబట్టి దాని విషయంలో ఫలానా రూల్ ప్రకారం అంటూ పుస్తకంలో లేకపోతే కడుపులో వున్నది బైటకుచెప్పి ఈ పరిధిలో వస్తే ఈ విధంగా భంగం అని గట్టిగా చెబితే ఒక మార్గం వస్తుందని, పరిస్థితి చక్కబడే విధంగా చూడడం మంచిదని తమద్వారా చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఉదయం జరిగిన సంఘటన దురదృష్టకరమైన సంఘటన. దానిని పీడకలగా భావించి మరిచిపోవాలి. ఇకముందు మాత్రం యిటువంటి సంఘటనలు జరుగవని ఆశిస్తున్నాను, కోరుతున్నాను. రికార్డులలో ఏమి వుంది. లేనిది మరొకసారి చూడడం జరుగుతుంది, ఇక ముందు ఆ సబ్జెక్ట్ రేకెత్తించవద్దు. రెగ్యులర్‌గా గవర్నమెంట్ బిల్లులు మొదలైనవి తీసుకుందాము. ఇన్ని రూల్సు కాన్‌స్టిట్యూషన్ ఎందుకు? ప్రజలు మనలను ఎన్నుకొని యిక్కడకు పంపించారు. రూల్సు, కాన్‌స్టిట్యూషన్ వున్నాయి. దాని పరిధిలో పని చేసుకోవాలి. ఆవేశాలు వద్దు. పోడియం దగ్గరకు రావడం లాంటి సంఘటనలు యికముందు జరగవని ఆశిస్తున్నాను. అటువంటి సంఘటన జరుగకుండా వుండాలని కోరుతున్నాను.

( ఇంటరప్షన్ )

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, తమరు చాలా చక్కగా శలవిచ్చారు. రికార్డులను తెప్పించుకొని ఎక్స్‌పంజ్ చేసే లోపల పత్రికలలో వస్తుంది కదా, అంతవరకు ఏమి చేస్తారు?

మిస్టర్ స్పీకర్ :—పత్రికల వారికి స్వేచ్ఛ వుంది. అసెంబ్లీలో యిలా జరిగిందని వారు రిపోర్టు చేయడం జరుగుతుంది. I can only wish, "Let the press people also be careful in reporting".

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—పత్రికా విలేకరులు చాలా హుందాతనం, నేర్పరితనం కలవారు కనుక, ఇందులో అన్‌పార్లమెంటరీ, అన్‌డీసెంట్ ఏదీ లేదనే జనరల్ అభిప్రాయానికి వచ్చాము కనుక ఆచి తూచి స్పష్టంగా, సత్యంగా ఫలప్రదంగా వుండే విధంగా చేస్తారని విశ్వశిస్తామే తప్ప అంతకు మించి చేయడానికి వీలులేదు.

Mr. Speaker :—I cnn only appeal to the press that they may also contribute in creating and maintaining a good and cordial atmosphere, and see that no tension prevails.

శ్రీ యు. సాంబయ్య (నేరెళ్ళ) :—అధ్యక్షా, మంత్రివర్యులు 'జాతీయ భావం లేని కేంద్ర ప్రభుత్వం' అని చెప్పడం జరిగింది. 'జాతీయ భావం లేని కేంద్ర ప్రభుత్వం' అనే మాటను ఎక్స్‌పంజ్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఐ విల్ గో త్రూ రికార్డ్సు అని చెప్పడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :—అధ్యక్షా, ప్రొద్దున జరిగిన సంఘటనను గురించి అందరూ చెప్పారు. కానీ సస్పెన్షన్ విత్‌డ్రా చేసుకోవడం గురించి ఎవరూ చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :—విఠల్‌రెడ్డిగారు కొన్ని రూల్స్‌ను వారి కన్వీనియన్స్ ప్రకారం మర్చిపోతారు. రూల్–10 చదవండి, మీకు యిబ్బంది రాదు.

శ్రీ పి. శ్రీరాములు :—అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ విషయంలో జరిగిన చర్చలో, మీరు రిప్లయ్ తెప్పించి, కంప్లీట్ చేస్తే సరిపోతుంది, లేదా మధ్యలో ఆగిపోయి, సొల్యూషన్ లేకుండా పోతుంది.

మిస్టర్ స్పీకర్ :—మీరు ఒక రిక్వెషన్ యివ్వండి

Now all the Calling Attention motions are postponed to 4th April, 1987. 4-50 p. m

All the Papers to be laid and to be placed as well as the Presentation of Report of the House Committee, are deemed to have been laid, placed and Presented, respectively.

## PAPERS LAID ON THE TABLE

1. A. P. Administrative Tribunal.

Copies of orders issued in G. O. Ms. No. 158, S.W.D, dated 7-7-1986, G. O. Ms. No. 180, S.W.D, Dated 22-7-86, and G. O. Ms. 284 S.W.D. Dated 19-11-1986, annulling the orders of the A.P. Administrative Tribunal, as required under clause (6) of article 371-B of the Constitution of India.

2. Andhra Pradesh Children Act, 1979.

Copy of the Andhra Pradesh Children Rules, 1986 issued in G. O. Ms. No. 474, Home (Pri. D) (F.S.) Department, dated 13-8-86, as required under sub-section (3) of section 89 of the A. P. Children Act,. 1979.

3. A.P. Irrigation Utilisation & Command Area Development Act, 1984.

Copy of the amendment to the A. P. Irrigation, Utilisation and Command Area Development Rules, 1985 issued in G. O. Ms. No. 49, I& C.A.D, dated 16-7-86, as required under sub-section (2) of section 47 of the Andhra Pradesh Irrigation Utilisation and Command Area Development Act, 1984.

4. Andhra Pradesh Entertainment Tax Act, 1939.

Copy of the amendment to the A. P. Entertainments Tax Rules, 1939 issued in G. O. Ms. No. 197, Rev. dated 23-2-87 as required under sub-section (6) of section 16, of the Andhra Pradesh Entertainments Tax Act, 1939.

5. Andhra Pradesh Administrative Tribunal.

Copies of orders issued in G.O.Ms. No. 850, Rev.,dated 19-7-86, G.O.Ms. No.867, Rev., Dated 22-7-1986, G. O. Ms. No. 889, Rev, dated 25-1-86 and G. O. Ms. No. 1313, Rev. dated 13-10-86, annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of India.

6. Andhra Pradesh Administrative Tribunal.

Copy of the order issued in G. O. Ms. No. 828, H.M.&F.W. Department, dated 6-12-86, annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of India.

Papers Placsed on the Table of the House

1. Decisions of the Business Advisory Committee.

Copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 1-4-87. (see appendix)

2. Recommendations of the Pay Revision Commission, 1986.

Copies of orders issued as per the recommendations of the Pay Revision Commission on 1986 and subsequent orders issued as per the understanding reached between Government and Employees Associations,

1. G.O. Ms. No. 288, Fin. &Plan. (F.W.P.R.C. I) Department D/17-11-86.

2. G.O. Ms. No.289, Fin. and Plan. (F. W. P. R. C, I.) Department D/17-1986.

3. G.O. Ms. No. 290, Fin. and Plan. (F. W. P. R. C. I .) Department D/17-11-86

4. G.O. Ms. No. 291, Fin. and Plan. (F. W. T. A.) Department D 17-11-86

5. G.O. Ms. No. 292, Fin. and Plan. (F. W. T. A. ) Department D/. 17-11-86.

6. G.O. Ms. No. 293, Fin. and Plan. (F. W. T. A. ) Department D/17-11-86 .

7. G. O. Ms. No. 296, Fin. and Plan. (F. W· T. A.) Department D/ 24-11-86.

8. G.O. Ms. No. 305, Fin. and Plan. (F. W. T. A. ) Department D/ 20-12-86.

9. G. O. Ms. No. 310, Fin. and Plan. (F. W. P. R. C. I.) Department D/ 30-12-86.

10. G.O. Ms. No. 311. Fin. and Plan. (F. W. P. R. C. I) Department D/ 30-12-86.

11. G.O. Ms. No. 30, Fin. and Plan. (F. W. T. A. ) Department D/ 11-2-87.

12. G. O. Ms. No. 52. Fin. and Plan. (F. W, P. R. C. I, ) Department D/ 3-3-87.

Presentation of the Report of the House Committee on Encroachments and Alienation of lands Belonging to Bairagi Mutt, Nellore.

Report of the House Committee on Encroachments and Alienation of Lands belonging to Bairagi Mutt, Nellore.

(Deemend to have been presented)

GOVERNMENT BILLS :

1. The Andhra Pradesh Co-operative Societies(Amendment) Bill, 1987.

The Minister for Co-operation (Sri Y. Ramakrishnudu) :—Sir, I move:

"that leave be granted to introduce The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1987".

Mr. Speaker :—Motion moved.

The Question is :

That leave be granted to introduce "The Andhra Pradesh Co-operative Socities (Amendment) Bill. 1987.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

2. The Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 1987

The Minister for Education (Sri G. Muddu Krishnama Naidu):- Sir, I move :

"That leave be granted to introduce The Andhra Prades University (Amendment) Bill, 1987."

Mr. Speaker :–Motion moved.

The Question is :

"That leave be granted to introduce The Andhra Pradesl University (Amendment) Bill, 1987".

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

STATUTORY RESOLUTION

re : disapproval of the Andhra Pradesh Interest Free Sale Tax Loans for Industries (Imposition of Ceiling) Ordinance, 1987 (Andhra Pradesh Ordinance No. 1 of 1987).

Sri Ch. Vidyasagar Rao :—Sir, I move :

"That this House disapproves the Andhra Pradesh Interest Fre Sales Tax loans for Industries (Imposition of Ceiling) Ordinance, 198' (Andhra Pradesh Ordinance No. 1 of 1987) promulgated by the Governor on 9th February, 1987."

Mr. Speaker :—Resolution moved.

Government Bills.

The Andhra Pradesh Interest-free Sales Tax Loans for Industries (Imposition of Ceiling) Bill, 1987.
(L. Bill No. 28 of 1987.)

The Minister for Commercial Taxes (Sri P. Ashok Gajapath Raju) :– Sir, I move:

"That the Andhra Pradesh Interest free Sales Tax Loans fo ndustries (Imposition of Ceiling) Bill, 1987, be taken into consideration."

Mr. Speaker :–Motion moved.

Sri P. Ashok Gajapathi Raju :—Sir, there are three Bills standing in my name. Please allow me to move them all at one time.

Mr. Speaker :—Okay.

The Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1987. (L.A. Bill No. 23 of 1987)

The Minister for Commercial Taxes (Sri P. Ashok Gajapathi Raju) :—Sir, I move :

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1987 be taken into consideration".

The Andhra Pradesh Tax on Luxuries in Hotels and Lodging Houses Bill, 1987. (L.A. Bill No. 24 of 1987)

The Minister for Commercial Taxes (Sri P. Ashok Gajapathi Raju) :—Sir, I move :

" That the Andhra Pradesh Tax on Luxuries in Hotels and Lodging Houses Bill, 1987, be taken into consideration".

The Andhra Pradesh Tav on Professions, Trades, Callings and Employments Bill, 1987 (L.A. Bill No. 30 of 1987.)

The Minister for Commercial Taxes (Sri P. Ashok Gajapathi Raju) :—Sir, I move :

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments Bill, 1987, be taken into consideration."

Mr. Speaker :- Motion moved.: ఇప్పుడు డిస్కషన్ ప్రారంభిద్దామా

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, మంత్రిగారు 4 బిల్లులను ప్రవేశపెట్టారు బిల్ నం. 28 తో పన్ను వేస్తున్నాము, కాని ఆదాయం రాదని అన్నారు. మొత్తం మీద యిన్‌కం లేదు, ఎక్స్‌పెండిచర్ లేదు అన్నారు. ఏది లేకుండా మినహాయింపు యిస్తే ఎలా. అలాంటప్పుడు ఈ బిల్లు ఎందుకు ప్రవేశపెడుతున్నారో అర్థం కాదు.

5-00 p. m. Sri P, Ashok Gajapathi Raju:--Sir, this relates to the A.P.G. Sales Tax amendments. We have sought here to give concessions under Industries under section 5 (b) with regard to certain schemes Right now, there is single stook transfers which are taking place, and which do not have any provision to get under the Act. So, we have figured, that and probably these schemes are formulated, and we start to get a bit of revenue on that side. But we cannot quantify as to how much. We have already had 18 schemes and the same thing we are extending to raw materials in this. So. this is basically, an industrial concesssion to facilitate industries.

The second part of the A.P.G. Sales Tax amendment is the Rule making power with regard to powers of transfer of goods involving any execution of works-contracts and transfer of goods for any purpose.

The third part is that the Trade has represented that for other items, it should be from multi point to single point. That is all we are doing here.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, ఈ బిల్లులు మూడు నాలుగు ఉన్నాయి. అందులో ఒకటి హోటళ్ళపైన లక్జరీ టేక్స్ వేసేందుకు సంబంధించినది, దాంట్లో రు. 60 పైన ఉన్న రూముల పైన ఈ టేక్స్ వేస్తామంటున్నారు. దీనికంటే ఏ క్లాసు, బి క్లాసు, సి క్లాసు అని పెడితే బాగుంటుంది. ఎందుకంటే 60 రూపాయలు పెట్టి 40 రూపాయలు అని చెప్పి తప్పించుకోవడానికి అవకాశం ఉంది. అందువల్ల హోటల్సుకు క్లాసులు అని పెట్టి చేస్తే బాగుంటుంది. మీరు పెట్టిన దానిలో తప్పించుకోవడానికి అవకాశాలు ఉన్నాయి. ఇటువంటి పన్నులు ఉన్నవారి మీద వేయడంలో తప్పేమీ లేదు. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోకపోతే టేక్స్ ఇవేషన్ ఉంటుంది. చట్టంలో ఉండే తప్పులవల్ల కరప్షను ఎక్కువ అవడానికి వీలు అవుతుంది. వృత్తి పన్ను అని వేస్తున్నారు. ఈ వృత్తి పన్ను ఇదివరకు స్థానిక సంస్థలే వేసేవి. పరిశ్రమలకు వారు చెల్లించే సేల్స్ టేక్స్ మేరకు వడ్డీ లేని అప్పు ఇస్తామని చెప్పారు. వడ్డీ లేని అప్పు కేంద్ర ప్రభుత్వానికి వారు ఎంత పన్ను చెల్లిస్తున్నారో అంత ఇవ్వవచ్చు అని ఉంది పరిశ్రమల్లో ఉత్పత్తి ప్రోత్సహించడానికి వడ్డీ లేని అప్పు పరిశ్రమలకు ఇవ్వడం సంతోషించదగ్గవిషయం. అదే ప్రభుత్వం—రైతుల యెడల కేంద్రప్రభుత్వం పక్షపాతం చూపుతున్నదని చెప్పుతున్న ఈ ప్రభుత్వం కూడా రైతుల విషయంలో ఎలాంటి రాయితీ ఇవ్వడం లేదు. 10 వేల రూపాయల మూలధనం పెట్టి, 80, 90 వేల రూపాయల అప్పు పొందే అవకాశం పరిశ్రమల్లో ఉంది. కానీ వ్యవసాయంలో ఉన్నవారికి రెండున్నర ఎకరాలు ఉన్నా రెండు వేల రూపాయల అప్పు ఇవ్వమంటే సహకార మంత్రి వీలులేదు అని అంటున్నారు. రైతుకు పారిశ్రామిక వేత్తకు ఇలాంటి తేడా

ఎందుకు చూపిస్తున్నారు. రైతు నుంచి రకరకాలుగా పన్నులు తీసుకుంటున్నారు సేల్స్ టేక్స్ గానీ కమర్షియల్ టేక్స్ గానీ రైతు ఉత్పత్తి చేసిన వస్తువుల మీద చాలా రూపాల్లో పన్నులు వేస్తున్నారు. ఆ పన్నులు ఎక్కారి వేరుశెనగ మీద, నూనె మీద, పిట్టు మీద ఇలా రకరకాలుగా పన్నులు వేసే పరిస్థితి ఉంది. అట్లాగే చెరుకు మీద మొలాసెస్ మీద పంచదార మీద పెస్టిసైడ్స్ మీద పన్నులు వేస్తున్నప్పుడు ఆ విధంగా రైతులకు కూడా రాయితీలు ఎందుకు ఇవ్వరు? రైతుకు రక్షణ కలుగజేస్తాము అని చెపుతున్నందుకు అయినా ఈ విధంగా రైతులకు కూడా పెడితే బాగుంటుందని చెపుతూ, దీనిని బలపరుస్తున్నాను. వ్యాపారుల పైన ఉద్యోగుల పైన వేసిన పన్నులు 20 కోట్ల రూపాయల దాకా వస్తుందని చెప్పారు. ఇవి దాదాపు స్థానిక సంస్థలకు ఇస్తే బాగుంటుంది. అవి ఆదాయం లేకుండా ఉన్నాయి. యివన్నీ ప్రభుత్వమే తీసుకోవడం అంటే—ఒక పైపు వికేంద్రీకరణ అని చెపుతూ అన్నీ కేంద్రీకృతం అవుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :— వీరి బాధ్యత కలెక్షను మాత్రమే – ఎలాట్‌మెంట్ విషయంలో ఉండదు.

Sri P. Ashok Gajapahti Raju :— Sir, if it is once collected, we can think as to how it should be distributed.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— రైతులకు కూడా ఇటువంటి సౌకర్యాలు యివ్వమని కోరుతున్నాను. వారు అందుకు పూనుకోవాలని కోరుతూ ఈ బిల్లు బలపరుస్తున్నాను.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు (వినుకొండ) :— అధ్యక్షా, ఈ బిల్లు ఆబ్జెక్ట్స్‌లో ఏముందంటే – "This Act may be called the Andhra Pradesh Tax on Luxuries in Hotels and Lodging Houses Act." రెండు లక్షల రూపాయల టర్నోవరుకు తక్కువ ఉన్న హోటల్స్‌కు పన్ను మినహాయింపు ఉన్నందున – రెండు లక్షల ఆదాయం పైన ఉన్న హోటల్స్‌కు, అగ్రి హోటల్స్‌కు – వాటి పైన నష్టం వస్తున్నది కనుక ఇక్కడ వేసి, ఆ నష్టం పూరించుకోవాలని ఉద్దేశం. With a view to mobilise resources and to compensate the loss of revenue due to exemption from payment of sales tax by Hotels upto a turnover of Rs. 2 lakhs in a year and also to levy tax on the richer income group of the society, the Government have decided to levy and collect a tax at a rate of 10% on the charges in respect of any luxury provided in a Hotel to every person when the rate of charge per person per day is Rs. 60 or more. ..... That is the main objective. ఆబ్జెక్టివ్ ఆ విధంగా ఉంది. ఈ చట్టం చాలా ఇల్‌కన్సీవ్‌డ్‌గా కనపడుతున్నది. రూమ్సుకు అద్దె 60 రూపాయలు ఆ పైన ఉన్న హోటల్సుపై టేక్సు వేయాలి అంటున్నారు. కనీసం సివిల్ ప్రొసీజర్ కోడ్‌కి ఏ హక్కు 5-10 p.m.

లున్నాయో, ఆ హక్కులు కూడా ఈ కమీషనర్ కి, ఎసెస్ మెంట్ అధికారికి ఉన్నాయని, దీనిమీద కనీసం కోర్టుకి వెళ్లే అధికారం కూడా లేదని, ఏమైనా చెప్పదలచుకొంటే, ఈ కమీషనర్ కి కానీ ఎసెస్ మెంట్ అధికారికి కానీ చెప్పుకో వలసిన అవసరం ఉందని అన్న వివరాలున్నాయి. ఆబ్జెక్ట్స్ కి భిన్నంగా ఉంది. ఈ యాక్టుని చూస్తుంటే ఏ పీనల్ కోడ్ నో, ఏ సివిల్ కోడ్ నో చదివినట్లుగా ఉంటుంది. దానికి, దీనికి సంబంధం లేకపోయినా, సివిల్ ప్రొసీజర్ కోడ్ ఇంటెన్షన్ లాగా ఉంది. ఇంత చేసి కూడా చాలా బలహీనతలు, లూప్ హోల్స్ ఉన్నాయి. నిత్యానుభవనంలోనే చూస్తాము. "దొంగలు పడిన ఆరు నెలలకి కుక్కలు మొరిగినట్లు". నేరాలు జరిగిన తరువాత, పోలీసులు ఎలర్ట్ అవుతారని ఎట్లా చెబుతున్నామో, ఆ రకంగా ఉంది. పెద్ద పెద్ద లగ్జరీ హోటల్స్ లో కూడా పెద్ద మొత్తంలో బిల్స్ వేసి కస్టమర్స్ నుండి వసూలు చేస్తారు. గవర్నమెంట్ కి ఎంత టాక్స్ ఇవ్వాలనేది దానిలో ఉంటుంది. ఎంటర్ టైన్ మెంట్ టాక్స్, లగ్జరీ టాక్స్ ఎంత అనే వివరాలు బిల్స్ లో ఉంటాయి ఆ టాక్స్ ప్రభుత్వానికి రావడం లేదనే విషయం తెలుసుకొని, మార్గాన్ని ఇప్పుడు ఆలోచించారని అనిపిస్తోంది. స్వానుభవంతోనే తెలుస్తుంది. ఏ శుభ్రమైన హోటల్స్ కో వెడితే కాఫీకి రూ. 3, మజ్జిగకి రూ. 3 లకు పైగా అమ్ముతున్నారు. సెక్రటేరియట్ ప్రక్కన గల రెండు, మూడు హోటల్స్ ఉన్నాయి. వాటిలో టాక్స్ వసూలు చేస్తారు. లల పైసలు టాక్స్ ఉంటుంది. ఈ టాక్స్ గవర్నమెంట్ కి వెడుతుందనే నమ్మకం నా బోటి వారికి ఉండదు. కనుక దీనివల్ల లాభం లేదు. యాక్టు అయితే ఉంది కానీ ప్రధానంగా అధికారులు తమ ఇష్టానుసారంగా ప్రవర్తించ డానికి వీలు ఉండేట్లుగా ఈ యాక్టు ఉందని చెబుతున్నాను. పొరపాటు పుస్తకాలున్నా, ఎప్పుడు పడితే అప్పుడు అధికారులు వెళ్ళి తనిఖీ చేయవచ్చుని, ఎసెస్ చేయవచ్చుని ఉంది. చాలా పెద్ద పవర్ ఇచ్చారు. రశీదు పుస్తకాలు, బిల్స్ ఆ రకంగా పొరపాటుగా ఉండే వీలు లేకుండా, ముందే ఎందుకు జాగ్రత్త తీసుకోరు? ఎంటర్ టైన్ మెంట్ టాక్స్ వారు, సేల్స్ టాక్స్ వారు అనేక పద్ధతులను కనిపెట్టారు. వీరి వద్ద స్టాంప్ వేసుకొని టికెట్స్ మాత్రమే అమ్మాలి. అదే రకంగా ప్రతి హోటల్ లో కూడా వారి బిల్స్ లో సేల్స్ టాక్స్ ముద్ర, వారి సంతకము ఉంటేనే ఉపయోగించాలని ఉండాలి. దీనివల్ల ఇబ్బందులు రావు. అది లేకుండా, తప్పుచేసే అవకాశం యిస్తున్నారు. అధికారులకు ఇష్టమయితే, ఏ తప్పయినా కనబడకుండా పోయేదిగా ఉంది. కంపెనీల పేరుతో ప్రధానంగా కొన్ని పెద్ద పెద్ద హోటల్స్ ఉంటాయి. ఒకటి, రెండు సెక్షన్స్ చదువుతాను. క్లాజ్ 16 ప్రకారంగా ఏముందంటే

"Provided that nothing c0ntained in this sub-section shall render any such person liable to any punishment provided under this Act, if he proves that the offence was committed without his knowledge or that he exercised all due deligence to prevent the commission of such

offence." పెద్ద పెద్ద వారికి ఎటా రక్షణ కల్పిస్తాయో చట్టాలు, అదే రకంగా ఇది కూడా ముణ్ణంగా పెద్ద వారికి రక్షణ కల్పించేదిగా ఉంది. మామూలు ప్రొప్రయిటర్లకి, మామూలు ఓనర్స్‌కి అప్లయ్ కాదు. పెద్ద కంపెనీలకు సంబంధించిన వారికి, తమకు తెలియకుండా జరిగింది అంటే, కేసు లేదు పో అనేట్లు చేశారు. ప్రధానంగా తప్పిదాలు చేసేది పెద్ద హోటల్స్ వారు, పెద్ద కంపెనీల వారే. 99 శాతం గవర్నమెంట్ డబ్బుతో హోటల్ పెడతారు. కామన్ మేన్ నుంచి స్క్వీజ్ చేస్తారు. ఎక్కడా ఎకౌంట్ ఉండదు. అటువంటి వారికి కావలసిన రక్షణ దీనిలో ఉంది. చిన్నవారి ఇబ్బందులు చెప్పడానికి వీలు లేదు. పెనాల్టీస్ విషయం కూడా విచిత్రంగా ఉంది. క్లాజ్ 15 లో "Any person, who being proprietor liable to pay taxes under this Act:" అని చెబుతూ, చాలా వివరాలు ఇచ్చారు. విల్‌ఫుల్ ఎవేషన్ జరిగిందంటే ఒకటి, ఇంటెన్షన్ లేదు అంటే మొత్తం కట్టక్కరలేకుండా తీసేస్తారు. ఈ రకంగా ఒకదానికొకటి భిన్నంగా ఉంది. అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్రాసుకొన్నారు. వారికి కావలసిన పద్ధతిలో వారి చేతులో పెట్టుకోడానికి వీలుండేట్లు చేశారు. దీని వల్ల అధికారుల కనుసన్నలలో ఉండే హోటల్స్ వారు ఏ కొంత అయినా టాక్స్ కట్టక్కరలేదు. ఎంత ఎవేషన్ కావాలన్నా చేయడానికి వీలుంది, ఒక్క మాటలో చెప్పాలంటే. ప్రతి అధికారి ఈ యాక్ట్ వచ్చిన తరువాత అధికారులు ప్రతి చిన్న హోటల్‌ని కూడా భయపెట్టే అవకాశం ఉంది ఈ రెండు లక్షలకు పైగా అనేది ఎక్కడా లేదు దీనిలో హోటల్ అంటే డెఫినిషన్ ఉంది. "Hotel means a building or part of a building where residential accommodation with or without board is provided for cash or for deferred payment and includes lodging house and a bluc" ప్రతి క్లబ్‌ని బెదిరించవచ్చును. లాడ్జింగ్ హవుస్‌ని, బోర్డు లేకుండా చిన్నది పెట్టుకున్నా బెదిరించవచ్చును. ప్రతి చిన్న వారిని బెదిరించవచ్చు. ఈ బిల్లు లోపభూయిష్టంగా ఉంది. అసలే సేల్స్‌టాక్స్ వారంటే హడలిపోతుంటారు; ట్రేడింగ్ కమ్యూనిటీ వారు. నిజంగా టాక్స్‌లు కావాలంటే ఈ పద్ధతి కాదు. మిడిల్ క్లాస్ వారి నుండి, రు. 60 రోజుకి వచ్చినా, ఛార్జి చేస్తారు. ఇది సబబు కాదు. ఆలోచించాలి, రు. 100 పైన గల దానికి లగ్జరీ టాక్స్ కట్టాలి; అని పెట్టుకోవాలి. ఎందుకంటే రు. 40, రు 50 కి కూడా విలువ లేని రోజులకి వచ్చాము. బి క్లాస్ వారు ఎట్లా ఎదుర్కొంటారు ? కనుక అది చేయరాదు. టాక్స్ న క్రమంగా రావాలంటే, బుక్స్ వారి పేరుతోనే ఉండవచ్చును కానీ ఆ బుక్స్ పైన శాఖకు చెందిన ముద్ర ఉండాలి. కస్టమర్స్‌కి రసీదు ఇవ్వాలి, బిల్స్ రాయాలి అనే పద్ధతి ఉండాలి.

కార్మికులకు వ్యతిరేకంగా కనబడుతోంది ప్రభుత్వం అన్న దానికి కూడా దీనిలో ఆస్కారం ఉంది. క్లాజ్ 5 లో, సబ్ క్లాజ్ 2 లో "Where, in addition to the charges for luxury provided in a hotal, service charges are

levied and appropriated by the proprietor and not paid to the staff over and above the wages or salaries, then such charges shall be deemed to be part of the charges for luxury provided in the hotel." వారు సర్వీస్ చార్జెస్ పేరుతో తీసుకొంటున్నారు. అపహరిస్తున్నారు అనే మాట నిజమే. ఆ చార్జెస్ డిడక్టు చేస్తే ఎవరికి పోవాలి? స్టాఫ్‌కి వెళ్ళాలి. స్టాఫ్ సర్వీస్ చార్జెస్ పేరుతో వసూలు చేస్తున్నారు. కాని ఆ చార్జెస్ ప్రభుత్వానికి రావాలి. మిగతాది ప్రొప్రయిటర్‌కి పోవాలి అనే రకంగా బిల్లు ఉంది. ఒక దానికొకటి సంబంధం లేకుండా ఉంది. నెల రోజులు కాగానే, ఆ నెల లెక్క పదిహేను రోజులలోగా ఇవ్వకపోతే నోటీసు ఇస్తారు. తరువాత విల్‌ఫుల్ కాదంటే, సరే పొమ్మంటారు. కోర్టుకి వెళ్ళాలన్నా హక్కు లేదన్నారు. during discharge of duty. one can commit an error or any such thing that can he excused.. అంతవరకూ ఉండచ్చు. అంతే కాని సివిల్ కోర్టుకి వెళ్ళడానికి లేదు అనే హక్కు నిజానికి మనకి లేదు. అది పొందుపరచకండి. అది కూడా విచిత్రంగా ఉంది. అందుచేత ఈ బిల్లుని మంత్రిగారు బహుశా చదివి ఉండరని అనుకొంటున్నాను. కనుక వారు కూడా ప్రతి క్లాజుని చదువాల్సిన అవసరం ఉంది. "ఎనీ క్లెయిం వన్ కెన్ ఎంటర్" అని ఉంది. ప్రతి దానికి రీజన్స్, కాజెస్ ఉండాలి. కొందరు హోటల్స్‌లో కూడా..

మిస్టర్ స్పీకర్ :—ఆథరైజ్డ్ పర్సన్ ఎవరు అనేది ఉందా?

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు :— ఉంది. క్లాజ్ 20లో ఆయన ఎవరిని ఆథరైజ్ చేస్తే వారు వెళ్ళవచ్చును. ఈ బిల్లుని కూడా చూడాలి.

(1) The assessing authority, may subject to such conditions as may be prescribed, require any proprietor to produce before it the working records, accounts, registers or other documents or to furnish any information relating to the luxury provided in the hotel as may be necessary the for purposes of this Act.

(2) All working records, accounts, registers or other document relating to the luxury provided in hotel shall at all reasonable times, be open to inspection by the assessing authority and the assessing authority may take or cause to be taken such copi s or extracts of such records as may be necessary for the purpose of satisfying itself regarding the accuracy of the charges for such luxury or for informing itself as to the particulars regarding which information is required for the purpose of this Act, or any rules made thereunder as would appear to it necessary.

(3) If the assessing authority has reason to believe that any proprietor has evaded or is attempting to evade the payment of tax due from him, it may be reasons to be recorded in writing seize such

records, accounts, registers, or other documents of the proprietor as may be necessary and shall grant a receipt for the same and shall retain the same so long only as may be necessary in connection with any proceeding under this Act or for a prosecution.

(4) For the purpose of this Act, the Commissioner or any other person authorised by him in this behalf may enter and search any hotel or any place of business of the proprietor or any other place where such authority has reason to believe that the proprietor keeps or is for the time being keeping any records, accounts, registers or other documents of his business in relation to the hotel." 5-20 p.m.

అందుచేత నేను మనవిచేసేది ఏమంటే ఇవ్వాళ నంబర్ ఆఫ్ హోటల్స్ హేవ్ కమ్ కేటరింగ్ టు మెనీ లైవ్స్ ఆఫ్ పీపుల్. అవి రు. 40, 50 లక్షలు పెట్టినవి ఉన్నాయి. వారినెవరినీ ఎక్స్‌క్యూట్ చేయవలసిన అవసరం లేదు. డబ్బు స్టేట్‌కు సక్రమంగా రావలసిందే. టాక్స్ సక్రమంగా రావలసిందే. ఎకౌంట్సు సక్రమంగా ఉంచవలసిందే. యీ యాక్టు ప్రకారం వారు ఎకౌంట్స్ సక్రమంగా ఉంచవలసిన అవసరం లేదు. వారు ఆఫీసర్సును జాగ్రత్తగా చూడగలిగితే చాలు. వారి మన్ననలు పొందగలిగితే చాలు అన్నట్లు ఉంది. వీరికి ఇంకా చాలా హక్కులిచ్చారు. నాలుగు సంవత్సరాల తరువాత, లోపల కూడా ఎప్పుడయినా సరే వీరెవరినయినా పట్టించుకోవచ్చు, వెంట పడవచ్చు. ఒకసారి ఎసెస్‌మెంటు అయిన తరువాత కూడా, నేను ఈ అసెస్‌మెంటు ఒప్పుకోను, అయిపోయాక కూడా నాలుగేళ్ల తరువాత కూడా వారికి ఈ హక్కులున్నాయని చెబుతున్నారు. ఇది కూడా దయచేసి చూడాలి. నాలుగు సంవత్సరాల వరకూ టైం పెట్టుకొన్నారు. ఇది చాలా దారుణం ఇన్‌కం టాక్స్ వాళ్లకంటె కూడా దారుణంగా కనపడుతోంది. రివిజన్ చేసే అధికారం పెట్టుకొన్నారు. దయచేసి దీనిని త్వరగా పాస్ చేయవద్దని కోరుతున్నాను. ఈ హోటల్సును మూడు రకాలుగా డివైడ్ చేయవలసి ఉంటుంది. లక్జూరియస్ అనే డెఫినిషన్ కూడా కరక్టు కాదు. "Luxury provided in a Hotel means the accommodation for residence provided in a hotel, including air-conditioning, television, radio, music extra beds and the like but does not include the charges for food, drink and telephone calls" ఇంకొకడు ఎక్స్‌ట్రా వచ్చి పడుకుంటే వాడి నెత్తిన కూడా ఇంతే పడుతుంది. ఇది న్యాయం కాదు. కనీసం రేడియో ఉంటే చాలు. ఎ.సి ఉంటే చాలు విపరీతంగా పెరిగిపోతోంది. ఏ.సి. ఉంటే వేయవచ్చు కానీ రేడియో ఉంటే వేయడం సబబు కాదు వీటిని మూడు రకాలుగా డివైడ్ చేయాలి. సింగిల్ స్టార్, త్రీ స్టార్, ఫైవ్ స్టార్ అని అనేక విధాలుగా ఇంతకుముందే డివైడ్ చేస్తున్నారు. ఒకదానిని దీనిలో మెన్షన్ చేయలేదు. ఎందుకనీ ఆఫీసర్స్ యొక్క కన్వీనియన్స్ కోసం. చేతులు కాలాక ఆకులు పట్టుకొనే బదులు ఇది చాలా క్రిటిసిజానికి దారితీసేదిగా, హెరాసుమెంటుకు గురిచేసేదిగా ఉంది. మీరు యాక్టులో ఒక క్లాసిఫికేషన్ ఇవ్వాలి. దాని ప్రకారం టాక్స్

చిన్న వాడికి చిన్నగా, పెద్ద వాడికి పెద్దగా ఆ విధంగా ఉండాలి కానీ లగ్జరీ గూడ్స్ క్రింద మీరు చెప్పినవి లక్జరీ క్రింద రావు అవి నిత్యావసర వస్తువులుగా మారిపాయాయి చిన్న వాడి పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. అందుచేత క్లాసిఫికేషన్ ఉండాలి, దానిని బట్టి టాక్స్ ఉండాలి. దానిని మనం ఫర్ ఫెక్ట్‌గా ఉంచాలి అంటే, గవర్నమెంటుకు డబ్బు రావాలి అంటే ఈ పద్ధతులలో కాదు. రికార్డ్సు అన్నీ కూడా ఉపయోగించక ముందు ప్రతి వారం వచ్చి స్టాంపు వేయించుకొని, ఆఫీసరు చేత సంతకం చేయించుకొనేట్లు చూడాలి. అప్పుడే టాక్స్‌లు కరక్టుగా కలెక్షను చేయుడానికి వీలవుతుంది, ప్రొఫెషనల్ టాక్స్ చూడబోతే సెంట్రలైజ్ చేస్తునట్లుగా ఉంది. ఇది కూడా సేల్స్ టాక్స్ వారికి అప్పచెబుతున్నట్లుగా కనబడుతోంది. దీనికి ప్రధాన ఇన్స్పిరేషన్ ఏమిటంటే లోకల్ బాడీస్, పంచాయితీస్ ఉన్నాయి. వారికి అధికారాలు చాలా చట్టాలలో ఇచ్చారు. 29 సంవత్సరాల బట్టీ పంచాయతీ యాక్టు వుంది. దానిలో చాలా అధికారాలు ఇచ్చారు. అయినప్పటికీ కూడా వారు ఎవరూ కూడ వాళ్ల ఊరిలో టాక్స్ వసూలు చేసుకోవడం లేదు. చేయాలంటే వారి వల్ల కావడం లేదు. దీనినిదృష్టిలోపెట్టుకొని ఆఫీసర్నిపంపి వసూలుచేస్తామంటున్నారు. దీనికి ఈ పద్ధతి మంచిది కాదు. లోకల్ బాడీస్ టాక్స్‌ని వసూలు చేసుకునేట్లు, వారేవసూలు చేసుకునేట్లు చేయాలి. ఇంతకుముందు ఉన్న దానిమార్చి సెంట్రలైజ్‌చేయడంమంచిది కాదు. వేరే మార్గాలు వెతకండి. పంచాయితీస్ ప్రతి దానికి ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ కొన్ని చోట్ల మేజర్‌వి కొంటున్నారు. మైనర్‌వి కొనడం లేదు. 10 మైనర్ పంచాయతీలకు కలిపి ఒక ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ లాంటి వారిని పెట్టండి. అప్పుడు టాక్స్ కరక్టు అవుతుంది. కానీ ఇది మీరు సేల్స్ టాక్స్ వారు తీసు తీసుకోవడం వల్ల ఉపయోగం అనుకొంటున్నారు. హెరాస్‌మెంటుకు వీలవుతుంది తప్ప దీని వల్ల ఉపయోగం జరగదు. కరక్టుగా టాక్స్ కలెక్షన్ కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా, అసలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ టాక్స్ సిస్టం వేసినప్పుడు, మాట్లాడేటప్పుడు ఈ టాక్స్ బిల్స్ పెట్టడం కాదని మనవి చేస్తున్నాను. కేవలం బిల్స్‌కాకుండా, దానిని అమలు చేసేటటువంటి, వసూలు చేసేటటువంటి బిల్ కూడా పెట్టవలసిన అవసరం ఉంది. మిగతా బిల్స్ ఎలా ఉన్నప్పటికీ సేల్స్ టాక్స్‌కు సంబంధించి రాష్ట్ర ఆదాయానికి సంబంధించి బిల్లులు మామూలుగా పెట్టడం దానిలో అనేక రకాల అవేజన్ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోని అనేక విషయాలున్నాయి, అవి మీకూ తెలుసు. దాదాపు ఈ రాష్ట్రంలో రు. 90 కోట్లు ప్రతి సంవత్సరం సినిమా టాక్స్ ఎవేజన్ చూస్తున్నాం. రు. 200 కోట్లు ఎక్సయిజ్ డిపార్టుమెంటు కంట్రాక్టర్సు ఎవైడ్ చేసినట్లు వుంది. ఈ విధంగా అనేక వందల కోట్ల రూపాయలు ఎవేజన్ జరుగుతున్న తరుణంలో వాటిని పకడ్‌బందీగా చేయకుండా ప్రతి దానికి బిల్స్ పెట్టి, చిన్న చిన్న కలెక్షన్సు చేసే పద్ధతి సహజంగా కనపడడం

లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారులను పూర్తిగా దొంగలుగా చూస్తున్నది. వ్యాపారం లేకుండా వ్యాపారం చేయకుండా, ఇండస్ట్రీస్ లేకుండా ప్రభుత్వం టాక్స్ వసూలు చేసేదా ? ఆ టాక్స్‌ల మీదే ప్రభుత్వాలు నడుస్తున్న ఈ తరుణంలో వ్యాపారం చేసే వాడు కేవలం దొంగ లాగా చూసే థింకింగ్ ప్రభుత్వానికి మంచిది కాదు. ఈ ప్రభుత్వం ఈ బిల్లులో అఫిషియల్స్‌కు అనేక రకాల అధికారాలు ఇచ్చి, ప్రతి చిన్న వ్యాపారస్థుని అనేక రకాల హెరాస్‌మెంటుకు గురి చేసే పద్ధతి ఈ బిల్లులో పెట్టడం జరిగింది. గతంలో ఒరిజినల్ యాక్టు ఎమెండు చేసినప్పుడు కూడా సేల్స్ టాక్స్ మీద వ్యాపారస్థులను వేధించడానికి, ఈవెన్ సేల్స్‌టాక్సు అఫీషియల్స్‌కు జుడీషియరీ పవర్స్ ఇచ్చే విధంగా ఉన్నప్పుడు మేము కూడా తీవ్రంగా వ్యతిరేకించాము. ఈ విధంగా ఈయొక్క బిల్లులో ప్రతి చిన్న చిన్న దానికి వేసి ట్రేడర్స్‌ను వేధించడం కోసం లాగా ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఉదా: రైస్ మిల్లర్స్ అనేకచోట్ల అనేకవందల కోట్ల రూపాయలు సేల్స్ టాక్సు వారు కడుతున్నప్పటికీ, చిన్న చిన్న వాటిలో-మొన్న నేను నిజామాబాద్‌లో చూసాను అక్కడ ఒక రైస్ మిల్ ఓనర్ తనకు ఇచ్చిన లెవీ మొత్తం చెల్లించిన తరువాత కూడా ఒక్క 45 కిలోలు డిఫరెన్సు వుందని మొత్తం మిల్లు సీల్ చేసి-అంత టాక్సు కడుతున్నప్పటికీ, ప్రభుత్వానికి రెగ్యులర్‌గా పేమెంటు చేస్తున్నప్పటికీ, అవేవీ చూడకుండా ఈ విధంగా అఫీషియల్స్ ట్రేడర్స్‌ను వేధించే పద్ధతిని ప్రభుత్వం గమనించకుండా వాళ్లకు స్క్వీజ్ చేసే, వేధించే పద్ధతులకు స్వస్తి చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల రాయితీలు ఇస్తున్నామని చెబుతోంది. ఉదా : మండలి ఎన్నికల ముందు రైతులకు రాయితీలు ఇచ్చాము. వడ్డీ మాఫీ చేసాము జూన్ 86 వరకూ అన్నారు. రూ. 72 కోట్లు అన్నారు కానీ అది పూర్తిగా అబద్ధం. రూ. 80, 82 కన్నా ఎక్కువ ఉండదు. రాయితీలు అని ప్రభుత్వం ఏమిచేసినా మరలా వెంటనే మార్కెట్ సెస్ రూపాయి నుంచీ మూడు రూపాయలు రైతుల దగ్గరనుంచీ రూ. 50 కోట్లు తీసుకొన్నారు. ఎడమచేతి నుంచి ఇచ్చి కుడిచేతినుంచి తీసుకొనే ఈ పద్ధతి ద్వారా రైతులకు అన్యాయం జరుగుతుంది. రామచంద్రారెడ్డిగారు కూడా ఇక్కడే ఉన్నారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, మార్కెట్ సెస్ 8 శాతం కంటే ఎక్కువ మేము పెంచలేదు. పెంచేఅధికారాన్ని మాత్రం సంక్రమించుకొన్నాము. 5-30 p.m.

శ్రీ వి. శ్రీరాములు:— క్లియర్‌గా 50 కోట్ల రూపాయలు ప్రభుత్వము పెంచినట్లుగా పత్రికలలో వచ్చింది. మేము చూశాము. ఆ విషయాన్ని అధ్యక్షుల ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— పత్రికలలో వచ్చినదానిమీద ఆధారపడతారా అధ్యక్షా ?

శ్రీ వి. శ్రీరాములు:— అయ్యా, ఆ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తెచ్చాను. దానిమీద ఏమన్నా వుంటే వివరణ చేయండి. లేకపోతే లేదు దానిలో ఏమున్నది. ఇంకొక వుదాహరణ నేను రెడ్ హాండెడ్‌గా చెబుతాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత డబ్బు లేదని ఒకవైపు ఆలోచన చేస్తూ, అనేక సంక్షేమ పథకాలు చేస్తూవున్న విషయం తెలియనిది కాదు. ఈ రాష్ట్రప్రభుత్వం అనేకరకాల సంక్షేమ పథకాలకు 2 వందల 35 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ ఒక్క ఆరక్ మీదనే 5 వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నది. ఆరక్ యొక్క ముడిసరకు ఒక్క రూపాయ డెబ్బది అయిదు పైసలు. ఈ ప్రభుత్వము రాకముందు 1983 వ సంవత్సరంలో ప్రొడక్షన్ రేటు అదే వున్నది. ఇవాళ కూడా అదే వున్నది. ఒక్క ఎక్సైజు డిపార్టుమెంటు ద్వారానే 500 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం పన్నురూపంలో వసూలు చేస్తున్న విధానం వున్నది. ప్రజలకు అనేక రకాల సహాకారం చేస్తున్నామని చెప్పి ఈ విధంగా ఎడమవైపు నుంచి కిలో రెండు రూపాయల చొప్పున 25 కిలోల బియ్యం ఇచ్చే కోటాను తగ్గించి, 5 రూపాయలకు గ్రాము చొప్పున రోజూ త్రాగేవాడి నుంచి 125 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్న ఈ ప్రభుత్వ విధానాన్ని గమనించవలసిందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం పెట్టిన బిల్లులో వడ్డీలేని అప్పు ఏదయితే ఇస్తున్నారో అది రాష్ట్రమొత్తానికి వర్తింపజేస్తూ కేవలం విశాఖపట్టణం, హైదరాబాదు, విజయవాడ పట్టణాలు మునిసిపల్ పరిధిలో కాదని ఇది వర్తింపజేయడము లేదు. కానీ నేను అన్నది ఈ వడ్డీలేని అప్పు ఆ మూడు పట్టణాలలో వున్న ఇండస్ట్రీస్‌కు 76 వ సంవత్సరం నుంచి వర్తింపచేసేటట్లు ప్రభుత్వం ఆలోచించాల్సిందిగా మనవిచేస్తున్నాను. అదే విధంగా లగ్జరీ టాక్స్ విషయంలో 60 రూపాయలు వున్నదానిని 100 రూపాయలకు చేస్తే బాగుంటుంది. ఇవాళ, రేపు 60 రూపాయలు అనేది లెక్క లేకుండా వున్న విషయం అందరికి తెలుసు. ఈ లగ్జరీ టాక్స్ వేసినందుకు కారణాలు ఏమిచెప్పారంటే 2 లక్షల రూపాయల టర్నోవరు వున్న హోటళ్ళ మీద అమ్మకం పన్ను రద్దు చేశాము కాబట్టి వాళ్లకు ఆ నష్టాన్ని పూడ్చడానికే మేము చేస్తున్నామని అన్నారు. దానిని 100 రూపాయల పైన వుండేటట్లు చేస్తే బాగుంటుందని ప్రభుత్వపరంగా సూచిస్తున్నాను. ఒకవైపు 2 లక్షల టర్నోవరు వున్న హోటల్ వాళ్లకు అమ్మకం పన్ను రద్దుచేసి, వృత్తి పన్ను విషయానికి వచ్చేసరికి సంవత్సరానికి 12 వేల రూపాయల ఆదాయం వున్నవారి మీద 12 వేల రూపాయలు దాటితే వృత్తి పన్ను వేస్తామనేది సబబుకాదు. ఇవాళ రేపు సిటీలలో వున్న ఆటోరిక్షా వాళ్లు, రిక్షాలవాళ్లు, ఇంక మిగతావాళ్ళు కనీసము 1,000 రూపాయలు సంపాదించుకుంటున్నారు. కాబట్టి 1,000 రూపాయల లిమిట్ గాకుండా అదే 25 వేల వరకు పెంచవలసిన అవసరమున్నది. ఆ పైన ఆదాయం వున్నవాళ్లకు వృత్తి పన్ను వేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఈ వృత్తి పన్నును లక్ష రూపాయల టర్నోవరు మించని వ్యాపారస్థులకు మినహాయిస్తామని అన్నారు. కానీ ఒకవైపు హోటల్సు విషయ

ములో రెండు లక్షల రూపాయల టర్నోవరు వరకు వున్నవాళ్ళకు అమ్మకంపన్ను మాఫీ చేసి, వృత్తిపన్ను వరకు వచ్చేసరికి మిగతా వ్యాపారస్థులకు ఒక లక్ష రూపాయల టర్నోవరు వరకు మాత్రమే ఎగ్జంప్టు చేయడం సబబు కాదు. దీనిని కూడా 2 లక్షల రూపాయల టర్నోవరు దాటిన వారికి మాత్రమే వృత్తిపన్ను వేయాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారికి సూచిస్తూ, టాక్సు విషయంలో ప్రభుత్వం వ్యాపారస్థులను ఒకవైపు సీజ్ చేస్తున్న పద్ధతులను కూడా స్వస్తిచెప్పాలి. అదేవిధంగా రైతాంగ విషయంలో చూసినప్పుడు వారు పండించిన మిర్చికానీ, మిగతా ఏవయినా ఒకజిల్లానుంచి ఇంకొక జిల్లాకు తీసుకుపోయే రెస్ట్రిక్షన్సుకూడ వుండడం జరిగింది. ఆ రిస్ట్రిక్షన్స్‌ను తీసివేయాల్సిందిగా మనవి చేస్తున్నాను. ఒక జిల్లా నుంచి ఇంకొక జిల్లాకు వెళ్ళగానే అదనంగా పడే టాక్స్ వలన రైతులు నానా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. కాబట్టి వ్యవసాయ పనిముట్లు కొన్నా, గేదెను కొన్నా, తను పండించిన సరుకు ఒకజిల్లా నుంచి ఇంకొక జిల్లాకు తీసుకు వెళ్ళేటప్పుడు వచ్చే ఇబ్బందులను తొలగించాల్సిందిగా సభాముఖంగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:— టాక్స్‌తోటి వ్యాపారస్థులను సీజ్ చేయడం అనేది నాకు అర్థం కావడం లేదు.

శ్రీ వి. శ్రీరాములు:— ఆఫీసర్స్‌కు ఇచ్చిన పవర్స్‌వల్ల జరుగుతున్నది. ఒక ఎగ్జాంపుల్ చెప్పాను, తమరు వినలేదు. ఒక వ్యాపారస్థుడి రైస్‌మిల్లు సీజ్ చేసి, 200, లు 3000 ల రైస్ బ్యాగ్స్ సీజ్ చేసి పెట్టారు. ఆరు నెలలకు కేసు పెట్టారు. That ultimetely goes to say that he is evading the tax. That is the impression.

Mr. Speaker :— It is not correct to say that on account of taxation, the trade is being squeezed.

Sri V. Sriramulu:—By giving such judicial powers to the officers, Sir.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ముందుగా 28వ నంబరు బిల్లుపై మాట్లాడుతున్నాను. ఇది చాలా సింపుల్ అమెండ్‌మెంట్. కానీ ఈ సందర్భంలో కాస్తా వాస్తవమైన, కఠినమైన విషయాలు మాత్రము చెప్పక తప్పదు. ఇదివరకు వున్న చట్టాల ప్రకారంగా ఎంత మంది మనకు ఈ పన్ను చెల్లించే వారున్నారనేది ఈ ప్రభుత్వం వారు లెక్క వేశారా? నాకు తెలిసినంత వరకు లెక్క అయితే వేశారు కానీ అందులో 100 కి 10 వంతుల మంది దగ్గరనుంచే పన్నులు వసూలు అవుతున్నవి. 90 వంతుల మంది దగ్గరనుంచి — కాంట్రాక్టర్లు, ఇంకెవరో తరతరా అయిన వారి దగ్గరనుంచి పన్నులు వసూలు చేయడమే లేదు. అయితే అధికారులు మాత్రము వారి దగ్గర నుంచి అనఫిషియల్‌గా వసూలు చేసుకొంటున్నారు. అయితే నేను చెప్పిన 10 శాతం అన్న మాట కాస్తా కొద్దిగా సత్యానికి అటు,

ఇటుగా వుండవచ్చు. 100 కి 100 పాళ్లు కరెక్ట్ అని నేను అనడము లేదు. ఎసెసీస్ దగ్గర చాలా తక్కువ మంది దగ్గర నుంచి గవర్నమెంట్ వసూలు చేస్తున్నది. మిగతా వాళ్లందరిని వదిలి వేయడం అనేది జరిగింది. అలాంటప్పుడు ఇంత మంది ఎసెసీస్ వున్నారని అంచనా వేసుకోవలసిన అవసరం ఏమి వున్నది. ఎంత మంది దగ్గర ఎగ్జాక్టుగా వసూలు చేస్తున్నారనేది చెప్పాలని కోరుతున్నాను. ఇంకొక కఠినమైన సత్యము బహుశ వూహించరు, ఇది చాలా అవాస్తవం అన డానికి ఆస్కారమున్నది. సగటున సంవత్సరానికి మనకు సేల్సుటాక్సుకు సంబం ధించిన వారు 500 కోట్ల రూపాయలు ఎగవేస్తున్నారు. మనకు రానివ్వకుండా అవుతున్నారు. సుమారు 500 కోట్ల రూపాయల మేరకు అధికారులు అఫిషి యల్‌గా మామూళ్లు వసూలు చేసుకొన్నారు. అది ఫిక్సు డిపాజిట్లు మాదిరిగా వుంటాయి. ప్రతి సంవత్సరం ఒక్క పైసా తగ్గకుండా 500 కోట్ల రూపాయలు వాళ్లకు పోతాయి. మనకు రావలసిన వాటిలో 500 కోట్ల రూపాయలు మాత్రము ఇటు పోతున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఈ రెండింటిని కలిపితే సుమారు 1000 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం మనం ఈ సేల్సు టాక్సు డిపార్టుమెంటు ద్వారా నష్టపోతున్నాము. ప్రజల దగ్గరనుంచి మాత్రము వసూలయి తీరుతున్నది. ఎవరి దగ్గర నుంచి కూడా ఒక్క పైసాకూడా వదలి పెట్టడం లేదు. మనకు ఇచ్చే వరకు మాత్రము యివ్వడం లేదు. దీనిని మంత్రిగారు ఎలా ప్రకాశన చేస్తుందో. ఏమిటో చిన్న విషయము అయితే కాదు. సుమారు 1000 కోట్లకు సంబంధించిన విషయము. 50 కోట్ల రూపాయలు, 60 కోట్ల రూపాయలని లెక్కలు అటు, ఇటుగా వుంటాయని కాదు. ఎగ్జాక్టు ఫిగర్ చెప్ప డానికి నేను ఆ డిపార్టుమెంట్‌లో లేను. లేకపోతే ఆఫీసర్సు నా క్రింద లేరు. కానీ ఇది మాత్రం కఠినమైన వాస్తవం. అందువలన మంత్రిగారిని కోరేది పన్ను ఎగవేతను అరికట్టండి. మిస్ అప్రోప్రియేషన్ అరికట్టండి. అండర్ హ్యాండ్ డీలింగ్సును అరికట్టండి. ఈ 1000 కోట్ల రూపాయలు మన ఖజానాకు రాబట్టే మార్గం చూడండి.

తరువాత 24 వ నంబర్ బిల్లు లగ్జరీస్ ఆఫ్ హోటల్స్ మరియు లాడ్జింగ్సు మీద వుంది. నేను ఈ బిల్లును బలపరుస్తున్నాను. హోటల్‌లో 60 రూపాయలు ఇచ్చి వుండగలిగిన వాళ్లు మనకు ఏదో కొద్దిగా డబ్బు యిస్తే కొంప మునిగింది ఏమీ లేదు. వాళ్లకు బోలెడు డబ్బు ఖర్చు అవుతూ వుంటుంది. అలాంటి వారు హోటల్సుకు వెళ్లుతూ వుంటారు. మామూలు వాళ్లు 5 రూపాయల బెడ్ తీసుకొని పడుకుంటారు. కొద్దిపాటి మధ్యతరగతి వాళ్లు 10 రూపాయలలో, 15 రూపాయ లది తీసుకొంటారు. గనుక ఇంతవరకు బాగానే వుంది. కానీ నాకు ప్రధానమైన సందేహం ఏమిటంటే అసలు ఇది వసూలు అవుతున్నదా ? మన వాళ్లు ఏమి చేశారు ? ఇప్పుడు సుమారుగా దీని ప్రకారంగా మనకు 2 కోట్ల రూపాయల ఆదాయం రావచ్చని ప్రభుత్వ అంచనా. మాకు ఫైనాన్షియల్ మెమరాండం ఇచ్చారు. ఈ 2 కోట్ల రూపాయలు మనకు వస్తాయా ? ప్రభుత్వం వారు అధి

ఎస్యూర్ చేస్తారా ? నేను రావని అనడం లేదు. రెండు కోట్ల రూపాయలు కాదు, ఇంకా వాస్తవంగా చెప్పాలంటే ఇంతకన్నా ఎక్కువనే వస్తాయి కాని వసూలు చేసే సాధుడు ఎవరయినా వుంటారా ? మరల ఈ పేరుతోనే కాకులు కొట్టి గద్దలకు వేసినట్లు అవుతుంది గదా. ఇది వరకు సేల్ టాక్స్ మాదిరిగానే ఇది కూడ హోటల్ యజమానే బిల్లులు వసూలు చేసుకొంటాడు, లెక్కలు తప్పు చెబుతారు. అధికారులతో కుమ్మక్కవుతారు. రోజుకు 60 మంది ప్రయాణీకులు వస్తే 20 మంది వచ్చినట్లు వ్రాసుకొంటారు. ఈ విధంగా గందరగోళము జరుగుతున్నది. అసలు ఈ అవినీతిని అరికట్టడానికి తీసుకొన్న చర్యలు ఏమిటి? రెండవది క్లాజ్ 4లో చూడండి. అసలు ఈ అధికారులు తనిఖీ చేసే రికార్డులు వగైరా చూసే వాళ్లు ఎవరు? క్లాజు నాలుగులో ప్రభుత్వం ఒక అధికారాన్ని చేపట్టింది. అంటే కమీషనర్‌ను ఏర్పాటు చేయవచ్చు, అసెసింగ్ అథారిటీని ఏర్పాటు చేయవచ్చు. అపిలేట్ అథారిటీని కూడా ఏర్పాటు చేయ వచ్చని అనుకొన్నారు. బాగానే వుంది. కాని, ఏ హోదా గలిగిన వారిని 5-40 p. m. ఇందులో ఏర్పాటు చేస్తున్నారో స్పెసిఫిక్‌గా చెప్పారా? చెప్ప లేదు, కాబట్టి, ఒక విషయం ప్రధానంగా మనవి చేయవలసి వుంది. ఈ రోజున నిజాయితీగలిగిన అధికారులు యీ డిపార్టుమెంటులో లేరనడంలేదు, నిజాయితీతో, కష్టపడి వసూలు చేసే వారు లేరని కాదు, కాని, జనరల్‌గా, వాడుకలో వున్న విషయం ఏమిటంటే—అవినీతిలో అత్యున్నత స్థానానికి చేరిన డిపార్టుమెంటు, యీ సేల్సు టాక్సు డిపార్టుమెంటు. కాబట్టి, ఇందులో వున్నవారందరూ కుబేరులు. ఈ కుబేరులయొక్క కుంభకోణాలు, అంతంలేకుండా పెరిగిపోతున్న వాటి పరిణామాలు అంతం చెయ్యడానికి పూనుకోవలసి వుంది. ఆ దృష్టితో చెబుతున్నాను—మీరు వెయ్యండి, కాని అది ఖచ్చితంగా మీకు వచ్చేట్లు చూడండి. మధ్యవర్తులు మింగకుండా చూడండి అని చెబుతున్నాను.

ఇంక, 28వ నంబరుకు చెందిన బిలు, నేను యీ సవరణను బలపరుచున్నాను. బాగానే వుంది. 1978 డిశంబరు ఐదవ తేదీనాడు ఒక సబ్ కమిటీ వారు తీర్మానం చేసి, దానిని ఖచ్చితంగా పది లక్షల రు. లంటే మించకుండా ఇంటరెస్టు ఫ్రీ, దానికొరకు, లిమిట్ పెడితే కాదనుకుండా, 1984 దాకా అలాగే కొనసాగుతూ రావలసిన అవసరమేమి వచ్చింది? దీనికి బాధ్యులైన అధికారులెవరు? మీరు 1986లో మళ్ళీ ఒక రిట్ పిటిషన్ పెడితే, హైకోర్టువారు, సవరించుకోమని మీకు డైరక్షన్ యిచ్చేవరకు మీ సవరణ రాదా? ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డరుద్వారా చెయ్యవచ్చు. లేక ఒక అమెండుమెంటు ద్వారానైనా చెయ్యవచ్చు, కాని హైకోర్టు చెప్పేంతవరకు నిద్ర పొలేనట్లుగా యింతకాలం ఎట్లా కొనసాగవలసివచ్చింది ? ఇది పూర్తిగా, వున్నత స్థాయిలో పెట్టుబడిదారులతో మిలాఖత్ అయిన చేష్టతప్ప యింకొకటి కాదు. దీనికి కారకులెవరు? ఈ సవరణ తీసుకు రాకపోతే, మనకు కలిగే నష్టం 46 కోట్లు, ఈ సవరణ అంగీకరిస్తే అయ్యే ఖర్చు 7 కోట్ల 62 లక్షలు. అంటే, 42 కోట్ల రుపాయల భారం మన ప్రభుత్వ ఖజానాపై వెయ్య

గలిగిన మహానుభావులెవరు? కేశోరాం ఫ్యాక్టరీ లాంటి వారు, అంతంత పెద్దలు ప్రభుత్వంపై అంత పట్టుగలిగివున్నారా? వారి కంట్రోలు ఫలితంగా 1978లో చేసిన సవరణ ఇప్పటివరకు అమలుకాలేదు. యిప్పటికయినా చేస్తున్నందుకు సంతోషం, మీరు పెద్ద పెద్ద కన్‌సెషన్స్ యివ్వవలసిన అవసరం లేదు, వారికి. మాకు కావలసినదేమంటే-అసలు యీ బిల్లు క్రింద అర్హత పొందిన వారి జాబితా ఏమిటి? ఎంతమంది ఇండస్ట్రియలిస్టుల వున్నారు? వారి జాబితా హౌస్‌కు సమర్పించండి, మేము అర్థం చేసుకోడానికి వీలుగా ఉంటుంది. రెండవది. అసలు యిప్పటివరకు యిచ్చిన యీ కన్‌సెషన్సు 1976, డిశంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించడంగాని, పరిశ్రమ నిర్మించిన వారికి వర్తిస్తుందన్నట్లుగా వుంది. 1976 తరువాత పెట్టినవారికికూడా వర్తిస్తుందా? మాకు కన్‌ఫ్యూజింగుగా వుంది. దానిపై క్లారిఫికేషన్ కావాలి. మేము ఊళ్లకు పోయినప్పుడు అడుగుతారు. 1976 డిశంబరు నాటికి ఫ్యాక్టరీ నిర్మించబడిగాని, ఉత్పత్తిలోకి వచ్చినవాటికి వర్తిస్తుంది, అన్నారు. ఆ తరువాత వచ్చినవాటికి యిది వర్తిస్తుందా, లేదా? తరువాత 1978 డిశంబరు 5వ తేదీనాడు వేసిన ఆ సబ్‌కమిటీ యొక్క తీర్మానాలను అమలు జరపకపోవడానికి బాధ్యులైనవారెవరు? వారిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో యీ హౌస్‌కు ఖచ్చితంగా చెప్పాలి. అది చిన్న నిర్లక్ష్యం కాదు. ఇది చాలా ప్రమాదకరమైన ఫలితాలకు దారితీస్తుంది. ప్రతి సంవత్సరం, 1984 దాకా దీనిని పొడిగించుకుంటూ జి.ఓస్. ద్వారా జారీచేస్తూ వచ్చారు. ఇంత తీవ్రమైన లోపం వున్నప్పుడు, దానిని మనం చూస్తూ వూరుకోవడం మంచిది కాదు.

ఇంక, బిల్లు-30 గురించి. ప్రభుత్వం యిచ్చిన లెక్కల ప్రకారంగా 20 కోట్ల రూ. లు ప్రభుత్వం యీ ప్రొఫెషనల్ టాక్సుక్రింద వసూలు చేస్తున్నారు. స్థానిక సంస్థలకు యిచ్చేది ఒక కోటి రూపాయలు. అంటే 19 కోట్ల రూ.లు ఇందులో మీరు లాభపడుతున్నారు. బాగుంది సరే, వసూలయింది. కాని, గ్రామపంచాయితీలు యీనాడు ఎలక్ట్రిసిటీ బిల్సు కట్టలేని స్థితిలో వున్నాయి. వారి క్లర్కులకు జీతాలు యిచ్చుకోలేని స్థితిలో వున్నాయి. ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్సు లాంటి వాటిని మెయిన్‌టెయిన్ చేసే స్థితిలో లేవు. గ్రామాలలో కనీసం ఇంటర్నల్ రోడ్లు కూడా వేసేటట్లుగా లేదు. చిన్న మురుగు కాల్వలు తీసుకునేస్థితిలో కూడాలేవు. కాబట్టి, నేనుమనవిచేసేది యీ వచ్చిన డబ్బును మొత్తంగా వారి ఖాతాలో జమచేయండి. ఒక్క పైసా కూడా అందులో నుంచి మీరు లాభాన్ని ఆశించకుండా వాటికి యివ్వండి. లేదూ, ఎలక్ట్రిసిటీ బిల్సు చెల్లించండి. లేక మంచినీటి కొరకు పెట్టిన చార్జెస్ కట్టండి. బిల్లు కలెక్టర్సు లేక వారి పెయిన్ సెక్రెటరీస్‌కు యిచ్చే జీతాలు యివ్వండి. మొత్తంమీద గ్రామాలు, పంచాయితీలకు అవసరమైన ఖర్చులకు మాత్రం దీనిని వినియోగించండి.

చివరగా, సామాన్యంగా, ప్రభుత్వం పన్నులు వసూలు చెయ్యక తప్పదు. పన్నులు వసూలుచేయకపోతే ఏమీ చెయ్యలేము. అయితే, మొయ్యగలిగినవారిపై వెయ్యమని మొదటినుంచి కోరేవారిలో మేం మొదటివారం. ఇంతకంటె ఎక్కువ వెయ్యవలసిన అవసరం రావచ్చు; గ్రేడెడ్ టాక్సు- 5 లక్షల కంటె ఎక్కువ ఆస్తిపరులపై వెయ్యండి, అది భవిష్యత్తులో వెయ్యవలసి రావచ్చు. ఈ సమయంలో మాత్రం యీ రెండు మూడు విషయాలు ముఖ్యంగా గమనించాలి. మొదటిది, వేసిన పన్ను ఒకపైస కూడా పోకుండా మన ఖజానాకు రావాలి. మధ్యవర్తులు మింగకూడదు. ఒక్కపైసా కూడా దుర్వినియోగం, దుబారా చెయ్యకండి. ప్రతిపైస రాష్ట్రాభివృద్ధికి ఖర్చుపెట్టాలి. ప్రయారిటీస్ సెక్టర్సుకు వెళ్ళాలి. అనవసరంగా, అన్-ప్రొడక్టివ్ సెక్టర్సులో ఖర్చులు విపరీతంగా పెంచుతున్నారు. అట్లా చెయ్యవద్దని మనవిజేస్తూ యింతటితో నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— మిస్టర్ స్పీకర్, సర్. మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లులో—యీ వృత్తి పన్నుకు సంబంధించిన దానిని నేను వ్యతిరేకిస్తున్నాను. ఇది వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు, అన్ని వృత్తులు చేసుకునేవారికి సంబంధించిన పన్ను యిది. ప్రస్తుతమున్న సెటప్‌లో లోకల్ బాడీస్- మునిసిపాలిటీస్, పంచాయతీలు వాటి ద్వారా మనం వసూలుచేసున్నాం. ముఖ్యం ఇందులో ఆలోచించవలసిన విషయమేమిటంటే— మునిసిపాలిటీస్‌లో యీరోజున తగినటువంటి సిబ్బందివుంది. వాళ్లు టాక్సెస్ కలెక్టు చేసున్నారు. పంచాయతీలో కూడా సిబ్బంది వుంది. ఇంక, అనవసరంగా యీ రోజున యీ సేల్సుటాక్సు డిపార్టుమెంటుకు దీనిని అప్పగించవలసిన అవసరం వుంది? నా ఉద్దేశంలో, సేల్సుటాక్సు డిపార్టుమెంటు వల్లనే కరప్షన్ యిందులో విపరీతంగా చోటు చేసుకుంటున్నది. ఎందుకంటే, మన రాష్ట్రములో సేల్సుటాక్సు డిపార్టుమెంటు, ఎక్సయిజు డిపార్టుమెంటు, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు కరప్షన్‌కు మారుపేరు. అన్‌ఫార్చునేట్లీ ఆనెస్టు మినిస్టర్స్ ఆర్ హెడింగ్ దీజ్ కరప్టు డిపార్టుమెంట్స్ అశోక్‌గజపతిరాజు, ఆనెస్టు మినిస్టర్, అలాగే పద్మనాభం, దె ఆర్ హెడింగ్ దీజ్ కరప్టు డిపార్టుమెంట్స్. ఇంకొక విషయం- మంత్రిగారు మొన్న బడ్జెట్‌లో 1220 కోట్ల రూ.లు సేల్సుటాక్సు ద్వారా ఆదాయము వస్తుందన్నప్పుడు- చాలా సంతోషపడ్డాము. అయితే, మీ ద్వారా నేను చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే— లోకల్‌బాడీస్‌కు మునిసిపాలిటీస్‌కు అక్కడ స్టాఫ్ వుంది; ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వుంది. కలెక్టుచేసే శక్తి వారికి వుంది. సేల్స్‌టాక్స్ ఆఫీసర్ల హరాస్‌మెంట్ ఎంత వరకూ ఉందంటే ఉద్యోగస్థులని 5-50 p. m.
ఇప్పటి వరకూ వదిలేశారు. ఈ డిపార్టుమెంటు ద్వారా ఉద్యోగస్థులకు వత్తిడి లేదు. వారికి కూడా ఎడిషినల్‌గా బాధను కల్పించారు. రు. 20 కోట్లు వస్తుందన్నారు. ఇంత చిన్న మొత్తాన్ని వసూలు చేయడానికి ఎన్నో మార్గాలున్నాయి. కరప్షన్‌ని కొంతైనా కంట్రోలు చేస్తే ఇంతకు రెట్టింపు రాబట్ట

వచ్చును. కొత్త పన్నుల జోలికి పోనక్కరలేదు. హోటల్స్‌పైన టాక్స్‌కి సంబంధించి ఆలోచిస్తే, రెండు లక్షల రూపాయల టర్నోవర్ ఉన్న వాటికి ఎగ్జంప్షన్ చేశామన్నారు. కనుక ఎడిషనల్ టాక్స్‌ని వేశామని అన్నారు. ఒక వైపు రాయితీ ఇస్తున్నామని అంటూనే, మరొక వైపు ఎడిషనల్ టాక్స్ వేయడమేమిటో అర్థం కావడం లేదు. హోటల్స్ మీద టాక్స్ వేయవలసిందే. కాదనం. తమిళనాడులో కూడా వసూలు చేస్తున్నారు. కానీ హారాస్ చేసే అధికార్లను కంట్రోల్ చేయకపోతే, అసలు ఉద్దేశం దెబ్బతింటుంది. అది దృష్టిలో ఉంచుకోవాలి. ఇంటెరెస్టు ఫ్రీ సేల్స్‌టాక్స్ అన్నది ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలకు, ఆ ప్రొడక్షన్‌కి చాలా ఉపయోగం. మేము దీనిని ప్రోత్సహిస్తాము. లిబరలైజేషన్ చేస్తే, విలువైన ట్రేడ్స్‌కి, ఇండస్ట్రీస్‌కి కాకున్నా, షాప్స్ ఎండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు వంటి వాటికి కూడా ఇన్‌సెన్‌టివ్స్ ఇస్తే మంచిది. సేల్స్‌టాక్స్ శాఖలో గల కరప్షన్‌ని కంట్రోల్ చేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గంగినేని వెంకటేశ్వర రావు:—అధ్యక్షా . . . .

మిస్టర్ స్పీకర్ :—మీరు ఏ బిల్లుని రెఫర్ చేస్తున్నారు?

శ్రీ గంగినేని వెంకటేశ్వర రావు:—లగ్జరీ హోటల్స్‌కి సంబంధించిన బిల్లు. క్లాజ్ 8 లో అన్నారు. నాలుగు సంవత్సరాల తరువాత కూడా ఎసెస్ చేసే అధికారం పెట్టుకున్నారు. ప్రొవిజన్ చదువుతాను.

"ఈ చట్టం క్రింద చెల్లించదగిన ఏదైనా పన్ను ఏదయినా కారణం వల్ల మదింపు నుండి తప్పించుకున్నట్లయితే లేదా తగినంతగా మదింపు చేయనట్లయితే లేదా మదింపు చేయగలిగిన రేటు కంటే తక్కువ రేటు ప్రకారం మదింపు చేసినట్లయితే, మదింపు అధికారవర్గం, ఆ పన్ను ఏ సంవత్సరానికి సంబంధించిందో ఆ సంవత్సరం ముగియునప్పటినుండి నాలుగు సంవత్సరాలలోపల ఎప్పుడైనా సంబంధిత యజమానికి నోటీసు ఇచ్చిన తరువాత, తాను అవసరమని భావించునట్టి విచారణ జరిపిన పిమ్మట, తమ వివేచానుసారం, సందర్భాన్ని బట్టి, పన్ను మదింపు చేయడానికి ఉపక్రమించవచ్చును. లేదా పన్నును తిరిగి మదింపు చేయవచ్చును" కనీసం ఇన్‌కంటాక్స్ వారు కూడా ఇంత టైం తీసుకోరు. ఇది దారుణం. క్లియర్‌కట్‌గా ఉండాలి. బిలులో చూస్తే, మళ్ళీ కావాలంటే కాంపౌండ్ చేయడానికి కూడా క్లాజ్ 17 లో పెట్టారు.

Mr. Speaker:—Let the Hon'ble Minister explain.

Shri P. Ashok Gajapathi Raju:-These are four pieces of legislation which have come before us. One relates to the interest free sales tax loan. As has been rightly put by few Members, this is to impose a ceiling and I hope the Hon'ble Members will appreciate the difficulty. Some have requested as to the nnmber of applicants

eligible for this loan. There are 1257 applicants who are within the limits of this proposed Bill. 107 applicants exceeded the limit of Rs. 10 lakhs. This Bill, as you know, aims to restrict the loan to Rs. 10 lakhs only.

Sri M. Omkar:–The Hon'ble Minister said that there are 107 cases which exceeded the limit. Is that number included in the total number?

Sri P. Ashok Gajapathi Raju:--Yes. With regard to luxury tax, Government finds that it is necessary to charge from more affluent sections of society and that is why the rate was fixed at Rs. 60/.

With regard to the procedures, some problems have been arising. These are nothing now. In fact,. Income Tax Department reopens assessment for eight years also. We have restricted it to four years. Karnataka has reopened it upto 10 years. The main thing is that if an assessee files a wrong assessment, then the penalities are higher. What he has filed should tally with his accounts. This is the theme of the Bill. The same thing has been done here.

With regard to professional tax,.everybody knows that this is still being demanded by the Local Bodies in our State. A number of States are slowly shifting away from this because the Local Bodies are not able to administer these taxes properly. Karnataka, Tamilnadu and West Bengal also have moved away from it. We, in Andhra Pradesh, have gauranted the Local Bodies an annual grant based on the highest amount they have collected in the last three years. Maharashtra has also done this. We do not want to deprive the Local Bodies of this. That is why we have assured them based on the highest collection, we will give them and the rest we will put it in the Consolidated Fund and use it for general benefit of the people.

The general criticism is that we are evasion and dishonesty. This is unfortuuate. We have been trying to come out of this. In fact those who are proved dishonest within the Department the law will take its own course. We are taking strict action where we can get the proof from anybody. But some hon'ble members have attributed the motive. I would not accept.

Mr. Speaker:—They are giving their past impressions. They are not attributing any motives to the Minister or anybody.

Sri P. Ashok Gajapathi Raju.—I am really thankful.

Mr. Speaker:–One point is agitating my mind also, and that is when we have given lot of powers to the officers, where is the accountability? What is the penality? Now, the system has to be changed. We have been simply giving them powers expecting them to collect taxes. But when we do not realise the desire results, what is the accountability?

Sri P. Ashoka Gajapathi Raju:–Wherever we have been able to prove, action is being taken.

Mr. Speaker:–We are not concentrating on accountability of a particular officer, A or B or C. We declare so many thinks as welfare State and all those thinks.

Sri P. Ashoka Gajapathi Raju :–We are carried away by credit.

Sri G. Venkateswara Rao:–The bill books are being screened.

Mr. Speaker:–This is one more opportunity to the officer.

Sri P. Ashoka Gajapathi Raju:–Do not be under the presumption that all of them are dishonest.

Mr. Speaker:–There are few black sheep. Almost all the officers are working very efficiently. Only, we have to find ways and means.

Sri P. Ashoka Gajapathi Raju:–That agency has to be corrected.

శ్రీ పి. శ్రీరాములు:—సీరియస్ కరప్షన్ చార్జెస్ గురించి ఆఫీసర్సుమీద రిటన్‌గా కంప్లైంటు యిచ్చినప్పుడు, అదే డిపార్టుమెంటులోని పై అధికారులకు ఎంక్వయిరీకి పంపితే ఏమి న్యాయం జరుగుతుంది? మినిష్టరు గారికి ప్రత్యేకంగా కలిసి చెప్పాను.

Mr. Speaker:—Exactly that is what I have been trying to impress upon the Minister.

శ్రీ గంగినేని వెంకటేశ్వర రావు:—నెంబరు 1, నెంబరు 2 వుంటాయనే విషయము అందరికి తెలుసు. హోటళ్లలో ప్రతి బుక్ పైన స్టాంప్ వేసి ఎందుకు పెట్టకూడదు?

Mr. Speaker :—It is a good suggestion.

6-00 p. m. Sri P. Ashok Gajapathi Raju :—The whole trouble here is the trade tends to oppose this. They say that you are going on the assumption that all of us are rogues'. I think that type of idea might not be too good. We are not going on that assumption. In fact, we

accept whatever be their assessment–whatever they file. If there is any difference between what they file and what we get from their books, then the penalties should be strict.

Mr. Speaker :—What the Hon. Member is trying to emphasise is to avoid these No. 1 and 2 books....

Sri P. Ashok Gajapathi Raju :—Wherever we know that there is No. *2* book, we put an end to it. It is going without our knowledge. In fact, if Hon. Members can give concrete proof as to it, they are entitled to incentives for the amounts coming to the Exchequer.

Mr. Speaker:—Hundreds and lakhs of instances are there.

Sri P. Ashok Gajapathi Raju :—Wherever it comes to our notice we are taking action.

శ్రీ గంగినేని వెంకటేశ్వర రావు :—80 పర్సెంటు అవవచ్చు. బిల్లు బుక్స్ వారి స్టాంప్స్‌తో వుంటే కష్టమర్సుకు సాటిస్‌ఫ్యాక్షన్ వుంటుంది. వారు కట్టిన డబ్బు ప్రభుత్వానికి పోతుందని. అట్లా లేకుంటే డబ్బు వారి నుండి వసూలు చేస్తారు గాని అది ప్రభుత్వానికి రాకపోవచ్చు. అందుకని స్టాంప్స్ వుంటే బాగుంటుంది.

Mr. Speaker :—The purpose of my showing indulgence in the matter is that you must also take into consideration what the Hon. Members are saying. Simply getting the Bills and getting them passed

Sri P. Ashok Gajapathi Raju :–I have understood, Sir. We also take their valuable suggestions.

Mr. Speaker :–You take their valuable suggestions and see that they are incorporated in the Bill. That goes a long way.

Sri P. Ashok Gajapathi Raju :— Sir, I have understood your feelings.

Mr. Speaker :–Since the Minister has understood the feelings, let us now go for clause by clause discussion.

Sri. M. Omkar :–Some hundreds and crores of rupees are being evaded and also being misappropriated. What are the steps the Government is going to take ?

Mr. Speaker :—Do you mean to say that the Government has not taken any steps till now ?

Sri P. Ashok Gajapathi Raju :- Sir, we are taking steps and if there are any details which the Hon. Members can give, definitely, we will take steps.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—మునిసిపాలిటీలలో ప్రొఫెషనల్ టాక్స్ కలక్టు చేసే స్టాఫ్‌ను డిప్యూటేషను మీద మీరు తీసుకుంటున్నారా ?

Sri P. Ashok Gajapathi Raju :–The local bodies–most of them are asking for additional staff. They can utilise the staff and we would probably like people who are more revenue oriented to get involved in this.

Mr. Speaker :–You can also taken into consideration one more relevant point made by the Hon. Members. You collect Rs. 20 crores and you expect only Rs. 1 crore to be parted with.

Sri P. Ashok Gajapathi Raju :—Not exactly Rs. 1 crore. Whatever they have collected–highest amount-in the past three years, that we are assuring them.

Mr. Speaker :—That again is working. Because they are incompetent and not able to collect, you are introducing this measure.

Sri P. Ashok Gajapathi Raju :—We want to exploit this measure.

Mr. Speaker :–No, no. You do not think that they are incompetent again and once again for your purpose. . .

శ్రీ వి. శ్రీరాములు :—కోటి రూపాయలు కలక్టు చేసేది కూడ జీతాలు ఎక్స్‌పెండిచరే . .

Mr. Speaker :–Anyway, these are the views expressed by Hon. Members and I am reiterating them. It is not as though....

Sri P. Ashok Gajapathi Raju :–I have understood your spirit, Sir. We can consider that.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు :— క్లాసిఫికేషన్ ఆఫ్ హోటల్స్ వుంటే బాగుంటుంది. సింగిల్ స్టార్, టుస్టార్, థ్రిస్టార్, ఫోర్‌స్టార్, ఫైవ్ స్టార్ అని యిదివరకే వున్నవి. ఫైవ్ స్టార్ వారికి కూడ పది పర్సెంటే ఎందుకు ? ఇంకా ఎక్కువ వేయవచ్చు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—క్లాసిఫికేషను చేయడం బెటర్. 40 రూపాయలు చూపించి 60 రూపాయలు తీసుకోవచ్చు. ఆ విధంగా చేయడానికి వీలుంటుంది. అందుకని క్లాసిఫికేషను చేసినప్పుడు ఫలానా హోటల్ వన్ను కడుతుంది, ఫలానా హోటల్ మినహాయించబడింది అని తెలుస్తుంది

Sri P. Ashok Gajapathi Raju:—In the Act itself we have given the definition as to what is 'Luxury' and I request the Hon. Member to go through it.

Mr. Speaker :—Now, the Statutory resolution is before the House.

The question is :

"This House disapproves the Andhra Pradesh Interest Free Sales Tax Loans for Industries (Imposition of Ceiling) Ordinance, 1987 (Andhra Pradesh Ordinance No. 1 of 1987) promulgated by the Governor on 9th February, 1987."

(Pause)

The Motion was negatived and the resolution was lost.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Interest Free Sales Tax Loans for Industries (Imposition of Ceiling) Bill, 1987 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Mr. Speaker :—The question is:

"That clauses 2 to 4 and Clause 1, Enacting Formula and long title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and long title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju :—Sir, I beg to move:

"That the Andhra Pradesh Interest Free Sales Tax Loans for Industries (Imposition of Ceiling) Bill, 1987 be passed."

Mr. Speaker :—Motion moved.

The question is :

"That the Andhra Pradesh Interest Free Sales Tax Loans for Industries (Imposition of Ceiling) Bill, 1987 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

Mr. Speaker :—Now, the question is :

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1987 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Mr. Speaker:—There are no amendments to clauses.

The question is:

"That Clauses 2 to 4 and Clause 1, Enacting Formula and long title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and long title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju:—Sir, I beg to move :

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1987 be passed."

Mr. Speaker :—Motion moved.

The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1987 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

Mr. Speaker:—The question is :

"That the Andhra Pradesh Tax on Luxuries in Hotels and Lodging Houses Bill, 1987 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker :—There are no amendments to clauses 2 to 8.

The question is :

"That clauses 2 to 8 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 8 were added to the Bill.

Mr. Speaker:–For Clause 9 there is one amendment.

Sri M. Omkar :—Sir, I beg to move :

"In sub-clause (1) (d) of clause 9 delete the words 'and a sum not exceeding the amount of tax due, where the failure or concealment is not willful."

Mr. Speaker:—Amendment moved.

Sri M. Omkar :—There has been common practice for the evaders of taxation to come up with some difficulty. Why should it be there?

Sri P. Ashok Gajapathi Raju:—Some times genuine mistake can also creep in. If a hotelier comes with an assessment and declares everything, and if there is a mistake, we consider it as not willful. If the books show it is at variance with the assessment, definitely it becomes willful.

Sri M. Omkar:–This matter does not pertain to common man or illiterate, It pertains to well-to-do people and well-educated.

Mr. Speaker:—It is a matter of legal assistance....

Sri M. Omkar:—That is also there. It will be a pretext. Better it is removed.

Sri P. Ashok Gajapathi Raju:—In all our Acts it is there. There is difference between willful evasion and unwillful evasion.

Sri M. Omkar :—But they are taking shelter under this.

Mr. Speaker :—It is not as though the Hon. Minister has put the words. Courts also insist on 'Mensuria'.

Sri M. Omkar:—That means legal shelter is provided to them.

Mr. Speaker :—Let us go by that old method. Now the question is :

"In sub-clause (1), (d) of clause 9 delete the words 'and a sum not exceeding the amount of tax due, where the failure or concealment is not willful'."

(Pause)

The Amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 9 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 9, was added to the Bill.

Mr. Speaker :—There are no amendments to clauses 10 and 11.

The question is :

"That clauses 10 and 11 do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and clauses 10 and 11 were added to the Bill.

Mr. Speaker:—For clause 12 there are two official amendments.

Sri P. Ashok Gajapathi Raju:—Sir, I beg to move.

"For sub-clause (1) of clause 12 substitute the following—

(1) The Commissioner may. either suo moto or on an application made to him, call for and examine the record of the assessing authority or as the case may be, of the appellate authority in respet of any proceeding to satisfy himself as to the regularity of any such proceeding or the correctness, legality or propriety of any decision taken or order passed therein and may pass such order thereon as he deems fit."

Sir, I further beg to move :

"In sub-clause (2) of clause 12 for "fiom the date of order" substitute "from the date of receipt of the order."

Mr. Speaker:—Amendments moved.

The question is:

"For sub-Clause (1) of Clause 12 substitute the following—

(1) The Commissioner may, either suo moto or on an application made to him, call for and examine the record of the assessing authority or as the case may be, of the appellate authority in respect of any proceeding to satisfy himself as to the regularity of any such proceeding or the correctness, legality or propriety of any decision taken or order passed therein and may pass such order thereon as he deems fit."

"In sub-clause (2) of clause 12 for "from the date of order" substitute "from the date of receipt of the order."

(Pause)

The Motion was adopted and the amendments were carried.

Mr. Speaker:—The question is:

"That Clauses 12 as amended do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 12 as amended was added to the Bill.

Mr. Speaker:— The question is:

"That clause 13 and 14 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 13 and 14 were added to the Bill.

Mr. Speaker :—For clause 15 there is an amendment.

Sri N. Raghava Reddy:-Sir, I beg to move :

"In sub-clause (1) (e) of clause 15 for "shall, on conviction, be liable-rupees or with both" substitute "shall, on conviction, be liable to be punished with simple imprisonment, which shall extend to six months."

Mr. Speaker:— Amendment moved.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :-6 మాసాలు ఖచ్చితంగా ఉండాలని పెట్టాము. 6 మాసాలు ఉంటే మంచిది. జరిమానా తక్కువ వుంది కనుక శిక్ష ఉంటే భయపడతారు.

Sri P. Ashok Gajapathi Raju :—Let the Act work as it is. We will see. When the working difficulty comes, we will improve on it.

Mr. Speaker :—Why don't you make it mandatory—imprisonment instead of saying this or that.

Sri P. Ashok Gajapathi Raju :—Let us see how the Act works.

Mr. Speaker :—The question is :

"In sub-clause (1) (e) of clause 15 for "shall, on conviction, be liable—rupees or with both "substitute "shall, on conviction. be liable to be punished with simple imprisonment, which shall extend to six months."

(Pause)

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 15 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 15 was added to the Bill.

Mr. Speaker :—The question is :

"That clauses 16 to 28, Clause 1, Enacting Formula and long title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 16 to 28, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

(శ్రీ) పి. అశోక గజపతిరాజు :—ఒక చిన్న కరెక్షన్. Bill Copy లో Page 18 లో, last sentence "lative Assembly during that Session" బదులు "Powers confirmed by this Section" అని ఉండాలి.

Sir, I beg to move :

"That the Andhra Pradesh Tax on Luxuries in Hotels and Lodging Houses Bill, 1987 be passed."

Mr. Speaker :—Motion moved.

The question is:

"That the Andhra Pradesh Tax on Luxuries in Hotels and Lodging Houses Bill, 1987 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Professions, Trades, Callings and Employments Bill, 1987 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Mr. Speaker :—There are no amendments to Clauses 2 to 15.

The question is:

"That clauses 2 to 15 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 to 15 were added to the Bill.

Mr. Speaker :–There are two official amendments for clause 16.

Sri P. Ashok Gajapathi Raju :–Sir, I beg to move :

"For sub-clause (1) of clause 16, substitute the following :—

"(1) The Commissioner may, either suo moto or on an application made to him, call for and examine the record of the assessing authority or as the case may be, of the appellate authority in respect of any proceeding to satisfy himself as to the regularity of any such proceeding or the correctness, legality or propriety of any decision taken or order passed therein and may pass such order thereon as he deems fit.

Sir, I further beg to move :

"In sub-clause (2) of clause 16, for "from the date of the Order" substitute "from the date of receipt of the order."

Mr. Speaker :–Amendment moved:

The question is :

"For sub-clause (1) of clause 16, substitute the following :—

"(1) The Commissioner may, either suo moto or on an application made to him, call for and examine the record of the assessing authority or as the case may be, of the appellate authority in respect of any proceeding to satisfy himself as to the regularity of any such proceeding or the correctness, legality or propriety of any decision taken or order passed therein and may pass such order thereon as he deems fit".

In sub-clause (2) of clause 16, for "from the date of the order" substitute "from the date of receipt of the order."

(Pause)

The Amendments were carried.

Mr. Speaker:—The Question is:

" That clause 16 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 16 as amended was added to the Bill.

Mr. Speaker :—The Question is :

" That clauses 17 to 34 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 17 to 34 were added to the Bill.

Mr. Speaker :— For clause 35 there are two amendments.

Sri Ch. Vidyasagar Rao :— Sir. I beg to move :

" In clause 35 in the seventh line for the word 'collections' substitute the word ' demand."

Mr. Speaker:— Amendment moved.

The question is :

" In clause 35 in the seventh line for the word "collection' substitute the word "demand."

(Pause)

The amendment was negatived.

Sri. Ch. Vidyasagar Rao :—Sir, I beg to move :

" Add the following at the end of clause 35 "Notwithstanding the amounts actually collected."

Mr. Speaker:—amendment moved.

The question is :

" Add the following at the end of clause 35 "not withstanding the amounts actually collected."

(Pause)

The amendment was negatived.

Mr. Speaker:— The Question is:

"That Clause 35 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 35 was added to the Bill

Mr. Speaker:— The question is:

"That Clauses 36 and 37 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and clauses 36 and 37 were added to the Bill.

Mr. Speaker:—For First Schedule there are two amendments.

Sri Baddam Bal Reddy:—Sir, I beg to move:

" In the first schedule, in item (i) for the figure "1000" substitute "1500" and delete items (ii) and (iii)."

Sir, I further beg to move :

" In the first schedule under rate of tax per month for items (iv), (v) and (vi) for Rs. 12/– Rs. 15/– Rs. 18/– "substitute "Rs. 6/—Rs. 9/—and Rs. 12/—respectively."

Mr. Speaker:—Amendments moved.

శ్రీ బి. బాల్ రెడ్డి :—అధ్యక్షా, తెలుగుదేశం వచ్చినతరువాత పేదవారికి వర్కర్సుకు సహాయం చేస్తామని, వారిని అభివృద్ధి చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారు. కానీ వారి జీతభత్యాలపై పన్ను విధిస్తున్నారు రూ. 1000 నుంచి 1500 వరకు రూ. 6, రూ. 9 లు. విధిస్తున్నారు. ఈ రూ. 1000 నుంచి 1500 వరకు రూ. 6, రూ. 9 రద్దు చేసుకుంటే బాగుంటుంది రూ. 1500 నుంచి 1750 వరకు రూ. 12 ఉన్నదానిని రూ. 6 లకు తగ్గించుకొంటే బాగుంటుంది. రు. 1750 నుంచి 2000 వరకు రు. 15 విధిస్తున్నారు. దానిని రు. 9 కి తగ్గించాలి. రూ. 2000 నుంచి 2250 వరకు రూ. 18 వసూలు చేస్తాం అంటున్నారు. దానిని రూ. 12 కు తగ్గించాలని కోరుతున్నాను. పెద్ద పెద్ద వ్యాపారుల నుంచి పన్ను వసూలు చేయండి. డిపార్టుమెంటులో అవినీతి తగ్గించండి. ఈ రకంగా పేదవారి మీద భారం లేకుండా చేయాలి. తెలుగుదేశం ప్రభుత్వం చేసిన ఎన్నికల వాగ్దానాలు నిలుపుకోడానికి – పూర్తిగా రద్దు చేయమని కోరడం లేదు గానీ, రూ. 1000 నుంచి 1500 వరకు రద్దు చేయమని అంటున్నాము. మిగతావి తగ్గించమని మాత్రం కోరుతున్నాము. దీనిని వప్పుకుంటారని ఆశిస్తున్నాను. 6-20 p.m.

Mr. Speaker:—The question is:

"In the first schedule, in item (i) for the figure "1000" substitute "1500" and delete items (ii) and (iii)."

"In the first schedule under rate of tax per month for items (iv), (v) and (vi) for "Rs. 12/–, Rs. 15/–. Rs. 18/–" substitute "Rs. 6/– Rs. 9/– and Rs. 12/–" respectively."

(Pause)

The amendments were negatived.

Mr. Speaker :—The question is :

"That first schedule do stand part of the Bill."

(Pause)

The motion was adopted and first schedule was added to the Bill.

Mr. Speaker :—The question is :

"That Second Schedule and Clause 1, Enacting formula and long title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Second schedule, Clause 1, Enacting formula and long title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Professions, Trades, Callings and Employments Bill, 1987 be passed.

Mr. Speaker :—Motion moved.

The question is :

"That the Andhra Pradesh Professions, Trades, Callings and Employments Bill, 1987 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abivrudi Sameeksha Mandals (Second Amendment) Bill, 1987 (L.A. Bill No. 29 of 1987),

The Minister for Panchayati Raj (Sri K. Ramachandra Rao) :-Sir, I beg to move :

"That the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abbivrudhi Sameeksha Mandals (Second Amendment) Bill, 1987 be taken into consideration."

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశంతో వెనక్కి ముందుకి– వెనక్కి ముందుకి జరపడమే కనిపిస్తున్నది. బండిని ముందుకు గుర్రాన్ని వెనక్కు తిప్పుతూ–పంచాయితీ రాజ్ మంత్రి మండల్ బిల్లు ఏమి ముహూర్తంలో ప్రవేశ పెట్టారో గానీ ఒకచే వెనక్కు తిప్పడం (అంతా నవ్వులు) ఇది పాత సర్‌పంచ్‌ల కోసం, పెట్టారా కొత్త సర్‌పంచ్‌లకోసం పెట్టారా ? అసలు బిల్లులో ఉన్న వైస్‌చైర్మన్‌ల కోసం పెట్టినట్లా ? ఇది ఒక మయసభలాగా తయారవుతోంది– మంత్రి మండలాల బిల్లు ఏ ముహూర్తాన పెట్టారోగానీ – (అంతా నవ్వులు) దీని పైన పేపర్లలో వస్తున్న చర్చ చూస్తుంటే–అసలు పంచాయితీలు ఉంటాయా, పెద్ద పంచాయితీలు వస్తాయా, చిన్న పంచాయితీలు ఉంటాయా–ఏమీ తెలియకండా ఉంది. ఎన్నికైన ప్రజా పరిషత్తు అధ్యక్షుడు తన కార్యాలయానికి వెళితే ఏమి చేయాలో తోచని పరిస్థితిలో ఉన్నారు. ప్రస్తుతం ఉన్న సర్‌పంచ్‌లు సమావేశానికి హాజరవడానికి ఉద్దేశించిన బిల్లు–ఆ పేరుతో కాకుండా, ఎన్నిక కాబోయే వారి పేరుతో తీసుకురావడం మామూలుగా అలవాటుగా పరిణమించింది. మొత్తం అనిశ్చితమైన పరిస్థితులు ఎందుకు కల్పిస్తున్నారు ? అసలు పంచాయితీలకు ఎన్నికలు జరుగుతాయా లేదా అని అడుగుతున్నాను. మంత్రి సంవత్సరం నుంచి చెపుతూనే ఉన్నారు–గడువు పొడిగించం అంటూనే ఉన్నారు. అసలు ఈ ఎన్నికలు జరుగుతాయా లేక అసలు పంచాయితీలే రద్దు అవుతాయా చెప్పాలి. ఇది పాలకపక్షం సొత్తు కాదు - మాకూ తెలుసుకునే హక్కు వుంది. గ్రామ వ్యవస్థలో పెద్ద ఎత్తున మార్పులు తెస్తామని చెప్పినప్పుడు జరగబోయే వాటి గురించి ఏమి చెయ్యబోతున్నారో చెప్పాలి. ఉన్న పంచాయితీలనే—మళ్ళీ కొత్త పరీక్షలకు పోకుండా—ఆ సర్‌పంచ్‌లే పాత బాధ్యతలు నిర్వహించేట్లు చూడండి. మంచాన్నిబట్టి కాళ్ళు నరకాలా, కాళ్ళను బట్టి మంచం చేయించుకోవడమా అన్నట్లుంది. (అంతా నవ్వులు) పంచాయితీలు ఉంచుతారా లేదా స్పష్టపరచాలి. ఈ అనిశ్చిత పరిస్థితిని మాత్రం మేము సహించలేమని మనవి చేస్తున్నాను.

(Smt. Y. Sita Devi in the Chair)

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, ఇది చిన్న బిల్లు అయినా దీనిని క్రోడీకరించినట్లయితే దీని వెనక చాలా పెద్ద రహస్యం, చరిత్ర ఉంది. ఎందుకంటే ఎమెండ్‌మెంట్ చిన్నదిగా ఉంది. ప్రజల్లో అప్రతిష్టపాలైన వారిని, అవినీతిపరులను, కాలం తీరిన వారిని మీరు సర్‌పంచ్‌లుగా యింకా కాలం పొడిగించబోతున్నారు.

ఇది మన రాష్ట్రానికి అప్రతిష్టపాలు అనేది గమనించాలి. రెండవది, కాలం పెంచుకుంటూ సుమారు 1, 2 సంవత్సరములు దీని కాలపరిమితి పెంచ వలచుకున్నారు. దీనికి 15–4–1987 తో టైము అయిపోతోంది. మరల దీనికి 6-30 p. m.

కాలం పొడిగిస్తున్నారు. మనము దీనిని చూస్తూ ఉంటే యెన్నికలు అయ్యే వరకు యీ కాలం పొడిగిస్తారు. కాని యీ యెన్నికలు యే పద్ధతిలో జరువుతారనేది గౌరవనీయులైన మంత్రిగారికి తెలియదు. వారు చెప్పినా ఆ విషయాలు స్పష్టంగా చెప్పలేరనేది నాకు తెలుసు. ఎందుచేతనంటే యిది అసందిగ్ధ పరిస్థితిలో ఉంది. తెలిసినవారు చెప్పజాలరు. ఎందుచేతనంటే పంచాయితీలు చిన్నవి చేయబోతున్నారో, ఉప మండలాలు చేయబోతున్నారో, యేమి చేయబోతున్నారో వారికి తెలుసునని నేను అనుకోవడం లేదు. తెలిస్తే వారు చెబుతారు. వారికి తెలియదని అనుకుంటున్నాను. ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేదు, కనుక యీ పద్ధతి కొనసాగడం ప్రజాస్వామ్య వికేంద్రీకరణను ఖూనీ చేయడం, ధ్వంసం చేయడం అనేది మనము అర్థం చేసుకోవాలి. మొన్న జిల్లా ప్రజా పరిషత్తులకు యెన్నికలు జరిగినాయి. తెలుగుదేశం వారు, కాంగ్రెసు వారు యే విధంగా చెబుతారో కానీ యీ యెన్నికలు వికేంద్రీకరణ ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో జరగలేదని నేను ఛాలంజ్ చేయవలసి వస్తుంది. మీరు ప్రజలను యెంతో అవినీతి పద్ధతులకు గెంటుతున్నారు. ఓటరు ఓటు వేయడానికి చిట్ యిస్తూ దాని వెంబడి 2 పేకెట్స్ సారా యివ్వడం జరిగింది. ఈ విధంగా ఎన్నికలు జరిపినారు. ఈ యెన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగినాయని పాలకపక్షంలో ఉన్న యెవరూ కూడా హృదయపూర్వకంగా చెప్పజాలరు. ప్రతిపక్షాలవారు కూడా చెప్పజాలరు. దయచేసి వారిని ఓపికతో వినమనండి. ఎందుచేతనంటే నేను చెప్పేది నాకు చాలా బాధాకరంగా ఉంది, ఎందుచేతనంటే యీ యెన్నికలు యే వైపుకుపోతాయో రేపు యీ రిఫ్లక్షన్ యే విధంగా జరుగుతుందనేది ఆలోచించాలి. ఈ నాడు రాజకీయ పక్షాలు ప్రమాణం చేయవలసి ఉంది. ఈ ఎన్నికలు సాఫీగా జరగలేదు. అవినీతిపరంగా జరిగినాయి ఈ విధంగా అవినీతిపరులు యీ యెన్నికలలో వస్తే రేపు మన రాష్ట్రం యే విధంగా పురోగమిస్తుందనేది మనందరం ఆలోచించాలి. ఈ బాధ్యత అన్ని రాజకీయ పక్షాల మీద ఉంది. అన్ని రాజకీయపక్షాలు యీ అవినీతి విధానానికి పోరాటం చేయాలి. ఈ నాడు యీ విధంగా అవినీతి పద్ధతిలో యెన్నికలు జరుగుతూ ఉంటే మనందరం దీనిని ఖండించాలి. రేపు జరగబోయే పంచాయతీ యెన్నికలు అదే పద్ధతిలో జరగకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో యెన్నికలు జరిపించవలసిన బాధ్యత పాలక పక్షం పైన అన్ని పార్టీల మీద ఉంది. ఎందుచేతనంటే యీ అవినీతికి ఒక హద్దు లేకుండా పోయింది. ఈ ఎన్నికలు వికేంద్రీకరణ పద్ధతిలో జరగకపోతే ప్రజాస్వామ్యానికే తీరని నష్టం. కనుక దీనిని మీరు యే విధంగా చెకప్ చేస్తారో గమనించవలసిన అవసరం ఉంది. ఈ పంచాయితీ సర్పంచుల కాలపరిమితిని పెంచుకుంటూ పోవడం మంచి పద్ధతి కాదు. ఈ కాలపరిమితిలోనే యెన్నికలు జరగవలసిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో

ఈ కాలపరిమితిలో యెప్పుడు జరిపిస్తారో మంత్రిగారు వాగ్దానం చేయాలి. జిల్లా ప్రజా పరిషత్తులకు యెన్నికలు జరిగినాయి. ఈ నాడు కాలం తీరిన వారిని మరల ప్రజా పరిషత్తు సభ్యులుగా చేర్పదలచుకున్నారు. రేపు నడిపించే ప్రజాపరిషత్తు కార్యక్రమాలలో యీ కాలం తీరిన సర్పంచులను మరల కాలం యిచ్చి వీరికి ప్రాధాన్యం యిచ్చి, యీ ప్రజా పరిషత్తులలో కొంత కాలం సభ్యులుగా చేయబోతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఈ పంచాయితీలు యే విధంగా ఉండాలి? యేవిధంగా నిర్వహిస్తారు? 5000 మందికి పంచాయితీఅంటే దీనిని యేవిధంగా నిర్వహిస్తారు? అడుగుతున్నాను. ఇప్పుడు పంచాయితీలు యే విధంగా ఉన్నాయో ఆ విధంగానే ఉంచుతూ యెన్నికలు జరిపిస్తారా? 10,000 జనాభాతో ఒక పంచాయితీ పెడితే అభివృద్ధి జరగదు. ఆ విధంగా అయితే యింకా తగాదాలకు దారితీస్తుంది. మీ పార్టీలోనే ఒక విధంగా తగాదాలు యేర్పడతాయి. రాజకీయ నిరుద్యోగం కూడా మీ పార్టీలో యేర్పడి యిబ్బందులలో పడతారు. కాబట్టి యిప్పుడు యథాతథంగా పంచాయితీలకు యెన్నికల జరిపించాలని, రాజకీయ నిరుద్యోగం యేర్పడకుండా చూడాలని లేకపోతే మీ పార్టీ పైనే రాజకీయ నిరుద్యోగులు ఒత్తిడి తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తారని, దీనిని సంపూర్ణంగా పరిశీలన చేసి యథాతథంగా పంచాయితీ యెన్నికలు జరిపించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీరాములు:—అధ్యక్షా, యీ పంచాయితీరాజ్ మినిస్టరుగారు తెచ్చిన బిల్లును మేము ముందుగానే ఊహించినాము. ఎందుచేతనంటే అసలు పెళ్ళి కాకముందే పిల్లల కన్నట్లు పరిస్థితి తెచ్చినారు. అబ్బాయి కాని అమ్మాయి కాని యిద్దరూ లవ్ చేసుకున్నారు; వారు హనీమూన్‌కు పోతామంటే, వారికి పెళ్ళికాకపోతే యే తల్లిదండ్రులు ఒప్పుకోరు. ఈ ప్రభుత్వానికి తెలుసు. అయినప్పటికి మండల ప్రజా పరిషత్తుల విషయంలోను 6-40 p.m.
జిల్లా ప్రజా పరిషత్తుల విషయంలోను సందిగ్ధావస్థలో పడ్డట్లుగా — యిప్పుడు గ్రామీణ ప్రజలను, గ్రామస్థులను ఆ పరిస్థితులలోనే ఉంచడం జరిగింది. ఎన్నికైన వారు నిరుత్సాహంతో మా ఆఫీసు ఎక్కడ ఉన్నదనే వెతుక్కోవడం పరిస్థితి వరకు రావడం జరిగింది. గతములో జరిగిన మునిసిపల్ ఎన్నికల విషయంలో కొన్ని అక్రమాలు జరిగిన మాట వాస్తవమే. మునిసిపల్ ఎన్నికలు జరిగిన తీరు చూస్తే చాలా విచిత్రమైన పరిస్థితి. 18 వ తేదీ నాడు ఎలక్షన్సు జరగబోతూ ఉంటే 17 వ తేదీన కూడా ఎడిషనల్ లిస్టు యిచ్చిన సంఘటనలు ఉన్నాయి. ఎన్నిక రోజు వరకు పెట్టినందువలన అనేక చోట్ల అనేక నష్టాలు, అనేక కష్టాలు జరిగినవి. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి. పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు ? 15 ఏప్రియల్ వరకు సర్పంచ్‌లు గడువు పొడిగించారు. క్రొత్తగా ఎన్నికలు తరువాత సర్పంచ్‌లను తీసుకుని అప్పుడు జిల్లా పరిషత్తుల, మండల ప్రజాపరిషత్తుల వైస్ చైర్మన్ల ఎన్నికలు నిర్వహించాలని ఊహించవచ్చును.

15 వ తేదీ లోగా ఎన్నికలు పెడతారా ? ఈవాళ రెండవ తేదీ. దానిని బట్టి ఆనాటికి ఎన్నికలు జరపబోవడం లేదని నేను ఊహించుతున్నాను. అదే చెబుతారని నేను అనుకొంటున్నాను. నాలుగైదు గ్రామాలు కలిపి ఒక ఉపమండలం ఏర్పాటు చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి వచ్చింది. ఆవిధంగా చేయడం వలన ప్రతి గ్రామం యొక్క ఇంటరెస్టు దెబ్బతింటుంది. మౌలికంగా ఆలోచిస్తే యిది గ్రామ పంచాయతీ సిస్టమునకే గొడ్డలిపెట్టు అని నేను మనవి చేస్తున్నాను. యిప్పుడున్న పద్ధతిలోనే పంచాయతీ ఎన్నికలు జరిపించండి. లేకపోతే అసంతృప్తి క్రియేట్ అవుతుంది. కాంగ్రెసు వారికి చక్కని అవకాశం యిచ్చినవారవుతారని మనవిచేస్తున్నాను. వారికి అనుకూల పరిస్థితులు కలిగేటట్లు మార్చబోతున్నారని నేను మనవిచేస్తున్నాను. నేను మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే మీరు ఒక స్పష్టమైన ఆలోచనతో యిప్పుడున్న గ్రామ పంచాయతీల సెట్అప్ మార్చకుండా ఒక తేదీనీ నిర్ణయించి సర్పంచ్‌ల ఎన్నికలు జరిపించవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం ఓంకార్ :— మేడమ్ చైర్మను, మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లు ఎట్లాగు ఉందంటే — ఒక సామెత ఉంది. లెక్కలు వ్రాసిన వారికి ఎరుక, ధనం దాచిన వాడికి ఎరుక అనే సామెతలాగ ఉంది. బిల్లులో ఉన్నటువంటి ఉద్దేశ్యాలు ఏమిటో చెప్పమని నేను మంత్రిగారిని కోరినప్పుడు శ్రీ యన్. రాఘవరెడ్డి గారు వద్దు అన్నారు. అసలు ఈ బిల్లు సర్పంచ్‌లు గడువు పొడిగించడానికా, లేక ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలపడానికి — మీరు ఈ బిల్లును ఎందుకు ప్రవేశ పెట్టారో ఇంగ్లీషులో చదివినా, తెలుగులో చదివినా నాకు అర్థము కావడం లేదు. మీరు పంచాయతీలకు ఎన్నికలు ఎప్పుడు జరుపుతారో ఇద్దమిద్ధంగా ఒక తేదీనీ నిర్ణయించి ఫలానా తేదీన జరుపుతామని చెప్పండి. ఎప్పుడు పంచాయతీ ఎన్నికలు జరుపబోతున్నారు ? మీరు ముందుగా పంచాయతీ ఎన్నికలు తేదీ నిర్ణయించండి. మాకు కొన్ని ప్రోగ్రామ్సు ఉంటాయి. మీటింగులు ఉంటాయి, క్లాసెస్ ఉంటాయి. కాబట్టి మే 15 వరకు జరుపుతారా ? లేక నెలాఖరులోపల జరుపుతారా ? ఇప్పుడు మీకు ఎడ్మినిస్ట్రేషను ఉంది కనుక ఎప్పుడు పడితే అప్పుడు ఎన్నికలు జరపడానికి సిద్ధపడతారు. కాని మాకు అట్లాగు కాదు, మాకు కొన్ని ప్రోగ్రామ్సు ఉంటాయి కాబట్టి ఖచ్చితంగా తేదీ నిర్ణయించి చెప్పండి. మీకు పంచాయతీ ఎన్నికల విషయంలో ఈ సిస్టము మార్చి ఏదో ఉపమండలాధిపతి అని గణాధిపతి అని ఏదో చేయాలని మీకు యిప్పుడు క్రొత్తగా ఆలోచన వచ్చి క్రొత్తగా ఊహాగానాలు చేస్తున్నారు. మీరు ప్రజా పరిపాలన అంటూ ఇంటిముందుకు తీసుకునిపోతున్నామని ఒక ప్రక్కన వికేంద్రీకరణకు చేస్తూ మరో ప్రక్కన ఉన్నది ముందుకు గుంజుకు వచ్చి కేంద్రీకరణకు ప్రోత్సహిస్తున్నారు.

గ్రామ పంచాయతీల సిస్టము యథాతథంగా ఉంచి ఎన్నికల తేదీ ప్రకటించండి. గ్రామ పంచాయతీలు అన్‌వీల్డుగా ఉన్నాయి. చిన్న వాటిని చేయండి. నాలుగైదు ఊర్లు కలిపి ఒక పంచాయతీగా చేసి సర్పంచ్ ఎన్నిక జరిపితే అతను తన వూరి వరకు చూసుకుంటాడు, తతిమా గ్రామాలను చూసే నాథుడు ఉండడు. గ్రామాలలోని ప్రజలు కూడా ఎన్నో యిబ్బందులను ఎదుర్కొవలసిన పరిస్థితులు వస్తాయి. మీరు ఎడ్మినిస్ట్రేషను కోసము నాలుగైదు పంచాయతీలు కలిపి మీకు పరిపాలన సౌలభ్యము కోసము ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును నియమించుకోండి. దానికి యిబ్బంది లేదు. ఇదివరకు ఉన్న చట్టము పకారం ప్రత్యేకమైన షరతులు విధించారు. 5000 జనాభా తక్కువ కాకుండా ఉండాలన్నారు. అట్లాగే వరదలు వచ్చేవి, కొండలు, గుట్టలు, రహదార్లు సౌకర్యము సరిగా లేనటువంటి గ్రామాలు గురించి కొన్ని షరతులు పెట్టారు. వీటి కోసము 10, 15 రోజుల టైము యిచ్చింది. పంచాయతీ ఎన్నికలు స్పష్టముగా ఎప్పుడు జరువుతారో చెప్పండి. జిల్లా ప్రజా పరిషత్తులు, మండల జిల్లా పరిషత్తులు ఎప్పుడు సమావేశమవుతాయో చెప్పండి. దీనికి కాలపరిమితి ఉన్నదా ? జిల్లా ప్రజా పరిషత్తుల ఎలక్షను లెక్కలు దాఖలు చేయాలి. మంత్రిగారు అన్ని వివరాలతో సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. ఆదెన్న :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఆంధ్ర ప్రదేశ మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తులు, జిల్లా అభివృద్ధి సమీక్ష మండలుల (రెండవ సవరణ) చట్టాన్ని నేను పూర్తిగా సమర్థిస్తూ నేను రెండు ఈ బిల్లు గురించి రెండు మాటలు చెప్పదలచుకున్నాను. ప్రస్తుతం ఉన్న గ్రామ సర్పంచులు కొద్దికాలం పాటు మాత్రమే పదవిలో కొనసాగుతారు కనుక గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికలు జరిగిన తరువాత పదవులలోకి వచ్చే సర్పంచులకు కో-ఆప్ట్ సభ్యుని ఉపాధ్యక్షుని ఎన్నుకునే ప్రత్యేక హక్కును కలిగించేందుకు ఈ సవరణ తీసుకుని రావడం ఎంతో సమంజసం. పంచాయతీలు ఇప్పటికే చాలా పెద్దగా ఉన్నాయి. అయిదారు గ్రామాలు కలిసి పెద్ద పంచాయతీలుగా ఉన్నాయి. కొన్ని గ్రామాలకు వాగులు, కొండలు అడ్డముగా ఉన్నాయి. పెద్ద పెద్ద పంచాయతీలను విడగొట్టి ప్రజలకు మంచి సౌలభ్యముగా ఉంటుంది కాబట్టి ఆ విధముగా గ్రామ పంచాయతీలు విడగొట్టి ఆ విధంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— బిల్లు మంత్రిగారు ప్రవేశ పెట్టినందుకు అభ్యంతరం ఏమీ లేదు గాని పాత సర్పంచులకు కాకుండా క్రొత్తగా ఎన్నిక కాబోయే సర్పంచులకు కో-ఆప్ట్ సభ్యుని, ఉపాధ్యక్షుని ఎన్నుకునే ప్రత్యేక హక్కును కలిగించే ఉద్దేశ్యమని మంత్రిగారు బిల్లులో చెప్పారు. ప్రభుత్వానికి మాటి మాటికి యిబ్బందులు కలుగుతున్నాయి. ఏప్రియల్ ఆఖరులోగా ఎన్నికలు

జరపాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల గురించి అన్ని ప్రిపరేషన్సు చేశారు. జిల్లా ప్రజా పరిషత్తు, మండల ప్రజా పరిషత్తు ఎన్నికలు పూర్తి చేశారు. కాని గ్రామ పంచాయతీ ఎన్నికల విషయంలో ప్రభుత్వానికి రెండో ఆలోచన ఎందుకో
6-50 p. m. వచ్చినది. వయబిలిటి చేస్తామని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు అవడానికి కావలసిన వయబిలిటి అని అన్నారు. ఇప్పుడు మీ దగ్గర వి. డి. ఒ. లు, విలేజ్ అసిస్టెంట్స్ 13–14 వున్నారంటే, వారికి సరిపెడతామనియా మీ ఉద్దేశము ? ఉదయం నుంచి సాయంత్రము దాకా, ప్రభుత్వ యంత్రాంగము పేద వారి తలుపు తట్టుతుంది అని ప్రచారం చేస్తున్నారు. ఇపుడు మీరు చెప్పిన దానికి మీ ప్రచారము విరుద్ధంగా వుంది. ఆఫీసరు చుట్టూ గ్రామాలే తిరిగే పరిస్థితి వస్తున్నట్లు కనబడుతున్నది. పేదవాడు ఆఫీసరు తలుపు తట్టే మీ కార్యక్రమం సరిగ్గా లేదు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వస్తే 2 పంచాయతీలకు వుంటాడు లేదా మూడు పంచాయతీలకు వుంటాడు. అలాంటప్పుడు ఆయన దగ్గరికే పంచాయితీలను తీసుకొని పోవడం అన్నమాట. తెలంగాణా ప్రాంతములో ఒక అనుభవం వుంది. 2–3 చిన్న పంచాయితీలను కలిపితే, ఏ వూరిలో వుండే సర్పంచి ఆ వూరి బాగోగులనే చూచుకొన్నాడు తప్ప, మిగతా పంచాయితీలను వాటి బాగోగులను పట్టించుకోలేదు. ఇపుడు మేము పెద్ద గొడవ చేయగా, పంచాయితీలను విడదీయవలసి వచ్చింది. చిన్న పంచాయితీలయితే డబ్బులు వుంటాయా అని అనవచ్చు. అసలు మండలాల దగ్గర గాని, జెడ్. పి. ల దగ్గర గాని డబ్బులున్నాయా ? ఎక్కడ చూచినా ఆర్. ఎల్. ఇ. జి. పి ; ఫండ్సు లేదా ఎన్. ఆర్. ఇ పి. ఫండ్సు లేదా కరువు–వరద ఫండ్సు–వాటినే వాడుతున్నారు. చిన్న పంచాయితీల దగ్గర ఇండ్ల పన్ను వుంది. అది చాలదు. ఈ వచ్చే ఆర్. ఎల్. ఇ. జి. పి, ఎన్. ఆర్. ఇ. పి. ఫండ్సుతో ఏ స్కూలు బిల్డింగో, రోడ్డునో ఏదో ఒకటి చేసుకొన్నారు. అవి కూడా పంచాయితీలు వేరే అయిన తరువాత చేసుకొన్నాయి. అంతకు పూర్వము అభివృద్ధి ఏమీ కాలేదు. విడదీసిన తరువాతనే కొద్దోగొప్పో పంచాయితీలు అభివృద్ధి చెందాయి. ఇక్కడున్న వారినందరిని అడగండి, అందరు చెప్పేది అదే. అదేవిధంగా శివారు గ్రామాలు కూడా వేరు చేసిన తరువాతనే కొద్దోగొప్పో అభివృద్ధి చెందాయి. మంత్రిగారికి మంచి అనుభవం వుంది వారు సర్పంచిగా కూడా పని చేశారు. కనుక వేరే చెప్పవలసిన పనిలేదు. ఇపుడు ఉదయం కాబినెట్ సమావేశం అయింది. 13–14 వేల జనాభా ప్రకారం కలపాలనే నిర్ణయం కూడా తీసుకున్నట్లు పత్రికలలో వచ్చింది. ఇది ప్రజలకు యిబ్బంది కలిగించే నిర్ణయం తప్ప, మేలు కలిగించేది ఏమీ లేదు. మేము మొదట నుండి అడుగుతున్నది ఏమంటే, వెయ్యి జనాభా వున్న పంచాయితీకి లక్ష రూపాయలు యివ్వండన్నాము. జనాభాను బట్టి, 200 కోట్ల రూపాయలు మొత్తం పంచాయితీకి యిచ్చి, కొద్దిగా అదనంగా అధికారాలిచ్చి, మీ గ్రామ

అవసరాలను మీరే తీర్చుకోండని చెప్పండి. మంచినీరు కావాలంటే, బడి ఇస్తామని అనటం, బడి కావాలంటే మంచినీరు యిస్తామని చెప్పే పద్ధతి వుండకూడదు. వెనకట అత్తగారిని కోడలు 'అత్తా ముక్కు పుడక పెట్టుకుంటావా అని తన కొడుకు ఎదుట అడిగితే వద్దని' అందట. అలాగే తన అత్త కొడుకు వచ్చి అడిగినప్పుడల్లా "అత్తా అన్నము తింటావా, పసుపు పెట్టుకుంటావా, ముక్కు పుడక పెట్టుకుంటావా" అని కోడలు అడిగేదట. అప్పుడు కోడలు ప్రతిదానికి వద్దని చెప్పేదట. అటువంటి పరిస్థితి ఇక్కడ కల్పించవద్దని మనవి చేస్తున్నాను. ఎన్నికలను త్వరగా పెట్టించండి. పంచాయితీలకు కావలసిన ఆర్థిక స్వామత యివ్వండి. వారికి కావలసిన అవసరాలను వాళ్లనే నిర్ణయించుకోమనండి. ఈ వయబిలిటి వద్దు. ఇవుడున్న పంచాయితీలను డిస్టర్బ్ చేయవద్దు. శివారు గ్రామాలను కూడా విడదీస్తే బాగుంటుందని మా పార్టీ భావిస్తున్నది. సహకార సంఘాలకు కూడా అధికార్ల చుట్టూ తిరిగే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇది చేయవద్దు. అదే గనుక చేస్తే, మీకు వ్యతిరేక ప్రచారము ప్రారంభమవుతుంది. గ్రామస్థాయిలో అధికారాన్ని బలపరచండి. అపుడు ప్రోత్సాహము కలుగుతుంది లేకపోతే మండల్సకు ఇచ్చిన ప్రోత్సాహము ఇక్కడ పోతుంది.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :—మేడమ్ స్పీకర్. చేసిన చట్టము అమలులోకి రాకముందే 2వ సారి సవరణకు తీసుకొని రావడం ఈ బిల్లుకే ప్రత్యేకంగా ఆ అవకాశము కలిగిందని, ఇదే ఫస్టు ప్రశిడెంట్ అని నేను భావిస్తున్నాను. స్థిమితమైన అవగాహన గాని, ఒక పథకము గాని, ఆలోచన గాని లేకపోతే ఇలాంటి రిపిటిషన్స్ జరుగుతూ వుంటాయి. దీన్ని బట్టి చూస్తే ఒకటి స్పష్టంగా కనబడుతున్నది. ఎప్పటికి ఏది ప్రస్తుతమో, ఏది ముఖ్యమో అప్పటికి అది కొనసాగిస్తున్నట్లు స్పష్టమవుతున్నది. వున్నటువంటి వ్యవస్థలో ముందు పంచాయితీలకు ఎన్నికలు జరిపిన తరువాతనే, మండల ప్రజాపరిషత్తులకు, జిల్లా ప్రజా పరిషత్తులకు ఎన్నికలు జరిపి వుంటే కన్వీనియెంట్‌గా వుండేది. ఇది ఎప్పటినుండో ఆనవాయితీగా వస్తున్న పద్ధతి. ఇపుడికి ఎలా వుందంటే. "బండి ముందు, గుర్రము వెనుక" కట్టినట్లుంది. ఇది పార్టీకి ప్రయోజనకరంగా వుంటుందని జరిపారు. ఖర్చు ఏది తక్కువో, ప్రజలకు ఏది కన్వీనియెంట్‌గా వుంటుందో అది చేయాలి గాని, ఈ విధంగా చేస్తే వచ్చే అనర్థము ఇలాగే వుంటుంది. ఈ అనర్థమువల్ల, ఈనాటికి మండలాలు లేకుండా, అధికారము లేకుండా, వైస్ ప్రెశిడెంట్‌ని ఎన్నుకొనే అధికారము లేకుండా, మెంబర్లకు ఇంకా తాత్కాలికం మాత్రమే మిగిలిపోయింది. ఈ తాత్కాలికము ఎంత కాలము? నెలనెలా పొడిగించవలసిందేనా. ఎపుడు పంచాయితీలకు ఎన్నికలు జరుపుతారు? ఈ అనిస్థితి పరిస్థితులవల్ల, గ్రామాలలో పనులు జరుగకుండా వున్నాయి. నిశ్చితమైన నిర్ణయాలు చేస్తూ వుండాలి. ఇడవతడవకు సవరణలు తీసుకొని రావడం విచారకరం. పంచాయితీలకు బదులుగా ఉప మండల వ్యవస్థ వస్తుందని రకరకాల

అభిప్రాయాలు పత్రికలలో వస్తున్నాయి. ఇది కూడా ఏమీ బాగాలేదు. 1-2 గ్రామాలను కలిపి ఒకటిగా చేస్తున్నట్లు ఇపుడే రాఘవరెడ్డి గారు చెప్పారు. ఇది అనర్థదాయకమైన విధానమని మనవి చేస్తున్నాను. ఇలాంటి ప్రయత్నము చేస్తే, గ్రామాలు అభివృద్ధి కావు. చిన్న చిన్న గ్రామాలకు కూడా ఒక ప్రత్యేకమైన పంచాయితీ వుంటేనే గ్రామాభివృద్ధి జరగడమే కాకుండా, ఎంతో మేలు కూడా వుంటుంది. ఈ పద్ధతి 5-6 సంవత్సరాల నుండి జరుగుతూ వస్తున్నది. ఇపుడున్న సిస్టాన్ని తీసివేయవద్దు. పంచాయితీలను ఎమాల్గమెట్ చేయడం బాగులేదు. గత 5-6 సంవత్సరాల అనుభవం చూస్తే, చిన్న చిన్న గ్రామ పంచాయితీలను చేసినపుడే, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా జరిగాయి. అపుడు గ్రాంట్లు కూడా ఎక్కువగా లభించాయి. మహాత్మా గాంధి గారు కలలుకన్న గ్రామ రాజ్యాన్ని-రామ రాజ్యాన్ని ఆదర్శంగా తీసుకొని చేస్తున్నామని చెబుతున్నారు. ఇపుడు చిన్న చిన్న గ్రామాలను కలిపితే గాంధి గారి ఆశయాలకు విరుద్ధమవుతుందని హెచ్చరిక చేస్తున్నాను. వీలైన త్వరలో ఆర్థిక పరిపుష్టిని గ్రామాలకు చేకూర్చాలి. ఈ బిల్లును ఎలాగూ బలపరచక తప్పదు. లేకపోతే మండల ప్రెసిడెంట్లు చేతులు ముడుచుకొని కూర్చోవాలి. కనుక బలపరుస్తున్నాను. పంచాయితీలకు త్వరలో ఎన్నికలు జరపాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించినంత వరకు నాకు బేధాభిప్రాయం లేదని చెప్పనక్కరలేదు. టెక్నికల్ విషయం. ఇది ఆమోదిస్తేతప్ప—మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తులు ఏర్పాటు చేయటానికి ఇది సోపానం. దీనిలో మౌళికమైన బేధాభిప్రాయం లేదు. చట్టము సవరణ మనముందుంది. తక్షణమే గ్రామ పంచాయితీల లేక ఉప మండలాల గురించి చర్చించాల్సిగా వుంది. చాలా మంది గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, మా పార్టీ కూడా గ్రామ పంచాయితీ వ్యవస్థ ఇప్పటివరకు ఏవిధంగా వుందో— ఇంకా కొన్ని కొన్ని సందర్భాలలో పెద్ద పెద్ద పంచాయితీలు, హామ్లెట్స్ కలిసి వున్నాయి వాటిని విభజించి, భౌగోళికంగా, గ్రామ ప్రజల మనస్తత్వములో ఒక విధమైన నూతన మార్పు, నూతనోత్సాహము అంటే "ఇది మా రెవిన్యూ గ్రామం, మా పరిధి ఇంత వుంది" అనే ఆలోచనను ప్రజలలో కల్గించాలి. అపుడే గ్రామాభివృద్ధి కలుగుతుంది. ఇపుడున్న పంచాయతీ పరిధిలో వున్న ఇండ్లను – లేదా గ్రామాన్ని మొత్తము పంచాయతీగా భావించేటట్లు, ఇపుడున్న వాటిని చెదరగొట్టకుండా, పెద్దగా చేయకుండా, వుండాలి. ఇది గ్రామీణ స్వావలంబన వ్యవస్థ. గ్రామ పంచాయితీలే ప్రత్యేకమైన బేసిస్‌గా
7-00 p.m. వుండాలి. ఇది సుస్పష్టమైన విధానము. దీన్ని చెదరగొట్టడం దీన్ని మరింతగా పెద్దగా చేయడం ఇది గ్రామీణ స్వపరిపాలన సిద్ధాంతానికి వ్యతిరేకం అనేటటువంటి సుస్పష్టమైన అభిప్రాయాన్ని మా పార్టీ తరపున వ్యక్తం చేస్తూ ఉన్నాను. బలవంతరాయ్ మెహతా కమిటీ అలాగే అంటే అశోక మెహతా కమిటీ ఇంకా

అనేక కమిటీలు రిపోర్టులు ఉదహరించాము. ఈనాడు మనం ఇన్నేళ్ళ అనుభవం తరువాత ఆ రిపోర్టులలో ఆశించిన ఉద్దేశాలు మనం సాధించలేకపోయినాము. అంటే వ్యవస్థ జరిగింది. జరగలేదు అని కాదు. ఒక విధంగా డిసెంట్రలైజేషన్, స్థానిక నాయకత్వం, కొద్దో గొప్పో డబ్బు విదిపినప్పటికిని నా ప్రాంతాన్ని నా ఊరుని నేను బాగు చేసుకుంటున్నాను అనేటటువంటి ఒక విశ్వాసంతో పని చేయడం అనేటటువంటి పరిణామం జరిగింది. ఆ మేరకు తప్పకుండా స్వయం పరిపాలన చైతన్యం వచ్చింది. ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తించుకోవాలి ఎవరి సమస్యలు వారు పరిష్కరించుకోవాలి అనే ఆలోచన వచ్చింది. అంతవరకు ప్రజాస్వామ్యంలో విజయం సాధించినాము. నేను కాదనడం లేదు. కాని మనం ఏ విజయాన్ని ఆశించినామో ఏ విధంగా వికేంద్రీకరణ జరగాలని తమ స్వంత కాళ్ళమీద నిలబడి స్వావలంబన సిద్ధాంతాన్ని అర్థము చేసుకుని తమ సమస్యను తామే పరిష్కారం చేసుకుని చీటికి మాటికి రాష్ట్రం పైన కేంద్రం పైన వాళ్లు ఇచ్చే సబ్సిడీలపైన వారు ఇచ్చేటటువంటి ఇతర సౌకర్యాల పైన అర్రులు చాచుకుంటూ ఉండే అలవాటుకంటే మన గ్రామాన్ని, మన ప్రాంతాన్ని మనం కష్టపడి బాగు చేసుకోవాలి శ్రమదానం చేయాలి, కష్టపడాలి, సంపాదించుకోవాలి, నిధులు సేకరించాలి అనే అలవాటులో పడగొట్టవలసిన అవసరం ఆ దిశలో ఆ దృక్పధాన్ని క్రింద వేళ్లూనేటటు చేయడంలో సఫలము అయినామా అంటే సఫలము కాలేదు. ఇంకా చాల దూరములో ఉన్నాము; దానియొక్క సఫలము సాధించడానికి అని మనవి చేస్తూ ఉన్నాను. దీనికి లోటు ఏమిటి, కారణం ఏమిటి అంటే ఇన్నాళ్ళ నుంచి మనం దీని ఫారమ్‌లో, దాని యొక్క స్వభావంలో స్వరూపములో మార్పులు తెచ్చాము. నాయకత్వాన్ని ఎక్కువగా సృష్టించాము. గ్రామస్థాయి సర్పంచులను అనేకమందిని తయారు చేసుకున్నాము. కాని వాళ్ళకు మాత్రం తామే స్వయంగా వేసుకుని, కొద్దిగా పన్నులు వేసుకుని ఆ కొద్ది పాటి పన్నులు కూడా వసూలు చేయలేకుండా బలహీన పడిపోయి తుదకు విద్యుచ్ఛక్తి బిల్లునుకూడా కట్టలేకుండా గ్రామీణ మంచినీటి సరఫరా బిల్లులు కట్టలేకుండా అనేక ఈతిబాధలు పడుతున్న పంచాయతీలను చూస్తున్నాము ఈనాడు. దీనికి పరిశీలనలోనికి వెళ్లామా ? ఎందుకు ఈ పంచాయతీలు తమ స్వంత సమస్యలు పరిష్కరించుకోవడంలో వైఫల్యము పొందుతూ ఉన్నాయి ? ఏమిటి ? మన ఆర్థిక వ్యవస్థ ఏమైనా ఆర్థిక కారణాలు ఉన్నాయాఅంటే అధ్యక్షా, నేను నిర్మొహమాటంగా స్పష్టంగా అనుభవంతోను అనేక పరిశీలనల తరువాత వచ్చిన అనుభవాలతో మనవిచేస్తూ ఉన్నాను. మనం ఈ కేంద్రీకృతమైన ఆర్థిక విధానాన్ని అలాగే పెట్టి నాయకత్వాన్ని వికేంద్రీకృతంచేసి ఎన్నికల్లో వేలుపెట్టి యూనిట్‌లలో వేలుపెట్టి చేస్తున్నామే తప్ప వాళ్లకు తగిన నిధులు కేటాయించేటటువంటి గురుతరమైన బాధ్యతను మన ప్రభుత్వాలు విస్మరించినాయి. ఇంతకుముందు కాంగ్రెస్‌వారు విస్మరించినారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి కూడా ఈ దిశలో ప్రత్యేకమైన కృషిచేయలేదు. ఈనాటికి కూడా కృషిచేస్తున్నట్టు కనబడడంలేదు. కొన్ని

సబ్సిడీస్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మంచి విషయమే. వారు విద్యుచ్ఛక్తి బిల్లు కడతాము, వారు కట్టలేకపోతే ప్రభుత్వమే కడతాము అని. తప్పకుండా అది మంచిదే. ఆ మేరకు సౌకర్యమే. ఆ మేరకు ప్రయోజనమే కాని అది మాత్రం ఏదో కొద్దిగా ఇచ్చినట్లుగా ఉంటుంది తప్ప వాళ్ళ స్వంత కాళ్ల మీద నిలబడాలి అంటే చాలదు. వాళ్ల గ్రామాల నుంచే కదా రెవిన్యూ వస్తున్నది. సేల్సుటాక్సుగాని, ఇన్‌కంటాక్సుగాని, ఎక్సయిజు డ్యూటీగాని మనకు ఎక్కడ నుంచి వస్తున్నాయి? ఎక్కడ డబ్బు ఇది అంతా? ఆ గ్రామాలకెళ్ళి వచ్చే డబ్బే. మళ్ళీ తిరిగి డైరెక్టు టాక్సెస్ ఎక్కడి నుంచి తెస్తాం? ఇండైరెక్టు టాక్సెస్ వేయడానికి వీలులేదు. డైరెక్టు టాక్సెస్ ఏమో సామాన్య కష్టజీవుల పైన పేదవారిపైన వేసే అవకాశం లేదు. సేట్యురేషన్ పాయింటుకి వచ్చినాము అని దేశంలో అనేకమంది ఘోషించి చెబుతున్నారు. కాబట్టి ఇదివరకు ప్రభుత్వం మనకు సహకరిస్తున్నటువంటి మూడున్నర నాలుగువేల కోట్ల రూపాయలు రెవెన్యూ మనకు వస్తూవుంటే, ఏమిటి, నాలుగువేల కోట్ల రూపాయలు రివెన్యూ వచ్చేవారము ఒక 200 కోట్ల రూపాయలు గ్రామీణ పంచాయతీలకు ఒక వెయ్యి జనాభాకి ఒక లక్ష రూపాయల చొప్పున 4 వేల జనాభా గ్రామ పంచాయతీకి నాలుగు లక్షల రూపాయలు సంవత్సరానికి వాళ్ళకు ప్రభుత్వం తరపున కేటాయించేబాధ్యత తీసుకుంటే అలాగే వెయ్యిజనాభాకి లక్షరూపాయల చొప్పున మండలానికి కేటాయిస్తే అలాగే జిల్లా పరిషత్తుకి కేటాయించి మూడు దొంతర్లుగా నిర్మించుకున్నటువంటి, మన అనుభవంలో నిర్మించుకున్నటువంటి ఈ మూడు దొంతర్లకు మనం ఏ రెండు మూడు వందల కోట్ల రూపాయలో కేటాయించగలిగితే, అవసరమైతే వాళ్లకు మనం మైనర్ ఇర్రిగేషన్‌లకుగాని స్థానిక రోడ్డులకు గాని స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకుగాని, వాళ్లకు అప్ప జెప్పినట్లయితే ఆ డబ్బు వాళ్లకు అప్పజెప్పి వాళ్లనే పనిచేసుకోమంటే అప్పుడు నిజంగా స్వపరిపాలన అనేదానికి సార్థకమైన అర్థం ఉంటుంది. వాళ్ళు కదులు తారు. పని చేస్తారు. లేకపోతే ఏమిటి? సర్పంచులుగా కండువాలు వేసు కొని హోటళ్ళలో ఖర్చుపెట్టుకుంటూ తింటూ తిరుగుతూ స్వంతడబ్బులు అయినా ఖర్చు పెట్టుకుంటూ కంట్రాక్టర్ల చుట్టూ తిరుగుతూ ఏదో బ్రతుకుతూ పనిచేస్తూ పంచాయతీ జిల్లా పరిషత్తుల చుట్టూ తిరగడమే తప్ప గ్రామాన్ని స్వపరిపాలన స్వావలంబన సిద్ధాంతంపైన పునరుజ్జీవింపచేయడానికి ప్రయత్నం చేయడంలో మనం విఫలం అయినాము. మని వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని సాధించుకోవడంలో మళ్ళీ మళ్ళీ విఫలమవుతాము. ఆ విఫలము కొనసాగుతుంది. స్వపరిపాలన సిద్ధాంతాన్ని గ్రామరాజ్యంఅనేసిద్ధాంతాన్ని సాధించుకోవడంలో విఫలంఅవుతాము అని నేను మనవి చేయకతప్పదు. కాబట్టి ఈనాడు నిధులు ఉన్న కూడా నిధులు ఏవి? నిధులు ఇవ్వండి. సహాయం చేయండి. ధైర్యం చేయండి. తప్పు ఏమీలేదు. ఆ డబ్బు ఎవరికో ఇవ్వడంలేదు. క్రాంతిపథం అన్నారు. దానిని

నేను వేయినోళ్ల పొగుడుతున్నాను. మంచిదే. శ్రమదానాన్ని ఉపయోగించి కష్ట జీవులందరు కూడా నా ఊరును నా చెరువును బాగుచేసుకుంటాను, నా ఊరును పునరుజ్జీవింప చేసుకుంటాను అనేటటువంటి ఇది నా స్వంత గ్రామము నేను వృద్ధి చేసుకుంటాను అనే భావంలో చేసుకోవడం మంచిది. కొన్ని లక్షల రూపాయలు మనం ఇవ్వగలిగితే మంచిది. తమ నూతన ఆర్థిక విధానం జీరో బేసుడు బడ్జెటు విధానంలో కొంత డబ్బు సంపాదించి ఇవ్వండి. అప్పుడు వాటి స్వావలంబన స్వపరిపాలన విధానం సార్థకం అవుతుంది. లేకపోతే హుళక్కి. కర్నాటకలో చూడండి. అక్కడ కొంత వికేంద్రీకరణ జరిగింది. అశోక మెహతా కమిటీలో రెండు దొంతర్ల విధానమే ఉంది. కొంత ప్రయోజనము అక్కడ కనబడుతోంది. అశోక మెహతా రిపోర్టు ప్రకారం నిధులు ఎక్కువగా ఇచ్చారు. ఈ మూడు దొంతర్ల వ్యవస్థలో కూడా కొంత ప్రయోజనము కనబడుతూ ఉంది. ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నాము అంటున్నారు. అట్లా చెప్పడంలో విప్లవాత్మకమైన మార్పులు రావు. అనడంలో రావు. ఇలాంటి మార్పులు గురించి వింటూ వింటూ వచ్చాము. కాని గ్రామాలలోనికి పోతే మొన్న మండల్ ఎలక్షన్సుకి పోయినప్పుడు ఎన్నికల విషయంలో ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా గాని అక్కడ పనులు ఏమీ జరిగాయి అని గ్రామ ప్రజలు అడిగారు. ఏమి మార్పు వచ్చింది అని అంటున్నారు. ఇది ఏదో మాయతో అయ్యేది కాదు కదా. కాబట్టి నా ప్రతిపాదన ఏమిటంటే వెయ్యి జనాభాకి లక్ష రూపాయల చొప్పున కొన్ని షరతులు పెట్టి పని పద్ధతులు అవి షరతులు పెట్టి వారికి ఇచ్చినట్లయితే వాళ్లు నిజంగా గ్రామాలను పునరుజ్జీవింప చేస్తారు. అప్పుడే నిజమైన అభివృద్ధి జరుగుతుంది; రాష్ట్రము బాగుపడుతుంది తప్ప ఇంకో మార్గము లేదు. గ్రామపంచాయతీలను చిన్న పంచాయతీలుగానే ఆ ప్రాతిపదిక పైననే ఉంచాలని కోరుతున్నాను. ఇదివరకే కొంతమంది మిత్రులు చెప్పినట్లు పంచాయతీలను వాటి సంఖ్యను తగ్గిస్తారని కుదిస్తారని వింటున్నాము. అది సరి అయినది కాదు. ఉన్న పంచాయతీలను ప్రాతిపదికగా గుర్తించండి. ఇంకా అవసరమైతే పెద్ద పంచాయతీలను విభజించవలసి వస్తే విభజించండి. పంచాయతీలను ఏదో పునర్నిర్మాణం చేయాలని అనుకుంటున్నారని ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయం చేసేసిందని వార్తలు వస్తున్నాయి. ఉపమండలాలు చేస్తారని వచ్చింది. అవి వచ్చినా రాకపోయినా మా అభిప్రాయం మాత్రం మారేది లేదు. ఒకవేళ పంచాయతీలను తగ్గించి ఉపమండలాలను పెట్టదలచుకుంటే మాత్రం అది ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు దెబ్బ. ప్రజాస్వామ్య ప్రమాణాలకు దెబ్బ. అది తిరోగమన విధానం అవుతుంది తప్ప మరొకటి కాదు. దానిని పునరాలోచించుకోవాలని కోరుతున్నాను. పంచాయతీలకు నిధులు కేటాయించాలి. నిధులు లేని పంచాయతీ వ్యవస్థ వ్యర్థము. కేవలం నాయకత్వాన్ని సృష్టించడానికి తప్ప మరేమి కాకుండా పోతుంది. మీరు ఎన్నికలు జరుపుతారు. మేలో

జరుపుతారు లేకపోతే జూన్ ఫస్టువీక్‌లో జరుపుతారు. జరపడానికి ఆలోచన జరుగుతూ ఉంది. కాని ఏరూపంగా జరుపుతారు ? స్వరూపాన్ని మారుస్తారా? ఏదైనా నిర్ణయాన్ని కేబినేట్ చేస్తే దయచేసి పునరాలోచన చేయండి. ఒక వేళ పంచాయతీల స్వరూపాన్ని మార్చేట్లయితే ప్రజలు మాత్రం ఆ పొరబాటును సహించరు అని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

7-10 p. m. శ్రీ బి. బాల్ రెడ్డి :— అధ్యక్షా, కరణం రామచంద్రరావు గారు, గౌరవనీయులైన మంత్రిగారు ప్రవేశ పెట్టిన గ్రామపంచాయతీలకు సంబంధించిన బిల్లును బి.జె.పి.త రఫున సమర్ధించకతప్పదు. దీని ప్రకారం 15-4-1987 వరకూ యీ సర్‌పంచ్‌లు ఎలక్షన్నును పొడిగించడం జరిగింది. కేవలం యీ మండలాల పేరుతో యీ తెలుగు దేశం ప్రభుత్వం గ్రామస్థాయీవరకూ పోవాలనే ఉద్దేశ్యంతో ఎన్నికలు నిర్వహించారు. ఇపుడు మండలాలకు ఎన్నికలు అయినాయి. కాని యిపుడు మరల ఉపమండలాలను చేస్తామంటున్నారు. గ్రామాల స్థాయి వరకూ పోవాలనే యీ తెలుగుదేశం దురుద్దేశ్యంతో యీ ఉపమండలాలను చేస్తామంటున్నారు. ఈనాడు గ్రామపంచాయతీలను తీసివేసి యీ ఉపమండలాలను ఏర్పాటు చేసినట్లయితే ఏమైనా వారికి సంతృప్తి, విశ్వాసం ఉంటుందా ? ఆ విశ్వాసంతోనే విశ్వామిత్ర వేషం వేసుకొని గ్రామాలకు కమండలాలతో పోదలచుకున్నారా ?

చైర్ మెన్ :—సభ్యులు బిల్లు విషయంలోనే మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ బి. బాల్ రెడ్డి :— ఇపుడు నా బాధ ఏమిటంటే మహాత్మాగాంధీ, లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ యీ గ్రామ పంచాయతీల విషయంలో మనకు బాటలు వేశారు. అశోకమెహతా గారు యీ గ్రామ పంచాయతీలు వచ్చిన తరువాత వాటిని సత్వరం ఎన్నికలు జరుపుతూ ఉండాలన్నారు. కాని యీ తెలుగుదేశం ప్రభుత్వం గ్రామ పంచాయతీలను మార్చాలని చూస్తున్నది. తెలుగుదేశం ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే 1100 మండలాలను 2000 చేయండి. ఈ 2,000 గ్రామ పంచాయతీలను చిన్నవి చేసి 8,000 గా విభజించండి. అలా కాకుండా యీ ఉపమండలాలు పెట్టి వికేంద్రీకరణ చేస్తున్నారు. పెద్ద గ్రామపంచాయతీలను చిన్న గ్రామపంచాయితీలుగా చేస్తే అభ్యంతరం లేదు అందువల్ల మంత్రి శ్రీ కరణం రామచంద్రరావు గారిని నేను కోరేది ఏమిటంటే, యీ ఉప మండలాల ప్రతిపాదన తీసుకురావద్దని కోరుతున్నాను. తరువాత గ్రామాల్లో రాజకీయ ప్రమేయం లేకుండా ఉంటేనే అక్కడ స్వతంత్రంగా ప్రజలు పరిపాలన చేసుకోవడానికి వీలు అవుతుంది. ఒక పార్టీ కోసం గ్రామ పంచాయతీలను ఉపమండలాలుగా చేయడం మంచిది కాదు. ఈ గ్రామ పంచాయతీలను కలపడంలేదని యిక్కడ మంత్రిగారు హామీ యివ్వాలని కోరుతున్నాను. ఈనాడు యీ బిల్లును ఆమోదిస్తున్నాము. ఏమైనా

ప్రతిపక్షాలు యిదివరకు మిత్రపక్షముగా ఉండేవారము కొన్ని మంచి సూచనలు చేసినా వాటిని త్రోసిపారేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత గ్రామీణ ప్రజలకు, సామాన్యశ్రేణి ప్రజలకు పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నపుడు మేము హెచ్చరిక చేస్తున్నది ఏమిటంటే యీ గ్రామ పంచాయతీలకు రక్షణ కల్పించి గాంధీజీ కన్న కలలను రామరాజ్యంను తీసుకురావడానికి, జయప్రకాష్ నారాయణ్ గారు, అశోక మెహతా గ్రామ పంచాయతీలకు అధికార వికేంద్రీకరణ జరపాలన్నపుడు, యీ తెలుగుదేశం ప్రభుత్వం గ్రామపంచాయతీలను విలీనం చేసి ఉపమండలాలు చేయాలనే చూస్తున్నది. ఆ ప్రతిపాదను విరమించుకుంటున్నట్లు యిక్కడ హామీ యివ్వాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరావు (మైలవరం):— అధ్యక్షా యీ గ్రామ పంచాయతీల బిల్లు విషయంలో పాస్ చేయడంలో మాకు అభిప్రాయబేధం ఏమీ లేదు. కాని పంచాయతీలకు ముందు ఎన్నికలు జరపకుండా యిపుడు మండలాలకు ఎన్నికలు జరిపారు. ఇపుడు యీ పంచాయతీలకు 10, 15 రోజులలో ఎలక్షన్స్ పెడతామంటున్నారు. ఇపుడు మండలాలు ఎన్నికలు జరిగాయి కాబట్టి ఆ మండల ప్రెసిడెంట్ల చేత, ఆఫీసులలో ఎష్యూమ్ వెంటనే చేయించడం మంచి సాంప్రదాయం. ఇపుడు ఉప మండలాలు ఏర్పాటుచేస్తామనే మాట వింటున్నాము. అది మంచిది కాదు. ఈ విషయంలో యిక్కడ రాఘవరెడ్డిగారు, రాజేశ్వరరావు గారు కూడా తమ అభిప్రాయాలు చెప్పారు. గ్రామపంచాయతీలను కలపకుండా వారికి ఆదాయము కల్పించడానికి గాను యీ రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్సు రూపంలో వారికి వనరులు కల్పించాలి. ప్రక్కరాష్ట్రం కర్నాటకలో గ్రామ పంచాయతీలకు ఆదాయం కల్పించారు. అంతకన్నా ఎక్కువ మనం యివ్వాలి. ఇపుడు పంచాయతీ వ్యవస్థలో విలేజ్ అసిస్టెంట్సు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు 20,000 మంది ఉంటే దానిని తగ్గించి 1200 మందితో దానిని ఫంక్షన్ చేస్తామన్నారు. తరువాత రెవెన్యూ, పంచాయతీరాజ్ వ్యవస్థలను విలీనం చేస్తామంటున్నారు. ఇపుడు యీ మండల్ వ్యవస్థతో రెవెన్యూను కలిపితే బాగుంటుంది. తరువాత ఇపుడు గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సును వేస్తామంటున్నారు. కాని గత ప్రభుత్వ అనుభవం తీసుకుంటే ఎండోమెంట్సు డిపార్టుమెంటులో గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సును పెడితే చాలా లోపాలు జరిగాయి. ఈ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు వచ్చినతరువాత వారు శాంక్షన్ చేసే డబ్బుకు ఎకౌంటబిలిటీ లేక డబ్బు చాలా దుర్వినియోగం జరిగింది. వారు ఒకేచోట ఉద్యోగాలు చేస్తూ ఉండరు, కాని విలేజ్ సర్‌పంచ్ అయితే తరువాత ఎకౌంటబిలిటీ ఉంటుంది. వారు గ్రామాలలో ప్రజలకు సొసైటీకి బాధ్యులుగా ఉంటారు. కాబట్టి యీ పంచాయతీ వ్యవస్థను మార్పుకుంటూ గ్రామ పంచాయతీలకు వెంటనే ఎన్నికలు పెట్టాలి. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉండి యీ పంచాయతీలకు పాప్యు

లేషన్ బేసిస్ మీద గ్రాంట్సు యిచ్చారు. తరువాత గ్రామపంచాయతీలలో ఎలక్ట్రిసిటీకి, వాటర్ స్కీములకు చార్జీలు కలక్టు చేయకుండా ప్రభుత్వం డబ్బు యిచ్చారు. అటువంటప్పుడే యీ పంచాయతీ వ్యవస్థలోని మూడు అంచెల వ్యవస్థ బాగా పనిచేస్తుంది. లేకపోతే అనేక విషమపరిణామాలు వస్తాయి. తరువాత యీ మండల, జిల్లాపరిషత్ చట్టం చేశారు. దానికి మరల ఎమెండుమెంట్సు తీసుకువస్తున్నారు. ఇకముందు యిటువంటి సవరణలు రాకుండా చట్టం చేసేటపుడే జాగ్రత్త యీ ప్రభుత్వం తీసుకోవాలి. ఏ పార్టీ అయినా ఎఫక్టివ్‌గా ప్రభుత్వమును నడపడానికి ఎక్కువ డబ్బు యీ పంచాయతీ వ్యవస్థకు యిచ్చి వారికి ఎక్కువ అధికారాలు యివ్వాలి. తరువాత చిన్నచిన్న అధికారులు కూడా తమ పనుల కోసం హైదరాబాదు రావలసివస్తున్నది. అటువంటిది మంచిదికాదు. అధికార వికేంద్రీకరణ జరిగితే యీ బాధ ఉండదు. ఇపుడు యీ గ్రామ పంచాయతీలను ఉన్న వ్యవస్థ మార్చకుండా వాటికి త్వరగా ఎన్నికలు జరిపిస్తామని మంత్రిగారుహామీ యివ్వాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

7-20 p. m. శ్రీ కె. రామచంద్రరావు :— అధ్యక్షా, ఈ నాడు ప్రవేశపెట్టిన బిల్లును బేధాభిప్రాయాలు లేకుండా ఇన్ని పక్షాలవారు ఆమోదాన్ని తెలిపినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు; అభినందనలు కూడా తెలుపుతున్నాను. దాదాపు 10 మంది సభ్యులు ఈ చర్చలో పాల్గొని పంచాయతీరాజ్ వ్యవస్థను గురించి చాలా సూచనలు చేసారు. ఇది ఏ మాదిరిగా వుండబోతున్నదన్న విషయాన్ని కూడా చెప్పవలసిందిగా వారు కోరడం జరిగింది. పంచాయతీ రాజ్ వ్యవస్థలో బేసిక్ యూనిట్ గ్రామ పంచాయతీ అనడంలో బేధాభిప్రాయం లేదు. అయితే గ్రామ పంచాయతీలలో ఆర్థిక వనరులు లేక ఆశించిన ప్రగతి సాధించబడలేదనేది శాసన సభ్యులుగా ప్రతి ఒక్కరు చెప్పిన నగ్న సత్యం. ఈ నాడు ప్రభుత్వ లక్ష్యం కూడా గ్రామీణ ప్రాంతాలను సమగ్రంగా, సత్వరంగా అభివృద్ధి చేయాలి స్వర్గసీమలుగా చేయాలి, ఆర్థిక పరిపుష్టి కల్పించాలి, తద్వారా ప్రజలు ఆశించిన ప్రగతిని సాధించిపెట్టాలనేదే మా లక్ష్యం తప్ప ఇంకొకటి కాదు. కనుక గౌరవసభ్యులకు ఆందోళన అక్కరలేదు, గ్రామ పంచాయతీలు ఉండవేమోనన్న అనుమానానికి ఆస్కారం లేదని సభాముఖంగా మనవిచేస్తున్నాను. అయితే వాటిని ఆర్థిక పరిపుష్టితో కూడిన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలుగా చేయడానికి కావలసిన వసతులను ఏ మాదిరిగా కల్పించవమా అన్నది ప్రభుత్వ ఆలోచన తప్ప ఇంకొకటి కాదని సవినయంగా మనవిచేస్తున్నాను. కొందరు గౌరవ సభ్యులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు మొదట ఎన్నికలు పెట్టాలి తప్ప మండల ప్రజా పరిషత్‌లకు, జిల్లా ప్రజా పరిషత్‌లకూ ఎన్నికలు పెట్టారు, గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పెట్టకుండా పాత వాళ్లకే ఎక్స్‌టెన్షన్ అడుగుతున్నారని అన్నారు. అయితే గ్రామ పంచాయతీల టర్మ్ అయిపోగానే ఎన్. జి. ఓ. లు సమ్మె చేయడమూ, తదితర వ్యవహారాల వల్ల ఆ తరువాత పంచాయతీ రాజ్

వ్యవస్థలోనే మంచి మార్పును తెచ్చి ఒక నూతన వ్యవస్థను నిర్మాణం చేయాలనే సంకల్పంతో అవిశ్రాంత శ్రమ తరువాత విజ్ఞులైన సభ్యుల ఆమోదంతో, వారి సూచనలు దృష్టిలో పెట్టుకొని మొత్తం భారతదేశంలోనే ఈ పద్ధతి బాగున్నదనే మాదిరిగా మండల ప్రజా పరిషత్తుల, జిల్లా ప్రజా పరిషత్తుల చట్టాన్ని రూపొందించాం. మొట్టమొదటిసారిగా పార్టీ ప్రాతిపదికపై ఎన్నికలు పెట్టుకొన్నాం. అందువల్ల గ్రామ పంచాయతీలకూ, మండల జిల్లా ప్రజా పరిషత్‌లకూ ఒకేసారి ఎన్నికలు జరపడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. అట్లా కాకుండా అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరపాలంటే యంత్రాంగం సరిపోదు, ఇది సాధ్యమయ్యే పని కాదు. అందువల్ల మొదట పార్టీ ప్రాతిపదిక మీద మండల ప్రజా పరిషత్‌ల, జిల్లా ప్రజా పరిషత్‌ల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇక ఇదే కాకుండా మరొక కారణం ఏమిటంటే పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్‌లకు స్పెషల్ ఆఫీసర్స్‌ను నియమించడం జరిగింది. వీరు ఎక్కువ కాలం కొనసాగకూడదు, ప్రజా ప్రతినిధులకు స్వయం పరిపాలనను అప్పజెప్పాలనే ఉద్దేశంతో మొదట మండల ప్రజా పరిషత్‌లకు, జిల్లా ప్రజా పరిషత్‌లకు ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఇక పంచాయతీలకు ఎన్నికలు జరపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. అయితే ఇందులో జాప్యం ఎందుకన్న సమస్యను కూడా గౌరవ సభ్యులు లేవదీసారు. వాటిని ఏ విధంగా సమర్థవంతగా ఏ విధంగా పని చేయించాలి. అవి సక్రమంగా పని చేస్తున్నాయా, ఆర్థిక పరిపుష్టి కలిగి ఆశించిన ప్రగతి సాధింపబడుతున్నదా అనే విషయాలు ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రజా ప్రతినిధుల నాయకత్వాన వాటిని అభివృద్ధి చేయాలి. మన మూలాధారం ఏమిటి ? గ్రామ పంచాయతీ వ్యవస్థను ఏ మాదిరిగా పునర్వ్యవస్థీకరిస్తే బాగుంటుందో ఆ విధంగా చేయడం ప్రభుత్వం లక్ష్యం కాని గౌరవ సభ్యులు వ్యక్తం చేసిన అపోహలకు ఆస్కారం లేదని మనవి చేస్తున్నాను. ఏదో గ్రామ పంచాయతీలు పోతాయనీ, కౌన్సిలర్స్ వస్తారనే అపోహలకు తావులేదు. గ్రామ పంచాయతీలకు ఆర్థిక వనరులు ఏ విధంగా సమకూర్చాలి, ఇతర రాష్ట్రాలలో పరిస్థితి ఏ విధంగా ఉంది అనేది ఆలోచించాలి. మనకు దాదాపు 19,500 గ్రామ పంచాయతీలు ఉన్నాయి, ఖచ్చితంగా చెప్పాలంటే 19 407 గ్రామ పంచాయతీలు ఉన్నాయి ; వాటి ఆదాయపు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 5 వేల రూపాయల లోపు ఆదాయం కలిగిన గ్రామ పంచాయతీలు 904, 5 నుంచి 10 వేల రూపాయలకు ఆదాయం కలిగినవి 4,905, ఉన్నాయి. 10 వేల నుండి 25 వేల రూపాయల వరకు ఆదాయం కలిగినవి 2,822, 25 వేల నుండి 50 వేల రూపాయల వరకు ఆదాయం 1,481,50 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆదాయం కలిగినవి 548, ఒక లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం కలిగినవి 386, 2 లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకు ఆదాయం కలిగినవి 169, 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు ఆదాయం కలిగినవి

60 మాత్రమే ఉన్నాయి. అట్లాగే 10 లక్షల రూపాయలకు మించిన ఆదాయం కలిగినవి 12 గ్రామ పంచాయతీలు మాత్రమే ఉన్నాయి. ఈ రకంగా ఎక్కువ ఆదాయం లేకుండా ప్రజా ప్రతినిధులు ఏ కార్యక్రమం చేయడానికి వీలులేకుండా ఉంది. టాక్సేషన్ పవర్స్ ఎన్ని ఇచ్చినా, ఇతర అధికారాలు ఎన్ని ఇచ్చినా అసలు పన్నులు వేయడం లేదు, పన్నులు వేసినా వాటిని వసూలు చేయడానికి తగిన యంత్రాంగం లేదు. అక్కడ వనరులు పెంచుకొనడానికి చట్టం ద్వారా ఎన్ని అనువైన పరిస్థితులు కల్పించినా, కారణాలు ఏమైనప్పటికీ అది సక్రమంగా అమలుకావడంలేదన్నది మన అనుభవంద్వారా తెలుసుకొన్న నగ్న సత్యం. గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించాలంటే రెండేరెండుమార్గాలు ఉన్నాయి. అవి స్వయంగా ఆర్థిక వనరులు పెంచుకొనడానికి వాటికి అవకాశం కల్పించడము మొదటిది; లేదా వాటికి ప్రభుత్వపరంగా డబ్బు ఇవ్వడం రెండవది. ఇవి తప్ప మరొక మార్గంలేదు. గ్రామ పంచాయతీలు స్వయంగా ఆదాయాన్ని పెంచుకొనడానికి టాక్సేషన్ అధికారాలు ఇచ్చినా, బంజరు భూములను తీసుకొని వాటిద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని చెప్పినా అలాచేయని పరిస్థితి ఉంది. బంజరు భూములను దాఖలు చేసుకోవాలని జి.ఓ.లు ఇచ్చినా చాలాచోట్ల బంజరు భూములు దాఖలుకాని పరిస్థితులు ఉన్నాయి దాఖలుచేసిన బంజరుభూముల ద్వారా వనరులను పెంచుకొన్న ఉదంతం ఎక్కడా లేదు. అదే విధంగా ఆదాయాన్ని పెంచుకొనేదానికి చెరువులు వున్నా, టాక్సేషన్ అధికారాలు కావలసినన్ని వున్నా ఆదాయాన్ని పెంచుకోవడం జరగలేదు. 1959 లో పంచాయతీలు వస్తే 1964 లో పంచాయతీల చట్టము వస్తే 1987 వరకు పరిశీలించి చూసినా తమకు ఉన్న అధికారాలను ఉపయోగించుకొని ఆర్థిక వనరులను పెంచుకొన్న సంఘటన ఏ గ్రామ పంచాయతీ లోనూ కనిపించడం లేదు. ఇక ప్రభుత్వపరంగా ఇస్తున్న నిధుల విషయం పరిశీలిస్తే స్కూలు భవనాల నిర్మాణానికిగానీ, రోడ్ల నిర్మాణానికిగానీ లేక మంచి నీటి వసతుల ఏర్పాటుకుగానీ కేటాయిస్తున్న నిధులు గ్రామ పంచాయతీలకు డైరెక్టుగా ఇవ్వకున్నా అవి గ్రామీణ ప్రాంతాల సత్వరాభివృద్ధికోసం ప్రభుత్వ పరంగా ఇస్తున్న నిధులే తప్ప ఇంకొకటి కాదు. నిధులు ఎక్కువగా ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ ఎప్పుడు జరిగాయన్నది చెప్పవలసివస్తే గత నాలుగు సంవత్సరాల కాలంలోనే అని నేను సగర్వంగా చెప్పగలను. గత నాలుగు సంవత్సరాల కాలంలోనే గ్రామీణ వ్యవస్థలో నూతనమైన మార్పు తేవడానికి ప్రభుత్వపరంగా కావలసిన నిధులు అందజేసి అభివృద్ధి సాధించామన్నది నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఇది సభ్యులందరి అనుభవంలో ఉన్న వాస్తవ విషయం. ఇంకా ఎక్కువ నిధులను కేటాయించాలంటే రాష్ట్ర ఆర్థిక పరిపుష్టిని కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. అది ఎట్లాఉన్నా గౌరవసభ్యులు వేంకటేశ్వరరావుగారు, రాఘవరెడ్డిగారు చెప్పినట్లు పంచాయతీలకు వీలయినంత

ఎక్కువ మొత్తాలను ఇచ్చి తద్వారా వాటికి ఆర్థిక పరిపుష్టిని కల్పించి, కార్య
క్రమాలు సక్రమంగా అమలుకావడానికి అనువైన నూతన వాతావరణాన్ని
సృష్టించాలనేది ప్రభుత్వ ఏకైక లక్ష్యం. ఇతర రాష్ట్రాలలో పంచాయతీల
వ్యవస్థ ఏ విధంగా ఉందన్నప్పుడు మనం అనేక రిపోర్ట్సు చూశాం. అనేక
కమిటీలవారు గ్రామ పంచాయతీల ఆర్థిక వనరులు పెంచుకోనడానికి కావలసిన
సూచనలు చేశారు. నరసింహం కమిటీ, బల్వంత్‌రాయ్ మెహతా కమిటీల
రిపోర్ట్సు వచ్చాయి. లేటెస్టుగా వచ్చిన అశోక్ మెహతా కమిటీ రిపోర్టులో
పంచాయతీ వ్యవస్థ గురించి వారి అభిప్రాయం చెప్పారు. ఈనాడు కర్ణాటక
రాష్ట్రంలో ఆ వ్యవస్థను అమలుచేశారు. అక్కడ పంచాయతీలే వద్దన్నారు,
పంచాయతీ మండలాలు పెట్టమన్నారు, టు-టైర్ సిస్టం పెట్టమన్నారు.
బల్వంతరాయ్ మెహతా కమిటి ప్రతిపాదనలకు భిన్నమైన అభిప్రాయం ఇది.
అక్కడ 2 టైర్ సిస్టం ఉంది. ఈనాడు అక్కడ స్మాలెస్టు యూనిట్ ఎంత
జనాభాతో కూడుకొన్నది అంటే దాదాపు 10, 15 వేల జనాభాతో కూడుకొన్నది
స్మాలెస్టు యూనిట్. అంటే మనదగ్గర చిన్న యూనిట్ ఏ విధంగా ఉందో
దానికి భిన్నంగా పొరుగన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అశోక్ మెహతా కమిటీ
రిపోర్టు ప్రకారం ఏర్పాటు చేసిన యూనిట్ ఉంది. అంటే మన పొరుగు రాష్ట్ర
ములో మనకు భిన్నమైన లెవల్ యూనిట్ ఉన్నది. దానికి ఆల్ ఇండియా 7-30 p. m.
లెవెల్‌లో రిపోర్టు అథెంటిక్‌గా శ్రీ అశోక్ మెహతాగారు ఇచ్చారు. ఆ రిపోర్టు
కాకుండా ప్రక్కన ఉన్న రాష్ట్రాలలోగల పంచాయతీ వ్యవస్థను ఒకసారి ఆలో
చించవలసి ఉంటుంది. వెస్టు బెంగాల్‌లో 15 వేల జనాభాతో ఒక పంచాయతీ
ఉంది. అదేమాదిరిగా కేరళలో దాదాపుగా 19 వేల జనాభాతో గ్రామ పంచా
యతీలున్నాయి. అస్సామ్‌లో చూస్తే 15 వేల నుంచి 20 వేల జనాభాతో
కూడిన గ్రామపంచాయతీలున్నాయి. ఇంత పెద్ద జనాభాతో ఉన్నాయి. మన
రాష్ట్ర పరిస్థితి ఏమిటంటే, ఇప్పుడున్న వ్యవస్థలో దాదాపుగా, ఏవరేజ్‌గా
2,215 జనాభాతో గ్రామ పంచాయతీ ఉన్నది. కనుక ఎంత స్మాలర్ యూనిట్
ఉన్నదో దానికి ప్రజాప్రతినిధితో ఉండే ఘనత మనకు దక్కుతుంది. కాని ఆర్థిక
వనరుల విషయం వచ్చేసరికి ఈ లోపల కొట్టవచ్చినట్లుగా కనిపిస్తున్నది. ఈ
విషయాలను దృష్టిలో పెట్టుకొని ఈనాడు యూనిట్ మాదిరిగా ఉంటే బాగుం
టుందని ఆలోచన చేశామని, ప్రభుత్వం యొక్క లక్ష్యమని చెప్పుతున్నాను.
ఇది నిర్ణయం చేశామనో, అది అమలుచేస్తున్నామనో అనుకోవడం సరైన విధానం
కాదని సవినయంగా సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాము. దీనిలో అందరూ
భాగస్వాములు. మేము ఏదో నిర్ణయం చేస్తున్నాము, మీ మీద రుద్దుతున్నా
మనే సమస్య కాదు. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ వ్యవస్థను
పునర్ వికాసం కలిగించడానికి నూతన వ్యవస్థను సృష్టించి తద్వారా గ్రామీణ
ప్రాంతాలలో సర్వతోముఖాభివృద్ధి కోసం కావలసిన నూతన విధానాలకు

రూపకల్పన చేయడం ఈనాడు మనముందున్న లక్ష్యం తప్ప ఇంకొకటి కాదు. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని త్రీ టైర్ సిస్టం ఉంచాలని నిర్ణయం తీసుకున్నాము. గ్రామపంచాయతీ పోతుందనే అనుమానానికి ఆస్కారం అక్కరలేదని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అయితే వాటిని ఎట్లా చేస్తాము ? ఇప్పుడు వ్యవస్థ యథాతథంగా కొనసాగితే ఆర్థిక పరిపుష్టి ఎట్లా వయబిలిటీ యూనిటుగా చేయడం జరుగుతుంది ? ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఉంటే ఎట్లా జరుగుతుంది? లేకుంటే మంచిదా, ఏ విధంగా చేస్తే బాగుంటుందో వివరాలు ఆలోచిస్తున్నాము దానిలో గౌరవసభ్యులు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుంటాము. ఇంకా వారితో సమాలోచనలు జరుపుతాము. ఇంకా ప్రభుత్వపరంగా సంబంధించిన అధికారులతోగాని, ఇతరత్రాగాని సమాలోచనలు జరిపి ఎవరికీ అనుమానం లేకుండా గ్రామ పంచాయతీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుంది. వీలైనంత త్వరలో ఎన్నికలు జరిపి, నూతనంగా వచ్చే ప్రజాప్రతినిధులకు అవసరమైన వసతి సౌకర్యాలు కలుగచేయడం జరుగుతుంది. వారు సగర్వంగా పనిచేసుకోవడానికి ఒక నూతన వ్యవస్థను రూపకల్పన చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం తప్ప ఇంకొకటి కాదని సవినయంగా మనవిచేస్తున్నాను. అనుభవజ్ఞులు, పెద్దలందరూ ఉన్నారు. పంచాయతిరాజ్ వ్యవస్థలో తల పండిన వారు ఈ సభలో ఉన్నారు. వారితో సమాలోచనలు, సంప్రదింపులు చేయడం జరుగుతుంది. ఆర్థిక పరిపుష్టి ప్రభుత్వ పరంగా ఇచ్చినప్పుడు విధులు ఎట్లా ఉండాలి ? అధికార వికేంద్రీకరణ ఏ విధంగా జరగాలి? గ్రామాలు స్వయం ప్రతిపత్తితో పనిచేయడానికి కావలసిన వ్యవస్థను ఏమాదిరిగా రూపకల్పన చేయాలన్నదే ప్రభుత్వం ముందున్న ఆలోచన. మనకు తెలుసు. సమితుల్లో, జిల్లాపరిషత్తుల్లో పిన్న విధంగా కాకుండా, వీటికి అధికారాలు ఇచ్చి ఆర్థిక వనరులు కల్పించడానికి మనం చట్టంలో మార్పులు తెచ్చాము. అది గ్రామస్థాయిలో ప్రభుత్వం యొక్క లక్ష్యం. కనుక అటువైపు ఆలోచన జరుపుతున్నాము. సభ్యులందరి యొక్క సలహా తీసుకుని, వీలయినంత త్వరలో చేర్పులు మార్పులు చేసి పంచాయతీలకు ఎన్నికలు పెట్టాలని ప్రభుత్వం యొక్క లక్ష్యమని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. దీన్ని ఏకాభిప్రాయంతో ఆమోదించినందుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, మంత్రిగారు అనర్గళంగా ఇచ్చిన అర్థగంట ఉపన్యాసంలో ఇప్పుడున్న గ్రామపంచాయతీ వ్యవస్థ ఈ రూపంలో మాత్రం ఉండదని మేము అర్థం చేసుకోవచ్చు. అయితే, ఏరూపంలో ఉండబోతుంది అనేది మాత్రం స్పష్టంగా వివరించలేదు. రెండవది—ఎన్నికలు ఎప్పుడు జరుపుతారో తెలుపలేదు. కాబట్టి, నేను మళ్ళీ మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే, అయ్యా, ఈ గ్రామీణ వ్యవస్థ మీద ఏమి ఎక్స్‌పెరిమెంటు చేయకండి? దీన్ని

ఉన్నది ఉన్నట్లుగానే ఉంచండి. దీన్ని క్లియర్ చేసే పద్ధతి ఆలోచించకుండా గట్టి ఎస్యూరెన్సు ఇస్తారా అని ఈనాడు కోరుతున్నాను. కనీసం మే నెలలో ఎన్నికలు పూర్తి అవుతాయని హామీ ఇస్తారా ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఒక ఊరు రు. 5 వేల ఆదాయంలోపల ఉన్న పంచాయితీలు ఎక్కువగా ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు రు. 5 వేలకు బదులు రు. 10 వేలకు చేస్తామకోండి. ఒక ఊరుకు రు. 10 ఆదాయం ఉన్నదానికి, రు. 5 వేలు ఉన్న రెండు గ్రామాలకు తేడా ఏమి వస్తుందో నాకు అర్థం కావడం లేదు. ఎందుకంటే, రు. 5 వేల ఆదాయం ఒకటి ఉంటే దానికి ఇంకో గ్రామం కలిపితే రు. 10 వేలు ఆదాయం చేస్తారు. మునుపటి లాగే అవుతుంది. కాగపోగా, ఈ ఊరు నుంచి ఆ ఊరు కాస్త ఎక్కువ అవుతుంది. తక్కువ ఊరు వారు మాకు ఇది లోపం అయిందని ఎప్పుడూ బాధపడే పరిస్థితి వస్తుంది. విలేజీ ఒక యూనిట్‌గా ఉన్నది ఇప్పటికీ గ్రామ స్థాయిలో మీరు అధికారాలు లేకుండా చేశారు. గ్రామ పటేల్, పట్వారీ వ్యవస్థ పోయింది, రెండవది పంచాయతీ బోర్డు పోతే ఆ ఊరిలో ఎవరికి అధికారం లేకుండా పోతుంది. అందుకని, ఊరు అనేది ఒకటి ఉంది. కేరళ, బెంగాల్ ఇట్లాంటి ఉదాహారణలు చెప్పారు. కేరళలో ఊరు అనేది ఒక చోట కనిపించదు. టౌన్‌లు తప్ప అక్కడక్కడా 10, 20 ఇండ్లు ఉంటాయి, కాబట్టి ఊరు అనేది లేదు. మన దగ్గర ఊరు అనే యూనిట్ ఉన్నది. చిన్న చిన్న శివారు గ్రామాలే గాక, యూనిట్ అనేది ఉంది. ఈ యూనిటు అనేది ఊరు అనే కన్‌సెప్షన్ ఉంది. ఆ ఊరు డెవలప్‌మెంటు ఉంటుంది. ఒక కుటుంబం, కొన్ని కుటుంబాలు కలిస్తే ఆ ఊరు ఏర్పడుతుంది. ఆ ఊరు అభివృద్ధి కుటుంబం అభివృద్ధి జరిగిననాడే నిజంగా ఆ ఊరు అభివృద్ధి జరుగుతుంది. ఆ ఊరిలో పారిశుధ్యం చూడాలన్నా, మంచినీరు చూడాలన్నా, బోరింగు చెడిపోయినా, ఇంకేది అయినా చూడాలన్నా ఇబ్బందిగా ఉంటుంది. వీటిని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మీరు చెప్పినదాంట్లో పంచాయతి ఎన్నికలు ఆలస్యం అవుతాయని ద్యోతకం అవుతుంది. ఇప్పుడు ఏదో, మా సలహా తీసుకుంటామన్నారు. అసెంబ్లీ రెండు, మూడు రోజుల్లో ముగుస్తుంది. ఎమెండుమెంటు తీసుకురాలేదు. మళ్ళీ శాసనసభ జరిగిననాడు మీరు ఎమెండుమెంటు తెస్తారు. అందరి సలహాలు తీసుకుని ఆ తరువాత ఎన్నికలు పెడతామని అంటే అది చాలా దూరం పోతుంది, అట్లా కాకుండా, మీరు ఆర్డినెన్సు ద్వారా చేస్తారా? ఇప్పుడు ఈ పంచాయితిని ఎట్లా వివరించబోతున్నారు. ఇది వరకు కొన్ని రిజర్వేషన్స్ ఉన్నాయి. ఇటీవల రిజర్వేషన్సు పెరిగాయి. ఆ పెరిగిన రిజర్వేషన్స్ దీంట్లో అమలు జరుపుతారా? బి.సి.లకు, స్త్రీలకు ఇందులో ప్రాతినిధ్యం ఇస్తారా? ఇవ్వరా? అసలు, వాటికి ఏమి నిర్ణయం చేయబోతున్నారు. ఇవన్నీ చట్టరూపంలో సభ ముందుకు రాలేదు; రావు, రాకుండా ఎన్నికలు జరిపేది

ఎప్పుడు? మే నెల వరకు మళ్ళీ సమావేశము కాము. వీరందరి అనుభవాలను తీసుకోవాలి. ఏ రూపంలో తీసుకుంటారో, ఎట్లా తీసుకుంటారో, వివరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రారావు:— గ్రామపంచాయతీల్లో ఇప్పటికే ఎస్.సి., ఎస్.టి. లకు రిజర్వేషన్స్ ఉన్న మాట వాస్తవం. అందరికి తెలిసిందే.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— మిగతా బి.సి. లకు, స్త్రీలకు కూడా ఇస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు:— ప్రస్తుతానికి ఆలోచన లేదు.

శ్రీ వి. శ్రీరాములు:—మంత్రిగారు ఇంత ఉపన్యాసం చెప్పి, అడిగిన మేన్ పాయింట్సుకు సమాధానం చెప్పలేదు. అసలు గ్రామపంచాయతీ యూనిట్ గా పెడతారా? మీరు, 3, 4 కలిపి పెడతారా, చెప్పలేదు. ఈ సిస్టం గురించి మేము, మిత్రపక్షాలు శ్రీ రాఘవరెడ్డిగారు అందరూ చెప్పారు. మరి మీరు విన్నా, వినకపోయినా, ఎవరి ఖర్మ ఏమి కావాలో ఆ ఖర్మ అవుతుందని స్పష్టంగా చెపుతున్నాను. మేము అధికారంలో లేము. మేము ఎన్నడూ పదవుల మీద పడుకోలేదు. చాపల్లో ఉండేవారము. మాకు అయ్యేది ఏమీ లేదు. బాధపడవలసిన అవసరం లేదు. కనీసం మీరు పంచాయతీ ఎన్నికలను పెట్టే డేటు చెప్పడం లేదు. ఈ ఎన్నికలను కూడా మీరు పార్టీ టికెట్టు మీద పెడుతున్నారా ? లేక మామూలుగా ఇదివరకు ఏ సిస్టములో అయితే పంచాయతీరాజ్ ఎన్నికలు మండల్ లెవెల్ లో జరిపారో, అదే విధంగా జరుపుతారా ? అది కొంతవరకు నడిచింది. అది ఫరవాలేదు. ఇట్ ఈజ్ ఎ బిగ్ యూనిట్. కాబట్టి, గ్రామ పంచాయతీలో కూడా పార్టీ టికెట్టు మీద ఎన్నికలు పెడుతున్నారా ? అది చెప్పండి? డేట్, పార్టీ టికెట్టు, పంచాయతి సిస్టము—ఈ త్రిపైర్ గురించి క్లియర్ గా చెప్పండి ? లేదని వదిలి పెట్టండి ? లేచి పోతాము.

7-40 p.m. శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారి ఉపన్యాసం సుదీర్ఘంగా వుంది. పంచాయతీ వ్యవస్థను వుంచుతామన్నారు. అది కాదు. పేరు పంచాయతీ అని వుంచుతామన్నారు. ఉప మండలం పేరు వుంచము అన్నారు. ఉన్న ప్రాతిపదికగా గ్రామ పంచాయతీని వున్నది వున్నట్లుగా వుంచరు. 2, 3 గ్రామ పంచాయతీలను కలిపి పెద్ద పంచాయతీగా చేస్తామనట్లుగా వుంది. 5 వేల ఆదాయం వచ్చే 2 పంచాయతీలను కలుపుటవల్ల 10 వేలో, 15 వేలో ఆదాయం వచ్చే విధంగా చేసిన అదే పన్నులు, అదే గ్రామస్థుల మీద ఉంచుతారు. తలసరి ఒకేవిధంగా వస్తుంది. డబ్బు అదే మనుష్యులు వారే. మన ప్రభుత్వం నుంచి డబ్బు యిచ్చి వాటిని అభివృద్ధి పరిచే విషయం ఆలోచిస్తామన్నారు. వ్యవస్థను ఎంత తారుమారు చేసినా నా ఊరు అనేది వుంటే నా ఊరును నేను బాగుచేసుకొంటాను, చేసుకోవాలన్నపుడే వారికి ఉత్సాహం వస్తుంది.

2,3 గ్రామాలను కలిపి పేరు పంచాయతీ అని వుంచినా ఉత్సాహం ఉండదు. పెద్ద పంచాయతీగా చేస్తున్నారు. నా ఊరు అనే భావనకు భిన్నంగా పోతుంది. తిరోగమనానికి పోతున్నది. ఉత్సాహాన్ని నీరు గారుస్తున్నారు. నిధులు ఎంత యిస్తారో చెప్పండి. ఇప్పుడున్న వ్యవస్థ చెదరకుండా కాపాడండి. అవసరమైతే చిన్న పంచాయతీలుగా విడదీయండి. ఇప్పుడున్న వ్యవస్థలో మార్పు చేసి, రెండు మూడు గ్రామాలను అమాల్గమేట్ చేసి తగ్గించే ఆలోచన చేయకూడదు. కొంత సమయం తీసుకున్నా సరియైన నిర్ణయం చేయండి.

శ్రీ డి. చినమల్లయ్య :—మంత్రిగారు 2 సూత్రాలను ప్రవేశపెట్టారు. గ్రామ పంచాయతీకి ఆయువుపట్టు. గ్రామ పంచాయతీలు స్వావలంబనతో గ్రామాలను అభివృద్ధి చేసుకొనడంకోసం పన్నుల బాధ్యతను యిచ్చారు. వారు అందులో విఫలత చెందారని చెప్పారు. ప్రభుత్వం నుంచి గ్రాంటు యిస్తే బాగుపడుతున్నారు. గ్రామీణ క్రాంతి పథమని ప్రవేశపెట్టారు. దానివల్ల గ్రామాలల్లో అభివృద్ధి జరిగిందా లేదా అనే అనుభవము వారికి వుంది. క్రాంతి పథము ద్వారా కొంత అనుభవాన్ని సంపాదించిన తరువాత రెండవ సూత్రము ద్వారా సహాయం యివ్వాలనే అభిప్రాయమున్నపుడు పంచాయతీలను పెద్దగా చేసి గ్రాంట్లు యిస్తామనడం కంటే వున్నది వున్నట్లుగా వుంచి రెండవ ప్రయోగాన్ని ఉపయోగించినందువల్ల ఎక్కువ ఫలితం వస్తుంది. మంత్రిగారు ఆ విధంగా వుంచడానికి పెద్ద ఉపన్యాసం యిచ్చి చిన్న మాట మాట్లాడారు. కాబట్టి వున్నది వున్నట్లుగా వుంచి గ్రామీణాభివృద్ధికి గ్రాంట్లు యిచ్చి తోడ్పడే విధంగా పునరాలోచన చేయాలి. మంత్రివర్గ స్థాయిలో పునరాలోచన చేయండి. లేకపోతే చెడు పరిణామాలు ఏర్పడుతాయి. గ్రామాలు అభివృద్ధి నిరోధక మవుతాయి. కాబట్టి రెండవ సూత్రాన్ని అంగీకరిస్తారని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:—అధ్యక్షా, ఉన్న పంచాయతీలను వుంచము, చాలా భాగాన్ని హరించి వేస్తామని వారి సమాధానం నుంచి అర్థమయింది. దానికి మద్దతుగా 2 కోట్ చేశారు. ఉన్న పంచాయతీలు కొద్ది ఆదాయంతో వున్నాయి. అంటున్నారు. అశోక్ మెహతా కమిటీ 2 టయిర్ల సిస్టమ్‌ని సూచించారు. కాని మనము 3 టయర్ సిస్టమ్‌ని పెట్టుకొంటున్నాం. ఈ సిస్టమునకు అశోక్ మెహతా కమిటీ రిపోర్టును అడ్డము పెట్టుకొనడం న్యాయం కాదు. ఇప్పుడున్న మైనర్ పంచాయతీల ప్రెసిడెంట్లకు జీతాలు ఇవ్వడం లేదు. స్టాఫ్‌కి గవర్నమెంటు యిస్తుంది. నామినల్ స్టాఫ్ వారిపైన ఎక్కువ ఖర్చు కాదు. అమాల్గమేట్ చేసినందువల్ల తక్కువ ఖర్చు కాదు. ఇప్పుడున్న గ్రామ వ్యవస్థ దెబ్బతింటుంది. ఇప్పుడున్న గ్రామాలకు కోఆపరేటివ్ సొసైటీలను

తీసివేస్తున్నారు. విలేజి ఆఫీసర్లను తీసివేశారు. గ్రామాల ఉనికి దెబ్బతినే ప్రమాదం వుంది. 19500 పంచాయతీలను అట్లాగే వుంచాలి. దానికి సరైన హామీ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు:—గ్రామ పంచాయతీలను యథాతథముగా వుంచాలనే సూచనలు గౌరవనీయ సభ్యుల నుంచి వస్తున్నాయి. దానిగురించి ఆలోచన తప్పకుండా చేయడం జరుగుతుంది. వారి ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేయడం జరుగుతుంది. మనం ఎస్.సి., ఎస్.టి. సర్పంచ్ లకు గౌరవ వేతనం యిచ్చాము. దానికి కూడా అక్కడ డబ్బు లేని పరిస్థితి వుంది. పార్ట్ టైమ్ క్లర్క్, స్వీపర్ జీతాలకు సరిపోయిన పరిస్థితి వుంది. వారికి ఆర్థిక పరిపుష్టి కల్గించాలనే లక్ష్యము తప్ప కలిపినందువల్ల ఆదాయం పెరుగుతుందని కాదు. 2 గ్రామాలను అమాల్గమేట్ చేసినంతమాత్రాన ఆదాయం పెరగదు. ఆర్థిక పరిపుష్టిని కల్గించడానికి ఏమిటవేది ఆలోచన చేస్తున్నాం కాబట్టి తుది నిర్ణయం చేసే ముందు గౌరవ సభ్యుల సూచనలను దృష్టిలో పెట్టుకొని, సముచితమైన నిర్ణయం సత్వరంగా చేస్తామని సభాముఖంగా సవినయంగా మనవిచేస్తున్నాను. పార్టీ బేసిస్ పెట్టాలనే ఆలోచన లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:—ప్రస్తుతమున్న గ్రామీణ వ్యవస్థను తొలగింపబోమని నిర్దిష్టముగా చెప్పడం లేదు. ఉప మండలాలు వస్తున్నాయని చెప్పడం లేదు. ఇప్పుడు గ్రామం ఒక యూనిట్ గా వుంది. 2 గ్రామాలను కలిపినా ఆదాయం అదనంగా రాదు. 2 పంచాయతీలను కలుపుటవల్ల గ్రామీణ ప్రజలలో వైరుధ్యాలు కల్పించి అభివృద్ధిని కుంటుపరచడానికి సహాయపడుతుంది. ఏ గ్రామం పెద్దగా వుంటే ఆ గ్రామ సర్పంచ్ తన గ్రామం అభివృద్ధి చూసుకొంటాడు తప్ప ప్రక్క గ్రామంగురించి ఆలోచించడు. వారి పరిమితి హక్కులను హరించినట్లు అవుతుంది. దీనిని గమనంలో వుంచుకోకపోతే గ్రామాలలో కక్షలకు దారి తీస్తుంది. గ్రామ వ్యవస్థను చిన్నాభిన్నం చేసే పరిస్థితి పోవద్దు. ఉన్నది ఏ రకముగాను ఉపయోగపడకపోగా కొత్త చిక్కులు తీసుకురావద్దు. పునరాలోచించాలని మనవిచేస్తున్నాను. వున్న వ్యవస్థను మార్చము అని స్పష్టముగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు:—నిర్ణయం అయిన తరువాత చెబుతాము. ఇప్పుడు సుస్పష్టముగా చెప్పాలంటే ఏమి చెప్పాలి? గౌరవ సభ్యుల సూచనలను దృష్టిలో పెట్టుకొంటాము. సత్వరంగా నిర్ణయం తీసుకొంటాము. నిర్ణయం తీసుకొన్న తరువాత అందరికి అవగాహన వచ్చే మాదిరిగా చెబుతాము.

Chairman :—The question is :

The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandal (Second Amendment) Bill, 1987 be taken into consideratton. 7–50 p.m.

(Pause)

The motion was adopted and the Bill was considered.

Chairman :—There are no amendments to clauses. I shall now put the clauses to vote.

Clause 2, Clause 1, Enacting Formula and Long Title.

Chairman:–The question is :

Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Ramachandra Rao (Minister for Panchayat Raj):—Madam, I beg to move :

"That the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Bill be passed.

Chairman : —Motion moved.

The question is:

"That the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Parishads, Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Bill, 1987 be passed.

The motion was adopted and the Bill was passed.

చైర్మన్ :—ఈ సమావేశాన్ని 4-4-1987 ఉదయం 8-30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 7–52 p.m. to meet again at 8–30 a.m. on Saturday, the 4th April, 1987.)

# APPENDIX

## Report on the Decisions of the Business Advisory Committee Taken at its Meeting held on 1st April, 1987.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 1st April, 1987 in regard to the Business to be transacted in the Assembly:

| | | |
|---|---|---|
| 2-4-1987 (Thursday) | Morning and Evening | 1. The Andhra Pradesh Interest Free Sales Tax Loans for Industries (Imposition of Ceiling) Bill, 1987.<br>2. The Andhra Pradesh General Sales Tax (Third Amendment) Bill, 1987.<br>3. The Andhra Pradesh Tax on Luxuries in Hotels and Lodging Houses Bill, 1987.<br>4. The Andhra Pradesh Tax on Professions Trades Callings and Employment Bill, 1987.<br>5. The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Bill, 1987. |
| 3-4-1987 Friday | | No Sitting |
| 4-4-1987 (Saturday) | Morning and Evening | 1. The Andhra Pradesh Education (Amendment) Bill, 1987.<br>2. The Andhra Pradesh University Acts (Amendment) Bill, 1987<br>3. The Andhra Pradesh Yogadyayana Parishad Bill, 1987<br>4. The Andhra Pradesh Co-operative Socities (Amendment) Bill, 1987. |
| 5-4-1987 (Sunday) | | Holiday |
| 6-4-1987 (Monday) | | The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Bill, 1987 |
| 7-4-1987 (Tuesday) | | Holiday (Sreeramanavami) |
| 8-4-1987 (Wednesday) | | No Sitting |
| 9-4-1987 (Thursday) | | The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Bill, 1987. |